

'ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా మారుమూల పల్లెలకు వెళ్లాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4 వెల: ₹ 5.50

సంపుటి: 18
సంచిక: 185


గురువారం 25-9-2025

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



ఆమె దాండియాకి ఇండియా నర్తిస్తుంది

దసరా నవరాత్రులు వస్తే దేశం తలిచే పేరు ఫాల్గుణి పాఠక్. 'దాండియా క్వీన్ ఆఫ్ ఇండియా'గా పేరు గడించిన ఈ 56 సంవత్సరాల గాయని తన పాటలతో, నృత్యాలతో పండగ శోభను తీసుకువస్తుంది. 25 రూపాయల పారితోషికంతో జీవితాన్ని ప్రారంభించి నేడు కోట్ల రూపాయలను డిమాండ్ చేయగల స్థాయికి చేరిన ఫాల్గుణి స్ఫూర్తిపై పండుగ కథనం.. -ఫ్యామిలీలో



Cheil-28809/25



Cheil-28809/25


'ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో గడపాలి. అందుకు సంక్షేమ పథకాలు పెద్దన్న పాత్ర పోషించాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4 వెల: ₹ 5.50

సంపుటి: 18
సంచిక: 185

గురువారం 25-9-2025



ఫైనల్లో భారత్

ఆసియా కప్ టి20 టోర్నీ 'సూపర్-4' మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై గెలుపు -స్పోర్ట్స్‌లో



స్పెషలిస్టులకే డిమాండ్

సెమీకండక్టర్ల డిజైన్ జీసీసీల్లో మారుతున్న హైరింగ్ ధోరణులు - 10లో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

కార్యకర్తలకు అండగా నిలబడతాం

పార్టీ శ్రేణులకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ స్పష్టీకరణ

అన్యాయానికి గురైన కార్యకర్తలకు అండగా నిలవడానికే డిజిటల్ బుక్



కార్యకర్తకు అన్యాయం చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టం

పార్టీ 14 ఏళ్లుగా బలంగా ఉండటానికి కార్యకర్తలే కారణం

గత ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసినా కార్యకర్తల వల్లే 40 శాతం ఓట్లు సాధించాం

డిసెంబర్ 15 నాటికి కమిటీల ఏర్పాటు పూర్తవ్వాలి

ఎన్నికలు సజావుగా జరిగితే చంద్రబాబుకు డిపాజిట్లు కూడా రావు

అందుకే మీరు గట్టిగా నిలబడాలి.. మరింత బలోపేతం కావాలి

మనం అధికారంలోకి రాగానే కార్యకర్తల ద్వారా ప్రభుత్వాన్ని నడుపుతాం

2లో



డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్. చిత్రంలో వైఎస్సార్‌సీపీ నేతలు

రాష్ట్రంలో ఎక్కడ, ఎవరికి ఏ అన్యాయం జరిగినా డిజిటల్ బుక్‌లో నమోదు చేస్తాం. రెండు రకాలుగా ఈ డిజిటల్ బుక్ పని చేస్తుంది. ఒకటి డిజిటల్ బుక్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయొచ్చు. ఫొటోలు, ఆధారాలు కూడా అప్‌లోడ్ చేయొచ్చు. రెండోది ఐవీఆర్ఎస్ విధానం. ఫోన్ నంబర్ 040-49171718 ద్వారా కూడా కార్యకర్తలు ఫిర్యాదు చేయొచ్చు. ఇవన్నీ డిజిటల్ బుక్‌లో రికార్డు అవుతాయి. రేపు మనం అధికారంలోకి రాగానే మిమ్మల్ని ఇబ్బంది పెట్టిన వారిని చట్టం ముందు నిలబెడతాం.

చంద్రబాబు తన పాలనా వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడు. ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదు కాబట్టి ప్రతిదీ డైవర్షన్ చేస్తున్నాడు. ఒక ఇష్యూ పెద్దది అవుతుందంటే చాలు.. దాన్ని బ్రేక్ చేయడం, డైవర్ట్ చేయడం.. ఆ టాపిక్ డైవర్ట్ చేసే క్రమంలో గుడులు, బడులు, రకరకాల ఆరోపణలు కనిపిస్తాయి. రకరకాల మనుషులపై బురద జల్లే పరిస్థితులు కనిపిస్తాయి. ఇలాంటి సమయంలో మీరంతా గట్టిగా నిలబడితే ఏ ఎన్నికలు వచ్చినా చంద్రబాబుకు డిపాజిట్లు కూడా రావు.

-వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ఈ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

సీఎం చంద్రబాబుపై నిప్పులు చెరిగిన వైఎస్ జగన్

- 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ' అని ప్రజలకు అర్థమైంది
- అట్టర్ ఫ్లాప్ అయిన సూపర్ సిక్స్‌కు విజయోత్సవ సభ
- విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు నిర్వీర్యం
- బుద్ధి, జ్ఞానం ఉంటే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తారా?.. స్కూళ్లు, బస్సులు, ఆస్పత్రులను ప్రభుత్వాలు ఎందుకు నడుపుతాయో తెలీదా?
- వాటిని ప్రభుత్వం నడపకపోతే పేదల పరిస్థితి ఏమిటి? దోపిడీకి గురికారా?.. డబ్బులు లేకపోయినా అమరావతికి రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేస్తామంటున్నారు
- కానీ.. మెడికల్ కాలేజీలకు మాత్రం రూ.5 వేల కోట్లు ఖర్చు చేయలేరట.. ఏ ఒక్కరికీ మేలు చేయకపోయినా 16 నెలల్లో రూ.2 లక్షల కోట్ల అప్పులు
- ఎక్కడికక్కడ యథేచ్ఛగా దోపిడీ..
- ఇసుక ఫ్రీ అన్నారు.. గతంలో కంటే డబుల్ రేట్
- వైఎస్సార్‌సీపీ హయాంలో ఇసుకతో ఏటా రూ.750 కోట్ల ఆదాయం

2లో



దుర్గమ్మను దర్శించుకోవడం దివ్యమైన అనుభూతి

ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్

అనంతరం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి

7లో

10 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు పూర్తిగా బంద్

- పెండింగ్ బకాయిలపై నెట్‌వర్క్ ఆస్పత్రుల సమ్మె మరింత ఉధృతం
- ఇప్పటికే ఉచిత ఓపీ సేవలు నిలిపేసిన ఆస్పత్రులు
- ఐపీ, ఇతర సేవలూ నిలిపేస్తామని 'ఆశ' అల్టిమేటం
- రూ.3,000 కోట్లకు పైగా బకాయి పెట్టిన ప్రభుత్వం

11లో

NECC Vencobb
సూచించిన నేటి గుడ్డు & చికెన్ విజయవాడ జోన్ ధరలు
12 గుడ్ల రిటైల్ ధర ₹ 72
ఫారం దగ్గర లైవ్ బర్డ్ 120
రిటైల్ లైవ్ బర్డ్ 142
డ్రెస్డ్ స్కిన్‌తో 206
స్కిన్‌లెస్ 234



Toyota Mobility Service Conversion | Fleet | Leasing
TOYOTA U TRUST
TOYOTA FINANCIAL SERVICES

Pruthvi Toyota
Vijayawada: 9996664264, 8712628427
Kakinada: 7330836668
Rajamahendravaram: Lalacheruvu: 7330826668
4th Bridge Road: 9063766650

Lakshmi Toyota
Vijayawada: 7331100748; Guntur: 7331100607
Machilipatnam: 7331100729; Ongole: 7331100717
Visakhapatnam: 8977738142

Harsha Toyota
Anantapur, Kadapa, Kurnool, Nellore, Tirupati:
8008202248, 08776682121

Mody Toyota
Srikakulam, Visakhapatnam:
8096012222

స్టోక్స్ సారథ్యంలో యాషెస్ సిరీస్ బరిలో ఇంగ్లండ్

ఆస్ట్రేలియాతో జరిగే ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో పాల్గొనే ఇంగ్లండ్ టెస్టు జట్టును ప్రకటించారు. 16 మంది సభ్యులతో కూడిన ఇంగ్లండ్ జట్టుకు ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ సారథ్యం వహిస్తాడు. భారత్‌తో స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్ సందర్భంగా బెన్ స్టోక్స్ భుజానికి గాయమైంది. దాంతో అతను టీమిండియాతో చివరి టెస్టుకు దూరమయ్యాడు. ప్రస్తుతం భుజం గాయం నుంచి స్టోక్స్ కోలుకుంటున్నాడు. ఈసారి యాషెస్ సిరీస్ ఆస్ట్రేలియాలో జరుగుతుంది. ఐదు టెస్టుల ఈ సిరీస్‌లో తొలి టెస్టు నవంబర్ 21 నుంచి 25 వరకు పెర్త్‌లో జరుగుతుంది. ఆ తర్వాత రెండో టెస్టు డిసెంబర్ 4 నుంచి 8 వరకు బ్రిస్బేన్‌లో... మూడో టెస్టు డిసెంబర్ 17 నుంచి 21 వరకు అడిలైడ్‌లో... నాలుగో టెస్టు డిసెంబర్ 26 నుంచి 30 వరకు మెల్‌బోర్న్‌లో... చివరిదైన ఐదో టెస్టు జనవరి 4 నుంచి 8 వరకు సిడ్నీలో జరుగుతాయి.

యాషెస్ సిరీస్‌కు ఇంగ్లండ్ టెస్టు జట్టు: బెన్ స్టోక్స్ (కెప్టెన్), జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్‌సన్, షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్స్, జాక్ క్రాలీ, బెన్ డకెట్, విల్ జాక్స్, ఒలీ పోప్, మాథ్యూ పాట్స్, జో రూట్, జేమీ స్మిత్, జోష్ టంగ్, మార్క్ వుడ్



ఫైనల్లో భారత్

'సూపర్-4'లో వరుసగా రెండో విజయం

41 పరుగులతో బంగ్లాదేశ్ చిత్తు ● చెలరేగిన అభిషేక్ శర్మ ● నేడు పాక్‌తో బంగ్లాదేశ్ పోరు

అభిషేక్ శర్మ తుఫాన్ ఇన్నింగ్స్... ఆపై పదునైన బౌలింగ్... వెరసి ఆసియా కప్ టి20 టోర్నీలో భారత్ తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. బ్యాటింగ్‌లో కాస్త తడబాటు కనిపించినా, చివరకు బంగ్లాదేశ్‌ను ఓడించడంలో టీమిండియా సఫలమైంది. టోర్నీలో వరుసగా ఐదో మ్యాచ్ గెలిచిన మన జట్టు దర్జాగా ఫైనల్లోకి ప్రవేశించింది. గత మ్యాచ్‌లో శ్రీలంకపై స్ఫూర్తిదాయ ఆటను కనబర్చిన బంగ్లాదేశ్ ఈసారి టీమిండియా ముందు నిలవలేకపోయింది. ఇక భారత్‌తో తుది పోరుతో అమీతుమీ తలపడే జట్టేదో నేడు తేలనుంది. విరామం లేకుండా వరుసగా రెండో రోజు ఆడనున్న బంగ్లాదేశ్... పాకిస్తాన్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్‌లో విజేతకు ఫైనల్ బెర్త్ ఖాయమవుతుంది.

దుబాయ్: ఆసియా కప్ టి20 టోర్నీలో భారత జట్టు ఫైనల్లోకి అడుగు పెట్టింది. 'సూపర్-4' దశలో భాగంగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 41 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ (37 బంతుల్లో 75; 6 ఫోర్లు, 5 సిక్స్‌లు) మరో మెరుపు అర్ధ సెంచరీతో చెలరేగగా... హార్దిక్ పాండ్యా (29 బంతుల్లో 38; 4 ఫోర్లు, 1 సిక్స్), శుబ్‌మన్ గిల్ (19 బంతుల్లో 29; 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. అనంతరం బంగ్లాదేశ్ 19.3 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌటైంది. సైఫ్ హసన్ (51 బంతుల్లో 69; 3 ఫోర్లు, 5 సిక్స్‌లు) మినహా అంతా విఫలమయ్యారు. ఇద్దరు మినహా మిగతా బంగ్లా బ్యాటర్లంతా కనీసం రెండంకెల స్కోరు కూడా చేయలేకపోయారు. కుల్దీప్ యాదవ్ 3 వికెట్లు పడగొట్టగా... బుమ్రా, వరుణ్ చెరో 2 వికెట్లు తీశారు.


కుల్దీప్

మధ్య ఓవర్లలో తడబాటు...

భారత ఇన్నింగ్స్ తొలి మూడు ఓవర్లలో ప్రశాంతత... ఒకే ఒక ఫోర్‌తో 17 పరుగులే వచ్చాయి! 7 పరుగుల వద్ద అభిషేక్ ఇచ్చిన క్యాచ్‌ను కీపర్ జాకీర్ వదిలేయడం కూడా కలిసొచ్చింది. అయితే పవర్‌ప్లేలో మిగిలిన 3 ఓవర్లలో అభిషేక్ విశ్వరూపం చూపించగా, గిల్ కూడా ధాటిని ప్రదర్శించాడు. నసుమ్ వేసిన నాలుగో ఓవర్లో గిల్ వరుసగా 4, 6 కొట్టగా చివరి బంతిని అభిషేక్ సిక్స్ బాదాడు. ముస్తఫిజుర్ వేసిన ఐదో ఓవర్లో 2 సిక్స్‌లు కొట్టిన అభిషేక్...సైఫుద్దీన్ వేసిన తర్వాతి ఓవర్లో 4 ఫోర్లు బాదాడు. ఈ మూడు ఓవర్లలో కలిపి 55 పరుగులు రావడంతో పవర్‌ప్లేలో స్కోరు 72 పరుగులకు చేరింది. అయితే పవర్‌ప్లే తర్వాత భారత్ అనూహ్యంగా తడబడింది. ఒక వైపు 25 బంతుల్లోనే అభిషేక్ అర్ధ సెంచరీ పూర్తి చేసుకోగా... మరోవైపు ఆరు పరుగుల వ్యవధిలో గిల్, శివమ్ దూబే (2) అవుటయ్యారు. జోరు మీదున్న అభిషేక్ ఇన్నింగ్స్ కూడా దురదృష్టవశాత్తూ రనౌట్‌తో ముగిసింది. ముస్తఫిజుర్ వేసిన బంతిని సూర్యకుమార్ బ్యాక్‌వర్డ్ పాయింట్ దిశగా ఆడగా... ఫీల్డర్ ఆపిన విషయాన్ని గుర్తించని అభిషేక్ చాలా ముందుకు దూసుకొచ్చాడు. ఆ తర్వాత వెనక్కి వెళ్లే ప్రయత్నం చేసినా లాభం లేకపోగా, అదే ఓవర్లో సూర్య కూడా అవుటయ్యాడు. తిలక్ వర్మ (5) విఫలం కాగా, 22 బంతుల పాటు భారత్‌కు బౌండరీనే రాలేదు! ఈ దశలో పాండ్యా దూకుడు జట్టుకు కాస్త మెరుగైన స్కోరును అందించింది. అయితే చివరి 11 బంతుల్లో టీమిండియా ఒక్క బౌండరీ కూడా కొట్టలేకపోయింది. అక్షర్ (15 బంతుల్లో 10) బంతులు వృథా చేయగా... ప్రధాన బ్యాటర్ సంజు సామ్సన్‌కు ఆడే అవకాశమే ఇవ్వకపోవడం ఆశ్చర్యం కలిగించింది.

150 అంతర్జాతీయ టి20ల్లో ముస్తఫిజుర్ వికెట్ల సంఖ్య. బంగ్లాదేశ్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా షకీబ్ అల్ హసన్ (149)ను అతను అధిగమించాడు.


'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అభిషేక్

టపటపా...

ఛేదనలో బంగ్లాదేశ్ దూకుడు ప్రదర్శించలేకపోయింది. సైఫ్ మినహా ఎవరూ ప్రభావం చూపలేదు. అక్కడక్కడ కొన్ని చక్కటి షాట్లు ఆడినా బ్యాటింగ్ బృందం సమష్టిగా విఫలమైంది. ఆరంభంలోనే తన్‌జీద్ (1) వెనుదిరగడంతో సైఫ్, పర్వేజ్ (21) కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించారు. వీరిద్దరు రెండో వికెట్‌కు 30 బంతుల్లో 42 పరుగులు జోడించారు. పవర్‌ప్లేలో జట్టు 44 పరుగులు చేసింది. అయితే కుల్దీప్ తన తొలి ఓవర్లోనే పర్వేజ్‌ను అవుట్ చేయడంతో పతనం మొదలైంది. ఆ తర్వాత బంగ్లా వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. 22 పరుగుల వ్యవధిలో ముగ్గురు ప్రధాన బ్యాటర్లు అవుట్ కావడంతో గెలుపుపై జట్టు ఆశలు కోల్పోయింది. మరో ఎండ్‌లో సైఫ్ పోరాడినా లాభం లేకపోయింది. 36 బంతుల్లో సైఫ్ అర్ధ సెంచరీని అందుకున్నాడు. బంగ్లా 18 పరుగుల వ్యవధిలో చివరి 5 వికెట్లు కోల్పోయింది.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: అభిషేక్ (రనౌట్) 75; గిల్ (సి) తన్‌జీద్ (బి) రిషాద్ 29; దూబే (సి) తౌహీద్ (బి) రిషాద్ 2; సూర్యకుమార్ (సి) జాకీర్ (బి) ముస్తఫిజుర్ 5; పాండ్యా (సి) తన్‌జీద్ (బి) సైఫుద్దీన్ 38; తిలక్ (సి) సైఫ్ (బి) తన్‌జీమ్ 5; అక్షర్ (నాటౌట్) 10; ఎక్స్‌ట్రాలు 4; **మొత్తం (20 ఓవర్లలో 6 వికెట్లకు) 168. వికెట్ల పతనం:** 1-77, 2-83, 3-112, 4-114, 5-129, 6-168. **బౌలింగ్:** తన్‌జీమ్ 4-0-29-1, నసుమ్ 4-0-34-0, ముస్తఫిజుర్ 4-0-33-1, సైఫుద్దీన్ 3-0-37-1, రిషాద్ 3-0-27-2, సైఫ్ 2-0-7-0.

బంగ్లాదేశ్ ఇన్నింగ్స్: సైఫ్ హసన్ (సి) అక్షర్ (బి) బుమ్రా 69; తన్‌జీద్ (సి) దూబే (బి) బుమ్రా 1; పర్వేజ్ (సి) అభిషేక్ (బి) కుల్దీప్ 21; తౌహీద్ (సి) అభిషేక్ (బి) అక్షర్ 7; షమీమ్ (బి) వరుణ్ 0; జాకీర్ (రనౌట్) 4; సైఫుద్దీన్ (సి) తిలక్ (బి) వరుణ్ 4; రిషాద్ (సి) తిలక్ (బి) కుల్దీప్ 2; తన్‌జీమ్ (బి) కుల్దీప్ 0; నసుమ్ (నాటౌట్) 4; ముస్తఫిజుర్ (సి) అక్షర్ (బి) తిలక్ 6; ఎక్స్‌ట్రాలు 9; **మొత్తం (19.3 ఓవర్లలో ఆలౌట్) 127. వికెట్ల పతనం:** 1-4, 2-46, 3-65, 4-74, 5-87, 6-109, 7-112, 8-112, 9-116, 10-127. **బౌలింగ్:** పాండ్యా 2-0-14-0, బుమ్రా 4-0-18-2, వరుణ్ 4-0-29-2, కుల్దీప్ 4-0-18-3, అక్షర్ 4-0-37-1, దూబే 1-0-10-0, తిలక్ 0.3-0-1-1.

క్వార్టర్ ఫైనల్లో బోపన్న జోడీ



టోక్యో: జపాన్ ఓపెన్ ఏటీపీ-500 టెన్నిస్ టోర్నీలో భారత స్టార్ రోహన్ బోపన్న పురుషుల డబుల్స్ విభాగంలో శుభారంభం చేశాడు. టోక్యోలో బుధవారం జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో బోపన్న (భారత్)-టకెరు యుజికి (జపాన్) ద్వయం 6-3, 6-4తో కాస్పర్ రూడ్ (నార్వే)-జోర్డాన్ థాంప్సన్ (ఆస్ట్రేలియా) జంటపై విజయం సాధించింది. 67 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో బోపన్న-యుజికి జోడీ 12 ఏస్‌లు సంధించి ఒక డబుల్ ఫాల్ట్ చేసింది. తమ సర్వీస్‌ను ఒక్కసారి కూడా కోల్పోకుండా, ప్రత్యర్థుల సర్వీస్‌ను రెండుసార్లు బ్రేక్ చేసింది.

ముగిసిన భారత్ పోరు



సువన్: కొరియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత ప్లేయర్ల కథ ముగిసింది. పురుషుల సింగిల్స్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్, కిరణ్ జార్జి, ఆయుశ్ శెట్టి... మహిళల సింగిల్స్‌లో అనుపమ... మిక్స్‌డ్ డబుల్స్‌లో మోహిత్ జగ్లాన్-లక్షిత జగ్లాన్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించారు. చికో అవురా ద్వి వార్డోయో (ఇండోనేసియా)తో జరిగిన మ్యాచ్‌లో తొలి గేమ్‌లో స్కోరు 8-16 వద్ద ప్రణయ్ గాయం కారణంగా వైదొలిగాడు. ఆయుశ్ శెట్టి 18-21, 18-21తో సు లీ యాంగ్ (చైనీస్ తైపీ) చేతిలో, కిరణ్ జార్జి 14-21, 22-20, 14-21తో ప్రపంచ మాజీ చాంపియన్ లో కీన్ యెవ్ (సింగపూర్) చేతిలో ఓటమి పాలయ్యారు. అనుపమ 16-21, 15-21తో పుత్రి వర్దిని (ఇండోనేసియా) చేతిలో ఓడిపోయింది. మోహిత్-లక్షిత జోడీ 7-21, 14-21తో యుజి షిమోగామి-సయాకా హొబారా (జపాన్) జంట చేతిలో పరాజయం పాలైంది.

రేపు గ్లోబల్ చెస్ లీగ్ ప్లేయర్స్ డ్రాఫ్టింగ్

'ఐకాన్' ప్లేయర్లుగా గుకేశ్, ఆనంద్, ప్రజ్ఞానంద





ముంబై: ప్రపంచ చదరంగ చాంపియన్ దొమ్మరాజు గుకేశ్, ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ విశ్వనాథన్ ఆనంద్, గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద గ్లోబల్ చెస్ లీగ్ (జీసీఎల్) 'ఐకాన్' ప్లేయర్లుగా వ్యవహరించనున్నారు. గ్లోబల్ చెస్ లీగ్ మూడో సీజన్ ఆటగాళ్ల డ్రాఫ్టింగ్ శుక్రవారం జరగనుంది. ప్రపంచ నంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే) ఈ టోర్నమెంట్‌కు దూరం కాగా... ఈ ఏడాది డిసెంబర్ 13 నుంచి చెన్నై వేదికగా లీగ్ జరగనుంది. గత రెండు సీజన్లను వరుసగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, లండన్‌లో నిర్వహించారు. ఫిడే, టెక్ మహీంద్ర సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ లీగ్‌లో 6 ఫ్రాంచైజీలు పాల్గొంటున్నాయి. అమెరికా గ్రాండ్‌మాస్టర్లు హికారు నకమురు, ఫాబియానో కరువానా, అలీరెజా ఫిరూజా, లాగ్రేవ్ వంటి అంతర్జాతీయ స్టార్‌లు సహా మొత్తం 36 మంది ప్లేయర్లు ఈ డ్రాఫ్టింగ్‌లో పాల్గొననున్నారు. భారత గ్రాండ్‌మాస్టర్, తెలంగాణ ప్లేయర్ అర్జున్ ఇరిగేశి, అనీశ్ గిరి, ప్రపంచకప్ రన్నరప్ కోనేరు హంపి కూడా ఇందులో భాగం కానున్నారు. ఒక్కో ఫ్రాంచైజీ 'ఐకాన్ ప్లేయర్స్', 'మెన్స్', 'వుమెన్స్', 'అండర్-21' వంటి నాలుగు విభాగాల్లో ఆటగాళ్లను ఎంపిక చేసుకోనుంది. ఒక్కో ఫ్రాంచైజీ ఒక ఐకాన్ ప్లేయర్, ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక అండర్-21 ప్లేయర్‌ను కలుపుకొని మొత్తం ఆరుగురిని ఎంపిక చేసుకోవచ్చు.'జీసీఎల్ కేవలం ఒక టోర్నమెంట్ మాత్రమే కాదు. ఇది తెలివితేటలు, సమష్టితత్వం, సృజనాత్మకతకు సంబంధించిన వేడుక. మన దేశం నుంచి ప్రపంచ వేదికపై ఇలాంటి లీగ్ జరుగుతుండటం గర్వంగా ఉంది' అని ఆనంద్ పేర్కొన్నాడు.

సాక్షి సినిమా


● నవీన్ పొలిశెట్టి

వినోదాల రాజు

'జాతిరత్నాలు, మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' వంటి సినిమాలతో ప్రేక్షకులకు తనదైన శైలిలో వినోదాలు పంచారు హీరో నవీన్ పొలిశెట్టి. తాజాగా ఆయన నటిస్తున్న మరో వినోదాత్మక చిత్రం 'అనగనగా ఒక రాజు'. మారి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో మీనాక్షీ చౌదరి హీరోయిన్. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోన్న ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించి, నవీన్ పొలిశెట్టి ప్రత్యేక పోస్టర్‌ని కూడా విడుదల చేశారు మేకర్స్. ఈ సినిమాకు సంగీతం: మిక్కీ జె. మేయర్.


● రణ్‌బీర్ కపూర్

జైలర్ 2 డేట్ ఫిక్స్


● రజనీకాంత్

"షూటింగ్ బాగా జరుగుతోంది" అంటూ రజనీకాంత్ చిరునవ్వు నవ్వుతూ మీడియాతో పేర్కొన్నారు. అలాగే తన అభిమానులను ఆనందపరిచే ఒక న్యూస్ కూడా చెప్పారు. 'జైలర్ 2' రిలీజ్ ఎప్పుడు? అని అడిగిన మీడియాతో 'జూన్ 12న' అని చెప్పారు రజనీకాంత్. నెల్సన్ దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా రూపొందిన 'జైలర్' (2023) సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి సీక్వెల్‌గా ఇదే కాంబినేషన్‌లో 'జైలర్' రూపొందుతోంది. ఈ చిత్రం కేరళ షెడ్యూల్‌ని ముగించుకుని చెన్నై చేరుకున్న రజనీకాంత్‌తో ఎయిర్‌పోర్టులో మీడియా ప్రతినిధులు షూటింగ్, రిలీజ్ డేట్ గురించి ప్రస్తావించారు. షూటింగ్ బాగా జరుగుతోందని చెప్పడంతో పాటు విడుదల తేదీ కూడా చెప్పారు రజనీకాంత్. దాంతో 'జైలర్' సీక్వెల్ విడుదల తేదీ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న రజనీ అభిమానులు ఖుషీ అయ్యారు. 2026 జూన్ 12న 'జైలర్ 2' విడుదల కానుంది. తొలి భాగంలో రజనీ భార్యగా నటించిన రమ్యకృష్ణ ఈ చిత్రంలోనూ ఆ పాత్రలో కనిపిస్తారు. అలాగే ఫస్ట్ పార్ట్‌లో కీలక పాత్రలు చేసిన మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్ కూడా రెండో భాగంలో నటిస్తున్నారు. ఇంకా బాలకృష్ణ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారని సమాచారం. ఈ మూవీని సన్ పిక్చర్స్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు.

నేనూ సెలవు తీసుకుంటా!


● అక్షయ్ కుమార్

బాలీవుడ్ స్టార్ హీరోల్లో అక్షయ్ కుమార్ ఒకరు. ఎప్పుడూ వరుస సినిమాలతో, క్రేజీ ప్రాజెక్ట్స్‌తో బిజీ బిజీగా ఉండే ఆయన కూడా సెలవులు తీసుకుంటారట. అది కూడా ఏడాదిలో 125 రోజులట. ఇటీవల ఓ టీవీ షోలో పాల్గొన్న అక్షయ్ కుమార్ ఈ విషయాన్ని స్వయంగా తెలిపారు. "మనందరికీ రోజుకి 24 గంటలుంటాయి. ఏడాదికి 365 రోజులే. అందరిలానే నేను కూడా సెలవులు తీసుకుంటా. అది కూడా దాదాపు 125 రోజులు. ఏడాదిలో 52 ఆదివారాలు, 40 రోజుల వేసవి విహారయాత్ర, క్రిస్మస్‌కు 12 రోజులు, దీపావళికి 3 రోజులు. ఇవి కాకుండా ప్రతి మూడు నెలలకు కుదిరితే ఓ వారం పాటు విశ్రాంతి తీసుకుంటాను. నేనయినా.. ఇతరులైనా సమయాన్ని సరిగ్గా నిర్వహణ చేసుకోవడమే జీవితమంటే. సంతోషంగా ఉండమని దేవుడు మనల్ని భూమ్మీదకు పంపించారు. ఎందుకంటే ఈ భూమి కూడా స్వర్గానికి ప్రతిరూపం. ఎలాంటి ఒత్తిడి జోలికి పోకుండా సంతోషంగా ఉండాలి" అని అక్షయ్ చెప్పారు.

మహేశ్‌బాబు సినిమాలో..?


"మహేశ్‌బాబుకి నేను పెద్ద ఫ్యాన్‌ని. ఆయన సూపర్ స్టార్' అని రణ్‌బీర్ కపూర్ 'యానిమల్' సినిమా వేడుక (2023)లో మహేశ్ పట్ల తన అభిమానాన్ని వ్యక్తపరిస్తే, "రణ్‌బీర్ కపూర్‌కి నేను అభిమానిని. ఇండియాలో తను బెస్ట్ యాక్టర్ అన్నది నా అభిప్రాయం" అని మహేశ్ పేర్కొన్నారు. అలా ఒకరి పట్ల మరొకరికి ఉన్న అభిప్రాయాన్ని పంచుకున్న ఈ హీరోలిద్దరూ ఇప్పుడు స్క్రీన్ షేర్ చేసుకోనున్నారనే వార్త ప్రచారంలోకి వచ్చింది. మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో అంతర్జాతీయ స్థాయిలో రూపొందుతున్న 'ఎస్ఎస్ఎమ్‌బి29' (వర్కింగ్ టైటిల్) చిత్రంలో ఓ శక్తిమంతమైన అతిథి పాత్ర ఉందట. ఈ పాత్రకు రణ్‌బీర్‌ని ఎంపిక చేయాలని రాజమౌళి అనుకుంటున్నారని టాక్. ఈ వార్త ఎంతవరకూ నిజమో తెలియాల్సి ఉంది. ఇక, ఈ ఫారెస్ట్ అడ్వెంచరస్ మూవీలో ప్రియాంకా చోప్రా ఓ లీడ్ రోల్ చేస్తున్నారు. కేఎల్ నారాయణ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఓ పెద్ద అప్‌డేట్ నవంబరులో రానుంది. 2027లో 'ఎస్ఎస్ఎమ్‌బి 29' విడుదలయ్యే అవకాశం ఉంది.

నవ్వు... భయం

'జబర్దస్త్' ఫేమ్ యాదమ్మ రాజు, గల్లీబాయ్ భాస్కర్, ఇమ్మాన్యుయేల్, బల్వీర్ సింగ్, గడ్డం నవీన్, పవన్ శెట్టి, రాజేష్ ధృవ, రాధిక అచ్యుత్ రావు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'భూతం ప్రేతం'. రాజేష్ ధృవ దర్శకత్వంలో బి. వెంకటేశ్వర రావు నిర్మించారు. ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్, గ్లింప్స్‌ను డైరెక్టర్ అనిల్ రావిపూడి విడుదల చేసి, మాట్లాడుతూ- "'భూతం ప్రేతం' టైటిల్, ఫస్ట్ లుక్ చాలా బాగున్నాయి. సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను" అన్నారు. "హారర్ కామెడీ నేపథ్యంలో రూపొందిన చిత్రం 'భూతం ప్రేతం'. ఐదుగురు కుర్రాళ్లు అనుకోకుండా భూతానికి చిక్కుకుంటారు. ఆ తర్వాత ఆ భూతం నుంచి వారు ఎలా బయటపడ్డారు? అన్నది కథ. మా చిత్రం ప్రేక్షకులను నవ్విస్తుంది... భయపెడుతుంది. ఈ ఏడాదిలోనే మా సినిమాని విడుదల చేయాలనుకుంటున్నాం" అని చిత్రయూనిట్ తెలిపింది. ఈ చిత్రానికి సంగీతం: గిరీష్ హోతుర్, కెమెరా: యోగేష్ గౌడ.


● యాదమ్మ రాజు, బి.వెంకటేశ్వర రావు, అనిల్ రావిపూడి

హారర్... సెంటిమెంట్


● శ్రీరామ్

సుమన్ బాబు ముఖ్య పాత్ర పోషించి, స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'ఎర్ర చీర-ది బిగినింగ్'. కారుణ్య చౌదరి హీరోయిన్‌గా నటుడు రాజేంద్ర ప్రసాద్ మనవరాలు బేబీ సాయి తేజస్విని కీలక పాత్రలో నటించారు. శ్రీరామ్, కమల్ కామరాజు, అయ్యప్ప పి. శర్మ, సురేష్ కొండేటి, రఘుబాబు ఇతర పాత్రలు పోషించారు. బేబి డమరి సమర్పణలో శ్రీ పద్మాలయ ఎంటర్‌టైన్మెంట్స్-శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్‌పై రూపొందిన 'ఎర్ర చీర-ది బిగినింగ్' అక్టోబరు 10న విడుదల కానుంది. ఈ చిత్రం ట్రైలర్‌ను డైరెక్టర్ జ్యోతికృష్ణకు చూపించారు సుమన్ బాబు. ఈ సందర్భంగా జ్యోతికృష్ణ మాట్లాడుతూ- "ట్రైలర్ చాలా బాగుంది. అందరూ థియేటర్స్‌లో చూడాల్సిన సినిమా ఇది" అన్నారు. సుమన్ బాబు మాట్లాడుతూ- "హారర్ బ్యాక్‌డ్రాప్‌లో మదర్ సెంటిమెంట్‌తో తీసిన లేడీ ఓరియంటెడ్ సినిమా 'ఎర్ర చీర'. అందరూ కలిసి చూసే కుటుంబ కథా చిత్రంగా రూపొందిన ఈ మూవీని థియేటర్స్‌లోనే చూడాలి" అని తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: చందు, నేపథ్య సంగీతం: ఎస్. చిన్న, సంగీతం: ప్రమోద్ పులిగార్ల.

భయపెట్టే బ్రైడ్


● జెస్సీ బక్లీ

ఆస్కార్ విజేత క్రిస్టియన్ బేల్, ఐదు సార్లు ఆస్కార్‌కు నామినేట్ అయిన జెస్సీ బక్లీ, పీటర్ సార్స్‌గార్డ్, జేక్ గిల్లెన్‌హాల్, పెనెలోప్ క్రూజ్, అన్నెట్ బెనింగ్ ప్రధాన పాత్రల్లో నటించిన హాలీవుడ్ చిత్రం 'ది బ్రైడ్'. 'ది లాస్ట్ డాటర్' మూవీకి ఆస్కార్‌కి నామినేట్ అయిన రచయిత, దర్శకురాలు మాగీ గిల్లెన్‌హాల్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. మాగీ గిల్లెన్‌హాల్, ఎమ్మా టిల్లింగర్ కోస్కోఫ్, తాలియా క్లీన్హెండ్లర్, ఓస్నాట్ హ్యాండెల్స్‌మన్-కెరెన్ నిర్మించిన ఈ చిత్రం 2026 మార్చి 6న విడుదల కానుంది. ఈ సినిమా టీజర్‌ని బుధవారం విడుదల చేశారు మేకర్స్. "1930లో చికాగో నేపథ్యంలో 'ది బ్రైడ్' సినిమా కథ నడుస్తుంది. ఒంటరిగా జీవించే ఫ్రాంకెన్‌స్టీన్(క్రిస్టియన్ బేల్) తనకో సహచరిని సృష్టించమని శాస్త్రవేత్త డాక్టర్ యూఫ్రోనియస్‌ని (అన్నెట్ బెనింగ్) కోరుతుంది. ఇద్దరూ కలిసి హత్యకు గురైన ఓ యువతికి తిరిగి ప్రాణం పోసి, బ్రైడ్ (జెస్సీ బక్లీ)ని సృష్టిస్తారు. కొద్ది రోజులు అంతా సవ్యంగానే సాగుతుంది. ఆ తర్వాత బ్రైడ్ వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తాయి?' అన్నది ఈ చిత్రకథాంశం అని టీజర్ స్పష్టం చేస్తోంది. అలాగే ఈ సినిమా ప్రేక్షకులను భయపెట్టేలా ఉంటుందని కూడా అర్థం అవుతోంది.

దక్షిణ భారతదేశ వైభవంతో...



● రిచర్డ్ రిషి

రిచర్డ్ రిషి హీరోగా, రక్షణ ఇందుసుదన్ హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం 'ద్రౌపది 2'. మోహన్.జి దర్శకత్వం వహిస్తున్నారు. జి.ఎం. ఫిల్మ్ కార్పొరేషన్‌తో కలిసి నేతాజీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై చక్రవర్తి తమిళ-తెలుగు భాషల్లో నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ పూర్తయింది. ఈ సందర్భంగా మోహన్.జి మాట్లాడుతూ- "హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న చిత్రం 'ద్రౌపది 2'. ప్రేక్షకులను 14వ శతాబ్దంలోకి తీసుకెళ్లి.. ఆనాటి దక్షిణ భారతదేశ వైభవాన్ని కళ్లకు కట్టినట్టుగా చూపించబోతున్నాం. చోళ చక్రవర్తిగారికి ఇది తొలి ప్రాజెక్ట్ అయినప్పటికీ సినిమా పట్ల ఆయనకున్న ప్యాషన్, ఇష్టం, అనుభవం, కళ, విజన్ వల్లే ఇంత గ్రాండ్‌గా చిత్రీకరించగలిగాం" అని తెలిపారు. చోళ చక్రవర్తి మాట్లాడుతూ-"దర్శకుడు మోహన్ గారి వల్లే షూటింగ్ అనుకున్న టైమ్ కంటే ముందే పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా జరుగుతున్నాయి. డిసెంబరులో సినిమాని విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నాం" అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: గిబ్రాన్ వైబోధ, కెమెరా: ఫిలిప్ ఆర్. సుందర్.

ఓ చెలి ప్రేమకథ


● నాగ ప్రణవ్, శ్రీకాంత్, కావేరి కర్ణిక

నాగ ప్రణవ్, కావేరి కర్ణిక, ఆద్య రెడ్డి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఓ.. చెలియా'. ఎం. నాగ రాజశేఖర్ రెడ్డి దర్శకత్వంలో ఎస్ఆర్ఎస్ మూవీ క్రియేషన్స్, ఇందిరా దేవీ ప్రొడక్షన్స్‌పై రూపాశ్రీ కొపురు నిర్మించారు. ఈ చిత్రం టీజర్‌ను హీరో శ్రీకాంత్ రిలీజ్ చేసి, "'ఓ చెలియా' మూవీ టీజర్ నాకు చాలా నచ్చింది. యంగ్ టీమ్ కలిసి ఈ సినిమాని తెరకెక్కించినట్టు అనిపిస్తోంది. నటీనటులకు, దర్శక, నిర్మాతలకు ఆల్ ది బెస్ట్" అని చెప్పారు. "హారర్, లవ్, యాక్షన్ నేపథ్యంలో రూపొందిన చిత్రం 'ఓ.. చెలియా'. ఇందులో ప్రేక్షకులను భయపెట్టించే అంశాలు చాలానే ఉంటాయి. ఈ ప్రేమ కథలోకి దెయ్యాలు ఎలా వచ్చాయి? వంటి ఆసక్తికరమైన అంశాలతో ఉత్కంఠ భరితంగా ఈ మూవీ సాగుతుంది. మంచు మనోజ్ చేతుల మీదుగా విడుదల చేసిన తొలి పాట వైరల్ అయ్యింది. త్వరలోనే ఈ చిత్రం విడుదల తేదీని ప్రకటించనున్నాం" అని చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రానికి కెమెరా: సురేష్ బాలా, సంగీతం: ఎంఎం కుమార్.


'ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదు. పేదింట్లో పుట్టిన ప్రతి ప్రతిభావంతుడు ఉన్నత చదువులు చదవాలి.'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4 వెల: ₹ 5.50

సంపుటి: 18 సంచిక: 185

గురువారం 25-9-2025

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



భగ్గుమన్న లద్దాఖ్

రాష్ట్ర హోదా డిమాండ్‌తో బంద్.. నలుగురి మృతి, 70 మందికి గాయాలు - 6లో



ఆ భూ భాగమంతా ఉక్రెయిన్‌కే

పోరాటానికి నాటో, ఈయూ సాయమందిస్తాయి: ట్రంప్ - 6లో



న్యూస్‌రీల్

రైల్వే ఉద్యోగులకు కానుక



రైల్వే ఉద్యోగులకు కేంద్రం తీపి కబురు చెప్పింది. దీపావళి సందర్భంగా రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్ ఇచ్చేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇందుకోసం కేంద్రం రూ.1,865 కోట్లు చెల్లించనుంది. 6లో

రూ. 15 వేల కోట్లతో వైద్య విద్య బలోపేతం



దేశంలో రూ.15,034.40 కోట్ల వ్యయంతో వైద్య విద్య విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీం ఫేజ్–3 కింద ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, ఆస్పత్రులు, పీజీ ఇన్‌స్టిట్యూట్‌లలో 5 వేల పీజీ సీట్లు, 5,023 ఎంబీబీఎస్ సీట్లు పెంచేందుకు నిర్ణయించింది. కాగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఇందుకు విరుద్ధంగా కూటమి ప్రభుత్వం.. ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు ధారాదత్తం చేస్తుండడం గమనార్హం. 6లో

తాబేదారుల కోసమే

మెడికల్ కాలేజీల పీపీపీ

శాసనమండలిలో ప్రభుత్వ తీరును నిలదీసిన ప్రతిపక్ష నేత బొత్స

ప్రజాస్వామ్యంలో ప్రజారోగ్యం ప్రైవేటీకరణా?.. దీనిని అడ్డుకునేందుకు ఎంతవరకైనా పోరాడతాం

ఏ సంస్థ తీసుకున్నా.. మేం అధికారంలోకి వచ్చాక రద్దు చేస్తాం

పీపీపీలో వ్యాపారం చేసుకోక, వాళ్ల డబ్బులు తెచ్చి పెడతారా?

విద్య, వైద్యం కమర్షియల్ అన్న ప్రభుత్వ ఆలోచనే దురదృష్టకరం.. ప్రజారోగ్యంపై రూ.10 వేల కోట్లు-రూ. 20 వేల కోట్లు ఖర్చు పెట్టడం ప్రభుత్వ బాధ్యత

8లో



మీడియాతో మాట్లాడుతున్న మండలి ప్రతిపక్ష నేత బొత్స. చిత్రంలో వైఎస్సార్‌సీపీ సభ్యులు

చంద్రబాబు ఎప్పుడు సీఎం అయినా ప్రైవేటీకరణ కోసం ప్రయత్నాలే

పీపీపీపై పునరాలోచన చేయకుంటే

చంద్రబాబు చరిత్ర హీనులే

ప్రభుత్వ తీరును నిరసిస్తూ మండలి నుంచి వైఎస్సార్‌సీపీ వాకౌట్

ప్రతి పండక్కీ నిరాశే



4 డీఏ బకాయిలు, ఐఆర్ ఇవ్వకుండా జాప్యమెందుకు చేస్తున్నారు?.. మా డబ్బులు మాకివ్వకుండా నిర్లక్ష్యమేంటి?

15 నెలలైనా చర్చలకు ఎందుకు పిలవట్లేదు?

టీడీపీ కూటమి సర్కార్‌పై రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు ఆగ్రహం 9లో

'సిట్' తీరు మోసపూరితం

కోర్టును వంచిస్తూ రాజకీయ పక్షపాతంతో వ్యవహరిస్తోంది

తప్పులు చేసిన సిట్.. ఏసీబీ కోర్టుపై నెపం వేస్తోంది

ఇప్పటి వరకు దర్యాప్తులో నిర్దిష్ట ఆధారాలు సేకరించలేదు

డీఫాల్ట్ బెయిల్ రద్దు కోసం సిట్ వేసిన పిటిషన్లు కొట్టేయండి

హైకోర్టుకు సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి నివేదన

9లో

మఫ్టీలో వెళ్లి.. పౌరుల అరెస్టులా?

యూనిఫాంలోనే వెళ్లాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు పట్టవా?

అవి మీకు వర్తించవని అనుకుంటున్నారా?

పోలీసులపై హైకోర్టు ఆగ్రహం



- సోషల్ మీడియా యాక్టివిస్టు సౌందరరెడ్డిని రాత్రి 7.30–8.45 మధ్య అరెస్ట్ చేశామంటున్నారు
- మరి ఆయన భార్య రాత్రి 7 గంటలకే ఎలా ఫిర్యాదు చేస్తారు?
- దీనిపై నిజాలను నిగ్గు తేలుస్తాం.. తాడేపల్లి పోలీస్‌స్టేషన్ సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తాం
- రాత్రి 7 గంటలకు లక్ష్మీప్రసన్న పోలీస్‌స్టేషన్‌లో ఉన్నట్లు కనిపిస్తే.. పోలీసులు అబద్ధాలు చెబుతున్నట్లే..
- 22 సాయంత్రం 5 నుంచి రాత్రి 12 వరకు సీసీటీవీ ఫుటేజీని మా ముందుంచండి
- పోలీసులకు హైకోర్టు ఆదేశం.. విచారణ శుక్రవారానికి వాయిదా
- ఈలోపు సౌందరరెడ్డిని స్వేచ్ఛగా వదిలేయాలని ఆదేశం.. ఆయన సెల్ టవర్ లొకేషన్ వివరాలు ఇవ్వాలని 'జియో'కు ఆదేశం

9లో

బరి తెగించిన బాబు ప్రభుత్వం

9లో

సోషల్ మీడియా కార్యకర్తలపై దాష్టీకం

అక్రమ కేసులతో విరుచుకుపడుతున్న సీఐడీ

ఒక్క ఎఫ్ఐఆర్‌తో అపరిమిత కేసుల నమోదుకు కుట్ర

TATA MOTORS
Connecting Aspirations

TATA



ఈ GST బచత్ ఉత్సవంలో TATA MOTORSని ఎంచుకోండి
స్పెషల్ పోస్ట్ GST ధర + ప్రతి కారు పై ఇప్పటివరకు ఉన్న ఉత్తమ ఆఫర్లు. ఇప్పుడే బుక్ చేయండి! ఆఫర్ 30 సెప్టెంబర్ 2025 వరకు మాత్రమే.

బిగ్గర్ సెలబ్రేషన్స్ విత్ బిగ్గెస్ట్ ఆఫర్స్. ఫోర్ లిమిటెడ్ పీరియడ్. హర్రీ!

Models	Reduction in Ex-Showroom Price (Up to INR Lakh)	New Ex-Showroom^^ Starting Price after GST (INR Lakh)	Additional Benefits* (Up to INR Lakh)	Total Benefits (Upto INR Lakh)*
Tiago	0.75	4.57	0.45	1.12
Tigor	0.81	5.48	0.55	1.36
Punch	1.07	5.49	0.55	1.62
Altroz	1.11	6.30	1.45	2.56
Nexon	1.54	7.31	0.53	2.07
Curvv	0.67	9.65	0.48	1.15
Harrier	1.44	13.99	0.60	2.04
Safari	1.48	14.66	0.60	2.08



book TATA Motors
BHARAT NCAP
GLOBAL NCAP

JASPER INDUSTRIES
Vijayawada: 7506024539; Kanuru: 8291096098; Machilipatnam: 9167063240

కార్యకర్తలకు అండగా నిలబడతాం

పార్టీ శ్రేణులకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ స్పష్టీకరణ



ప్రసంగిస్తున్న పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన పార్టీ నేతలు

సాక్షి, అమరావతి : వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు అండగా నిలబడతామని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. అన్యాయానికి గురైన ప్రతి కార్యకర్తకు డిజిటల్ బుక్ అండగా ఉంటుందని చెప్పారు. డిజిటల్ బుక్‌లో నమోదు చేసిన అంశాల మీద రేపు మనం అధికారంలోకి వచ్చాక ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేయిస్తామని స్పష్టం చేశారు. 'అన్యాయం చేసిన వాళ్లు రిటైర్ అయినా.. రాష్ట్రంలో లేకపోయినా.. సప్త సముద్రాల అవతల ఉన్నా అందరినీ పిలిపిస్తాం.. చట్టం ముందు నిలబెడతాం. తప్పు చేసిన వారికి శిక్ష పడేలా, ఈరోజు అన్యాయానికి గురైన వ్యక్తికి సంతోషం కలిగేలా అడుగులు వేస్తాం' అని హామీ ఇచ్చారు. వాళ్లేదో రెడ్ బుక్ అంటున్నారని.. రేపు డిజిటల్ బుక్ ఎలా ఉంటుందో వాళ్లందరికీ అర్థం కావాలన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన అధ్యక్షతన జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో వైఎస్సార్‌సీపీ డిజిటల్ బుక్‌ను వైఎస్ జగన్ ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీని స్థాపించి 14 ఏళ్లయ్యిందని.. పార్టీ ఇంత బలంగా ఉండటానికి కారణం కార్యకర్తలేనని పునరుద్ఘాటించారు. మొన్న జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఒక్కటే ఒక వైపు.. మిగిలిన పార్టీలన్నీ మరో వైపు ఉన్నా, 40 శాతం ఓట్లతో మనం గట్టిగా నిలబడటానికి కార్యకర్తలే కారణమని స్పష్టం చేశారు. 'ప్రతి కార్యకర్త డేటా నా దగ్గర ఉంటుంది. రేపు పార్టీ అధికారంలోకి వచ్చాక వాళ్లకు మంచి జరుగుతుంది. వారి ద్వారా ప్రజలకూ మేలు జరుగుతుంది. వారి చేతుల మీదుగానే ప్రజలకు ప్రభుత్వం నుంచి మంచి జరుగుతుంది' అని తేల్చి చెప్పారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని డిసెంబర్ 15 నాటికి పూర్తి చేయాలని నేతలకు దిశా నిర్దేశం చేశారు. వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

కార్యకర్తలే పార్టీకి బలం

- మన పార్టీ ఆవిర్భవించి 14 సంవత్సరాలు అయ్యింది. మనది యంగ్ పార్టీ. ఈ స్థాయిలో ఉన్న పార్టీ దేశంలో ఎక్కడా ఉండకపోవచ్చు. ఈ 14 ఏళ్ల కాలంలో పార్టీని నడిపించింది, పార్టీ ఇంత బలంగా ఉండటానికి కారణం కార్యకర్తలే. ప్రతి కార్యకర్త పార్టీని భుజాన వేసుకోబట్టే మనం బలంగా ఉన్నాం. మొన్న జరిగిన ఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీ ఒక్కటే ఒక వైపు, మిగిలిన అన్ని పార్టీలూ మరో వైపు ఉన్నాయి. అయినా 40 శాతం ఓట్లతో గట్టిగా నిలబడ్డామంటే కార్యకర్తలే కారణం.
- ఈ రోజు మీ అందరికీ చెప్పాలనుకున్న విషయం కూడా ఇదే. నేను ఈ గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తను.. ఈ గ్రామంలో నేను మహిళా విభాగం అధ్యక్షురాలిని.. ఈ గ్రామంలో నేను రైతు విభాగం అధ్యక్షుడిని.. యువత అధ్యక్షుడిని.. సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడిని.. ఈ గ్రామంలో నేను అనుబంధ విభాగం అధ్యక్షుడిని.. అంటూ గ్రామ స్థాయిలో మన పార్టీని ఓన్ చేసుకొని ఆ బాధ్యతలను భుజస్కంధాలపై వేసుకొని వాళ్ల కమిటీలు వాళ్లే వేసుకుంటే ఆ తర్వాత చంద్రబాబు నాయుడు కాదు కదా.. వాళ్ల నాయన తలుచుకున్నా కూడా వైఎస్సార్‌సీపీపై పోటీకి పనికి రాకుండా పోతాడు. అలాంటి గుర్తింపు ఇవ్వాలి. ప్రతి అభ్యర్థీ గెలవాలన్నదే నా తాపత్రయం. ఈసారి కచ్చితంగా గెలవాలి.

అనుబంధ విభాగాలు కీలకం

- ఇప్పటికే పార్టీ ఆర్గనైజింగ్ థీమ్, స్ట్రక్చర్‌ను చూస్తే.. ఈ 16 నెలల్లోనే ఎంతో డెవలప్ చేశాం. రీజినల్ కో ఆర్డినేటర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, పీఏసీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ అబ్జర్వర్లు ఉన్నారు. ప్రతి రెండు నియోజకవర్గాలకు పార్టీ రాష్ట్ర కార్యదర్శులను నియమించాం. నియోజకవర్గ ఇన్‌చార్జులు ఉన్నారు. వీరంతా జిల్లా కమిటీలు, మండల కమిటీలను బలోపేతం చేస్తూ అడుగులు వేస్తున్నారు.
- వీరితో పాటు అనుబంధ విభాగాలు పని చేస్తున్నాయి. ఈ అనుబంధ విభాగాలను జిల్లా స్థాయి నుంచి నియోజకవర్గాలకు, మండల స్థాయిలో అనుబంధ విభాగాల అధ్యక్షులు, వారికి సంబంధించిన కమిటీలు, గ్రామానికి సంబంధించి విలేజ్ కమిటీలతో పాటు ఏడు అనుబంధ విభాగాలను ఎంపిక చేసి బలోపేతం చేయాలి. వీరంతా కూడా ఎక్స్ అఫిషియో కింద గ్రామ కమిటీలో ఉంటారు.
- అలా కమిటీలు వేసుకున్న తర్వాత వాళ్లను మనం సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. వీరందరికీ ఐడీ కార్డులు ఇచ్చే కార్యక్రమం చేపట్టాలి. ఎప్పుడైతే ఈ ఐడీ కార్డు వాళ్ల జేబుల్లోకి వెళ్తుందో.. వాళ్లందరి డేటా నా వద్ద ఉంటుంది. వాళ్లను సాక్షాత్తు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గుర్తిస్తున్నాడు.
- ఈ రోజు గ్రామ స్థాయిలో పార్టీని లీడ్ చేసే వారిని.. రేపు మన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముందుపెట్టి.. వారి ద్వారా ప్రజలకు మంచి చేసే కార్యక్రమం చేస్తాను. అందరికీ ఒకటే చెబుతున్నా. ముందు మీ నియోజకవర్గంలో నియోజకవర్గ స్థాయి కమిటీలు వేయండి. తర్వాత మండల స్థాయిలో కమిటీలు.. ఆ తర్వాత నియోజకవర్గ స్థాయిలో అనుబంధ కమిటీల అధ్యక్షులను నియమించండి. తర్వాత మండల స్థాయిలో అనుబంధ కమిటీల అధ్యక్షులను నియమించండి. వాళ్ల వాళ్ల కమిటీ సభ్యులను తీసుకుంటారు. వాళ్లను మీ పర్యవేక్షణలో గ్రామాలకు పంపించండి. ప్రతి గ్రామానికీ మీరు కూడా వెళ్లండి. 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ' గురించి వివరించండి.

డిజిటల్ బుక్ ఆవిష్కరణ

- రాష్ట్రంలో అన్యాయానికి గురైన మన కార్యకర్తల కోసం మీ సమక్షంలో డిజిటల్ బుక్‌ను లాంచ్ చేస్తున్నాం. రాష్ట్రంలో ఎక్కడ, ఎవరికి ఏ అన్యాయం జరిగినా ఈ డిజిటల్ బుక్‌లో నమోదు చేస్తాం. రెండు రకాలుగా ఈ డిజిటల్ బుక్ పని చేస్తుంది.
- ఒకటి డిజిటల్ బుక్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయొచ్చు. అందుకోసం వెబ్‌సైట్‌లోకి ఎంటరై మీ ఫోన్ నంబర్ టైప్ చేయగానే ఓటీపీ వస్తుంది. దానిని ఎంటర్ చేయగానే లొకేషన్, కెమెరా పర్మిషన్ అడుగుతుంది. పర్మిషన్ ఇవ్వగానే, మీకు జరిగిన అన్యాయాన్ని అడుగుతుంది. ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్స్ అప్ లోడ్ చేసేందుకు సౌలభ్యం ఉంటుంది. మీరు ఎంటర్ చేసిన డేటా.. ఆ డిజిటల్ బుక్‌లో స్టోర్ అవుతుంది. ఇది ఒక పద్ధతి.
- రెండోది ఐవీఆర్ఎస్ విధానం. ఫోన్ నంబర్ 040–49171718 ద్వారా కూడా అన్యాయానికి గురైన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఈ నంబర్‌కు ఫోన్ చేసి డిజిటల్ బుక్‌లో ఫిర్యాదు చేయొచ్చు. మీరు ఫోన్ చేసిన వెంటనే బీప్ సౌండ్ వస్తుంది. ఫోన్ చేసిన వారు తాము ఏ నియోజకవర్గం వారో చెప్పాలి. తర్వాత ఎవరి మీద ఫిర్యాదు చేస్తున్నారో, జరిగిన అన్యాయం ఏమిటో.. వివరాలు చెప్పాలి. ఆ విధంగా ఆ నంబర్‌కు ఫోన్ చేయగానే దశల వారీగా సమాచారం తీసుకుంటారు.



డిజిటల్ బుక్ నమూనా

గ్రామ స్థాయిలో కమిటీల ఏర్పాటుకు టార్గెట్

- తుది దశలో గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు కావాలి. ఆ గ్రామంలో ఎవరు రైతు అధ్యక్షుడు.. ఎవరు మహిళా అధ్యక్షురాలు.. ఎవరు స్టూడెంట్ విభాగం అధ్యక్షుడు.. ఎవరు సోషల్ మీడియా అధ్యక్షుడు.. ఎవరు బీసీ అధ్యక్షుడు.. ఎవరు ఎస్సీ అధ్యక్షుడు.. అనే పేర్లను ఎంపిక చేయండి. అనుబంధ సంఘాల అధ్యక్షులు వారి కమిటీ సభ్యులను ఎంపిక చేసుకోవాలి.
- తర్వాత పేర్లను ఎంట్రీ చేస్తే.. వారంతా మన డేటాలో రిజిస్టర్ అవుతారు. ప్రతి కార్యకర్తను ఆ రకంగా ఎంపవర్ చేయగలగాలి. ఆ స్థాయిలో మీరు బలపడ్డారంటే.. మీరు గ్రామంలోకి వెళ్లగానే యూత్ అధ్యక్షుడి పేరు చెబుతారు. స్టూడెంట్ అధ్యక్షుడి పేరు చెబుతారు.. బీసీ అధ్యక్షుడి పేరు చెబుతారు.. సోషల్ మీడియా అధ్యక్షుడి పేరు చెబుతారు.. ఎస్సీ అధ్యక్షుడి పేరు, రైతు అధ్యక్షుడి పేరు, మహిళా అధ్యక్షురాలి పేరు చెబుతారు. మొత్తంగా గ్రామ పార్టీ అధ్యక్షుడితో కలిపి ఎనిమిది మంది పేర్లు మీరు టక టకా చెప్పగలుగుతారు. ఇలా చెప్పగలిగితే మీరు ఎలక్షన్ ఇంజినీరింగ్ చేసినట్లే.
- రేపు ఏ ఎన్నికలు వచ్చినా ఈ కమిటీలన్నీ చురుగ్గా పని చేస్తాయి. ఒక్క ఫోన్ కాల్‌తో పార్టీ ఇచ్చే మెసేజ్‌తో ఏ కార్యక్రమమైనా గ్రామంలో విస్తృతంగా చేపట్టగలుగుతారు. ఆర్గనైజేషన్ అంటే ఇది. ఇప్పటికైనా మీరొక టైం పెట్టుకోండి. డిసెంబర్ 15 కల్లా నాకు వారి పేర్లు ఇవ్వండి. దీనివల్ల మీరే విన్ అవుతారు. గ్రామాల్లోకి వెళ్లగలుగుతారు. ప్రతి గ్రామంలో ఆర్గనైజేషన్ మీ ఆధ్వర్యంలో నిలబడుతుంది.

ఈ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

సీఎం చంద్రబాబుపై నిప్పులు చెరిగిన వైఎస్ జగన్

> ఈ పెద్దమనిషి ఎన్నికలప్పుడు ఏం చెప్పి వచ్చాడు.. వచ్చాక ఏం చేస్తున్నాడు? అప్పట్లో సంపద సృష్టిస్తానని పదే పదే ప్రతి మీటింగ్‌లో చెప్పారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ మాత్రమే కాదు.. జగన్ చేసినవన్నీ కూడా చేస్తూ.. ఇంకా ఎక్కువే ఇస్తానన్నాడు. ఈ రోజు పరిస్థితి చూస్తే.. సంపద సృష్టించడం అంటే.. కేవలం తనకు, తన మనుషులకే సంపద సృష్టించడం అని తేటతెల్లం అయింది. రాష్ట్రానికి సంపద సృష్టించడం దేవుడెరుగు.. స్కామ్‌లు చేస్తూ ఉన్న సంపద ఆవిరి చేస్తున్న పరిస్థితి. మన ప్రభుత్వంలో అమలు చేసిన స్కీములన్నింటినీ రద్దు చేశారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్‌లు గాలికెగిరిపోయిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వం అనేది మంచి విద్యా వ్యవస్థను, ప్రతి పేదవాడికి అందుబాటులో మంచి వైద్య వ్యవస్థను ఏర్పాటు చేస్తుందని అనుకుంటాం. రైతుకు అండదండగా ఉంటుందనుకుంటాం. లా అండ్ ఆర్డర్ బ్రహ్మాండంగా ఎలాంటి వివక్ష లేకుండా ఉండాలని, అలాంటి పరిస్థితి ప్రభుత్వంలో ఉంటుందని ఎవరైనా ఆశిస్తారు. ఓట్లు వేసినప్పుడు ఎవరైనా ఇవన్నీ కోరుకుంటారు. కానీ ఇప్పుడు విద్య, వైద్యం, వ్యవసాయం, లా అండ్ ఆర్డర్.. ఇలా ఏది తీసుకున్నా, కనపించేది తిరోగమనమే. - వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారు. చంద్రబాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ అని ప్రజలకు అర్థమైందన్నారు. సంపద సృష్టించి, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు అమలు చేస్తానని ఎన్నికల్లో చెప్పిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక స్కామ్‌లు చేస్తూ, ఉన్న సంపదను ఆవిరిచేస్తూ.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను సైతం రద్దు చేశారని మండిపడ్డారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు అమలు చేయకపోయినా, అమలు చేసినట్లు గోబెల్స్ ప్రచారం చేస్తూ విజయోత్సవాలు జరిపిస్తున్నారని దెప్పిపొడిచారు. ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెల్లుబుకుతున్న నేపథ్యంలో చంద్రబాబు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని, పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని దుయ్యబట్టారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం తన అధ్యక్షతన జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో రీజినల్ కో–ఆర్డినేటర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, పీఏసీ మెంబర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు, రాష్ట్ర కార్యదర్శులు (కో–ఆర్డినేషన్), రాష్ట్ర కార్యదర్శుల (పార్లమెంటు)ను ఉద్దేశించి వైఎస్ జగన్ మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయ అంశాలపై చర్చించి.. భవిష్యత్ కార్యాచరణపై వారికి దిశా నిర్దేశం చేశారు. సజావుగా ఎన్నికలు జరిగితే డిపాజిట్లు కూడా దక్కవని చంద్రబాబుకు తెలుసని.. అందుకే సజావుగా ఎన్నికలు జరపడని.. కాబట్టి మీరందరూ ఇంకా గట్టిగా నిలబడి, పోరాడాల్సిన అవసరం ఉందని పార్టీ నేతలకు మార్గ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో వ్యతిరేకత

- ఇప్పటికే ఈ ప్రభుత్వం మీద ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత కనిపిస్తోంది. ఇది ప్రతి ఇంట్లోనూ, ప్రతి గ్రామంలోనూ కనిపిస్తోంది. సంపద సృష్టిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి, ఉన్న సంపదను ఆవిరి చేస్తున్నారు.
- ఇప్పుడు రాష్ట్రంలో ఎవరిని కదిలించినా 'ఈ ప్రభుత్వం మాకొద్దు బాబోయ్' అంటున్నారు. ఇది నిజంగా వాస్తవం.

పథకాలు మాయమైపోయాయి

- ఈమధ్య ఈ పెద్ద మనిషి సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ అనంతపురంలో విజయోత్సవ సభ పెట్టబోతున్నప్పుడు వాళ్ల పాంప్లెట్ పేపర్‌లో ఒక అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చాడు. ఎన్నికలప్పుడు ఇచ్చిన అడ్వర్టైజ్‌మెంట్‌కు, ఈ అడ్వర్టైజ్‌మెంట్‌కు మధ్య స్పష్టమైన తేడా ఉంది. కొన్ని పథకాలను ఎగ్గొట్టేశారు. ఇప్పుడు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంశాలు మారిపోయాయి.



సూపర్ సిక్స్ హామీలపై చంద్రబాబును నిలదీస్తున్న వైఎస్ జగన్

- యువతకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి, ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500, ఏడాదికి రూ.18 వేలు.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ మొన్నటి అడ్వర్టైజ్‌మెంట్‌లో కనిపించలేదు.
- సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అమలు చేసేశామంటూ అడ్వర్టైజ్‌మెంట్స్‌లోని అంశాలను మార్చేసి అన్నీ చేసేశాం అంటూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. ఈ స్థాయిలో మోసం చేసే వారు ప్రపంచ చరిత్రలో మరొకరు ఉండరు.

ఇంటింటికీ బాండ్లు, సంతకాలతో ప్రతిజ్ఞలు

- ఎన్నికలప్పుడు ప్రతి ఇంటికీ బాండ్లు పంపించారు. బాండ్లకు సంబంధించి ప్రతి ఫోన్‌కు ఓటీపీ వస్తుంది. దాన్ని ఎంటర్ చేస్తే అది ఓపెన్ అవుతుంది. అందులో మీకు ఆడబిడ్డ నిధి కింద ఇంత, తల్లికి వందనం కింద ఇంత, అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు, యువగళం (నిరుద్యోగ భృతి) కింద నెలకు రూ.3 వేలు, ఏడాదికి రూ.36 వేల చొప్పున.. ఆ కుటుంబానికి ఏటా ఇంత మొత్తం ఇస్తామంటూ బాండ్లు ఇచ్చారు.
- ఇంకా 'చంద్రబాబు నాయుడు అనే నేను అధికారంలోకి వచ్చాక, భవిష్యత్ గ్యారెంటీలోని హామీలను త్రికరణ శుద్ధితో నెరవేరుస్తానని, ఎలాంటి వివక్ష లేకుండా, నిబంధనలు విధించకుండా అమలు చేయడంతో పాటు, మన రాష్ట్ర అభివృద్ధికి పునరంకితమవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. 2024 జూన్ నుంచి ఈ మొత్తం మీ అకౌంట్‌లో జమ చేయబడుతుంది'.. అంటూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫోటోలు, వారి సంతకాలతో కూడిన ప్రతిజ్ఞా పత్రాలు ఇంటింటికీ పంపించారు.

వాస్తవంగా ఏం చేశారంటే..

- సూపర్ సిక్స్, సూపర్ సెవెన్‌లో కొన్నింటిని కొద్దో గొప్పో అమలు చేసినా, వాటిని కూడా అందరికీ ఇవ్వకుండా కొద్ది మందికి మాత్రమే ఇచ్చారు. పీఎం కిసాన్‌తో సంబంధం లేకుండా అన్నదాత సుఖీభవ కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి.. ఆ తర్వాత పీఎం కిసాన్‌తో కలిపే రూ.20 వేలు ఇస్తామన్నారు. మొదటి ఏడాది ఎగ్గొట్టారు. ఆ తర్వాత రెండేళ్లకు కలిపి రూ.40 వేలకు గాను రూ.5 వేలే ఇచ్చారు.
- ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అన్నారు. రెండేళ్లకు కలిపి ఆరు సిలిండర్లకు ఇచ్చింది ఒక్కటే. అది కూడా కొందరికే. రాష్ట్రంలో ఎక్కడికైనా బస్సు ప్రయాణం ఫ్రీ అన్నారు. కానీ అది కొన్ని బస్సులకే పరిమితం చేశారు. మనం ఇచ్చిన అమ్మ ఒడి పేరు మార్చి తల్లికి వందనం అన్నారు. ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేల చొప్పున ఇస్తామన్నారు. చివరికి 30 లక్షల మంది పిల్లలకు కట్ చేశారు. రూ.15 వేలు ఇస్తానన్నది కాస్తా రూ.13 వేలు చేశారు. అదీ పూర్తిగా ఇవ్వలేదు. కొందరికి రూ.10 వేలు, ఇంకొందరికి రూ.9 వేలు, మరి కొందరికి రూ.8 వేలు మాత్రమే ఇచ్చారు. ఇలా చంద్రబాబు పాలనలో ప్రతి అడుగులోనూ మోసం, అబద్ధమే కనిపిస్తోంది.

రైతులకు అంతులేని కష్టాలు

- వ్యవసాయానికి సంబంధించి ఏ పంటకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. యూరియా దొరకని దుస్థితి. మార్కెట్‌లో బ్లాక్ చేసేశారు. రేట్లు పెంచేశారు. దళారీలతో ఈ ప్రభుత్వం చేతులు కలిపినందువల్లే ఈ దుస్థితి. ప్రైవేటుకి కోటా పెంచేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (ప్యాక్స్)కు వచ్చే సరుకును వీళ్ల కార్యకర్తలు ఎత్తడం మొదలుపెట్టారు. ఆర్బీకేలను నిర్వీర్యం చేశారు. ఈ–క్రాప్ అనేది కనపడకుండా పోయింది. రైతన్నకు ఉచిత పంటల బీమా ఎగిరిపోయిన పరిస్థితి. కనీసం క్రాప్ ఇన్సూరెన్స్ డబ్బులు కూడా పోయిన సంవత్సరం ఈ ప్రభుత్వం కట్టలేదు. మన ప్రభుత్వ ఐదేళ్లలో ఏనాడన్నా ఇలాంటి పరిస్థితి రైతు చూశాడా?
- మన ప్రభుత్వంలో ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు రావడమే కాకుండా, రైతులకు ఆర్బీకేల ద్వారా, ఈ క్రాప్ ద్వారా మద్దతు ధర కన్నా రూపాయి తక్కువ ఇచ్చిన పరిస్థితి ఎక్కడా లేదు. ఇంకా జీఎల్టీ (గన్నీ బ్యాగ్స్, లేబర్, ట్రాన్స్‌పోర్టేషన్) కింద అదనంగా ఎకరాకు దాదాపు రూ.10 వేలు ఇచ్చిన పరిస్థితులు మన ప్రభుత్వంలో కనిపించాయి.

ఈ ధాన్యం ప్రజలు తినరట..

- రైతులు పండించిన ధాన్యం తినే పరిస్థితుల్లో ప్రజలు లేరని ఈ పెద్దమనిషి చంద్రబాబునాయుడు చెప్తాడు. అందుకే ధాన్యానికి గిట్టుబాటు ధర లేదంటున్నాడు. ఈ ధాన్యమంతా ఇథనాల్ (లిక్కర్‌లో వినియోగించే) తయారు చేసే దానికి వాడతారంటున్నాడు. అంటే రాబోయే రోజుల్లో కూడా ధాన్యం సేకరణలో నా విధానం ఇదేనని చెబుతున్నట్టేగా? ధాన్యానికి ఇంకెప్పుడూ గిట్టుబాటు ధర రాదు.. పండించడం మానేయండి.. అని చెబుతున్నాడు.
- కందులు, మినుములు, పెసలు, సజ్జలు, మిర్చి, పొగాకు, ఉల్లి, అరటి, టమాటా, కోకో, చీనీ, మామిడి.. ఇలా ఏ పంటకూ ఈ రోజు గిట్టుబాటు ధర లేదు. కారణం.. దగ్గరుండి ఆర్బీకే వ్యవస్థను, ఈ క్రాప్‌ను నిర్వీర్యం చేయడమే.
- నాడు మన ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు జోక్యం చేసుకుంటూ రూ.7,800 కోట్లు ఖర్చు చేసి కొనుగోలులో కాంపిటీషన్ క్రియేట్ చేసి రైతులకు తోడుగా నిలిచాం.

అధ్వానంగా విద్యా రంగం

- విద్యా రంగంలో నాడు–నేడు పనులు ఆగిపోయాయి. టోఫెల్ చదువులు గాలికి ఎగిరిపోయాయి. గోరుముద్ద నీరుగారిపోయింది. 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లు ఇచ్చే కార్యక్రమం గాలికి ఎగిరిపోయింది. ఇంగ్లిష్ మీడియం చదువులు పిల్లలకు ఎండమావి అయ్యాయి. ఇవన్నీ పక్కన పెడితే.. పెద్ద చదువులు చదువుతున్న పిల్లలకు ఏ త్రైమాసికం అయిపోతే ఆ త్రైమాసికానికి వెంటనే మన ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చాం. విద్యా దీవెన, వసతి దీవెన పథకాలను మన ప్రభుత్వం గొప్పగా అమలు చేసింది.
- 2024 జనవరి–మార్చి త్రైమాసికానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎన్నికల కోడ్ వల్ల ఆగిపోయింది. ఆ తర్వాత చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఏర్పడింది. అంతే.. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఫినిష్. అప్పటి నుంచి ఈ సెప్టెంబరు వరకు 7 క్వార్టర్స్‌కు సంబంధించి, ఒక్కో క్వార్టర్‌కు రూ.700 కోట్లు.. ఇలా మొత్తం రూ.4900 కోట్ల బకాయిలు ఉన్నాయి. కానీ, ఈ పెద్దమనిషి రూ.700 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నాడు.
- గత ఏడాది ఏప్రిల్‌లో ఎన్నికల కోడ్ వల్ల జగనన్న వసతి దీవెన ఆగిపోయింది. వసతి దీవెన కింద ఏటా రూ.1,100 కోట్లు ఇవ్వాలి. గత ఏడాది ఎగ్గొట్టారు. ఈ ఏడాది కూడా ఇవ్వడం లేదు. అలా వసతి దీవెన కింద ఈ ప్రభుత్వం రూ.2,200 కోట్లు ఇవ్వాల్సి ఉంటే ఇచ్చింది సున్నా. ఈ రోజు పిల్లల చదువులు ఆగిపోతున్న పరిస్థితి.

వైద్య రంగం నిర్వీర్యం

- ఆరోగ్యశ్రీలో మన ప్రభుత్వంలో రూ.25 లక్షల వరకు ప్రతి పేదవాడు దర్జాగా ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి వైద్యం చేయించుకున్నారు. ఆ రోజు 3 వేలకు పైగా ప్రొసీజర్లకు వైద్యం ఉచితంగా అందించాం. ఈ పెద్ద మనిషి ఆరోగ్యశ్రీకి గత 16 నెలలుగా బిల్లులు చెల్లించకుండా బకాయిలు పెట్టారు. ఆరోగ్యశ్రీ నడపాలంటే ప్రతి నెలా రూ.300 కోట్లు అవసరం. ఈ 16 నెలల్లో దాదాపు రూ.4 వేల కోట్లు బకాయి పెట్టారు. దాంతో నెట్‌వర్క్ ఆస్పత్రులు బోర్డు తిప్పేశాయి. పేదవాడు వైద్యం కోసం ఈరోజు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లలేని పరిస్థితి.

మెడికల్ కాలేజీల అమ్మకం అత్యంత హేయం

- ఈ రోజు చంద్రబాబు మెడికల్ కాలేజీలను అమ్మకానికి పెట్టాడు. బుద్ధి, జ్ఞానం ఉన్నవాడు ఎవడైనా గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు అమ్మాలని ఆలోచన చేస్తాడా? అలాంటి వ్యక్తి ప్రపంచంలో ఎవరూ ఉండరు. ఎక్కడైనా మెడికల్ కాలేజీలు, స్కూళ్లు, ఆస్పత్రులు, ఆర్టీసీ బస్సులను ప్రభుత్వాలే ఎందుకు నడుపుతాయో అందరూ ఆలోచించాలి. గవర్నమెంట్ వాటిని నడపకపోతే నారాయణ, చైతన్య లాంటి స్కూళ్లలో పేదలు తమ పిల్లలను చదివించగలిగే పరిస్థితి ఉండదు. గవర్నమెంట్ ఆస్పత్రులు లేకపోతే పేదలకు ఉచితంగా వైద్యం అందడం సాధ్యమేనా?. గవర్నమెంట్ బస్సులు నడపకపోతే ప్రజలు ప్రైవేటు బస్సుల్లో ప్రయాణించగలరా? అందుకోసమే దేశ వ్యాప్తంగా గవర్నమెంట్ ఆధ్వర్యంలో స్కూళ్లు, ఆసుపత్రులు, బస్సులు నడుపుతున్నారు.
- ఆ రోజు రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ఒక గవర్నమెంట్ టీచింగ్ ఆస్పత్రిని తీసుకువచ్చాం. అంటే ప్రతి జిల్లాలోనూ ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని తీసుకువచ్చాం. ఈ టీచింగ్ ఆస్పత్రుల్లో పనిచేసే ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీ మెడికల్, ఎంబీబీఎస్ విద్యార్థులు, నర్సులు, వివిధ సేవలు చేసే వ్యక్తులు మెడికల్ కాలేజీలో అందుబాటులో ఉంటారు. అంతమంది అందుబాటులో ఉంటారు కాబట్టి పేదవాడికి మెరుగైన వైద్యం అందుతుంది. అలాంటి గొప్ప విప్లవాన్ని మన ప్రభుత్వంలో తీసుకువచ్చాం.
- మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉంటాయి. మన పిల్లలు చాలా మంది వైద్య విద్యను అభ్యసించే అవకాశం ఉంటుంది. మిగిలిన వారికి కూడా ప్రైవేట్‌తో పోలిస్తే తక్కువ రేటుకే సీట్లు ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో అందుబాటులో ఉంటాయి. ఇది రెండో అడ్వాంటేజ్. ఇలాంటి కార్యక్రమాన్ని.. చంద్రబాబు స్కామ్‌ల కోసం దుర్వినియోగం చేస్తూ.. ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు రూ.5 వేల కోట్లు ఖర్చు చేయలేక చేతులెత్తేశాడు.
- రూ.8 వేల కోట్లతో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను మొదలుపెట్టి మన హయాంలోనే ఐదు మెడికల్ కాలేజీలను పూర్తి చేసి జాతికి అంకితం చేశాం. మరో రెండు కాలేజీలు పులివెందుల, పాడేరు చంద్రబాబు ప్రభుత్వం రాకముందే ప్రారంభోత్సవానికి సిద్ధం చేశాం. వాటికి కూడా అనుమతులు వచ్చాయి. దాదాపుగా 17 కాలేజీలను మనం మొదలుపెట్టి వాటిలో 7 కాలేజీలను పూర్తి చేయగలిగాం. ఇంకో రూ.5 వేల కోట్లు అంటే, ఏడాదికి రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేస్తే ఈ కాలేజీలన్నీ పూర్తి అవుతాయి కదా.. కానీ చంద్రబాబు అందుకు సిద్ధంగా లేరు.
- రోగికి చికిత్స తర్వాత విశ్రాంతి సమయంలో డాక్టర్లు సూచించినంత కాలం రోజుకు రూ.225 లేదా నెలకు రూ.5 వేల చొప్పున ఇచ్చి మన ప్రభుత్వంలో గొప్ప సహాయంగా ఆరోగ్య ఆసరా కార్యక్రమాన్ని అమలు చేశాం. సంవత్సరానికి రూ.450 కోట్లు ఖర్చు అయ్యే ఈ కార్యక్రమానికి ఈ 16 నెలల్లో అయ్యే ఖర్చు దాదాపు రూ.600 కోట్లు ఉంటుంది. కానీ చంద్రబాబు ఈ పథకానికి ఇచ్చింది సున్నా.


అమరావతికి రూ.2 లక్షల కోట్లట!

- చంద్రబాబు ప్రాజెక్టు రిపోర్టు ప్రకారమే అమరావతి నిర్మాణానికి రూ.లక్ష కోట్లు కావాలంటున్నాడు. మొదటి దఫా 50 వేల ఎకరాలను డెవలప్ చేయడానికి ఎకరాకు రూ.2 కోట్ల చొప్పున మౌలిక వసతుల కల్పనకు ఖర్చవుతుందంటున్నారు. ఇది రోడ్లు, డ్రైనేజీ, కరెంట్ కోసం మాత్రమే. గత చంద్రబాబు ప్రభుత్వంలో వీటి కోసమే రూ.5 వేల కోట్లు ఖర్చు చేశాడు. ఇంకా రూ.95 వేల కోట్లు ఎక్కడి నుంచి తీసుకొచ్చి ఖర్చు చేస్తారు?
- ఈ డబ్బంతా ఎక్కడి నుంచి తెస్తారని ప్రజలు ప్రశ్నిస్తుంటే, ఈ పెద్ద మనిషి చంద్రబాబు ఇంకా 50 వేల ఎకరాలు కావాలంటున్నాడు. ఈ 50 వేల ఎకరాలకు మరో లక్ష కోట్లు కావాలని ఎస్టిమేషన్ వేశాడు. మొత్తంగా రూ.2 లక్షల కోట్లు ఎక్కడి నుంచి తెస్తావు? రూ.5 వేల కోట్లు ఖర్చు చేయడానికి డబ్బు లేదట! చంద్రబాబూ అసలు నీవు మనిషివేనా? ఇక లా అండ్ ఆర్డర్ గురించి నేను చెప్పాల్సిన పని లేదు.

అంతులేని అవినీతి.. యథేచ్ఛగా దోపిడీ

- కూటమి పాలనలో అవినీతి లేనిది ఎక్కడో చెప్పాలి. మద్యం, ఇసుక, లాటరైట్, బాక్సైట్, క్వార్ట్ జ్, సిలికా, మట్టి దేన్నీ వదలడం లేదు. ప్రతి నియోజకవర్గంలో పేకాట క్లబ్‌లు. కుటుమిషన్ల నుంచి మొదలు పెడితే.. ఎకరా భూమి 90 పైసలే. మన ప్రభుత్వంలో రూ.2.40 చొప్పున యూనిట్ విద్యుత్ కొనుగోలు చేస్తే, వీళ్లు అదే యూనిట్ రూ.4.60తో కొనేందుకు ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఏది చూసినా స్కామ్‌లే.
- మన హయాంలో ప్రభుత్వ ఖజానాకు ఇసుక ద్వారా ఏటా రూ.750 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ రోజు ఖజానాకు రూపాయి కూడా రావడం లేదు. ఇసుక రేటు మాత్రం మన హయాంలో కన్నా డబుల్ అయ్యింది. ఆ ఆదాయం టీడీపీ నేతల జేబుల్లోకి వెళ్తోంది. జీఎస్టీ ఎందుకు తగ్గుతుందంటే.. రాష్ట్ర ఖజానాకు ఆదాయం తగ్గబట్టే కదా?
- చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లో రూ.2 లక్షల కోట్ల అప్పు చేశారు. ఇది మనం ఐదేళ్లలో చేసిన అప్పుల్లో 57 శాతం. కొత్తగా స్కీమ్‌లు లేవు, పాత స్కీమ్‌లన్నీ రద్దు చేశారు. మరి ఈ డబ్బంతా ఎక్కడికి పోతోంది.. ఎవరి జేబుల్లోకి పోతోంది?


TRUE VALUE
MARUTI SUZUKI
1 సంవత్సరం వారంటీ వరకు ప్రీ-ఓన్డ్ కారు కొనండి.
TRUE VALUE ని అనుభవించండి
MARUTI SUZUKI
TRUE VALUE
CELEBRATING
60Lakh
STORIES OF TRUST
App Store
Google play
ఇక్కడ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి.
376 నాణ్యతా చెక్ పాయింట్లు
ధృవీకరించబడిన కారు వివరాలు*
1 సంవత్సరం వరకు వారంటీ మరియు 3 ఉచిత సేవలు*
*నియమాలు మరియు షరతులు వర్తిస్తాయి. Verified Car History మరియు Warranty కేవలం True Value చే ధృవీకరించబడిన కార్లపై మాత్రమే వర్తిస్తుంది. ఉచిత సేవలు లేబర్ ఛార్జీలపై మాత్రమే వర్తిస్తాయి. గ్లాస్ పై నలుపు ఛాయలు లైటింగ్ ప్రభావం వలన కలిగింది. ఉపయోగించిన చిత్రాలు కేవలం ఉదాహరణ లక్ష్యాలు కోసం మాత్రమే.
సందేహాలు కోసం 1800 102 1800కి కాల్ చేయండి | లేదా www.marutisuzukitruevalue.comని సందర్శించండి.
TRUE VALUE CERTIFIED
VIJAYAWADA: ANDHRA PRABHA COLONY: MITHRA AUTO AGENCY: 7337540033. 8886063544 | VARUN MOTORS: RING ROAD: 9885701729 ENIKEPADU: 9885104222, 9885706831 | KANURU: SANTOSH AUTO: 7799787967 | ELURU: REDDY & REDDY MOTORS: 9533290285 | BHIMAVARAM: NOVELTY REDDY & REDDY MOTORS: 9948424555 | GUNTUR: JAYALAKSHMI AUTOMOTIVES: 7396669031 | NELLORE: VISHNU CARS: 7995088876 | BHARGAVI AUTOMOBILES: 9848357778 | ONGOLE: JAYALAKSHMI AUTOMOTIVES: 9949033433.


Hero
125M
CELEBRATING 125 MILLION CUSTOMERS
వచ్చింది పండుగ
హీరో పై సవారిగా
GST లాభాలు
పరిమిత కాల ఆఫర్‌లు
ఉత్పత్తులు | ఎక్స్-షోరూం ధర | GST లాభాలు
PASSION+ | ₹81 991 ₹75 583# | ₹6 408
GLAMOURX | ₹91 999 ₹84 809# | ₹7 190
+ కార్పొరేట్ డిస్కౌంట్ ₹2 200~ వరకు
+ ఇన్‌స్టంట్ డిస్కౌంట్ ₹10 000^ వరకు క్రెడిట్ కార్డ్
pine labs
+ రోజువారీ EMI ₹75$ నుండి ప్రారంభం
డౌన్ పేమెంట్ ₹1 999$ నుండి ప్రారంభం
INDIA'S FIRST 5 YEAR WARRANTY *Conditions apply
Hero GoodLife గెలవడానికి అవకాశం మరియు 100% క్యాష్‌బ్యాక్ 24 క్యారెట్ బంగారు నాణెం అనేక ఇతర హామీ ప్రయోజనాలు పొందండి*
Also available on Flipkart amazon.in
Hero MotoCorp Ltd. Regd. Office: The Grand Plaza, Plot No.2, Nelson Mandela Road, Vasant Kunj Phase - II, New Delhi - 110070, India. I CIN: L35911DL1984PLC017354 I For further information, contact your nearest Hero MotoCorp authorized outlet or visit us on www.HeroMotoCorp.com. Accessories and features shown may not be a part of standard fitment. Always wear a helmet while riding a two-wheeler. ~Offer amount and combination of offer may vary for model/variant and states and it is applicable on select models only, for a limited time period or till stock lasts. $Finance offer is at the sole discretion of the Financier, subject to its respective T&Cs, Available at select dealerships. ^T&C apply, Offer available only on limited stores. *Limited period offer, T&C apply. As per cumulative dispatch numbers till August 2025. #Ex-showroom price of Passion+ and GlamourX in Andhra Pradesh.
TOLL FREE 1800 266 0018
AUTHORISED DEALERS – VIJAYAWADA - SAI SWARNIKA MOTORS – 9289923145, PAYAKAPURAM Ph: 9542812341. R.M HERO, Ph: 9289922430, Bhavanipuram Ph: 8790994368, Vnagar Ph: 9676833345. GUDIWADA - Sri Lakshmi Hero, Ph: 9289922604. Associate Dealer: JAGGAYYAPET: 07949294497 VIJAYAWADA: 07949292160 IBRAHIMPATNAM: 9393882388 NUZVID: 8143059341. Also Available at: MYLAVARAM: 9542951111 NANDIGAMA: 07949294511 ONE TOWN VIJAYWADA: 8790994366 TIRUVUR: 9491765548 KANCHIKACHERLA: 9398931447 VISANNAPETA: 8520802819 GOMPALAGUDEM: 9966667866. KAIKALUR: 07949294510 BANTUMILLI: 9803874999 VUYYURU: 9959094835 KUCHIPUDI: 07949294515 AVANIGADDA: 9440143424 MACHILIPATNAM: 8977336336.



“ వైఫల్యం అంటే ఓడిపోవటం కాదు.
మళ్లీ ప్రయత్నించకపోవటం!
– ప్రొ॥ సతీశ్ ధావన్, ఏరో స్పేస్ ఇంజినీరు

సాక్షి
గురువారం, 25 సెప్టెంబర్ 2025

ట్రంప్ అధికప్రసంగం!

అమెరికా అధ్యక్షుడై ఎనిమిది నెలలు దాటుతున్నా అధ్యక్ష ఎన్నికల మనఃస్థితి నుంచి డోనాల్డ్ ట్రంప్ ఇంకా బయటపడినట్టు లేరు. అడ్డగోలు హామీలూ, ఆర్భాటపు ప్రకటనలూ, స్వోత్కర్షలూ, శాపనార్థాలూ ఏ దేశ ఎన్నికల ప్రచార సభల్లోనైనా రివాజు. కానీ న్యూయార్క్‌లో మంగళవారం జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశ సందర్భంలో అవన్నీ ట్రంప్ నోట వినబడ్డాయి. 150 దేశాల అధినేతలూ, వారి ప్రతినిధులూ ఇందులో పాల్గొంటున్నారు. తనకిచ్చిన 15 నిమిషాల వ్యవధిని అతిక్రమించి ట్రంప్ దాదాపు గంటసేపు వారినుద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రసంగం ఆద్యంతం గమనిస్తే ఆయన అమెరికా అధ్యక్షుడిగా కాక వ్యక్తిగత హోదాలో మాట్లాడారని, సభాసదులు ఓటర్లనే భావనలోనే ఆయనున్నారనిపిస్తుంది. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ వైఫల్యాలను ప్రస్తావించటం మొదలుకొని, తాను సాధించాననుకుంటున్న విజయాలను ఏకరువు పెట్టడం వరకూ ఆయన దేన్నీ వదల్లేదు. పర్యావరణం, పునర్వినియోగ ఇంధన వనరులు వగైరాలన్నీ మోసగాళ్ల పన్నాగమని ట్రంప్ నిశ్చితాభిప్రాయం. వాటిని అమలుచేసే వాళ్లంతా బుద్ధిహీనులని ఆయన వ్యాఖ్యానించారు. ఉద్రిక్తతలను తగ్గించటంలో, యుద్ధాలను నివారించటంలో సమితిసహా అన్ని సంస్థలూ విఫలమైతే, తాను ఒంటిచేత్తో ఏడు యుద్ధాలను ఆపానని ప్రకటించుకున్నారు. యథావిధిగా భారత్–పాక్ యుద్ధం కూడా ఈ జాబితాలో వుంది. దీంతో సహా ఆయన ప్రస్తావించిన ఏ అంశానికీ ఆధారాల్లేవు.

ఏటా సెప్టెంబర్‌లో సమితి సర్వసభ్య సమావేశాలు జరగటం, ధరిత్రి ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించటం ఆనవాయితీ. ఈసారి సంస్థ 80వ సంస్థాపక దినోత్సవం సమీపిస్తున్నందున 'కలిసుంటేనే మెరుగ్గావుంటాం' అనే అంశం ప్రాతిపదికగా 'శాంతి, అభివృద్ధి, మానవహక్కులు' తదితర విషయాలపై అధినేతలంతా ప్రసంగించాలి. ప్రాతిపదిక అంశం మొదలుకొని దేనిపైనా ట్రంప్‌కు ఏకీభావం లేదు. అసలు ఆయన వ్యవహరిస్తున్న తీరుకూ, అక్కడ చర్చిస్తున్న అంశాలకూ చుక్కెదురు. మానవ నాగరికతా ప్రస్థానానికి మూలకారణమైన వలసలంటేనే ఆయనకు ఏహ్యభావం. సరిహద్దుల్ని మూసివేసి, బయటివారు రాకుండా కట్టడి చేయాలని యూరప్ దేశాలకు ఆయన హితబోధ చేశారు. స్వాభిమానంగల దేశాలన్నీ తమ సంస్కృతి, సంప్రదాయాలతో, మతంతో సంబంధంలేనివారి నుంచి ప్రజలనూ, సమాజాలనూ రక్షించుకునే హక్కుండాలని ఆయన చెప్పిన మాట ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎందుకంటే ఆయన పూర్వీకులు జర్మన్ సంతతివారు. అసలు అమెరికాయే వలసదారుల దేశం. ఆ వలసదారులు పొట్టపోసుకోవడానికి వచ్చిన వారు కాదు. మూలవాసులైన అనేక జాతుల వారిని సమూలంగా తుడిచిపెట్టినవారు.

మొన్నీమధ్యే బ్రిటన్ వెళ్లి ఘనమైన రాజవంశ ఆతిథ్యం స్వీకరించి, ఆ దేశాన్ని పొగడ్తలతో ముంచెత్తిన ట్రంప్ సమితి ప్రసంగంలో మాత్రం దాన్ని దుయ్యబట్టారు. వలసలను అడ్డుకోలేక పోతున్నదని ఆ దేశంపై ట్రంప్ అభియోగం. చట్టబద్ధ వలసలను సైతం నేరంగా పరిగణించటం, వేరే దేశాల వారెవరూ వుండటానికి వీల్లేదన్న రీతిలో మాట్లాడటం ఆశ్చర్యకరం. ప్రపంచ కుబేరుడైన ఎలాన్ మస్క్ తాను హెచ్1బి వీసాతోనే వచ్చానని స్వయంగా ప్రకటించుకున్నారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, ఆల్ఫాబెట్ చీఫ్ సుందర్ పిచాయ్‌లు సైతం ఆ వీసాతో ప్రవేశించినవారే. ఈ ముగ్గురూ లక్ష కోట్ల డాలర్ల టర్నోవర్‌గల వ్యాపారాలను నిర్వహిస్తున్నారు. అమెరికా అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నారు. అయినా ట్రంప్‌కు వలసలు ససేమిరా ఇష్టం ఉండవు.

గతకాలపు అమెరికా అధ్యక్షుల ఆచరణ ఎలావున్నా ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో వారి ప్రసంగాలు గంభీరంగా ఉండేవి. ఈ ప్రపంచానికి చోదకశక్తి తామేనన్న అభిప్రాయం కలిగించటానికీ, తమతోనే భవిష్యత్తుందని చెప్పటానికీ ప్రయత్నించేవారు. ట్రంప్ అందుకు భిన్నం. ప్రపంచదేశాలపై నిందలేయటం, అమెరికా కష్టాలకు వారంతా కారణమన్నట్టు మాట్లాడటం ఆయనకు రివాజు. ఆయన తాజా ప్రసంగం కూడా ఆ కోవలోనే సాగింది. తమ మాట చెల్లుబాటు కావటంలేదన్న ఉక్రోషంతో ఆయన సమితిని డొల్లసంస్థగా అభివర్ణించారుగానీ...నిజానికి దాని ఉన్నత లక్ష్యాలకు గండికొట్టి, ఆ సంస్థను నామమాత్రావశిష్టం చేసింది అమెరికాయే.

అమృత కలశంలో అభాండాల విషం

అభిప్రాయం



భూమన కరుణాకరరెడ్డి

ప్రజలకు నిశ్శబ్దంగా సేవ చేసేవారు ఒకరు. సేవ చేస్తున్నాము అని పెద్దగా అరుస్తూ ప్రకటించుకునేవారు మరొకరు. కొండంత చేసినా గోరంత కూడా చెప్పుకోని సంస్కారం ఒకరిది. గోరంత కూడా చేయకుండానే కొండంత చేశామని కోట్లు కోట్లు ఖర్చు పెట్టి పత్రికా ప్రకటనలు ఇచ్చుకునే దగాకోరు సంస్కారం మరొకరిది. మొదటి వారు మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి, మరొకరు నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన కూటమి ప్రభుత్వం అని ప్రత్యేకంగా చెప్పకపోయినా అందరికీ తెలుసు. అయినప్పటికీ – అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవాల ఆరంభ సందర్భంలో పలు వాస్తవాలను మరొక్కసారి మీ ముందు ఉంచుతున్నాను.

బాబుది అదే నీతి, అదే రీతి!

తన అయిదు సంవత్సరాల పాలనలో హిందూ ధర్మానికి, హైందవ ధర్మ ప్రచారానికి, ధర్మ రక్షణకు జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కార్యక్రమాలు అన్నీ ఇన్నీ కాదు. కాని ఆయన ప్రచారం కోరుకోలేదు. కరోనా కాలంలో ప్రపంచంలోని ప్రతి వ్యవస్థా స్తంభించి పోయింది కాని, రాష్ట్రంలో ఏ హిందూ దేవాలయంలోనూ పూజలు ఆగలేదు, జగన్ ఆగనివ్వలేదు. అధికారంలో ఉన్నపుడు వందల ఆలయాలు కూల్చిన చంద్రబాబు, దైవ పూజను కాలికి బూట్లు తీయకుండానే చేసే చంద్రబాబు; సనాతన ధర్మం అంటే బొట్టు పెట్టి, శాలువా కప్పుకుని మైకు ముందు ఊగితే చాలు అనుకునే 'పవన'స్వామి... జగన్ పాలనలో హైందవ ధర్మానికి ఏదో అన్యాయం జరిగిందని అరుస్తున్నారు. మల మూత్రాలు, మద్యమాంసాల మధ్య సాక్షాత్తు మహావిష్ణువు విగ్రహం పడి ఉందయ్యా అంటే, ఆ

> తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలో జగన్‌మోహన్‌రెడ్డి పాలన చిరస్మరణీయం అన్నది ప్రజావాక్కు. హిందూధర్మం మరింతగా వెలిగింది, తిరుమల తిరుపతి దేవస్థానం దేదీప్యమానమైందీ నిస్సందేహంగా జగన్‌మోహన్‌రెడ్డి వల్లనే. అయితే గత అయిదేళ్లు ప్రతిపక్షంలోను, ఇపుడు ప్రభుత్వంలోను చంద్రబాబు చేస్తున్న పని ఒక్కటే... జగన్ చేసిన మంచి పనులపై నదీ ప్రవాహంలా విషాన్ని చిమ్మటం!

తప్పును గుర్తించి సరిచేసుకోక, చెప్పిన వాడిది తప్పు. వెంటనే జైల్లో పెట్టండి అని పోలీసులను పురమాయిస్తున్నారు. అబద్ధాలు చెప్పే వాడికి అందలాలు, నిజం చెప్పే వాడికి అరదండాలు వేయడం అన్నది ఆది నుంచీ చంద్రబాబు నీతి, రీతి!

హైందవ ధర్మానికి స్వర్ణయుగం

వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పరిపాలించిన కాలం వేద సంస్కృతికీ, హైందవ ధర్మానికీ స్వర్ణయుగం. తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలో వై.ఎస్. రాజశేఖరరెడ్డి పాలన, జగన్‌మోహన్‌రెడ్డి పాలన చిరస్మరణీయం అన్నది ప్రజావాక్కు. గత అయిదేళ్లు ప్రతి పక్షంలోనూ, ఇపుడు ప్రభుత్వంలోనూ చంద్రబాబు చేస్తున్న ఒకే ఒక్క పని... జగన్‌ను తిట్టడం! జగన్ చేసిన మంచి పనుల మీద బకెట్లతో కాక ఓ నదీ ప్రవాహంలా విషాన్ని చల్లడం! హిందూధర్మం మరింత వెలిగింది, తిరుమల తిరుపతి దేవస్థానం దేదీప్యమానమైందీ నిస్సందేహంగా జగన్ వల్లనే, ఆయన పరిపాలనా కాలంలోనే! తిరుమలలో 'శ్రీవాణి ట్రస్టు' ద్వారా స్వామి వారి దర్శనానికి అంకురార్పణ చేసింది జగనే. తద్వారా శ్రీవారి శీఘ్ర దర్శనం, దేశవ్యాప్తంగా శిథిలమై ఉన్న హైందవ దేవాలయాల పునరుద్ధరణ జరిగింది. బాబుకు అది అర్థం కాక 'శ్రీవాణి ట్రస్టు'పై అనేక ఆరోపణలు చేశారు. చేయించారు. తాను అధికారంలోకి వస్తే శ్రీవాణి ట్రస్టు రద్దు చేస్తామని ఎన్నికల హామీ కూడా ఇచ్చారు. ఇప్పుడు శ్రీవాణి ట్రస్టు రద్దు మాటఅటుంచి, మరిన్ని ఎక్కువ టికెట్లను అమ్ముతున్నారు. ఆలయాలలో దీపాలు వెలిగించి ఆరాధించిన వారు జగన్. విస్తరణ పనుల పేరుతో వందల ఆలయాలను కూల్చిన మనిషి చంద్రబాబు. ఎవరు నిజమైన హైందవ ధర్మ రక్షకులు?

ఇప్పుడేదీ గో సంరక్షణ?!

జగన్ హయాంలో దేవస్థానం గోశాల సంరక్షణ జరిగింది. గోవులు ఆరోగ్యంగాను, ఆనందంగాను ఉన్నదీ అప్పుడే. గో సంతతిని మరింత అభివృద్ధి చేయాలని దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి విరాళాల కింద గిర్, కాంక్రీజ్, సాహిపాల్, పుంగనూరు, ఒంగోలు జాతులకు చెందిన గోమాతలను తిరుపతి గోశాలకు తీసుకురావడం జరిగింది. వాటి సంరక్షణకు, సంతతికి వృద్ధికి పక్కా ప్రణాళికలు తయారుచేసి అమలు చేయడం మొదటిసారి జరిగింది. తెలుగు రాష్ట్రాలలోని వివిధ గోశాలలను గుర్తించి అనేక గోశాలలకు మేత, నిర్వహణ వ్యయం అందించింది జగనే. ఈ కూటమి ప్రభుత్వంలో, ఈ ధార్మిక మండలి పాలనలో దేవస్థానం గోశాలలో ఎన్ని గోవులు ఆకలితో, అనారోగ్యంతో మరణించాయో అందరికీ తెలుసు. తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారు నవనీత ప్రియుడు. అందుకే నిత్యం ఆయనకు నవనీత సేవ జరుగుతుంది. జగన్ ముఖ్యమంత్రి కావటానికి ముందు ఆ సేవ అత్యంత యాంత్రికంగా జరిపేవారు.



తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాల సంరంభం

దాన్ని పూర్తిగా మార్చివేశారు జగన్. ప్రతినిత్యం శ్రీవారి సేవకుల సహాయంతో మజ్జిగ చిలికించి, వెన్న తీసి అప్పుడే తీసిన నవనీతాన్ని ఆ నవనీత చోరుడికి ఆరగింపుగా అందించడం ఎంత ధార్మిక కార్యం!

వేదంలా ఘోషించిన అలిపిరి

తిరుమల ఆస్థాన మండపంలో జాతీయ వేదసభ నిర్వహించాం. దేశంలోని ప్రముఖ పీఠాధిపతులు, మఠాధిపతులను ఆహ్వానించాం. వేద వ్యాప్తికి, రక్షణకు, హైందవ ధర్మ పరిరక్షణకు అవసరమైన కార్యక్రమాలను, సలహాలను వారి నుంచి స్వీకరించాం. అతిపెద్ద ధార్మిక సంస్థ అయిన తిరుమల తిరుపతి దేవస్థానం చేయదగ్గ కార్యక్రమాలు ఎన్నో వారు వివరించారు. ఈ ఘనత జగన్‌ది కాదా? వేదమూర్తి, వేద స్వరూపుడు అయిన శ్రీవారికి నిత్యం వేదఘోష వినిపించాలని అలిపిరి శ్రీవారి పాదాల మండపం వద్ద శ్రీవేంకటేశ్వర దివ్యానుగ్రహ హోమం ప్రారంభించాం. యువత వక్రమార్గం పట్టకుండా సక్రమ మార్గంలో సరైన హిందువుగా జీవించాలని శ్రీవారి గోవింద కోటి రాసినవారికి శ్రీవారి ప్రత్యేక దర్శన భాగ్యం కల్పించాం. గోవిందనామ కోటి రాసి ఆలయ సంబంధిత అధికారికి అందజేస్తే వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా శ్రీవారి బ్రేక్ దర్శనం లభించేలా చేశాం.

వంద కీర్తనలకు బాణీలు

వేదాలు, పురాణాలు అందరికీ అర్థం అయ్యే భాషలో ముద్రించడానికి ప్రత్యేక ప్రాజెక్టులు ఏర్పాటు చేశాం. గతంలో నేను దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడిగా ఉన్న కాలంలోనే వ్యాఖ్యానంతో, ప్రతి పదార్థంతో కూడిన భారతాన్ని, భాగవతాన్ని ముద్రించాం. దేవస్థానం గ్రంథాలలో అత్యంత అధికంగా అమ్ముడు పోతున్నవి అవే. సంకీర్తనాచార్యుడు తాళ్ళపాక అన్నమయ్య శ్రీవారిపై 32 వేల సంకీర్తనలు రచించారు. అందులో కేవలం పదివేల కీర్తనలు మాత్రమే వెలుగులోకి వచ్చాయి. ఎస్.వి. భక్తి ఛానల్, ఇతర పండితులు, సంగీతకారుల సహాయంతో నూతనంగా దాదాపు 100 కీర్తనలకు బాణీలు కట్టించి వెలుగులోనికి తెచ్చాం. ఆంజనేయస్వామి జన్మస్థలం మీద ప్రజలలో అనేక వాదాలు, అపోహలు ఉన్నాయి. వాటిని పరిష్కరించాలని పండిత పరిషత్తు ఏర్పాటు చేశాం. వారు వేలాది గ్రంథాలు, శాస్త్రాలు, వేదాలు, భౌగోళిక అంశాలు పరిశీలించారు. ఆంజనేయుని జన్మ స్థలం తిరుమలలోని అంజనాద్రి అని నిర్ధారించారు. ఆ ప్రాంతంలో బాల ఆంజనేయస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేశాం.

జీవన భృతికి పారాయణం

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, గిరిజన తండాలకు చెందిన వారికి శ్రీవారి బ్రహ్మోత్సవాలలోను, వైకుంఠ ఏకాదశి సందర్భంగాను ఉచిత దర్శనం కల్పించాం. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలోనూ వేదం వినిపించాలనే, బ్రాహ్మణ కుటుంబాలకు ఉపాధి కల్పించాలనే మహత్తర సంకల్పంతో 700 మందికి పైగా వేద పారాయణదారులను నియమించాలని సంకల్పించాం. దాని ద్వారా 700 పేద బ్రాహ్మణ కుటుంబాలకు జీవన భృతి ఏర్పడుతుంది. గ్రామ గ్రామాన వేదం వర్ధిల్లి, ధర్మరక్షణ జరుగుతుంది. కాని ఈ కూటమి ప్రభుత్వం, ఈ ధర్మకర్తల మండలి ఈ నియామకాలకు అడ్డుపుల్ల వేసింది. సనాతన ధర్మరక్షణ కంకణాబద్ధుడైన 'పవనానందుడు' దీనిపై మాట్లాడకపోవడం, 700 మంది పేద బ్రాహ్మణ కుటుంబాల నోరు కొట్టడం ఏ ధర్మరక్షణో ఆయనే చెప్పాలి.

కూటమి వచ్చాక నత్తనడక

తిరుమల తిరుపతి దేవస్థానం విశ్రాంత ఉద్యోగులకు సైతం ఇంటిస్థలాలు ఇచ్చి తీరాలన్నది జగన్ సంకల్పం. నేను రెండవసారి అధ్యక్షుడిగా ఉండగా ప్రభుత్వం నుంచి దాదాపు 1200 ఎకరాల స్థలం తీసుకొని తి.తి.దే విశ్రాంత ఉద్యోగులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాం. తి.తి.దే.లోని కాంట్రాక్టు, ఒప్పంద ఉద్యోగుల జీతం 5 వేల నుంచి 20 వేల వరకు పెంచి వారి కుటుంబాలకు ఆనందం పంచాం. 2021లో చిన్న పిల్లల గుండె ఆపరేషన్ల నిమిత్తం రూ. 320 కోట్లతో పద్మావతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం తలపెట్టాం. అత్యవసరంగా పూర్తి చేయవలసిన ఆ పనులను ఈ కూటమి ప్రభుత్వం నత్తనడక నడిపిస్తోంది. రాయలసీమ ప్రజలందరికి అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్యశాల 'స్విమ్స్' ఆధునికీకరణకు గాను రూ. 200 కోట్లు మంజూరు చేశాము. న్యూరాలజీ, కార్డియాలజీ విభాగాలకు ప్రత్యేక భవనాల నిర్మాణం ప్రారంభించాం.

మాట తప్పని మనిషి జగన్

జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తిరుమలలోని స్థానికులు గుండె మీద చేయి వేసు

> హైందవ ధర్మరక్షణ కార్యకర్తగా తను చేసిన వేలాది కార్యక్రమాల గురించి జగన్‌మోహన్‌రెడ్డి ఏనాడూ ప్రచారం చేసుకోలేదు. అలాగని జనం మరిచిపోనూ లేదు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తిరుమలలోని స్థానికులకు ఎవరికీ ఏ సమస్యలూ లేవు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతీది సమస్యే. వారిపై ప్రతి ఒక్కరూ ఆధిపత్యం చలాయించేవారే.

కుని హాయిగా ఉన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వారికి ప్రతీది సమస్యే. వారిపై ప్రతి ఒక్కరూ ఆధిపత్యం చలాయించేవారే. మొదటిసారి కరోనా వచ్చినపుడు తిరుపతి వీధుల్లో వేలమంది కూలీలు, అనాథలు, చిరు వ్యాపారులు, వేరే ప్రాంతాల నుంచి వచ్చినవారు ఆకలికి అల్లాడుతూ రోడ్డుమీద మిగిలి పోయారు. జగన్ ఆదేశాల మేరకు దాతల సహాయంతో నిత్యం రెండు పూటలా దాదాపు 50 వేల ఆహార పొట్లాలు అందించి వారిని ఆదుకున్నాం. ఆకలి విలువ తెలిసిన, మాట తప్పని మనీషి జగన్. వాలంటీర్లకు జీతం రెట్టింపు చేస్తా అని వాగ్దానం చేసి, గెలిచాక మొండిచేయి చూపిన మోసపూరిత స్వభావి చంద్రబాబు. మనసున్న మనిషిగా, హైందవ ధర్మరక్షణ కార్యకర్తగా జగన్ చేసిన వేలాది కార్యక్రమాలు ఆయన చెప్పుకోలేదు. కానీ జనం మరచిపోలేదు. ఏమి చేయకుండానే ఎగిరెగిరి పడడం, అవతలి వారు చేసిన మంచికి మసి పూయడం చంద్రబాబు లక్షణం. అసత్య ప్రచారాలకు మీడియాను వాడుకోవడానికి హైందవ ధర్మక్షేత్రానికి 'అసభ్యభాషా పద పండిత పంచ శస్త్రుడిని' అధిపతిని చేశారు. చివరికి దేవుడినీ, దేవుడి ప్రసాదాన్నీ తన అసత్యాలకు బాసట చేయాలనుకున్నారు. న్యాయస్థానం అక్షింతలు వేసినా దులుపుకుపోతున్నారు.

గారడీని నిజమనుకుని, మాటల వలకు చిక్కి, సనాతన ధర్మరక్షకుడి ఊపుల నటనకు ఊతం ఇచ్చి జగన్‌మోహన్ రెడ్డిని కాదనుకున్నామని ఈ రోజు రాష్ట్ర ప్రజలు రోదిస్తున్న మాట సత్యం. ఈ సందర్భంగా మహాకవి దాశరథి వాక్యాలు మరోసారి స్మరించుకుందాం.

"మంచితనము కలకాలం నిలచి యుండును
వంచన ఏనాటికి నశించి తీరును"

వ్యాసకర్త టీటీడీ మాజీ చైర్మన్

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు ఆశ్వయుజ మాసం, **తిథి:** శు.చవితి పూర్తి (24 గంటలు), **నక్షత్రం:** స్వాతి సా.5.37 వరకు, తదుపరి విశాఖ, **వర్జ్యం:** రా.11.50 నుండి 1.36 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.9.54 నుండి 10.42 వరకు, తదుపరి ప.2.45 నుండి 3.33 వరకు, **అమృత ఘడియలు:** ఉ.7.54 నుండి 9.40 వరకు.

సూర్యోదయం : 5.52
సూర్యాస్తమయం: 5.53
రాహుకాలం : ప.1.30 నుండి 3.00 వరకు
యమగండం : ఉ.6.00 నుండి 7.30 వరకు

సోషల్ టాక్

ఫోన్ చేస్తాను!



నేను ఏదైనా సమస్యలో ఉంటే, నా సోదరులలో ఒకరికి ఫోన్ చేస్తాను. సాధారణంగా వారు కొంత ప్రోత్సాహకరమైన సలహాను ఇస్తారు. నా కన్నా ఒకరు ఆరున్నరేళ్లు, మరొకరు ఎనిమిదేళ్లు పెద్దవారు. సమస్యను బయటికి చెప్పకోవటం బలహీనత అనే ఆలోచన మానండి.

– లియామ్ హెమ్స్‌వర్త్, ఆస్ట్రేలియా నటుడు

డియర్ ప్రత్యర్థి



ఈవెంట్స్‌లో పోటీ ఎంత తీవ్రంగా ఉన్నా, నేను భారత జట్టులోని అమ్మాయిలలో ఒకరిని అని చెప్పకోవడానికి చాలా గర్వపడతాను. నా సహచరులు నా పోటీదారులు అయినప్పటికీ, వారి విజయాల కారణంగా నేను వారిని ఆరాధిస్తాను.

– ఇషా సింగ్, పిస్టల్ షూటర్

తక్కువే ఎక్కువ!



కనుబొమల గురించి పట్టించుకోకండి! అవి ఎలా ఉన్నా ఓకే. చర్మ సంరక్షణ విషయానికి వస్తే 'తక్కువే ఎక్కువ' అని నేను నమ్ముతాను. మీకు సరిపడే కాస్మెటిక్స్ ఏవో కనిపెట్టండి. మీ చర్మాన్ని ఎక్కువగా పాడు చేసుకోకండి.

– గాబ్రియెల్లా బ్రూక్స్, ఇన్‌ఫ్లుయెన్సర్

ఏడు వంతులు



మనల్ని 'సముద్ర అంధత్వం' అలుముకుంది. భూగోళంపై పదింట ఏడు వంతులుగా ఉండి; వాతావరణాన్నీ, వాణిజ్యాన్నీ, సమాచార సంబంధాలనూ కాస్తున్న సముద్రాల సంరక్షణకు గట్టి చట్టాలు చేయవలసిన సమయం వచ్చేసింది.

– సురభీ రంగనాథన్, సముద్ర న్యాయ నిపుణురాలు

పేదరికం



నాకు బాగా గుర్తున్నది ఏమిటంటే – చిన్నప్పుడు చెప్పల్లేకుండా పరిగెత్తడం, మురికి వాగుల్లో ఈత కొట్టడం, మామిడి కాయలు తెంపటం, ఆఫ్రికాలో దొంగలను కరుణించరు కాబట్టి 'పట్టుపడకూడదురా దేవుడా..' అనుకోవటం!

– అకాన్, అమెరికన్ సింగర్

పని చేయండి



ప్రభుత్వ ఉద్యోగం అంటే కేవలం ఉపాధి మాత్రమే కాదు. మనకు అన్నీ ఇచ్చిన మాతృభూమికీ, మనకొక గుర్తింపును ఏర్పరచిన సమాజానికీ సేవ చేసే భాగ్యం. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు, పరిపాలనకు మధ్య అత్యంత కీలకమైన వారధులు.


– నాయబ్ సింగ్ సైనీ, హర్యానా ముఖ్యమంత్రి

తెలుగువారి కీర్తి పతాక!

ఇన్ బాక్స్

గాంధీజీ దక్షిణాఫ్రికా నుంచి ఇండియాలో అడుగు పెట్టకముందే దళిత బాలబాలికల కోసం రాజమండ్రిలోని ధనికుల నివాస ప్రాంతంలో 1909లో రాజా రామమోహనరాయ్ పేరిట సొంత డబ్బుతో 15 ఏళ్లపాటు పాఠశాల నడిపారు చిలకమర్తి లక్ష్మీనరసింహం. రెక్కడితేగాని డొక్కాడని పిల్లల తల్లితండ్రుల కోసం రాత్రిళ్ళు వయోజన పాఠశాలనూ నడిపారు. తెలుగు సమాజంలోనూ, సాహిత్యంలోనూ నూటికి నూరుశాతం చరితార్థుడు ఆయన.

1867 సెప్టెంబరు 26న పశ్చిమ గోదావరి జిల్లా ఖండవల్లిలో జన్మించిన ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. కథలు, నాటకాలు, నవలలు, శతకాలు, వ్యాసాలు, ఇంగ్లీషు నుండి అనువాదాలు, హాస్య గల్పికలు, విద్యార్థులకు తెలుగు వాచకాలు, ఆశుకవితలు, సాహిత్య పత్రికల నిర్వహణ, సంపాదకత్వం, నిమ్న కులాల వారి పిల్లల కోసం పాఠశాలలు, వితంతు వివాహాల ప్రోత్సాహం, సంఘసంస్కరణలు, దేశభక్తి, సంఘసేవను ప్రోత్సహిస్తూ ప్రసంగాలు... ఇవన్నీ ఒక్కడై చేయడం ఒక్క చిలకమర్తికే చెల్లు! జన సామాన్యాన్ని మహా భారతంలోనిదిగా భ్రమింపజేసే 'గయోపాఖ్యానం' నాటకాన్ని సృష్టించారు. ఈ నాటక కథాంశమే. 1963లో శ్రీకృష్ణార్జున యుద్ధం చిత్రంగా వచ్చింది. తెలుగు ప్రజలను ఉర్రూతలూగించిన ఆ నాటకాన్ని ఆయన తన 22వ ఏట 1889లో రాశారు. ఆనాడే ఆ నాటక పుస్తకాలు లక్ష కాపీలు అమ్ముడు పోయాయి. ఆ రికార్డును నేటికీ మరేదీ అధిగమించలేక పోయింది. ఒక సందర్భంలో ఈ నాటకంలో చిత్ర లేఖగా 1890లో ప్రకాశం పంతులు నటించడం విశేషం.



చిలకమర్తి లక్ష్మీనరసింహం (1867 - 1946)


నేటికీ బహుళ ప్రాచుర్యం గల 'భరత ఖండంబు చక్కని పాడియావు' అంటూ దేశభక్తిని రగిలించిన తెలుగు పద్యం రచించి అందరి దృష్టినీ తన వైపు తిప్పుకున్నారు. తరువాత నాలుగైదేళ్లకు గురజాడ 'దేశమంటే మట్టి కాదోయ్...' గేయం రాశారు. చిలకమర్తి వారి జీవితం ఏనాడూ సాఫీగా సాగలేదు. రాజమండ్రి మున్సిపల్ హైస్కూల్లో టీచరుగా ఉద్యోగం చేస్తుండగా చూపు మందగించడంతో 32వ ఏట రాజీనామా చేశారు. చివరకు 40 ఏళ్లు రాకుండానే చూపు పూర్తిగా పోయింది. ఆ కాలంలోనే రచయితగా విజృంభించారు. 75 ఏళ్ల వయసులో 'స్వీయచరిత్ర'ను కేవలం తన అమోఘమైన జ్ఞాపకశక్తితో తేదీలు, సంవత్సరాలతో సహా కేవలం నాలుగున్నర నెలల్లో గుమస్తాకు చెప్పి రాయించారు. పాఠశాల విద్యార్థులకు ఆయన జీవితం గురించిన పాఠ్యాంశాన్ని ప్రముఖంగా చేర్చితే ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందనడంలో సందేహం లేదు.

– చిలకమర్తి కృష్ణ మల్లేశ్వర కుమార్ (రేపు హైదరాబాద్ రవీంద్ర భారతిలో చిలకమర్తి లక్ష్మీనరసింహం జయంతి సభ)

డేటా పాయింట్

బడిలో భోజనం


2022లో ప్రపంచవ్యాప్తంగా 41.8 కోట్ల మంది చిన్నారులకు స్కూల్లో భోజనం అందితే, 2024లో ఆ సంఖ్య 46.6 కోట్లకు పెరిగింది. ఇందులో దక్షిణాసియాలోనే 13.8 కోట్ల మంది ఉన్నారు.



ఆధారం: ఐక్యరాజ్యసమితి 'స్టేట్ ఆఫ్ స్కూల్ ఫీడింగ్ వరల్డ్ వైడ్'

వైరాగ్యం

దత్తబోధ



శ్రీ గణపతి సచ్చిదానందస్వామి

ఒక వ్యక్తి స్తంభాన్ని గట్టిగా కౌగిలించుకొని 'బాబోయ్! ఈ స్తంభం నన్ను వదిలి పెట్టటం లేదండోయ్!' అంటూ అరిచాడట. సంసారం కూడా ఇంతే. సంసారం మనల్ని పట్టుకున్నదనుకొంటారు చాలామంది. కానీ సంసారాన్నే మనం పట్టుకొని సతమతమవుతున్నామని గ్రహించరు. సంసారంలోని సారం తెలిస్తే ఎవరూ బాధపడరు. చావుపుట్టుకల తగలాటమే సంసార సారం. భార్యాబిడ్డలు, ఇల్లూవాకిలి, పొలమూ పుట్ర ఇవన్నీ సంసారమనుకొంటున్నాం. ఇవన్నీ జనన మరణాల మధ్య రాగంతో ఏర్పాటు చేసుకొన్న సామగ్రి.

జనన మరణాత్మకమైన సంసారంలో రాగద్వేషాలు వదలి తామరాకుపై నీటిబొట్టులాగా ఉండగలిగితే ఈ సంసారం మనిషినేమీ చేయదు. అలాకాక రాగద్వేషాలతో వీటన్నిటి మీద ఆసక్తి కలిగి ఉన్నంతకాలం అది మనల్ని పట్టుకున్నట్లనిపిస్తుంది. సరిగ్గా దీనికి ఉదాహరణే స్తంభాన్ని కౌగలించుకోవటం! వైరాగ్య భావం అలవాటు చేసుకుంటే సంసారంలో ఆసక్తి ఉండదు. వైరాగ్యం పొందే విధం కోసం సద్గ్రంథ పఠనం చేసి, గురూపదేశం పొందాలి. మనిషి సంసారాన్ని తానే వరించి తెచ్చుకొన్నాడు తప్ప అది పట్టుకోలేదు.

'ఉ' అనే చీమ ఉప్పుగుట్ట మీదనే ఉంటూ ఉప్పే తింటుండేది. అలాగే 'ప' అనే చీమ పంచదార గుట్ట మీద ఉంటూ పంచదార తింటూండేది. ఒకసారి 'ప' అనే చీమ 'ఉ' అనే చీమతో 'మిత్రమా! కొంచెం పంచదార చవి చూడు. ఎంత తియ్యగా ఉంటుందో!' అని అన్నది. సరే అలాగే అని కొద్దిగా పంచదార రుచి చూచి 'అబ్బే! తియ్యగా ఉన్నట్లే లేదోయ్ మిత్రమా' అంది 'ఉ' అనే చీమ. 'అయితే ఒక పని చెయ్యి! నీ నోట్లో ఉప్పుకణాలున్నాయి. వాటిని పూర్తిగా ఉమ్మివేసెయ్యి. అప్పుడుగాని పంచదార రుచేమిటో నీకు తెలీదు' అన్నది పంచదార చీమ. **'అంతర్లవణమేవాస్తి బహిర్వమతుమే సఖా'** అనే సూక్తి ఈ విషయాన్నే సూచిస్తున్నది. ఈ మాదిరిగానే గుండె నిండా రాగద్వేషాలు, వ్యామోహాదులను నింపుకొని ఉన్నవానికి గురుబోధ ఎక్కడ ఎక్కుతుంది? వైరాగ్యం ఎలా కుదురుతుంది? వైరాగ్యం కుదరాలంటే అవన్నీ ముందు వదిలించుకోవాలి!

వాళ్లు మనోళ్లే.. చూసుకోండి..!

మంత్రి ఆనం ఆదేశాలు.. పోలీసుల మీనమేషాలు

ఏడుగురిని పొట్టనపెట్టుకున్న టిప్పర్ ఘటనలో చర్యలు నిల్

- డ్రైవర్ పోలీసుల కస్టడీలో ఉన్నాడని అదే రోజు చెప్పిన ఎస్పీ
- ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌కు లైసెన్స్ లేదు.. పైగా తప్పతాగాడు..
- ఒత్తిడి వల్లే వారం వరకు అరెస్ట్ చేయని పోలీసులు
- అసలు డ్రైవర్‌ను వదిలేసి ప్రతాప్‌రెడ్డి అనే డ్రైవర్‌ను నిందితుడిగా చూపే యత్నం
- తప్పుడు కేసులో ఇరికిస్తే బండారం బట్టబయలు చేస్తామన్న కుటుంబ సభ్యులు
- దీంతో బెంబేలెత్తి మరో డ్రైవర్ సుధీర్‌ను నిందితుడిగా చూపిన పోలీసులు
- ఏ-2, ఏ-3 నిందితులను అరెస్ట్ చేయక పోవడంపై విమర్శలు
- అక్రమ మైనింగ్‌పై ఇరిగేషన్, పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖలు మౌనం

సాక్షిప్రతినిధి నెల్లూరు: ఇసుక టిప్పర్ రాంగ్ రూట్‌లో కారును ఢీకొనడంతో ఏడుగురు దళితులు అక్కడికక్కడే మృతి చెందిన ఘటనలో పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఘటన జరిగి వారమైనా కనీసం డ్రైవర్‌ను కూడా అరెస్ట్ చేయలేక పోయారంటే ఏ మేరకు ఒత్తిడి ఉందో ఇట్టే తెలుస్తోంది. ఈ నెల 17వ తేదీన నెల్లూరు జిల్లా సంగం మండలం పెరమన వద్ద నెల్లూరు–ముంబయి జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నాడని అదే రోజు రాత్రి ఎస్పీ డాక్టర్ అజిత ప్రకటించారు. సరిగ్గా అప్పటి నుంచే అసలు నాటకం మొదలైంది. ప్రమాదానికి కారణమైన టిప్పర్ యజమాని ఏఎస్‌పేట మండలం చిరమనకు చెందిన కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, ఇసుక అక్రమ రవాణా దారుడు బుజ్జయ్యనాయుడులు మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ముఖ్య అనుచరులు. దీంతో వారిని రక్షించేందుకు మంత్రే స్వయంగా రంగంలోకి దిగి పోలీసులపై తీవ్రంగా ఒత్తిడి తీసుకువచ్చినట్లు తెలుస్తోంది. తాను చెప్పినట్లే కేసు నమోదు చేయాలని ఆదేశించినట్లు సమాచారం. ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌కు లైసెన్స్ లేదు.. పైగా తప్పతాగాడు.. దీంతో కేసు తీవ్రత ఎక్కువగా ఉంటుందని,



ఇసుక టిప్పర్ ఢీకొట్టడంతో నుజ్జునుజ్జయిన కారు (ఫైల్)

ఇన్సూరెన్స్ కూడా రాదని అతన్ని తప్పించేలా వ్యూహం పన్నారు. ఈ క్రమంలో పోలీసుల అదుపులో ఉన్న డ్రైవర్‌ను అరెస్ట్ చూపలేదు. అతన్ని వదిలేసి.. తెల్లారేసరికే డ్రైవర్ పరారీలో ఉన్నాడని చెప్పారు. ప్రమాద ఘటనకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో వివరాలను సైతం తారుమారు చేసే ప్రయత్నం చేశారు. ఎఫ్ఐఆర్‌లో ఏ–1గా టిప్పర్ డ్రైవర్‌ను చూపించారు. ఇసుక టిప్పర్ నంబర్‌కు బదులుగా ప్రమాదానికి గురైన కారు నంబర్‌ను నమోదు చేశారు. ఏ–2గా టిప్పర్ యజమాని అని రాసి అక్కడ సైతం టిప్పర్ నంబర్‌కు బదులుగా బాధితుల కారు నంబర్‌ను నమోదు చేశారు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ నంబర్‌ను ఎఫ్ఐఆర్‌లో ఎక్కడా చూపలేదు. ఈ విషయం బాధితులు నిలదీయడంతో తప్పులు సరిదిద్దారని తెలిసింది.

డ్రైవర్ మార్పులో హైడ్రామా

ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను వదిలేసి తొలుత ఏఎస్‌పేట మండలం కావలియడవల్లికి చెందిన ప్రతాప్‌రెడ్డిని డ్రైవర్‌గా చూపించేందుకు నాలుగు రోజులుగా యత్నించారు. అయితే ఈ విషయమై అతని భార్య, పిల్లలు తీవ్రంగా అభ్యంతరం చెప్పినట్లు తెలిసింది. ప్రతాప్‌రెడ్డిని కేసులో ఇరికిస్తే వాస్తవ విషయాలను మీడియా ముందు వెల్లడిస్తామని వారు హెచ్చరించడంతో మంగళవారం రాత్రి హడావుడిగా మదరాబాద్‌కు చెందిన సుధీర్ అనే వ్యక్తిని డ్రైవర్‌గా చూపించి అరెస్ట్ చేశారు. టిప్పర్ యజమాని, ఇసుక అక్రమ రవాణాదారుపై చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఇదిలా ఉండగా ఆత్మకూరు నియోజకవర్గంలో ఎక్కడా ఇసుక రీచ్‌లకు అనుమతులు లేవు. అయితే చేజర్ల మండలం పెరుమాళ్లపాడులో అనధికార ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్న విషయం మైనింగ్, ఇరిగేషన్, పోలీస్, రెవెన్యూ శాఖలకు తెలిసినా మౌనంగా ఉన్నారు. అసలు ఇక్కడ ఇసుక రీచ్‌కు అనుమతి ఎవరిచ్చారు? రీచ్‌లోకి వెళ్లడానికి గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి అనుమతులిచ్చిన అధికారులు ఎవరు? వీటిపై ఆయా శాఖల ఉన్నతాధికారులు కనీస విచారణ కూడా చేయలేదు. ఈ ఘటనకు పూర్తిగా మైనింగ్, ఇరిగేషన్, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులే బాధ్యులని స్థానికులు మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వం అక్రమాలకు పచ్చ జెండా ఊపి.. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించి చేతులు దులుపుకుంది.



ట్రాక్టర్ ఉల్లి 'హంద్రీనీవా' పాలు


పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో ఉల్లి రైతులు తీవ్ర గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. కర్నూలు జిల్లా పత్తికొండ పరిధిలోని పందికోన గ్రామానికి చెందిన కడవల రాజు తాను పండించిన ఉల్లి పంటను బుధవారం ట్రాక్టర్‌తో తీసుకొచ్చి హంద్రీనీవా కాలువలో పారబోశాడు. పరిస్థితి ఇలానే ఉంటే కూలీలకు డబ్బులెలా ఇచ్చేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కాగా, పత్తికొండ పరిధిలోనే పెద్దహుల్తి, దూదేకొండ గ్రామాల్లోని రైతులు ఉల్లి పంటను తొలగించి గొర్రెలకు వేసిన సంగతి తెలిసిందే.

– పత్తికొండ రూరల్

'హంద్రీనీవా'లో ఉల్లి పారబోస్తున్న వీడియో కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

నేడు అల్పపీడనం

- శుక్ర, శనివారాల్లో అతి భారీ వర్షాలు
- ఇప్పటికే పలుచోట్ల కురుస్తున్న వర్షాలు



సాక్షి, అమరావతి: ఉపరితల ఆవర్తనం ప్రభావంతో గురువారం బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఇది శుక్రవారానికి దక్షిణ ఒడిశా–ఉత్తరాంధ్ర తీరాల వెంబడి వాయువ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే ఆస్కారం ఉందని పేర్కొంది. శనివారం దక్షిణ ఒడిశా–ఉత్తరాంధ్ర మధ్య తీరం దాటే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని హెచ్చరించింది. ఇప్పటికే ఉపరితల ఆవర్తనం, అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. గురువారం కోస్తా జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. శుక్ర, శనివారాల్లో మాత్రం పలుచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖాధికారులు తెలిపారు. రాయలసీమలో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వివరించారు.

వచ్చే 3 రోజులు వాతావరణం ఇలా ఉండొచ్చు..

గురువారం పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, కడప జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గుంటూరు, బాపట్ల జిల్లాల్లో పలుచోట్ల భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, కడప జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

టమాట రైతుకు సర్కారు ఝలక్!

- రెండ్రోజులుగా ధర కిలో రూ.2 నుంచి రూ.3 మాత్రమే
- కిలో రూ.8కి కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వ హామీ గాలికి



పత్తికొండ: రెండ్రోజులుగా టమాట ధర కిలో రూ.2 నుంచి రూ.3 మాత్రమే పలుకుతోంది. మార్కెట్‌లలో ధరలు తగ్గినప్పుడు కిలో రూ.8కి కొనుగోలు చేస్తామన్న టీడీపీ కూటమి ప్రభుత్వ హామీ ప్రకటనలకు మాత్రమే పరిమితమైంది. దీంతో.. కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్‌లో బుధవారం 25 కేజీల జత టమాట గంపల ధర కేవలం రూ.150 నుంచి రూ.300లోపు మాత్రమే పలికింది. వ్యాపారులు కమీషన్ తీసుకోగా కేజీ రూ.2 నుంచి రూ.3 మాత్రమే వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ధర తగ్గిన వెంటనే ప్రభుత్వం రైతులకు నష్టం రాకుండా వ్యాపారులతో సంబంధంలేకుండా కొనుగోలు చేస్తుందని మార్కెటింగ్ శాఖ అధికారులు నాలుగురోజుల క్రితం ప్రకటించారు. అయితే, రెండ్రోజులుగా ధర నేలచూపులు చూస్తున్నా స్పందించే నాథుడే కరువయ్యాడు.

శ్రీశైలం నుంచి కొనసాగుతున్న నీటి విడుదల

శ్రీశైలం ప్రాజెక్ట్, విజయపురిసౌత్: శ్రీశైలం జలాశయానికి భారీగా వరద వస్తుండడంతో నీటిని దిగువనున్న ప్రాజెక్టులకు అధికారులు విడుదల చేస్తున్నారు. దీంతో బుధవారం 10 రేడియల్ క్రస్ట్ గేట్లు ఎత్తి, స్పిల్‌వే ద్వారా 3,30,128 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి అనంతరం 69,278 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేశారు. బ్యాక్ వాటర్ నుంచి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 5వేల క్యూసెక్కులు, హంద్రీనీవా సుజలస్రవంతికి 2,409 క్యూసెక్కులు, కల్వకుర్తి ఎత్తిపోతలకు 1,600 క్యూసెక్కుల నీటిని వదిలారు. కుడిగట్టు కేంద్రంలో 15.114 మిలియన్ యూనిట్లు, ఎడమగట్టు కేంద్రంలో 16.614 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టులో 199.7354 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువ నుంచి వరద కొనసాగుతుండటంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇక్కడి నుంచి కుడికాలువకు 9,019, ఎడమకాలువకు 2,765, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 32,764, ఎస్ఎల్‌బీసీకి 1,800, వరద కాలువకు 300 క్యూసెక్కుల నీరు చేరుతోంది. ప్రస్తుతం సాగర్ జలాశయంలో 303.4310 టీఎంసీల నీరు నిల్వ ఉంది.





భగ్గుమన్న లద్దాఖ్

రాష్ట్ర హోదా కల్పించాలని, ఆరో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్

- హింసాత్మకంగా మారిన లేహ్ బంద్
- బీజేపీ ఆఫీసుకు, వాహనాలకు నిప్పు, పోలీసుస్టేషన్‌పై దాడి
- విధ్వంసం సృష్టించిన ఆందోళనకారులు
- వారిని చెదరగొట్టడానికి బాష్ప వాయువు ప్రయోగించిన పోలీసులు
- నలుగురి మృతి... 70 మందికి గాయాలు


నిరసనకారులు నిప్పు పెట్టడంతో బీజేపీ కార్యాలయ భవనం నుంచి వస్తున్న పొగలు

లేహ్: కేంద్ర పాలిత ప్రాంతం(యూటీ) లద్దాఖ్‌లో ఒక్కసారిగా నిప్పు రగిలింది. లద్దాఖ్‌కు తక్షణమే రాష్ట్ర హోదా కల్పించాలని, రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో చేర్చి రాజ్యాంగపరమైన భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ రాజధాని లేహ్‌లో జనం బుధవారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా హింస ప్రజ్వరిల్లింది. ఆందోళనకారులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. బీజేపీ కార్యాలయానికి నిప్పుపెట్టారు. సీఆర్‌పీఎఫ్ వ్యాన్ సహా పలు వాహనాలను దహనం చేశారు. వీధుల్లో విధ్వంసం సృష్టించారు. ఇళ్లు, దుకాణాలపై దాడులకు దిగారు. పోలీసులపై రాళ్లు రువ్వారు. వారిని చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. లాఠీలకు పనిచెప్పారు. ఈ ఘటనలో నలుగురు మరణించారు. 70 మందికిపైగా గాయపడ్డారు. వీరిలో పదుల సంఖ్యలో పోలీసులు సైతం ఉన్నారు. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో కేంద్ర ప్రభుత్వం లద్దాఖ్‌లో కర్ఫ్యూ విధించింది. ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమికూడొద్దని ఆదేశించింది. నిరసన ప్రదర్శనలు, ర్యాలీలకు అనుమతి లేదని, జనం ఇళ్ల నుంచి బయటకు రావొద్దని స్పష్టంచేసింది. పోలీసుల కాల్పుల్లో నలుగురు మరణించినట్లు ఆందోళనకారులు ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగానే వారు కాల్పులు జరిపినట్లు మండిపడ్డారు.

15 రోజులుగా నిరాహార దీక్షలు

ఒకప్పుడు ఉమ్మడి జమ్మూకశ్మీర్ రాష్ట్రంలో అంతర్భాగమైన లద్దాఖ్ 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370 రద్దు తర్వాత కేంద్ర పాలిత ప్రాంతంగా మారిన సంగతి తెలిసిందే. ఈ ప్రాంతం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోకి వచ్చింది. ఇక్కడ శాసనసభ కూడా లేదు. జమ్మూకశ్మీర్ నుంచి విడదీసి కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చడాన్ని అప్పట్లో లద్దాఖ్ ప్రజలు స్వాగతించారు. కానీ, రాష్ట్ర హోదా కావాలన్న ఆకాంక్ష వారిలో ఇటీవల మొదలైంది. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించడంతోపాటు రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో చేర్చాలన్న డిమాండ్‌తో లేహ్ అపెక్స్ బాడీ(ఎల్‌ఏబీ)కి సంబంధించిన యువజన సంఘం పోరాడుతోంది. లద్దాఖ్ పర్యావరణాన్ని, సహజ వనరులను, విశిష్టమైన సాంస్కృతిక వారసత్వాన్ని, ఇక్కడి గిరిజనుల హక్కులను కాపాడుకొనేందుకు రాజ్యాంగబద్ధమైన రక్షణలు అవసరమని స్థానికులు పేర్కొంటున్నారు. రాష్ట్ర హోదా కోసం ప్రముఖ పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగుచుక్ సహా 15 మంది ఈ నెల 10వ తేదీన నిరాహార దీక్ష ప్రారంభించారు. వీరిలో ఇద్దరి ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో మంగళవారం సాయంత్రం ఆసుపత్రికి తరలించారు. మిగిలినవారు దీక్ష కొనసాగిస్తూనే ఉన్నారు.

ప్రజల ఆకాంక్షలను గౌరవించాలి: ఒమర్

తాజా పరిణామాలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందించారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని కేంద్రం హామీ ఇవ్వలేదని గుర్తుచేశారు. అయినప్పటికీ లద్దాఖ్ ప్రజలు హోదా కోసం పోరాడుతున్నారని చెప్పారు. వారి అభివృద్ధి కోసం ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేంద్రం దగా చేసిందని, అందుకే రాష్ట్ర హోదా కోసం ఉద్యమిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించకపోతే ఏం జరుగుతుందో కేంద్రం తెలుసుకోవాలన్నారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా కోసం తాము శాంతియుతంగా పోరాడుతున్నామని గుర్తుచేశారు. జమ్మూకశ్మీర్‌కు సాధ్యమైనంత త్వరగా కల్పించాల్సిందేనని ఒమర్ అబ్దుల్లా తేల్చిచెప్పారు.

ఏమిటీ ఆరో షెడ్యూల్?

రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ కింద ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, మేఘాలయా, త్రిపుర, మిజోరంలో గిరిజనులకు ప్రత్యేక రక్షణలు లభిస్తున్నాయి. అటానమస్ జిల్లా కౌన్సిళ్ల ద్వారా స్వయం ప్రతిపత్తి దక్కుతోంది. భూములు, అడవులు, స్థానిక పాలనపై గిరిజనులే చట్టాలు చేసుకోవచ్చు. గిరిజనులు హక్కులు, సంప్రదాయాలు, స్వయం పాలనను కాపాడేందుకు ఆరో షెడ్యూల్‌ను రాజ్యాంగంలో చేర్చారు. లద్దాఖ్‌లో గిరిజనుల జనాభా ఏకంగా 97 శాతం ఉంది. తమ హక్కులు, స్వయం పాలన కోసం ఆరో షెడ్యూల్‌లో చేర్చాలని లద్దాఖ్ ప్రజలు పట్టుబడుతున్నారు.

ఇది జెన్-జెడ్ విప్లవం: వాంగుచుక్



రాష్ట్ర హోదా విషయంలో కేంద్ర ప్రభుత్వం, లద్దాఖ్ ప్రతినిధుల మధ్య కొన్నిరోజులుగా చర్చలు జరుగుతున్నాయి. ఎల్‌ఏబీతోపాటు కార్గిల్ డెమొక్రటిక్ అలయెన్స్(కేడీఏ) సభ్యులు ఈ చర్చల్లో పాల్గొంటున్నారు. అక్టోబర్ 6న మరోదఫా చర్చలు జరగాల్సి ఉంది. ఇంతలోనే హింస చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు నిరాహార దీక్షలు కొనసాగుతుండడం, మరోవైపు లద్దాఖ్ రాజకీయ భవిష్యత్తుపై ప్రజల్లో నెలకొన్న అనుమానాల నేపథ్యంలో అక్టోబర్ 6 కంటే ముందే చర్చలు జరపాలని ఆందోళనకారులు తేల్చిచెప్పారు. రాష్ట్ర హోదా, ఆరో షెడ్యూల్‌ను విస్తరించడం, లేహ్, కార్గిల్‌కు ప్రత్యేక లోక్‌సభ స్థానాలు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లపై కేంద్రం తక్షణమే తమతో చర్చించాలని డిమాండ్ చేస్తూ లేహ్ అపెక్స్ బాడీ బుధవారం లేహ్ బంద్‌కు పిలుపునిచ్చింది. దాంతో వందలాది మంది యువత లేహ్‌కు తరలివచ్చారు. తొలుత బీజేపీ ఆఫీసు వద్ద గుమికూడారు. ఆఫీసుకు నిప్పుపెట్టారు. ఫర్నిచర్‌ను దహనం చేశారు. అనంతరం పోలీసు స్టేషన్‌పై రాళ్లు రువ్వడంతో హింస మొదలైంది. తాజా హింసాకాండ నేపథ్యంలో సోనమ్ వాంగుచుక్ తన 15 రోజుల నిరాహార దీక్షను బుధవారం విరమించారు. ఘర్షణలకు దూరంగా ఉండాలని తన అనుచరులకు సూచించారు. ప్రజలపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించడాన్ని ఖండించారు. యువత ఆగ్రహావేశాలే లద్దాఖ్ ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తున్నాయని వాంగుచుక్ వెల్లడించారు. ఇది జెన్-జెడ్ విప్లవం అని తేల్చిచెప్పారు. ఇన్నాళ్లూ శాంతియుతంగా పోరాడినా ఎలాంటి ఫలితం లేకపోవడం వల్లే యువత ఆగ్రహానికి గురై హింసకు దిగారని చెప్పారు.

సీడీఎస్ జనరల్ చౌహాన్ పదవీ కాలం పొడిగింపు

8 నెలలు పొడిగించిన కేంద్ర ప్రభుత్వం



న్యూఢిల్లీ: చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్(సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ పదవీ కాలాన్ని కేంద్రం ప్రభుత్వం ఎనిమిది నెలలు కొనసాగించింది. ఆయన ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ చేయాల్సి ఉండగా, వచ్చే ఏడాది మే 30వ తేదీ దాకా పొడిగించినట్లు అధికార వర్గాలు బుధవారం వెల్లడించాయి. సీడీఎస్ చీఫ్‌తోపాటు డిపార్టుమెంట్ ఆఫ్ మిలటరీ అఫైర్స్ కార్యదర్శిగా జనరల్ అనిల్ చౌహాన్ పదవీ కాలాన్ని 8 నెలలపాటు పొడిగించడానికి ప్రభుత్వం అంగీకరించినట్లు రక్షణ శాఖ తెలియజేసింది. వచ్చే ఏడాది మే 30 లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చేదాకా ఆయన ఈ పదవిలో కొనసాగుతారని స్పష్టంచేసింది. జనరల్ అనిల్ చౌహాన్ 2022 సెప్టెంబర్ 30 నుంచి సీడీఎస్‌గా సేవలందిస్తున్నారు.

రైల్వే ఉద్యోగులకు దీపావళి కానుక

- 78 రోజుల బోనస్‌ను ప్రకటించిన కేంద్ర కేబినెట్
- రూ.1,865.68 కోట్లు చెల్లించేందుకు ఆమోదం
- మెడికల్ పీజీ సీట్లు 5 వేలు, ఎంబీబీఎస్ సీట్లు 5,023 పెంచేందుకు నిర్ణయం
- మొత్తం వ్యయం రూ.15,034.50 కోట్లు, ఇందులో రాష్ట్రాల వాటా రూ.4,731 కోట్లు

సాక్షి, న్యూఢిల్లీ: రైల్వే ఉద్యోగులకు, వైద్య విద్యా ర్థులకు కేంద్రం తీపికబురు చెప్పింది. దీపావళి సందర్భంగా రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్ ఇచ్చేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అదేవిధంగా, మెడికల్ పీజీ సీట్లు 5వేలు, ఎంబీబీఎస్ సీట్లు 5,023 వేలు పెంచాలని నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన కేంద్ర మంత్రివర్గం పలు నిర్ణయాలు తీసుకుంది. రైల్వే శాఖలో 10.91 లక్షల మంది ఉద్యోగులకు ఉత్పాదక ఆధారితంగా రూ.1865.68 కోట్ల మేర బోనస్ చెల్లించనుంది. బోనస్‌ను దీపావళికి ముందు చెల్లిస్తామని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కేబినెట్ సమావేశం అనంతరం మీడియాకు వెల్లడించారు. బోనస్‌ను ట్రాక్ మెయింటెనెన్స్ చేసే వారితో పాటు, లోకో పైలట్లు, ట్రాక్ మేనేజర్లు (గార్డ్స్), స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్‌మెన్, గ్రూప్ సీ ఉద్యోగులు, మంత్రిత్వ శాఖ ఉద్యోగులకు ఇవ్వనున్నారు. మొత్తం 78 రోజులకు గాను ఒక్కో ఉద్యోగి రూ.17,951 మేర పండుగ బోనస్‌ను అందుకోనున్నారు.

నౌకా నిర్మాణానికి రూ. 69 వేల కోట్లు

దేశం విదేశీ నౌకలపై ఆధారపడటాన్ని తగ్గించేలా నౌకా నిర్మాణానికి రూ.69,725 కోట్లను కేటాయించాలని మంత్రివర్గం నిర్ణయించింది. దేశం సముద్రయానం రంగంలో ఒక శక్తిగా ఎదిగేందుకు ఇది దోహదపడుతుందని తెలిపింది. ఇందులో భాగంగా షిప్ బిల్డింగ్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ స్కీంను 2036 మార్చి 31వ తేదీ వరకు పొడిగిస్తూ, దీనికి రూ.24,736 కోట్ల కార్పస్ ఫండ్‌ను కేటాయించింది. అదేవిధంగా, దేశంలో పరిశోధనలను ప్రోత్సహించేందుకు రూ.2,277 కోట్లను వెచ్చించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. డాక్టోరల్, పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్పులు తదితరాలకు వీటిని వినియోగించనుంది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌లోని 104 కిలోమీటర్ల పొడవైన బక్తియార్‌పూర్-రాజ్‌గిర్-తిలైయా సింగిల్ రైల్వే సెక్షన్‌లో డబ్లింగ్ పనులను చేపట్టేందుకు మంత్రివర్గం రూ.2,192 కోట్లు కేటాయించింది. అదేవిధంగా, బిహార్‌లోని 139వ నంబర్ జాతీయ రహదారి సాహెబ్‌గంజ్- అరెరాజ్-బెట్టియా సెక్షన్‌లోని ఫోర్ లేన్ గ్రీన్‌ఫీల్డ్ మార్గాన్ని రూ.3,822.31 కోట్లతో అభివృద్ధి పర్చేందుకు కేబినెట్ నిర్ణయించింది. కేబినెట్ నిర్ణయాలపై మోదీ ప్రశంసలు కురిపించారు.

రూ.15,034.40 కోట్లతో వైద్య విద్య బలోపేతం

దేశంలో వైద్య విద్య విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీం (సీఎస్ఎస్) దశ-3 కింద ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రులు, పీజీ ఇన్‌స్టిట్యూట్‌లలో 5 వేల పీజీ సీట్లు, 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచేందుకు నిర్ణయం తీసుకుంది. ఒక్కో సీటుపై రూ.1.50 కోట్ల వరకు ఖర్చు చేసేందుకు అనుమతి ఇచ్చింది. స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్యను పెంచడం, ప్రభుత్వ వైద్య సంస్థలలో కొత్త స్పెషాలిటీలను ప్రవేశ పెట్టడమే లక్ష్యంగా ఈ నిర్ణయాన్ని తీసుకుంది. రూ.15,034.40 కోట్ల వ్యయంతో దీనిని అమలు చేయనున్నారు. ఇందులో కేంద్రం వాటా రూ. 10,303.20 కోట్లు, మిగతాది రాష్ట్రాలది. ప్రస్తుతం దేశంలో 808 వైద్య కళాశాలలు ఉన్నట్లు కేంద్రం పేర్కొంది. ప్రపంచంలోనే ఇది అత్యధికమని వెల్లడించింది. అయినప్పటికీ, కొన్ని ప్రాంతాలలో వైద్య నిపుణుల కొరత ఉందన్నారు. సీట్లు పెంచి, ఎక్కువ మందికి వైద్య విద్యను అందుబాటులోకి తేవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపింది.

ఐరాసలో ఎర్డోగన్ 'కశ్మీర్' పాట

మరోసారి ప్రస్తావించిన తుర్కియే అధ్యక్షుడు

యునైటెడ్ నేషన్స్: తుర్కియే అధ్యక్షుడు తయ్యిప్ ఎర్డోగన్ మరోసారి కశ్మీర్ అంశంలో వేలు పెట్టారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగించిన ఆయన.. ఉగ్రవాద నిర్మూలనకు భారత్-పాకిస్తాన్ మధ్య సహకారం ఎంతో అవసరమని పేర్కొ న్నారు. 'కశ్మీర్‌లోని మా సోదర సోదరీ మణుల సంక్షేమం కోసం ఆ సమస్య ఐరాస తీర్మానం మేరకు శాంతియుతంగా చర్చల ద్వారా పరిష్కరించబడుతుందని ఆశిస్తున్నా. దక్షిణాసియాలో శాంతి, స్థిరత్వాన్ని కాపాడటం చాలా ముఖ్యం. గత ఏప్రిల్‌లో పాక్, భారత్ మధ్య ఏర్పడిన ఉద్రిక్తతల తర్వాత కాల్పుల విరమణ పాటించటాన్ని మేం స్వాగతిస్తున్నాం'అని పేర్కొన్నారు. పాకిస్తాన్‌కు సన్నిహిత దేశంగా ఉన్న తుర్కియే అంతర్జాతీయ వేదికలపై కశ్మీర్ అంశాన్ని ప్రస్తావిస్తోంది.

కుప్పకూలిన విదేశాంగ విధానం

- ప్రధాని మోదీ కౌగిలింతలు బ్యాక్‌ఫైర్
- దౌత్యపరంగా దేశం ఒంటరిదైంది
- దేశ ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తం
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆగ్రహం

పట్నా: నరేంద్ర మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానం అత్యంత దారుణంగా విఫలమైందని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) ఆరోపించింది. విదేశాల అధినేతలకు ప్రధాని మోదీ ఇచ్చిన కౌగిలింతలు మనకే ఎదురు తిరుగుతున్నాయని(బ్యాక్‌ఫైర్) మండిపడింది. మోదీ నిర్వాకాల వల్ల విదేశాంగ విధానం కుప్పకూలిందని, దౌత్యపరంగా మన దేశం ఒంటరిగా మారిపోయిందని ఆందోళన వ్యక్తంచేసింది. దేశ ప్రయోజనాలను మోదీ ప్రభుత్వం కాపాడలేకపోతోందని విమర్శించింది. మరోవైపు ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందని, కోట్లాది మంది పేదరికంలోకి జారుకుంటున్నారని, ప్రభుత్వం అంకెల గారడీతో ప్రజలను మభ్యపెడుతోందని ఆగ్రహం వ్యక్తంచేసింది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో బుధవారం బిహార్ రాజధాని పట్నాలో సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించారు. పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, అజయ్ మాకెన్, జైరామ్ రమేశ్, సచిన్ పైలట్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో పలు తీర్మానాలు ఆమోదించారు. స్వాతంత్య్రం తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు మన దేశ ప్రయోజనాలు కాపాడేందుకు కృషి చేశాయని సీడబ్ల్యూసీ వెల్లడించింది. నరేంద్ర మోదీ మాత్రం మతిలేని చర్యలతో దేశ ప్రయోజనాలను బలి చేస్తున్నారని ఒక తీర్మానంలో ఆక్షేపించింది. ఒకవైపు అమెరికాను బుజ్జగిస్తూ, మరోవైపు చైనాకు దగ్గరవుతూ ఒక స్పష్టమైన విధానం లేకుండా గుడ్డిగా ముందుకెళ్తున్నారని తప్పుపట్టింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపేశానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే చెబుతున్నా మోదీ ప్రభుత్వం నిజాయితీగా ఖండించడం లేదని పేర్కొంది. భారత ఉత్పత్తులపై ట్రంప్ భారీగా టారిఫ్‌లు విధించడంతో మన పరిశ్రమలు మూతపడుతున్నాయని, లక్షల మంది ఉపాధి కోల్పోతున్నారని గుర్తుచేసింది. అమెరికా నుంచి భారతీయులను అవమానకర రీతిలో బయటకు తరిమేసినా మోదీ స్పందించలేదని విమర్శించింది.

రాజ్యాంగంపై బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ దాడి

దేశ ఆర్థికవ్యవస్థ అద్భుతంగా ఉందని చెప్పుకోవడానికి మోదీ ప్రభుత్వం తంటాలు పడుతున్నట్లు సీడబ్ల్యూసీ విమర్శించింది. గణాంకాలను తారుమారు చేసినంత మాత్రాన అబద్ధాలు నిజాలు అయిపోతాయా? అని ప్రశ్నించింది. ఎన్డీయే మినహా ఇతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపుతున్నట్లు ఆరోపించింది. జీఎస్టీ పరిహారం ఇవ్వకుండా నిలిపివేసిందని వెల్లడించింది. రాజ్యాంగంపై బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ దాడి చేస్తున్నాయని, ప్రజాస్వామ్యంలో కీలకమైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయాన్ని క్రమంగా ధ్వంసం చేస్తున్నాయని ఆక్షేపించింది.

అవినీతి, నేరాలే రెండు ఇంజిన్లు

బిహార్‌లో బీజేపీ చెబుతున్న డబుల్ ఇంజిన్ ప్రభుత్వ అసలు రంగు ప్రజలకు తెలిసిపోయిందని సీడబ్ల్యూసీ వెల్లడించింది. అవినీతి, నేరాలే ఆ రెండు ఇంజిన్లు అని ఎద్దేవా చేసింది. రాష్ట్రంలో ఎన్డీయే సర్కార్ 'నోటు చోరీ'కి పాల్పడుతోందని, జనం సొమ్ము విచ్చలవిడిగా దోచుకుంటోందని ఆరోపించింది. బిహార్‌ను అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని గుర్తుచేసింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చింది.

రెండు తీర్మానాలు

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో రెండు తీర్మానాలు ఆమోదించారు. ఒక రాజకీయ తీర్మానం కాగా, మరొకటి బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని ఓటర్లను కోరుతూ మరో తీర్మానం చేశారు. ఓట్ల చోరీతోపాటు ఓటర్ల జాబితాల్లో జరుగుతున్న అవకతవకలను రాజకీయ తీర్మానంలో ప్రస్తావించారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా పోరాడుతున్న రాహుల్ గాంధీని ప్రశంసించారు. ఓట్ల చోరీ అంటే రాజ్యాంగంపై, ఆర్థిక వ్యవస్థపై, సామాజిక న్యాయంపై, దేశ భద్రతపై దాడేనని ఉద్ఘాటించారు.

గాజాపై మౌనం సిగ్గుచేటు

గాజాలో జరుగుతున్న మారణహోమం పట్ల మోదీ ప్రభుత్వం మౌనం వహిస్తూ ప్రేక్షక పాత్రకే పరిమితం కావడం సిగ్గుచేటు అని సీడబ్ల్యూసీ మండిపడింది. సాధారణ పాలస్తీనా ప్రజలపై కొనసాగుతున్న దాడులు, మరణాలపై ఆందోళన వ్యక్తం చేసింది.


రాహుల్, ఖర్గే

బిహార్ నుంచే మోదీ సర్కార్ పతనం

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టీకరణ

సాక్షి, న్యూఢిల్లీ: త్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికలే కేంద్రంలోని మోదీ ప్రభుత్వ అవినీతి పాలన పతనానికి నాంది పలుకుతాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. బిహార్ సీఎం నితీశ్‌కుమార్‌ను భారంగా భావిస్తున్న బీజేపీ ఆయనను మానసికంగా రిటైర్ చేసిందని చెప్పారు. బుధవారం పట్నాలో సీడబ్ల్యూసీ భేటీలో ఖర్గే మాట్లాడారు. బిహార్‌ను ఒక ఉదాహరణగా చూపించి లక్షలాది మంది ఓట్లను తొలగించడానికి దేశవ్యాప్తంగా కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఓటరు జాబితాను తారుమారు చేయడానికి ప్రయత్నాలు సాగుతున్నాయని, ఈ సమయంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు మనమంతా ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. మన దేశం అంతర్జాతీయంగా ఎదుర్కొంటున్న సమస్యలకు మోదీ ప్రభుత్వం దౌత్యపరంగా విఫలమవడం కావడమే కారణమని ఆరోపించారు. మోదీ గొప్పగా చెప్పుకుంటున్న స్నేహితులే భారత్‌ను సమస్యల వలయంలోకి నెట్టారని మండిపడ్డారు. ఒకవైపు స్వదేశీ అని చెబుతున్న మోదీ మరోవైపు చైనాకు బహిరంగంగా ఎర్ర తివాచీ పరుస్తున్నారని ఖర్గే ధ్వజమెత్తారు.

ఈబీసీల రక్షణకు చట్టం: రాహుల్

బిహార్‌లో తాము అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీల రక్షణ చట్టం తరహాలో ఆర్థికంగా వెనుకబడిన తరగతుల(ఈబీసీ)ను వేధింపుల నుంచి రక్షించడానికి చట్టం తీసుకొస్తామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. సీడబ్ల్యూసీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈబీసీలకు న్యాయం చేయడానికి 10 సంకల్పాలను ప్రకటించారు. స్థానిక సంస్థల్లో ఈబీసీల రిజర్వేషన్లను 20 శాతం నుంచి 30 శాతానికి పెంచుతామన్నారు. రూ.25 కోట్ల విలువైన ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, ఈబీసీలకు కలిపి 50 శాతం కోటా కల్పిస్తామన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఈబీసీలు ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. అంతేకాకుండా ఉచితంగా భూమి పంపిణీ చేస్తామన్నారు. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్ల విషయంలో నిర్ణయాలు తీసుకోవడానికి ఉన్నత స్థాయి రిజర్వేషన్ రెగ్యులేటరీ అథారిటీ ఏర్పాటు చేస్తామని రాహుల్ ప్రకటించారు. ఓట్ల చోరీపై త్వరలో హైడ్రోజన్ బాంబు పేల్చబోతున్నానని స్పష్టంచేశారు.

కోల్పోయిన భూభాగమంతా ఉక్రెయిన్‌కే

- పోరాటానికి ఈయూ, నాటో సాయమందిస్తాయి
- ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



ఐక్యరాజ్యసమితి: రష్యా, ఉక్రెయిన్ సంక్షోభంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వైఖరి మార్చుకున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటి వరకు ఈ యుద్ధాన్ని ముగించాలంటే కొంత భూభాగాన్ని కోల్పోక తప్పదంటూ ఉక్రెయిన్‌పై ఆయన ఒత్తిళ్లు చేయడం తెల్సిందే. తాజాగా, ఈ విషయంలో యూటర్న్ తీసుకున్నారు. నాటో సాయంతో రష్యా ఆక్రమించుకున్న భూభాగాన్నంతటినీ ఉక్రెయిన్ తిరిగి స్వాధీనం చేసుకుంటుందని ప్రకటించారు. ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాలకు వచ్చిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో చర్చలు జరిపిన అనంతరం మంగళవారం ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో ఈ విషయం ప్రకటించి, అందరినీ ఆశ్చర్యంలో ముంచారు. 'యూరోపియన్ యూనియన్ సాయంతో ఉక్రెయిన్ పోరాడి కోల్పోయిన భూభాగాన్నంతటినీ తిరిగి గెలుచుకునే స్థాయిలో ఉందన్నది నా నమ్మకం. యూరప్, ముఖ్యంగా నాటో ఆర్థిక దన్నుతో ఈ యుద్ధం మొదలైనప్పుడు ఉన్న సరిహద్దులను తిరిగి ఉక్రెయిన్ సాధించుకోవడమే ఉత్తమమైన ఆప్షన్'అని అందులో పేర్కొన్నారు. 'లక్ష్యమంటూ లేకుండా మూడున్నరేళ్లుగా రష్యా యుద్ధం సాగిస్తోంది. ఫలితంగా భారీ సైనిక శక్తి కలిగిన ఆ దేశం కనీసం గెలవలేని పరిస్థితికి చేరుకుంది. నేడున్నది ఘనమైన రష్యా కాదు. కేవలం కాగితం పులి మాత్రమే'అని వ్యాఖ్యానించారు. పుతిన్, రష్యా తీవ్ర ఆర్థిక సమస్యల్లో మునిగి ఉన్నందున ఉక్రెయిన్‌కు ఇదే సరైన అదను అని తెలిపారు. ట్రంప్ తన హామీకి కట్టుబడి ఉంటే మాత్రం యుద్ధాన్ని ముగించేలా రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై ఒత్తిడి తేవాలంటూ పదేపదే కోరుతూ వచ్చిన జెలెన్‌స్కీ తన ప్రయత్నాల్లో విజయం సాధించినట్లేనని పరిశీలకులు అంటున్నారు.


ట్రంప్ గేమ్ ఛేంజర్: జెలెన్‌స్కీ

ట్రంప్ నిజంగా గేమ్ ఛేంజర్ అంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. ట్రంప్ పిలుపు మేరకు యూరప్ దేశాలు రష్యా నుంచి ఆయిల్, గ్యాస్ దిగుమతులను ఆపేయాలన్నారు. ఉక్రెయిన్ చేస్తున్న పోరాటాన్ని మనం గౌరవించాల్సి ఉందని ట్రంప్ వ్యాఖ్యానించగా, యుద్ధక్షేత్రం నుంచి మంచి వార్త అందిందంటూ జెలెన్‌స్కీ తెలిపారు.

ట్రంప్ వ్యాఖ్యలతో ఏకీభవించం: రష్యా

రష్యాకు కోల్పోయిన భూభాగాలను తిరిగి గెలుచుకునే సత్తా ఉక్రెయిన్‌కు ఉందంటూ ట్రంప్ వ్యాఖ్యలను రష్యా తీవ్రంగా ఖండించింది. తమ దేశం యూరప్ భద్రతలో విడదీయరాని భాగమని రష్యా అధ్యక్షభవనం క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ సంక్షోభం కారణాలు, పరిష్కారాలపై జెలెన్‌స్కీ చెప్పిన మాటలను విని, అవే నిజమని ట్రంప్ నమ్ముతున్నారన్నారు. అమెరికా అధ్యక్షుడు చెప్పిన ఏ ఒక్క అంశంతోనూ తాము ఏకీభవించడం లేద న్నారు.

డాలస్‌లో కాల్పులు.. నలుగురు మృతి



డాలస్: అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం డాలస్‌లో బుధవారం జరిగిన కాల్పుల ఘట నలో నలుగురు చనిపోయారు. ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్(ఐసీఈ) ఫెసిలిటీ భవనంపై ఓ వ్యక్తి పక్కనున్న భవనం నుంచి కాల్పులకు దిగాడు. ఘటన లో ముగ్గురు చనిపోయారు. పోలీసులు జరిపిన కాల్పుల్లో దుండగుడు చనిపోయాడు. ఐసీఈ అధికారులే లక్ష్యంగా ఈ కాల్పులకు దిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దుండగుడి వివరాలు తెలియరాలేదు. మృతుల వివరాలను కూడా పోలీసులు తెలపలేదు. అయితే, వీరిలో కొందరు ఐసీఈలో నిర్బంధించిన వారు కూడా ఉన్నట్లు చెబుతున్నారు. జూలై 4వ తేదీన టెక్సాస్ ఇమిగ్రేషన్ డిటెన్షన్ సెంటర్ వద్ద జరిగిన కాల్పుల ఘటనలో ఓ అధికారి గాయపడ్డారు. జూలై 7న టెక్సాస్ సమీపంలోని మెకల్లెన్ వద్ద ఓ వ్యక్తి జరిపిన కాల్పుల్లో బోర్డర్ పెట్రోల్ అధికారి ఒకరు గాయపడ్డారు. ఎదురుకాల్పుల్లో దుండగుడు చనిపోయాడు.

ఓటరు పేరు తొలగింపు అక్రమాలకు

ఈ వెరిఫికేషన్‌తో చెక్

న్యూఢిల్లీ: ఓటరు జాబితా నుంచి పేర్లను తొలగించాలని కోరే నిబంధనను దుర్వినియోగం చేయకుండా ఎన్నికల సంఘం(ఈసీ) ఈ-ధ్రువీకరణను అందుబాటులోకి తెచ్చింది. ఓటరు జాబితాలోని పేర్లను తొలగించడం లేదా పేర్లను చేర్చడంపై అభ్యంతరాలను వ్యక్తం చేసే వారికి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వన్ టైమ్ పాస్‌వర్డు(ఓటీపీ) అందేలా ఈసీ కొత్త విధానం తీసుకువచ్చింది. 'ఓటరు జాబితాలో ఉన్న ఒక పేరును తొలగించాలంటూ ఆన్‌లైన్‌లో అభ్యంతరం వ్యక్తం చేసేవారు వేరే వ్యక్తుల పేరు/ ఫోన్ నంబర్‌ను ఇస్తున్నారు. తాజాగా అందుబాటులోకి తెచ్చిన ఫీచర్‌తో ఇలాంటి దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుంది'అని ఓ అధికారి తెలిపారు. ఈ వెసులుబాటును వారం క్రితమే జత చేశామన్నారు. కర్నాటకలో అలండ్ నియోజకవర్గంలో ఉద్దేశపూర్వకంగా ఓటర్ల పేర్లను తొలగించారంటూ వచ్చిన ఆరోపణలకు స్పందనగా మాత్రం కాదని ఆ అధికారి స్పష్టం చేశారు. ఓటరు జాబితా నుంచి పేరు తొలగించాలని ఫామ్-7ను ఆన్‌లైన్‌లో నింపినంత మాత్రాన ఆటోమేటిక్‌గా పేరు తొలగించడం జరగదన్నారు. అలండ్ నియోజకవర్గంలో పేరు తొలగించాలంటూ ఫామ్-7 దరఖాస్తులు 6,018 అందాయని ఈసీ తెలిపింది. వీటిలో 24 దరఖాస్తులను మాత్రమే సరైనవిగా గుర్తించి, పేర్లను తొలగించామని, మిగతా వాటిని తిరస్కరించామని వివరించింది. కాగా, తాను ఓటు చోరీ ఆరోపణలు చేశాకనే కొత్తగా ఈ-వెరిఫికేషన్‌ను తీసుకువచ్చిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బుధవారం ఈసీని విమర్శించారు. అలండ్ నియోజకవర్గంలో ఓట్ల తొలగింపునకు సంబంధించిన ఆధారాలను కర్నాటక సీఐడీకి ఎప్పుడు అందజేస్తారంటూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను ఆయన ప్రశ్నించారు.

ఫిబ్రవరి 17 నుంచి సీబీఎస్ఈ పరీక్షలు

న్యూఢిల్లీ: వచ్చే ఏడాది ఫిబ్రవరి 17వ తేదీ నుంచి 10, 12వ తరగతుల బోర్డు పరీక్షలను నిర్వహించనున్నట్లు సీబీఎస్ఈ తెలిపింది. కీలకమైన ఈ పరీక్షలకు తాత్కాలిక టైమ్ టేబుల్‌ను బుధవారం ప్రకటించింది. ఒకే విద్యాసంవత్సరంలో పదో తరగతికి రెండుసార్లు బోర్డు పరీక్షలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్న తర్వాత సీబీఎస్ఈ నిర్వహించబోయే మొదటి పరీక్ష ఇదే కావడం గమనార్హం. పరీక్షల మొదటి ఎడిషన్ 2026 ఫిబ్రవరి 17 నుంచి మార్చి 6వ తేదీ వరకు, రెండో ఎడిషన్ షెడ్యూల్ మే 15 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు ఉంటుందని సీబీఎస్ఈ పరీక్షల కంట్రోలర్ సన్యమ్ భరద్వాజ్ చెప్పారు.

పాకిస్తాన్ టీనేజర్‌కు 100 ఏళ్ల జైలుశిక్ష

లాహోర్: పాకిస్తాన్‌లో 17 ఏళ్ల జైన్ అలీకి న్యాయస్థానం 100 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించింది. అంతేకాకుండా రూ.12.61 లక్షల జరిమానా కూడా విధించింది. జైన్ అలీ తన సొంత తల్లి(45), సోదరుడు తైమూర్(20), ఇద్దరు సోదరీమణులు మహ్‌నూర్(15), జన్నత్(10)ను దారుణంగా హత్య చేశాడు. 2022లో లాహోర్‌లో ఈ ఘటన జరిగింది. ఆన్‌లైన్ పబ్జీ గేమ్ ఆడొద్దంటూ కుటుంబ సభ్యులు వారించడంతో జైన్ అలీ ఆగ్రహం పట్టలేక వారిని పొట్టనపెట్టుకున్నాడు. ఇంట్లో ఉన్న పిస్తోల్‌తో నలుగురిని కాల్చి చంపాడు. అప్పట్లో అతడి వయసు 14 ఏళ్లు మాత్రమే. హత్య తర్వాత పిస్తోల్ మురికికాలువలో పడేశాడు. ఈ హత్యాకాండ పాకిస్తాన్‌లో సంచలనం సృష్టించింది. పోలీసులు అతడిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. జైన్ అలీ ఈ హత్య చేసినట్లు నిరూపణ అయ్యింది. అతడు నేరం అంగీకరించాడు. దాంతో లాహోర్ అదనపు సెషన్స్ జడ్జి రియాజ్ అహ్మద్ శిక్ష ఖరారుచేశారు. నాలుగు హత్యలకు గాను ఒక్కో హత్యకు 25 ఏళ్ల చొప్పున జైలుశిక్ష విధిస్తున్నట్లు న్యాయమూర్తి పేర్కొన్నారు. ఈ నాలుగు శిక్షలు ఏకకాలంలో అమలవుతాయన్నారు. అతడి వయసును దృష్టిలో పెట్టుకొని మరణ శిక్ష విధించడం లేదని వివరించారు.

● తిరుపతి జిల్లా చంద్రగిరి గ్రామ దేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయానికి పట్టణానికి చెందిన దాతలు సుమారు 75 కిలోల బరువు గల వెండి గజ వాహనాన్ని విరాళంగా అందజేశారు. చంద్రగిరి పాత పేట, బజారువీధికి చెందిన దివంగత రాజగోపాల్, కుప్పమ్మ జ్ఞాపకార్థం వారి వారసులు విజయ రాఘవులు, బేబీ రాణి, చక్రపాణి, సత్యనారాయణన్, హైమావతి ఈ వెండి వాహనాన్ని అందించారు. బుధవారం శ్రీవినాయక స్వామి వారి ఆలయం ముందు ప్రత్యేక పూజలు చేసి అధికారులకు అందజేశారు.

అన్నపూర్ణాదేవిగా దుర్గమ్మ



ఇంద్రకీలాద్రిపై దసరా మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం మూడో రోజు దుర్గమ్మ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొన్నారు. ఉపరాష్ట్రపతి రాక నేపథ్యంలో మధ్యాహ్నం 2 నుంచి 5గంటల వరకు ఘాట్ రోడ్డుపై వాహన రాకపోకలు నిలిపివేశారు. మధ్యాహ్నం వీఐపీ, వృద్ధులు, వికలాంగుల స్లాట్‌లను రద్దు చేశారు. దీంతో సర్వదర్శనం క్యూలైన్‌లు బారులు తీరాయి. సాయంత్రం ఆది దంపతుల నగరోత్సవం నయనమనోహరంగా సాగింది. గురువారం దుర్గమ్మ శ్రీ కాత్యాయనీ దేవిగా దర్శనం ఇవ్వనున్నారు.

–సాక్షి ప్రతినిధి, విజయవాడ

చంద్రఘంటా.. పాహిమాం



శ్రీశైల మహాక్షేత్రంలో దసరా మహోత్సవాలు కన్నులపండువగా సాగుతున్నాయి. గురువారం శ్రీశైల భ్రమరాంబాదేవి చంద్రఘంటా రూపంలో అభయహస్తంతో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి ఆలయం వద్దనున్న ప్రత్యేక వేదికపై చంద్రఘంటా రూపంలో అలంకరించిన భ్రమరాంబాదేవి ఉత్సవమూర్తికి అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామిఅమ్మవార్లను రావణ వాహనంపై అధిష్ఠించి ప్రత్యేక హారతులిచ్చారు. అనంతరం ఆలయ పురవీధుల్లో గ్రామోత్సవం వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు దంపతులు, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

–శ్రీశైలం టెంపుల్



శ్రీవారికి కానుకగా రూ.3.86కోట్ల విలువైన స్వర్ణ యజ్ఞోపవీతం

తిరుమల శ్రీవారికి విశాఖపట్టణానికి చెందిన హిందుస్థాన్ ఎంటర్‌ప్రైజెస్ ఎండీ పువ్వాడ మస్తాన్ రావు, కుంకుమ రేఖ దంపతులు రూ.3.86 కోట్ల విలువైన స్వర్ణ యజ్ఞోపవీతాన్ని బుధవారం టీటీడీకి అందజేశారు. తిరుమల ఆలయంలోని రంగనాయక మండపంలో టీటీడీ చైర్మన్‌కు బీఆర్ నాయుడుకు దాతలు స్వర్ణ యజ్ఞోపవీతాన్ని అందజేశారు.

– తిరుమల

దుర్గమ్మను దర్శించుకున్న గోల్డ్‌మేన్



క్యూలైన్‌లో బంగారు ఆభరణాలతో విజయ్‌కుమార్

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాల్లో భాగంగా అన్నపూర్ణాదేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను బుధవారం హైదరాబాద్‌కు చెందిన గోల్డ్ మేన్ కొండా విజయ్ కుమార్ దర్శించుకున్నారు. భారీ ఎత్తున స్వర్ణాభరణాలు ధరించిన ఆయన.. అమ్మవారి దర్శనానంతరం ఆలయ ప్రాంగణంలో కలియదిరిగారు. ఆయనతో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు పలువురు భక్తులు ఉత్సాహం చూపారు.

కాళహస్తి నుంచి దుర్గమ్మకు పట్టువస్త్రాలు

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీజ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీ కాళహస్తీశ్వర దేవస్థానం నుంచి దుర్గమ్మకు బుధవారం పట్టువస్త్రాలు సమర్పించారు. కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌కుమార్‌రెడ్డి, కాళహస్తి దేవస్థాన ఈవో టి.బాపిరెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించేందుకు ఇంద్రకీలాద్రికి వచ్చారు. దుర్గగుడి ఈవో శీనానాయక్ స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఈవో శీనానాయక్, ఆలయఅర్చకులకు పట్టువస్త్రాలను అందించారు.

దుర్గమ్మవారిని దర్శించుకోవడం దివ్యానుభూతి

భారత ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్



తిరుమల ఆలయంలో ధ్వజస్తంభానికి నమస్కరిస్తున్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్.

సాక్షి ప్రతినిధి, విజయవాడ/విమానాశ్రయం(గన్నవరం)/భవానీపురం(విజయవాడపశ్చిమ)/వన్‌టౌన్(విజయవాడపశ్చిమ)/తిరుమల: ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మను భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ బుధవారం సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, దుర్గగుడి ఈవో శీనా నాయక్ స్వాగతం పలికారు. ఉప రాష్ట్రపతి దంపతులకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం పండితులు వేదాశీర్వచనం చేయగా, దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఈవో శీనా నాయక్ ఉపరాష్ట్రపతికి అమ్మవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మీడియాతో మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం దివ్యానుభూతి అని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధిపథంలో సాగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సీపీ రాధాకృష్ణన్, సతీమణి ఆర్.సుమతితో కలిసి తొలిసారి న్యూఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం వచ్చారు. ఆయనకు గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు, మంత్రులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.

మహిళా శక్తిని గౌరవించడం మన సంప్రదాయం: సీపీ రాధాకృష్ణన్

మహిళా శక్తిని గౌరవించుకోవడం భారతీయ సంప్రదాయమని, అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా కొలవడం ద్వారా శక్తి, భక్తి రెండూ లభిస్తాయని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. విజయవాడ భవానీపురంలోని విజయవాడ ఉత్సవ్‌ను ఆయన బుధవారం సందర్శించారు. విజయవాడ ప్రత్యేకతపై మాట్లాడుతూ 'విజయవాడ హాటెస్ట్ సిటీ..కూల్ పీపుల్' అని అభివర్ణించారు. దేశానికి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణలాంటిదన్నారు. సుందర తెనుంగు అంటూ పద్యాల్లో తెలుగును కొనియాడారు. ఏపీలోని రైతులు గొప్ప కష్టజీవులని, వారందించే ఆహారం యావత్ దేశానికి అందుతుందన్నారు. త్వరలోనే వికసిత్ భారత్ అందులో వికసిత్ ఏపీని మనం చూస్తామన్నారు. ధైర్యం, విజయం, శక్తికి ప్రతీకలు దుర్గమ్మ తొమ్మిది అవతారాలు అని ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద మంత్రి షెకావత్‌ను నిర్వాహకులు సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్రమంత్రులు సత్యకుమార్ యాదవ్, కందుల దుర్గేష్, ఎంపీ కేశినేని చిన్ని తదితరులు పాల్గొన్నారు.

హిమ క్రీము.. భలే బాగు

విజయ డెయిరీ స్టాల్‌ను సందర్శించిన ఉపరాష్ట్రపతి

ఐస్‌క్రీం రుచిగా ఉందని కితాబు



విజయ ఐస్‌క్రీమ్‌ను రుచి చూస్తున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): విజయవాడ పున్నమి ఘాట్‌లో విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా ఏర్పాటు చేసిన కృష్ణా మిల్క్ యూనియన్ (విజయ డెయిరీ) స్టాల్‌ను బుధవారం ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ సందర్శించారు. స్టాల్‌కు వచ్చిన ఆయనకు విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు స్వాగతం పలికారు. కృష్ణా మిల్క్ యూనియన్ గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా విజయ డెయిరీ ఐస్‌క్రీమ్‌ను రుచి చూసి నాణ్యత, రుచిగా ఉందని ఉపరాష్ట్రపతి అభినందించారు.

ఘనంగా వీడ్కోలు

ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్‌కు బుధవారం గన్నవరం విమానాశ్రయంలో గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌తో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం ప్రత్యేక విమానంలో ఆయన తిరుపతి బయలుదేరి వెళ్లారు.

శ్రీవారిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి

ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ బుధవారం రాత్రి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ స్వామివారి చిత్రపటంతో పాటు ప్రసాదాలను అందజేశారు.

శ్రీవారి బ్రహ్మోత్సవ వైభవం చూతమురారండి

శాస్త్రోక్తంగా బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం

తిరుమల: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు నాందిగా ఆలయంలో బుధవారం ధ్వజారోహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. వైఖానస ఆగమోక్తంగా పవిత్ర గరుడ పతాకాన్ని (ధ్వజపటం) బంగారు ధ్వజస్తంభ శిఖరాగ్రానికి ఆవిష్కరించిన అర్చకులు బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ధ్వజస్తంభం మీద ఎగిరే గరుడ పతాకమే ముక్కోటి దేవతలకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రం. ఈ ఆహ్వానాన్ని అందుకుని సకల దేవతలు, అష్టదిక్పాలకులు తొమ్మిది రోజులూ సప్తగిరి క్షేత్రంలో ఉంటూ దేవదేవుని ఉత్సవాలను తిలకించి తన్మయత్వం పొందుతారని పురాణాలు విశదీకరిస్తున్నాయి. ధ్వజారోహణానికి ముందు తిరుచ్చివాహనంపై శ్రీదేవి, భూదేవి సమేతుడైన మలయప్ప పరివార దేవతలైన అనంతుడు(ఆదిశేషుడు), గరుత్మంతుడు, విష్వక్సేనుడు, గరుడధ్వజం, సుదర్శన చక్రత్తాళ్వార్‌తో కలిసి ఆలయ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు.



పట్టువస్త్రాలు తీసుకెళుతున్న సీఎం దంపతులు

శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం

తిరుమల బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా శ్రీవారికి ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం రాత్రి పట్టు వస్త్రాలు సమర్పించారు. కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల చేరుకున్న ఆయన తొలుత బేడీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అనంతరం పరివట్టం చుట్టుకుని పట్టువస్త్రాలు తీసుకుని శ్రీవారి ఆలయానికి వెళ్లారు. సీఎం ఆలయంలో ధ్వజస్తంభానికి నమస్కరించుకుని అనంతరం శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వదించారు. తర్వాత సీఎం 2026 ఏడాది టీటీడీ డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. రంగనాయకుల మండపం వద్ద సీఎం చంద్రబాబు మాట్లాడుతూ తిరుమల పవిత్రత పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. అన్నప్రసాదాలను అన్ని టీటీడీ ఆలయాలకు విస్తరించాలని సూచించారు.

సినిమా వాళ్ళతో కలసి పట్టువస్త్రాల సమర్పణ

సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పించే సమయంలో నిబంధనలను తుంగలో తొక్కారు. ఆలయ మహాద్వారం గుండా సీఎంతో పాటు కుటుంబ సభ్యులను మాత్రమే అనుమతిస్తారు. అయితే చంద్రబాబు సోదరి హైమావతి, హస్తకళ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ సైతం మహాద్వారం గుండా ఆలయ ప్రవేశం చేయడం గమనార్హం. అంతేకాకుండా సంగీత దర్శకుడు తమన్‌ను ఎలా తీసుకెళ్లారని, నిబంధనలను ఉల్లంఘించి ఇష్టం వచ్చినట్లు చేయడం సమంజసం కాదని భక్తులు మండిపడుతున్నారు.

మతిస్థిమితం లేని యాచకురాలిపై అత్యాచారం



బాధితురాలిని అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళుతున్న పోలీసులు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): ఆమె ఒక మతిస్థిమితం లేని మహిళ. ఒంటిపై నైటీతో వీధుల వెంట తిరుగుతూ భిక్షాటన చేస్తోంది. అది గమనించిన ఓ మానవ మృగం ఆమె పై కన్ను వేశాడు. అర్ధరాత్రి సమయంలో ఆమెను ఓ టిఫిన్ సెంటర్ వద్దకు ఈడ్చుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఏం చేస్తున్నాడో కూడా తెలియని ఆ మహిళ మూలుగుతూ నిస్సహాయంగా పడి ఉంది. మానవత్వాన్ని మంట గలిపే ఈ ఘటన విజయవాడ టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని నైజాం గేట్ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ... విజయవాడ వన్‌టౌన్ నైజాం గేటుకు చెందిన చంటి సెంట్రింగ్ పనులు చేస్తుంటాడు. రోజూ మద్యం తాగుతాడు. నైజాం గేటు పరిసరాల్లో కొద్దిరోజులుగా మతిస్థిమితం లేని యాచకురాలు తిరుగుతోంది. రాత్రి వేళల్లో షాపుల ఎదుట పడుకుంటుంది. దీన్ని గమనించిన చంటి 21వ తేదీ అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో నైజాం గేట్ సమీపంలోని ఓ టిఫిన్ సెంటర్ బల్ల చాటుకు ఆమెను ఈడ్చుకెళ్లాడు. ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. తెల్లవారు జామున స్థానిక హోటల్‌కు చెందిన వ్యక్తి ఆమెను గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికి ఆమె చిట్టినగర్ సొరంగం ఫుట్ పాత్‌పై పడవేసి ఉంది. లేవలేని స్థితిలో పూర్తిగా సొమ్మసిల్లిపోయింది. ఆమెను అక్కడికి ఎవరు చేర్చారు? ఎలా చేరిందనేదానిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటన సమాచారం తెలుసుకున్న పోలీసులు యాచకురాలు కావడంతో ఆమెను సొరంగం వద్ద వదిలివేసి వెళ్లారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అత్యాచారం జరిగిన విషయం తెలిసినా పోలీసులు స్పందించలేదని విమర్శలు ఉన్నాయి. సొరంగంలో నిస్సహాయ స్థితిలో ఉందని గమనించిన స్థానికులు మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. అప్పుడు స్పందించి ఆమెను అంబులెన్స్‌లో జీజీహెచ్‌కు తరలించారు. నిందితుడు చంటి పరారీలో ఉన్నట్లు సమాచారం.

పోలీసుల పనితీరుపై విమర్శలు...

విజయవాడలో అమ్మవారి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఉత్సవాల విధులకు వేలాదిగా పోలీసులు నగరానికి వచ్చారు. ప్రధాన కూడళ్ల వద్ద పోలీసు బీట్ ఏర్పాటు చేశారు. అమ్మవారి ఆలయానికి కూతవేటు దూరంలో ఈ ఘటన జరిగింది. దీనిపై పోలీసులకు స్థానికులు ఫోన్ చేసి సమాచారం అందించారు. కానీ స్పందించలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఘటన జరిగిన రెండు రోజుల తర్వాత స్పందించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

● చిత్తూరు జిల్లా పుంగనూరులో అతిగా మద్యం సేవించి ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. పుంగనూరు బాలాజీ కాలనీకి చెందిన రామయ్య(35) బుధవారం అతిగా మద్యం సేవించి గోకుల్ సర్కిల్ వద్ద పడిపోయాడు. అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయి మరణించాడు.

దక్షిణ మధ్య రైల్వే
www.scr.indianrailways.gov.in
ఈ-టెండరు ప్రకటన నం. 34-2025
తేది: 22.09.2025

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఇంజనీర్/కోఆర్డినేషన్/గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.: 1 టెండరు నం. Engg-GTL-South-1941. పని వివరణ: గుంతకల్ డివిజన్: శ్రీకాళహస్తి ABS ఫేజ్-II క్రింద స్టేషన్ ప్రతిపాదిత స్థాయి పెంపుదల 1) PF 1 & 2పై COP ఏర్పాటు, 2) కొత్త స్టేషన్ బిల్డింగ్‌పై ప్రతిపాదిత మొదటి అంతస్తు, 3) కొత్త స్టేషన్ బిల్డింగ్ ఎదుట కొత్త ఎంట్రన్స్ మరియు ఎగ్జిట్, 4) ABSS క్రింద [illegible] (రెండు ప్యాకెట్లు). ప్రకటిత విలువ: రూ. 12,30,46,274.61 బయానా: రూ. 7,65,200.00.

క్ర.సం.: 2 టెండరు నం. Engg-GTL-South-1942. పని వివరణ: గుంతకల్ డివిజన్: రాజంపేట: ABS ఫేజ్-II క్రింద స్టేషన్ ప్రతిపాదిత స్థాయి పెంపుదల 1) PF 1 & 2పై COP ఏర్పాటు, 2) PF సర్ఫేస్‌ల అభివృద్ధి, 3) ఎంట్రన్స్ పోర్చ్ ఏర్పాటు ద్వారా సర్క్యులేటింగ్ ఏరియాకు అభివృద్ధి మరియు పార్కింగ్ [illegible], 4) 6m వెడల్పు FOB ఏర్పాటు (రెండు ప్యాకెట్లు). ప్రకటిత విలువ: రూ. 13,68,54,463.87 బయానా: రూ. 8,34,300.00.

క్ర.సం.: 3 టెండరు నం. Engg-GTL-Co-ord-1943. పని వివరణ: SW-I: గుంతకల్: [illegible] ... 1001-1007, 1045, 1058, 1046, 1076-1077, 990, 992, 1121, 1122, 1047, 1048, 1080, 1115 [illegible] ప్రకటిత విలువ: రూ. 2,60,62,983.04 బయానా: రూ. 2,80,300.00.

క్ర.సం.: 4 టెండరు నం. Engg-GTL-North-1944. పని వివరణ: గుంతకల్ డివిజన్: [illegible] RPF [illegible] ప్రకటిత విలువ: రూ. 1,43,14,268.10, బయానా: రూ. 2,21,600.00.

క్ర.సం.: 5 టెండరు నం. Engg-GTL-West-1945. పని వివరణ: DMM-GY & DMM-PAK సెక్షన్లు: DEN/West/GTL అధికార పరిధిలో ADEN/ATP & MPL సబ్ డివిజన్లలో RDSO ఆమోదిత H-30 [illegible] 1 ఇన్ 8.5, 1 ఇన్ 12 మరియు 1 ఇన్ 16 [illegible] ప్రకటిత విలువ: రూ. 49,16,721.5, బయానా: రూ. 98,300.00.

క్ర.సం.: 6 టెండరు నం. Engg-GTL-West-1946. పని వివరణ: గుంతకల్ డివిజన్: KPD-TPTY-RU సెక్షన్: DEN/West అధికార పరిధిలో ADEN/TPTY సబ్ డివిజన్‌లో [illegible] ప్రకటిత విలువ: రూ. 2,40,75,468.00 బయానా: రూ. 2,70,400.00.

క్ర.సం.: 7 టెండరు నం. Engg-GTL-North-1947. పని వివరణ: గుంతకల్ డివిజన్: SW-I GTL-WADI [illegible] 60Kg/R260 [illegible] 52Kg/90UTS [illegible] CTR(P). SW-II GTL-WADI (UP&DN)- [illegible] TBR(BCM); SW-III: GTL-WADI: SEJ & GJ: [illegible] SW-IV: GTL-WADI: [illegible] TFR [illegible] -1.5Km & CGRSP-1km]; SW-V: GTL-WADI: [illegible] 52Kg/60Kg [illegible] CMSC/ WCMSC [illegible] TTR (TWS+WCMS-9) SW-VI: SSE/PWay/YG [illegible] SW-VII: SSE/PWay/RC [illegible] ప్రకటిత విలువ: రూ. 4,51,12,941.60 బయానా: రూ. 3,75,600.00

క్ర.సం.8, టెండరు నం. Engg-GTL-North-1948. పని వివరణ: గుంతకల్ డివిజన్: SW-I: GTL-WADI [illegible] 60Kg/R260 [illegible] 52Kg/90UTS [illegible] CTR(P). SW-II: GTL-WADI & BAY-GTL: SEJ & GJ: 275 [illegible] SW-III: GTL-WADI, BAY-GTL, KLU-GTL: [illegible] 48.678 [illegible] PSC [illegible] TFR [illegible] -41.374 [illegible] & CGRSP -8.304 [illegible] SW-IV: GTL-WADI, BAY-GTL: [illegible] 52Kg/60Kg [illegible] CMSC/ WCMSC [illegible] PSC [illegible] (FSL) [illegible] TTR (FS+TWS+WCMS-27, WCMSC-58, TWS+WCMS-19) SW-V SSE/PWay/BAY [illegible] SW-VI SSE/PWay/AD [illegible] SW-VII SSE/ PWay/MALM [illegible] SW-VIII SSE/PWay/Cen/GTL [illegible] SW-IX SSE/ PWay/ 5G/GTL [illegible]

(ప్రదేశాలు జనుబంధం ప్రకారం). ప్రకటిత విలువ: రూ. 9,64,81,506.38 బయానా: రూ. 6,32,400.00

ముగింపు తేది & సమయం: 17-10-2025న 15.00 గం.కు.

ఏదైనా సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును. మా వెబ్‌సైట్ https://www.ireps.gov.in దర్శించండి.

సీనియర్ డివిజనల్ ఇంజనీర్/ కోఆర్డినేషన్/గుంతకల్

టెండరు ప్రకటన నం. : G/E.29/Tr./ Tender Notice/23/2025-26
తేది: 22-09-2025

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ / ట్రాక్షన్ / గుంతకల్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

టెండరు నం.GTL-TRD-29-eTN-46-2025-26. పని పేరు: గుంతకల్ డివిజన్-స్టీల్ గర్డర్స్ కొరకు PSC స్లాబ్స్ (బోర్డ్ వెయిల్స్) తో ప్రతిపాదిత రిప్లేస్‌మెంట్‌కు సంబంధించి OHE మోడిఫికేషన్స్ i) KNLP-BKPT స్టేషన్ల మధ్య కి.మీ. 245/5-6 వద్ద బ్రిడ్జి నం.476 DN(Exg.9x9.15m). ii) DMM-CGI స్టేషన్ల మధ్య కి.మీ. 181/1-3 వద్ద బ్రిడ్జి నం.111(Exg.11x12.2m). iii) GY-KLU సెక్షన్‌లో కి.మీ. 251/7-9 వద్ద బ్రిడ్జి నం. 25UP, iv) CGI-TPTY మధ్య కి.మీ 98/22-24 వద్ద బ్రిడ్జి నం.164. RCC బాక్సులతో (8X1.50X1.50m) ప్రస్తుతం గల పైప్ కల్వర్టులు (4x0.90) యొక్క ప్రతిపాదిత రిప్లేస్‌మెంట్ సుమారు విలువ: రూ.77,53,249/-, బయానా: రూ.1,55,100/- టెండరు ముగింపు తేది మరియు సమయం: 14.10.2025న 15.00 గం. వరకు.

గమనిక : టెండరుదారులు టెండరు డాక్యుమెంట్లను www.ireps.gov.in నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. సవరణ ఏదైనా ఉంటే ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడును.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, గుంతకల్

ఓపెన్ ఇ-టెండర్ నోటీస్ నం. DY.CE/GS/SC/07/2025/OT
తేది: 22-09-2025

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు ఇ-టెండరు కోరుచున్నారు.

ఇ-టెండరు నం.07 GS SC 25 OT పని పేరు: SW-I: [illegible] RBG [illegible] HL [illegible] COPలు, [illegible] సుమారు టెండరు విలువ: రూ.22,41,65,667/- బయానా: రూ.12,70,800/- పూర్తి చేయుటకాలం: 12 నెలలు. [illegible] A1. [illegible] బిడ్ ముగింపు తేది: 30-10-2025

1) టెండరుదారు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
2) టెండరు నిబంధనలు/ఇతర వివరాలు IREPS వెబ్‌సైట్ ireps.gov.in లోని టెండరు డాక్యుమెంట్లలో లభిస్తాయి. వాటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. పాల్గొనవచ్చును మరియు ఏవైనా మార్పులను చూడవచ్చును.
3) బయానాను ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా మాత్రమే చెల్లించవలసిందిగా [illegible] టెండరుదారులు అందరూ కోరబడుచున్నారు.
4) టెండరు ప్రకటన CPM/GS/SC కార్యాలయం, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్‌లోగల నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించబడినది. దానిని అన్ని పనిరోజులలో చూడవచ్చును. 5) ఏ కారణం తెలుపకుండా టెండరును రద్దు చేయుటకు హక్కు రైల్వేకు కలదు. 6) [illegible] టెండరుదారులు అందరూ GSTIN [illegible] తమ ఆఫరుతో పాటు దాఖలు చేయవలసిందిగా సూచించబడుచున్నారు.

మా సైట్ www.ireps.gov.in దర్శించండి.

Dy.CE/గతిశక్తి, సికింద్రాబాద్

A1488

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in

దక్షిణ మధ్య రైల్వే
www.scr.indianrailways.gov.in
ప్రకటన నం. 02/2025 (ATVMs)

దిగువ ఇందులో తెలిపిన లొకేషన్ల వద్ద ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషిన్ (ATVM) నియామకం కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు డివిజన్, దక్షిణ మధ్య రైల్వే వారు గుంటూరు డివిజన్‌లోని దిగువ స్టేషన్ల కొరకు రెండు సంవత్సరాల కాలానికి ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషిన్ (ATVM) ఫెసిలిటేటర్ల నియామకం కొరకు సీల్డు దరఖాస్తులు కోరుచున్నారు.

10 లొకేషన్లు (17 ఫెసిలిటేటర్లు) :
గుంటూరు-4, పిడుగురాళ్ళ-1, మిర్యాలగూడ-2, కంభం-1, నంద్యాల-2, మంగళగిరి-1, రేపల్లె-1, వినుకొండ-2, నల్గొండ-2, నడికుడి-1.

ATVM ఫెసిలిటేటర్లు (రిటైర్డ్ రైల్వే ఉద్యోగులు) నియామకం కొరకు దరఖాస్తు ఫారం అనుబంధం -1 లో జతపరచబడినది. ATVM ఫెసిలిటేటర్లు (సాధారణ ప్రజలు) నియామకం కొరకు దరఖాస్తు ఫారం అనుబంధం - 2 లో జతపరచబడినది.

రిటైర్డ్ రైల్వే ఉద్యోగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

దరఖాస్తు ఫారం, అర్హతా ప్రమాణం మరియు ఇతర వివరాలను వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఆసక్తి గల రిటైర్డ్ ఉద్యోగులు / సాధారణ ప్రజలు నిర్దిష్ట రూపంలో తమ సీల్డు దరఖాస్తులను సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు డివిజన్, రైల్ వికాస్ భవన్, రెండవ అంతస్తు, గుంటూరు వారి కార్యాలయంలో 17.10.2025న 15.00 గం.లోగా దాఖలు చేయవలెను.

ముగింపు అనగా 17.10.2025న 15.00 గం. తర్వాత అందిన దరఖాస్తులు స్వీకరించబడవు/ పరిశీలించబడవు. దరఖాస్తులు 17.10.2025న 15.30 గం.కు తెరువబడును. తదుపరి వివరాల కొరకు ఏదైనా పని రోజున దిగువ సంతకందారు కార్యాలయాన్ని సంప్రదించగలరు.

మా వెబ్‌సైట్ : www.scr.indianrailways.gov.in దర్శించండి.

డివిజనల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు

A1495

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in

**GOVERNMENT OF INDIA
DEPARTMENT OF SPACE
CMG, SDSC - SHAR SRIHARIKOTA - 524124**

Brief E- TENDER NOTICE:: CORRIGENDUM-I (SALE EXTENSION)

No: e-Tender Notice No.CMG/C/CON/258715-(I) Dt: 23.09.2025

Refer to Tender No CMG/C/CON/258715 dated 09.09.2025 Name of work: **"Balance works for Package - D: Construction of LOSF storage bay for C32 main building etc., for SLP Augmentation, SDSC SHAR"** (Est cost Rs 249 Lakhs).

Sale period extended up to 06.10.2025

Interested tenderers may visit www.isro.gov.in or www.tenderwizard.com/ISRO for details.

Sd/- GROUP HEAD, CMG/SDSC SHAR

CSIR-INDIAN INSTITUTE OF CHEMICAL TECHNOLOGY
Uppal Road, Tarnaka, Hyderabad – 500 007
Telangana State, India https://www.iict.res.in

Advertisement No. 04/2025 **Dated: 25.09.2025**

Starting date for Submission of Online Application : 01.10.2025 at 09.00 AM onwards

Last Date for receipt/submission of Online Application : 30.10.2025 at 11.59 PM

A Unique opportunity for Research/S&T Management careers in Science & Technology

CSIR strives to have a workforce which reflects gender balance and Women candidates are encouraged to apply

Applications are invited from enthusiastic, young Indian researchers having excellent academic record and proven achievements with requisite experience and a high degree of motivation and desire to take up Research/S&T Management as a career to fill up the vacancy of following posts of scientists as per the details given below:

Designation	No. of Posts & Reservation	Pay Level (As per 7th CPC)	Total Emoluments (As per 7th CPC)	Upper Age Limit not exceeding (as on the last date of submission of online application as mentioned in the Advt.)
Scientist	Total No. of Posts : 07 UR - 03 EWS - 01 OBC(NCL) -02 UR-PwBD (HH) - 01	Level - 11	Rs.1,34,907/-* approx. (inclusive of Basic Pay, DA, HRA, TA etc.)	32** years

*Total Emoluments means approximate total emoluments on minimum of Pay Level, Dearness Allowance (DA), House Rent Allowance (HRA), Transport Allowance (TA) etc. in Class 'X' City.

**Please see Sl.No.3 of General Information and conditions for age relaxations.

For further details please visit our website http://www.iict.res.in/CAREERS and apply through the online application form available there. The detailed advertisement, terms and conditions and instructions to the candidates are available on the website.

Sd/-
Controller of Administration

క్లుప్తంగా...

వైఎస్ విగ్రహాలపై కూటమి కక్షపూరిత విధానం సరికాదు

- మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ
- ప్రభుత్వ తీరుకు నిరసనగా వాకౌట్ చేసిన ప్రతిపక్షం



సాక్షి, అమరావతి: దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలపై కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సీఎంలు ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలను అభిమానులు ఏర్పాటు చేయడం సహజమన్నారు. బుధవారం మండలి సమావేశంలో టీడీపీ ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, బి.తిరుమలనాయుడు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ బహిరంగ ప్రదేశాల్లో అనధికార విగ్రహాలపై అడిగిన ప్రశ్నకు మంత్రి బీసీ జనార్దనరెడ్డి జవాబిస్తూ.. రాష్ట్రంలో 2,524 అనుమతిలేని విగ్రహాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంలో టీడీపీ సభ్యులు వైఎస్ విగ్రహాల ప్రస్తావన తేవడంతో బొత్స తీవ్రంగా ఖండించారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వం, అధికార పార్టీ సభ్యులపై బొత్స మండిపడ్డారు. అధికార పార్టీ సభ్యులు, మంత్రులు ప్రశ్నోత్తరాలపై చర్చ పేరిట వైఎస్సార్ విగ్రహాలపై కక్షను వెళ్లగక్కుతున్నారని ధ్వజమెత్తారు. ఇది మంచి సంప్రదాయం కాదన్నారు. ఇందుకు నిరసనగా వైఎస్సార్‌సీపీ వాకౌట్ చేస్తోందని బొత్స ప్రకటించారు. దీంతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు సభ నుంచి వెళ్లిపోయారు.

నిరుద్యోగ భృతి ఏది?

- శాసన మండలిలో చర్చకు వైఎస్సార్‌సీపీ పట్టు
- వాయిదా తీర్మానాన్ని తిరస్కరించిన చైర్మన్
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీల నిరసన

సాక్షి, అమరావతి: ఇంటికో ఉద్యోగం ఇస్తామని, ఉద్యోగం ఇచ్చే వరకు నిరుద్యోగ భృతి అందిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కూటమి నేతలు అధికారంలోకి వచ్చాక మోసం చేశారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు ధ్వజమెత్తారు. నిరుద్యోగ భృతిపై బుధవారం శాసన మండలిలో చర్చకు వైఎస్సార్‌సీపీ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు తిరస్కరించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన నిరుద్యోగ భృతి అంశంపై చర్చకు అనుమతించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు పట్టుబట్టారు. ప్లకార్డులు పట్టుకుని పోడియం వద్ద నిరసనకు దిగారు. ఇస్తామన్న 20 లక్షల మందికి ఉద్యోగాలేవి? నిరుద్యోగ భృతి ఏది? అంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు నినాదాలు చేశారు. వాయిదా తీర్మానాన్ని తిరస్కరించాక చర్చకు అనుమతించేదిలేదని చైర్మన్ చెప్పడంతో సభ్యులు తీవ్ర నిరసన తెలిపారు.

దుర్గమ్మ క్షేత్రంలో ప్రజాప్రతినిధులను పట్టించుకోవడంలేదు

మండలి చైర్మన్ మోషేన్‌రాజు



సాక్షి, అమరావతి: దుర్గమ్మ దర్శనం కోసం ప్రజాప్రతినిధులు ఫోన్ చేస్తున్నా ఆలయ అధికారులు స్పందించడం లేదని, ప్రజాప్రతినిధులను పట్టించుకోవడం లేదని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు చెప్పారు. బుధవారం శాసనమండలి సమావేశం ప్రారంభమైన వెంటనే మంత్రుల దృష్టికి ఆయన ఈ సమస్యను తెచ్చారు. ఎమ్మెల్సీలు దసరా సందర్భంగా కనకదుర్గమ్మ వారిని దర్శనం చేసుకునే అవకాశం కల్పించాలని అధికారులను కోరేందుకు ప్రయత్నిస్తే కనీసం పట్టించుకోవడం లేదని పలువురు తన దృష్టికి తెచ్చారన్నారు. స్వయంగా తానే 20సార్లు ఫోన్ చేసినా కనీసం ఫోన్లు లిఫ్ట్ చేయలేదన్నారు. దీనిపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ.. దుర్గమ్మ దర్శనం కోసం వీఐపీలకు ప్రత్యేకంగా సమయం కేటాయించామని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ప్రజాప్రతినిధుల ప్రొటోకాల్ దర్శనం విషయమై ఆలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లి లోపం లేకుండా చూస్తామన్నారు. కాగా.. తూర్పు గోదావరి జిల్లాలో ఇటీవల గుర్తు తెలియని జబ్బుతో గేదెలు మరణించడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, రైతులను ఆదుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడును మండలి చైర్మన్ కోరారు.

జిల్లాకో విశ్వవిద్యాలయం ప్రభుత్వ లక్ష్యం: లోకేశ్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోను ప్రభుత్వ లేదా ప్రైవేటు యూనివర్సిటీ ఒకటి ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి లోకేశ్ తెలిపారు. చిత్తూరు జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీపై స్థానిక ఎమ్మెల్యే బుధవారం శాసన సభలో అడిగిన ఓ ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. చిత్తూరులో వర్సిటీ ఏర్పాటు ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. జిల్లా విభజన తర్వాత ప్రభుత్వ పరంగా ద్రవిడియన్ వర్సిటీ, ప్రైవేటులో అపోలో వర్సిటీ పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. గత ప్రభుత్వం జూనియర్ కళాశాలలను నిర్వీర్యం చేసిందని, హైస్కూల్ ప్లస్ తీసుకొచ్చి విద్యార్థులకు అన్యాయం చేసిందన్నారు. 2019–24 మధ్య స్కూల్ యూనిఫాం కొనుగోళ్లపై ఫిర్యాదులు అందాయని, విచారణకు ఆదేశించామన్నారు. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

తాబేదారుల కోసమే మెడికల్ కాలేజీల పీపీపీ

శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీసిన ప్రతిపక్ష నేత బొత్స

సర్కారు తీరును నిరసిస్తూ మండలి నుంచి వైఎస్సార్‌సీపీ వాకౌట్



వాకౌట్ చేసి శాసన మండలి నుంచి బయటకు వస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు

సాక్షి, అమరావతి: ''ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ పేరుతో ప్రైవేట్‌కు అప్పగిస్తే వాళ్లేమైనా ఇంట్లో డబ్బులు తెచ్చి కాలేజీలు, ఆస్పత్రులను నిర్వహిస్తారా? ప్రజారోగ్యాన్ని ప్రైవేటు చేతుల్లో పెట్టడం అంటే పేదలకు ఉచిత వైద్యం అందకుండా చేయడమే'' అని శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజారోగ్యాన్ని ప్రైవేటుపరం చేస్తే బాధ్యత వహించేది ఎవరు? అని ప్రభుత్వ తీరును సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దల స్వార్థం, వాళ్ల తాబేదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు ఇలాంటి నిర్ణయం తీసుకున్నారని దుయ్యబట్టారు. దీనిని నిరసిస్తూ వాకౌట్ చేస్తున్నట్టు ప్రకటించారు. 'వైద్య కళాశాలల విషయంలో ప్రభుత్వ విధానం'పై బుధవారం శాసనమండలిలో జరిగిన స్వల్పకాలిక చర్చలో బొత్స మాట్లాడారు. 'ప్రపంచంలో ఎక్కడైనా ప్రజారోగ్యం, విద్య ప్రభుత్వం చేతుల్లోనే ఉన్నాయి. మన దగ్గర ఉన్న డబ్బు, బడ్జెట్‌తో ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కొలవడం చాలా దురదృష్టకరం. కోవిడ్ లాంటివి వస్తే పీపీపీ మోడ్‌లో ఉన్న ప్రైవేటు కళాశాలలు చూడవు. ప్రభుత్వ ఆస్పత్రులే దిక్కు. అందుకే విపత్కర పరిస్థితుల్లో ప్రతి జిల్లాలో ప్రభుత్వ కళాశాల ఉంటే, ప్రజలకు మెరుగైన వైద్యం దక్కుతుందని వైఎస్ జగన్ ఆలోచించారు. కానీ, దానిని కూటమి ప్రభుత్వం డబ్బుతో కొలుస్తోంది'' అని తూర్పారపట్టారు.

బాబుది ప్రైవేటు జపమే..

చంద్రబాబు ఎప్పుడు సీఎం అయినా ప్రైవేటీకరణతోనే మొదలుపెడతారని బొత్స దుయ్యబట్టారు. ఆయనకు ప్రభుత్వ సంస్థలంటే చిన్న చూపని చెప్పారు. విద్య, వైద్యం కమర్షియల్ కాదని ప్రజల ఆరోగ్యానికి సంబంధించినవని, వాటిని ప్రైవేటుపరం చేయడం తగదని పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీలోకి తీసుకెళ్తే చంద్రబాబు చరిత్ర హీనుడుగా మిగిలిపోతారని తెలిపారు.

ప్రజారోగ్యంపై ఆమాత్రం ఖర్చు పెట్టలేరా?

''ప్రజారోగ్యానికి రూ.10 వేల కోట్లు లేదంటే రూ.20 వేల కోట్లు అవుతాయి. ఆమాత్రం ఖర్చు పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా? విద్య, వైద్యంలో మూడో వ్యక్తి ప్రమేయం ఉంటే అనర్థం. పేదలకు నష్టం కలిగే ఈ విధానానికి మా పార్టీ పూర్తిగా వ్యతిరేకం. దీనిపై ఎంతవరకైనా పోరాడతాం. ఏ సంస్థ తీసుకున్నా.. మేం అధికారంలోకి వచ్చాక రద్దు చేసి వెనక్కి తీసుకుంటాం'' అని బొత్స స్పష్టం చేశారు.

కమర్షియల్.. సంక్షేమం మధ్య పోలికా?

''పీపీపీ మోడ్ అంటే 33 ఏళ్లకు అద్దెకిస్తున్నాం అంటున్నారు. మరో 33 ఏళ్లకు వెసులుబాటు ఇచ్చారు. అంటే, 66 ఏళ్ల ప్రజారోగ్యాన్ని తాకట్టు పెట్టారు. అద్దె ఇంట్లో ఉన్నవాడు ఆ ఇంటిని ఎలా చూస్తాడు..? గంగవరం పోర్టుకు ప్రభుత్వాస్పత్రులకు పోలికా..? అవి కమర్షియల్ ప్రాపర్టీస్.. ఇవి ప్రజల ఆస్పత్రులు. భేషజాలకు పోకుండా.. ప్రజా శ్రేయస్సు, సంక్షేమం దృష్ట్యా మెడికల్ కాలేజీలను ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలి'' అని డిమాండ్ చేశారు.

సభలో గందరగోళం

తొలుత ఆరోగ్య మంత్రి సత్యకుమార్ చర్చను ప్రారంభిస్తూ దేశంలో హైవేలు, విద్యా సంస్థలు పీపీపీ మోడ్‌లోనే చేస్తున్నారన్నారు. ప్రైవేటీకరణ, పీపీపీకి తేడా తెలియకుండా మెడికల్ కాలేజీలపై వైఎస్సార్‌సీపీ వాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ సమయంలో సభ్యులకు పంచిన ప్రకటనలో లేనివారి పేర్లను ప్రస్తావించి ఆరోపణలతో సుదీర్ఘ ఉపన్యాసం చేయడంపై వైఎస్సార్‌సీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. బొత్స స్పందిస్తూ... స్వల్పకాలిక చర్చలో సభ్యులు మాట్లాడాక మంత్రి ఎంతసేపు సమాధానం చెప్పినా తమకు అభ్యంతరం లేదన్నారు. దానికిముందే సుదీర్ఘ ప్రసంగంతో పేర్లు ప్రస్తావిస్తూ మాట్లాడుతున్నారని, సభకిచ్చిన ప్రకటనలో ఆ పేర్లు పెట్టి మాట్లాడాలని సూచించారు. దీంతో టీడీపీ సభ్యులు వెనక్కితగ్గారు.

కన్నబిడ్డను పెంచలేమని అమ్ముకుంటారా?

- ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌కు కట్టబెట్టడం ఇలాంటిదే
- రూ.వేల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తిని కాపాడలేరా?
- ఇది అమరావతిలో వేసే ఒక రోడ్డు ఖర్చు కూడా కాదు కదా?
- ప్రభుత్వ నిర్ణయాన్ని తూర్పారపట్టిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు

సాక్షి, అమరావతి: ''కావాల్సిన అనుమతులన్నీ వచ్చి నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలకు అప్పగించడం అంటే పుట్టిన బిడ్డను పెంచలేమని అమ్ముకోవడమే. ప్రజారోగ్యం బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పుకోవడమే'' అని ప్రభుత్వాన్ని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు దుయ్యబట్టారు. 'వైద్య కళాశాలల విషయంలో ప్రభుత్వ విధానం'పై బుధవారం శాసన మండలిలో స్వల్పకాలిక చర్చలో వారు మాట్లాడారు. ''రూ.లక్షల కోట్లతో రాజధాని అమరావతి నిర్మాణానికి సిద్ధమైన ప్రభుత్వం రూ.వేల కోట్ల ప్రజా సంపద అయిన వైద్య కళాశాలలను కాపాడలేదా? ఎవరి స్వార్థం.. ఎవరి జేబులు నింపేందుకు.. ఏ పెత్తందార్లకు దోచిపెట్టేందుకు పీపీపీని తీసుకొస్తున్నారు? నాణ్యమైన విద్య, వైద్యం ప్రజల హక్కు. ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత. దాన్నుంచి తప్పించుకునే ప్రభుత్వాన్ని ఏమనాలి?'' అంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు దుయ్యబట్టారు. కుంభా రవిబాబు, పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి, సిపాయి సుబ్రమణ్యం, కల్పలత, ఇజ్రాయిల్, సూర్యనారాయణరాజు, మాధవరావు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ సరికాదని పేర్కొన్నారు. దీనికి డబ్బులు లేవని సాకు చెప్పడం ఏమిటని విమర్శించారు. అమరావతిలో ఒక్క రోడ్డు ఖర్చు సాటి రాదు కదా అని ప్రశ్నించారు.

'పవన్ సీజ్ ద షిప్' ఏమైంది!?

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు ఇజ్రాయిల్, సూర్యనారాయణ ఫైర్

మండలిలో పలు సమస్యలు ప్రస్తావించిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు

సాక్షి, అమరావతి: ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్వయంగా రంగంలోకి దిగి కాకినాడలో బియ్యం తరలిస్తున్న షిప్‌ను సీజ్ చేయాలని, సీజ్ ద షిప్ అంటూ గతంలో ఆదేశించారని, ఆ కేసు ఏమైందో ప్రభుత్వం చెప్పాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ డిమాండ్ చేశారు. శాసన మండలిలో బుధవారం ప్రశ్నోత్తరాల సందర్భంగా రాష్ట్రంలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను నిరోధించేందుకు తీసుకుంటున్న చర్యలు ఏమిటని వైఎస్సార్‌సీపీ సభ్యులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో పెరిగిన బియ్యం అక్రమ రవాణాకు నమోదైన కేసులే అద్దంపడుతున్నాయన్నారు. కాకినాడ, విశాఖ పోర్టుల కేంద్రంగా పెద్దఎత్తున బియ్యం విదేశాలకు అక్రమ రవాణా జరుగుతోందన్నారు. మరో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ మాట్లాడుతూ.. పౌర సరఫరాలు, పోలీసు శాఖలోని కొందరు రేషన్ మాఫియాతో చేతులు కలిపారని, కాకినాడ పోర్టులో బియ్యం డంప్ చేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని ఆరోపించారు. తిరిగి ఈ మాఫియా ద్వారా విదేశాల నుంచి డ్రగ్స్ రాష్ట్రంలోకి వస్తున్నాయన్నారు. అనంతరం.. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను కట్టడి చేసేందుకు ఎండీయూ వాహనాల ద్వారా బియ్యం పంపిణీ విధానాన్ని రద్దుచేశామన్నారు. గతేడాది జూన్ నుంచి ఈ ఏడాది ఆగస్టు వరకు 2,438 కేసులు నమోదుచేసి 5 లక్షల క్వింటాళ్లకు పైగా బియ్యం స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అనంతరం ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటక శాఖకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు పొంతనలేని సమాధానాలు ఇవ్వడం సరికాదన్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు మాట్లాడుతూ ఉద్యోగాల కల్పన, పరిశ్రమలపై ప్రభుత్వ దాటవేత ధోరణి సరికాదన్నారు. తూమాటి మాధవరావు మాట్లాడుతూ లులుకు ఖరీదైన భూమి ఎలా కేటాయించారని ప్రశ్నించారు. కల్పలతారెడ్డి, చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ విదేశాల్లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన మెడికోలను శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వం ఇబ్బందులు పెడుతోందని విమర్శించారు.

అమరావతి పనులు 10 శాతం కూడా పూర్తవలేదు!

- 2014–19 మధ్య పరిస్థితిని అంగీకరించిన మంత్రి నారాయణ
- వరల్డ్ బ్యాంకు, ఏడీబీ రుణంతో అమరావతి నిర్మాణం

సాక్షి, అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణ పనులు 2014–19 మధ్య కాలంలో 10 శాతం కూడా పూర్తి కాలేదని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ అంగీకరించారు. బుధవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులడిన ప్రశ్నకు బదులిస్తూ.. '2014–19లో 10 శాతం కంటే తక్కువ పనులు జరిగాయి. ఇంకా 90 శాతం పనులు ఉన్నాయి. కాబట్టే.. పాత రేట్లకు కాంట్రాక్టర్లు టెండర్లు కొనసాగించలేమన్నారు. అందుకే వాటిని రద్దు చేశాం. అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం ఉండాలనే టెండర్లలో నిబంధనలు రూపొందించి కొత్తగా పెరిగిన రేట్లకు కాంట్రాక్టర్లకు పనులు ఇచ్చాం' అని తెలిపారు. ప్రస్తుతం అమరావతి క్యాపిటల్ సిటీలో సీఆర్‌డీఏ 21 పనులు, ఏడీసీఎల్ 64 పనులు చేపట్టిందన్నారు. అసెంబ్లీ, హైకోర్టు భవనాల పునాదుల్లో నీళ్లు ఉండిపోయాయని, నీళ్లు తొలగించాక పునాదుల పటిష్టతను పరిశీలిస్తామన్నారు.

రూ.50 వేల కోట్ల కాంట్రాక్టులు నవరత్నాలకేనా!

అమరావతిలో రూ.50 వేల కోట్లతో 84 పనులకు కాంట్రాక్టుల నవరత్నాల మాదిరిగా కేవలం 9 సంస్థలకే ఇస్తున్నారని బీజేపీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఏపీలో 3 వేల మంది కాంట్రాక్టర్లు బిల్లులు రాక నలిగిపోతున్నారన్నారు. అమరావతి పనుల్లో కనీసం సబ్ కాంట్రాక్టులు అయినా ఇచ్చి ఆదుకోవాలని కోరారు. సీఆర్‌డీఏ, ఏడీసీఎల్ కాంట్రాక్టర్లు పనులు చేసి బిల్లుల కోసం ఇబ్బందులు పడుతున్నారని, వారు గతంలో చేసిన పాత పనులను రద్దుచేసి ప్రభుత్వం కొత్తవారికి కొత్త రేట్లకు టెండర్లు ఇచ్చారన్నారు. నవరత్నాలకు ఎల్1 దర్శనమా? మిగిలిన వాళ్లకు జనరల్ దర్శనమా అని నిలదీశారు. ఆర్థిక శాఖ వింత పోకడలతో కొత్త వెబ్‌సైట్లు తీసుకురావడంతో పాత బిల్లులు మైగ్రేట్ అవ్వలేదన్నారు.

ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు తీరని అన్యాయం

ప్రభుత్వ తీరుపై మండలిలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ కుంభా రవిబాబు ధ్వజం



సాక్షి, అమరావతి: టీడీపీ కూటమి ప్రభుత్వ పాలనలో ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు అణచివేతకు గురవుతున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ కుంభా రవిబాబు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 1,45,502 ఎకరాల్లో 596 ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయని, వీటిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం 16.2 శాతం ఎస్సీలకు, 6 శాతం ఎస్టీలకు ప్లాట్లు కేటాయించాల్సి ఉందని పేర్కొన్నారు. ఆ లెక్కన 6,470 ఎకరాలు కేటాయించాల్సి ఉండగా, కేవలం 677 ఎకరాలు ఎస్సీలకు, 59 ఎకరాలు ఎస్టీలకు కలిపి 736 ఎకరాలు మాత్రమే కేటాయించినట్టుగా చెబుతున్నారని, ఇవి కూడా సత్యదూరమైన లెక్కలేనని విమర్శించారు. మండలిలో బుధవారం జరిగిన ప్రశ్నోత్తరాల సందర్భంగా ఎమ్మెల్సీ రవిబాబు మాట్లాడుతూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు 22.2 ఇవ్వాల్సి ఉండగా, కనీసం 2 శాతం కూడా కేటాయించలేదన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ప్లాట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ దళిత్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు సీఎం చంద్రబాబును కలిసి దాదాపు ఏడాది కావస్తున్నా నేటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టతా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి టీజీ భరత్ సమాధానం ఇస్తూ ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ పార్కులేమీ ఏర్పాటు చేయడం లేదన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే పార్కుల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ప్రకారం ప్లాట్లు ఇస్తున్నామని చెప్పారు.

వైఎస్సార్‌సీపీ యువనేత దారుణ హత్య!

- అనంతపురం జిల్లా పామిడిలో దారుణం
- బైక్‌పై ఇంటికి వస్తుండగా గొంతుకోసి హతమార్చిన వైనం
- ఇటీవలే రూరల్ బూత్ కన్వీనర్ ప్రెసిడెంట్‌గా నియమించిన పార్టీ



సతీష్‌రెడ్డి (ఫైల్)

పామిడి: వైఎస్సార్ సీపీలో చురుగ్గా వ్యవహరిస్తున్న స్థానిక యువనేత బుధవారం రాత్రి అనంతపురం జిల్లాలో దారుణ హత్యకు గురయ్యారు! అనంతపురం జిల్లా పామిడి మండలం కాలాపురం గ్రామ పొలిమేర ప్రాంతంలో రాత్రి ఈ ఘటన జరిగింది. వైఎస్సార్ సీపీకి చెందిన యువ నాయకుడు, జీ కొట్టాల గ్రామవాసి దేవన సతీష్‌రెడ్డి (34) పామిడిలో పని ముగించుకుని రాత్రి తన ద్విచక్రవాహనంలో ఇంటికి తిరిగి వస్తుండగా ఆయన్ను గొంతు కోసి హతమార్చినట్లు భావిస్తున్నారు.

బీటెక్ చదివి వ్యవసాయం చేస్తూ..

జీ కొట్టాలకు చెందిన రైతు దేవన కాశీ విశ్వనాథ్‌రెడ్డికి ముగ్గురు కుమారులు కాగా మృతుడు సతీష్‌రెడ్డి చిన్న కుమారుడు. బీటెక్ చదివిన ఆయన ఇంటివద్ద వ్యవసాయం చేసుకుంటూ కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటున్నారు. తన అన్న సుదర్శన్‌రెడ్డితో కలసి దాదాపు 30 ఎకరాల్లో చీనీతోట, వేరుశెనగ పంటలను సాగు చేస్తున్నారు. స్థానికంగా ఆ కుటుంబానికి మంచి పేరుంది. మృతుడి మరో సోదరుడు వెంకట నరసింహారెడ్డి హైదరాబాద్‌లో ఉంటున్నారు.

వెనుక కూర్చుని గొంతు కోశారా..?

దేవన సతీష్‌రెడ్డిది ముమ్మాటికి హత్యేనని పామిడి మండల వైఎస్సార్‌సీపీ శ్రేణులు పేర్కొంటున్నాయి. ఎవరితోనూ విభేదాలు లేని వ్యక్తిని గొంతు కోసి దారుణంగా చంపడం పట్ల స్థానికంగా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. సమాచారం తెలిసిన వెంటనే పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘటనా స్థలానికి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఎవరో ఆయన ద్విచక్రవాహనం వెనుక కూర్చుని గొంతుకోసి హతమార్చి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎడమ వైపుగా వెళ్లాల్సిన వ్యక్తి కుడివైపున రోడ్డుపై హత్యగావించబడి ఉండడం... మృతుడి చెప్పుల్లో ఒకటి నడిరోడ్డుపై, మరొకటి కుడివైపు దూరంగా ద్విచక్రవాహనం దగ్గర ఉండడాన్ని బట్టి ఇది హత్యేనని పేర్కొంటున్నారు. పామిడి ఇన్‌ఛార్జ్ సీఐ రాజు, డాగ్‌స్క్వాడ్ టీమ్‌తో ఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరుపుతున్నారు.

ఇటీవలే వైఎస్ జగన్‌ను కలిసి సంతోషంగా..

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం ఇటీవలే సతీష్‌రెడ్డిని రూరల్ బూత్ కన్వీనర్ ప్రెసిడెంట్‌గా నియమించింది. పార్టీ కార్యక్రమాల్లో ఆయన చురుగ్గా ఉంటూ యువతను చైతన్యం చేస్తున్నారు. మాజీ సీఎం, పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఇటీవలే కలిసి ఎంతో సంతోషంగా కనిపించిన సతీష్‌రెడ్డి దారుణ హత్యకు గురి కావడాన్ని వైఎస్సార్‌సీపీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి.

కన్నడ రచయిత భైరప్ప కన్నుమూత

- ప్రధాని మోదీ, కర్ణాటక సీఎం సిద్దరామయ్య సంతాపం
- రేపు కర్ణాటక ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు



ఎస్ఎల్ భైరప్ప (ఫైల్)

శివాజీనగర (బెంగళూరు): ప్రముఖ కన్నడ రచయిత డా.ఎస్ఎల్ భైరప్ప (94) తుదిశ్వాస విడిచారు. బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో బుధవారం మధ్యాహ్నం 2.38 గంటల సమయంలో గుండెపోటుతో మరణించారు. భైరప్ప వృద్ధాప్య సంబంధిత సమస్యలతో ఇటీవలే చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేరారు. ఆయన మరణవార్త తెలిసి అభిమానులు, సాహితీప్రియులు తీవ్ర వేదనకు గురయ్యారు. ఆయన భౌతికకాయాన్ని గురువారం బెంగళూరులోని రవీంద్ర కళాక్షేత్రంలో, మైసూరులో అభిమానుల సందర్శనార్థం ఉంచుతారు. శుక్రవారం మైసూరులో రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలను నిర్వహిస్తారు. ప్రజల్లో చైతన్యాన్ని రేకెత్తించేలా అనేక నవలలు, నాటకాలను భైరప్ప రచించారు. ఆయన నిన్నటి తరం మేటి రచయితగా పేరుగాంచారు. ఆయన రచనలు ఇంగ్లిష్‌లో, భారతీయ భాషల్లో అనువాదమయ్యాయి. ఆయన రచనల్లో పర్వ, వంశవృక్ష, దాతు, మందార తదితర నవలలు విశేష ప్రాచుర్యం పొందాయి. ఆయన రచించిన నాయీ–నేరలు, మతదన, వంశవృక్ష, తబ్బాలియు నీనాదే మగనే నవలల ఆధారంగా సినిమాలు రూపొందాయి. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. భైరప్ప 1931, ఆగస్టు 20న కర్ణాటక హాసన్ జిల్లా సంతేశివర అనే గ్రామంలో ఓ సాధారణ కుటుంబంలో జన్మించారు. మైసూరు యూనివర్సిటీ నుంచి ఫిలాసఫీలో ఎంఏ పూర్తిచేశారు. బరోడా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీని పొందారు. కర్ణాటక ప్రభుత్వ కాలేజీలో అధ్యాపకునిగా ఉద్యోగం చేస్తూ సాహితీ రంగంలో విశేష కృషి చేశారు. ఆయనను పద్మభూషణ్, పద్మశ్రీ, సాహిత్య అకాడమీ తదితర అనేక పురస్కారాలు వరించాయి. ఆయన మృతిపై ప్రధాని నరేంద్ర మోదీ, కర్ణాటక సీఎం సిద్దరామయ్య సహా ప్రముఖులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేశారు. భైరప్ప మరణంతో కన్నడ సాహితీరంగం పూడ్చలేని లోటుకు గురైందని పేర్కొన్నారు.

మీడియా పాయింట్

ప్రజావైద్యం, విద్యను ప్రైవేటీకరణ కానివ్వం



మంత్రి సత్యకుమార్ సభ సాక్షిగా అసత్య ప్రచారాలు చేస్తున్నారు. రాష్ట్రంలో వైద్యకళాశాలలు ప్రారంభమే కాలేదని, తరగతులు ప్రారంభం కాలేదన్న వారు అరకొరగా పూర్తయ్యాయని, అక్కడక్కడ క్లాసులు మొదలయ్యాయని సభలో చెబుతున్నారు. దాదాపు రూ.2 లక్షల కోట్ల అప్పులు తెచ్చారు. కేవలం రూ.6 వేల కోట్లు ఉంటే జగన్‌మోహన్‌రెడ్డి మొదలుపెట్టిన వైద్యకళాశాలల నిర్మాణాన్ని పూర్తి చేయవచ్చు. విజయవాడలో విమానాశ్రయం ఉంది. మళ్లీ ఎయిర్‌పోర్టు తెస్తారంట. బస్టాండ్ ఉంది. మళ్లీ భూమిని కేటాయిస్తున్నామంటున్నారు. రూ.లక్షల కోట్లు అమరావతి నిర్మాణానికి తీసుకొస్తామంటున్న వారు ఆరువేల కోట్లు ఎందుకు కేటాయించరు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చాలా దుర్మార్గం. ఈ ప్రభుత్వానికి ఒక్కరోజు కూడా కొనసాగే అర్హత లేదు.

– బొమ్మి ఇజ్రాయిల్, ఎమ్మెల్సీ

వడ్డీలు ఎలా కడతారు



వైద్యకళాశాలలు ఐదు పూర్తయ్యాయని మంత్రి చెబుతుంటే ఒక్కటీ అవ్వలేదని సీఎం అంటున్నారు. వారిలో వారికే స్పష్టత లేదు. పూర్తయిన ఐదుకళాశాలలు పక్కన పెట్టి, నిర్మాణంలో ఉన్న 12 కళాశాలలకు ఒక్కోదానికి రూ.450 కోట్లతో పీపీపీ టెండర్లు పిలిచారు. 70 శాతం బ్యాంకు లోను, 30 శాతం ప్రైవేటు బిడ్డర్ పెట్టాలి. అంటే ఏడాదికి రూ.54 కోట్లు వడ్డీ, అసలులో రూ.45 కోట్లు కట్టాలి. అంటే దాదాపు రూ.100 కోట్లు కట్టాలి. మూడునెలల్లో కట్టకపోతే కళాశాలకు తాళాలు వేస్తారు. ఫీజుల రూపంలో రూ.19 కోట్లు వస్తాయి. మరి రూ.100 కోట్లు ఎక్కడి నుంచి తెచ్చి కడతారు. ప్రైవేటు వాళ్లు కట్టకపోతే విద్యార్థుల భవిష్యత్తు ఏమవుతుంది. ఎన్నికల్లో నిధులిచ్చిన వారికి తలో కళాశాలను ఇచ్చేందుకే పీపీపీ విధానం.

– తుమాటి మాధవరావు, ఎమ్మెల్సీ

పేదలకు వైద్యం ఎలా అందుతుంది?



చంద్రబాబే మెడికల్ కళాశాలలు తెచ్చారని నిస్సిగ్గుగా సభలో అబద్ధాలు చెబుతున్నారు. జగన్‌కు ఎక్కడ పేరొస్తుందోనని, పీపీపీ విధానాన్ని తెచ్చి వైద్యకళాశాలను ప్రైవేటుపరం చేస్తున్నారు. దీన్ని వైఎస్సార్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు, ఇతర పార్టీలు, మేధావులు, వైద్యుల సహకారంతో పోరాటం చేస్తాం. ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగేలా చేస్తాం. 66 ఏళ్ల ప్రైవేటుపరం చేస్తే పేదలకు వైద్యం ఎలా అందుతుంది. బినామీలకు, సంస్థలకు వేల కోట్ల ఆస్తులను కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

– వరుదు కళ్యాణి, ఎమ్మెల్సీ

విద్యారంగాన్ని ప్రభుత్వం పట్టించుకోవాలి



విద్యారంగాన్ని జగన్ భ్రష్టు పట్టించారని చంద్రబాబు అంటున్నారు. నిజానికి జగన్ హయాంలో నాడు–నేడు కింద అన్ని పాఠశాలలు అభివృద్ధి చెందాయి. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. 90 శాతం పాఠశాలలు వైఎస్సార్‌సీపీ హయాంలోనే అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చుకోగా, మిగిలిన 10 శాతం స్కూళ్లనైనా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేయాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్ లేక విద్యార్థులు కళాశాలలకు వెళ్లలేకపోతున్నారు. వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి.

– ఎం.వి.రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ

ప్రజలు, విద్యార్థుల కోసమే మా పోరాటం



పీపీపీ విధానం మంచిదైతే అనేక సంఘాలు, మేధావులు ఎందుకు వద్దంటున్నారు? వైద్యకళాశాలలను ప్రైవేటుపరం చేయవద్దని రౌండ్ టేబుల్ సమావేశాలు పెట్టి మరీ ఎందుకు డిమాండ్ చేస్తున్నారు; ప్రజల కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం. 700 మంది జూనియర్ డాక్టర్లకు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ ఇవ్వాలి. గురుకుల పాఠశాలల్లో 1,100 పోస్టులు డీఎస్సీలో ఖాళీలుగా చూపించడంతో ఇప్పటికే అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు రోడ్డున పడ్డారు. వారందరికీ ప్రత్యామ్నాయం చూపించాలి.

– కల్పలతారెడ్డి, ఎమ్మెల్సీ

ప్రజలను దగా చేస్తున్న కూటమి



వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడం సామాన్య ప్రజలను దగా చేయడమే. వందేళ్ల నుంచీ 11 కళాశాలలే ఉంటే, వైఎస్ జగన్ తన సంకల్పంతో జిల్లాకు ఒకటి చొప్పున 17 కళాశాలలు తీసుకొచ్చి, 5,550 సీట్లు కల్పించడం ఒక చరిత్ర. జీరో వేకెన్సీ సిస్టమ్ అంటూ ఎక్కడ పోస్టు ఖాళీ అయినా వెంటనే భర్తీ చేసే విధానాన్ని తీసుకొచ్చారు. కరోనా సమయంలో ప్రభుత్వ ఆసుపత్రులే లక్షలాదిమంది ప్రాణాలను కాపాడాయి. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దుర్మార్గం.

– సిపాయి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీ

క్లుప్తంగా...

నల్లపురెడ్డికి హైకోర్టులో ఊరట

ముందస్తు బెయిల్ మంజూరు

సాక్షి, అమరావతి: నెల్లూరు జిల్లా, కోవూరు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి హైకోర్టు ఊరటనిచ్చింది. ఆయనపై నెల్లూరు, దర్గామిట్ట పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. రూ.50వేలతో రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆయన్ను ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరు పర్యటన సందర్భంగా తన విధులకు ఆటంకం కలిగించారంటూ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ మాలకొండయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్గామిట్ట పోలీసులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై అక్రమ కేసు నమోదు చేశారు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ప్రసన్నకుమార్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యంపై ఇటీవల విచారణ జరిపిన జస్టిస్ లక్ష్మణరావు బుధవారం తన నిర్ణయాన్ని వెలువరించారు.

పవన్ కళ్యాణ్‌పై వ్యాజ్యంలో ముగిసిన వాదనలు

తీర్పును వాయిదా వేసిన హైకోర్టు

సాక్షి, అమరావతి: హరిహర వీరమల్లు సినిమా విషయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికార దుర్వినియోగానికి పాల్పడటంతో పాటు ప్రభుత్వ నిధులనూ దుర్వినియోగం చేశారని, దీనిపై నిష్పాక్షిక విచారణ జరిపేలా సీబీఐని ఆదేశించాలని కోరుతూ మాజీ ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌లో వాదనలు ముగిశాయి. వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప బుధవారం ఉత్తర్వులిచ్చారు. సినిమాల్లో నటించకుండా, వినోద కార్యక్రమాల్లో పాల్గొనకుండా పవన్ కళ్యాణ్‌ను నియంత్రిస్తూ ఆదేశాలివ్వాలని కోరుతూ విజయ్‌కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యంపై బుధవారం జస్టిస్ జ్యోతిర్మయి విచారణ జరిపారు.

సోషల్ మీడియా కార్యకర్తలపై గంజాయి కేసులు

- కూటమి సర్కారు, పోలీసులపై వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి ఆగ్రహం



సాక్షి,అమరావతి: కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే సోషల్‌మీడియా కార్యకర్తలపై సర్కారు అక్రమ కేసులు బనాయిస్తోందని, పోలీసులు గంజాయి కేసులు పెట్టి అక్రమ అరెస్టులకు తెగబడుతున్నారని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి మండిపడ్డారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మూడు రోజుల్లో ముగ్గురు సోషల్ మీడియా యాక్టివిస్టులు కనిపించకుండా పోయారని, హెబియస్ కార్పస్ పిటిషన్ వేస్తే ఒకరిని తాము అరెస్ట్ చేసినట్లు పోలీసులు హైకోర్టు ఎదుట హాజరుపరిచారని తెలిపారు. మిగిలిన ఇద్దరినీ మఫ్టీలో వచ్చిన పోలీసులే తీసుకువెళ్ళారని, వారి కుటుంబ సభ్యులకు సమాచారం చెప్పకుండా వేధిస్తున్నారని చెప్పారు. అరెస్ట్ చేసిన వారిపై గంజాయి కేసులు పెట్టి, జైళ్ల నుంచి బయటకు రానివ్వకుండా చేయాలనే కుట్రతోనే పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత పై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమైన ప్రతి సందర్భంలోనూ కూటమి సర్కారు డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని విమర్శించారు. తాజాగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజలు ఆగ్రహంతో ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో దానిని డైవర్ట్ చేయడానికి మరోసారి పోలీసులను ప్రయోగించి సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లపై అన్యాయంగా కేసులు పెట్టడం తిరిగి ప్రారంభించిందని మండిపడ్డారు. దీనిలో భాగంగానే సోషల్ మీడియా యాక్టివిస్ట్ సౌందర రెడ్డిపై అక్రమ కేసులు బనాయించి.. అక్రమంగా అరెస్టు చేసి తాము అరెస్టు చేయలేదని బుకాయించారని, హెబియస్ కార్పస్ పిటిషన్ వేస్తే కోర్టునూ తప్పుదోవ పట్టించేలా పోలీసులు వ్యవహరించారని మనోహర్‌రెడ్డి విమర్శించారు. ఆఖరుకు బుధవారం కోర్టులో హాజరుపరిచారని వివరించారు. అలాగే తాడేపల్లిలో తారక్, అనంతపురంలో సూర్యభార్గవ్ అనే సోషల్‌మీడియా కార్యకర్తలనూ అరెస్టు చేసిన పోలీసులు ఇప్పటికీ సమాచారం ఇవ్వట్లేదని మనోహర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

'దసరాకు రెండు డీఏలైనా ఇవ్వండి'



గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు దసరా కానుకగా కనీసం రెండు డీఏలైనా ఇచ్చేలా టీడీపీ కూటమి ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ఏపీ ఎన్జీఓ జేఏసీ చైర్మన్ విద్యాసాగర్ డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని ఆరోపించారు. విజయవాడ ఏపీ ఎన్జీఓ హోంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ఏడాదిన్నరగా సహకరిసున్నా తమ సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. ఏపీ జేఏసీ సెక్రటరీ జనరల్ కేఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ కరోనాతో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలను పంచాయతీరాజ్ శాఖలోనూ అమలుచేయాలన్నారు.

'సిట్' తీరు మోసపూరితం

కోర్టును వంచిస్తూ రాజకీయ పక్షపాతంతో వ్యవహరిస్తోంది

- తప్పులు చేసిన సిట్.. ఏసీబీ కోర్టుపై నెపం వేస్తోంది
- ఇప్పటి వరకు దర్యాప్తులో నిర్దిష్ట ఆధారాలు సేకరించలేదు
- అందుకే ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టుల గురించి ప్రస్తావిస్తోంది
- ప్రతీసారి ఉద్దేశపూర్వకంగానే 89వ రోజునే చార్జిషీట్లు దాఖలు చేస్తూ వస్తోంది
- నిందితులను బయటకు రాకుండా చేయడమే సిట్ ఉద్దేశం
- రాజ్యాంగం ప్రకారం అన్నింటికన్నా వ్యక్తిగత స్వేచ్ఛే సర్వోత్కృష్టమైంది
- ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు సైతం పలు తీర్పుల్లో చెప్పింది
- సిట్ నిందితుల వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తోంది
- డీఫాల్ట్ బెయిల్ రద్దు కోసం సిట్ వేసిన పిటిషన్లు కొట్టేయండి
- హైకోర్టుకు నివేదించిన సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి
- సందేహాల నివృత్తి కోసం తదుపరి విచారణ శుక్రవారానికి వాయిదా

సాక్షి, అమరావతి: మద్యం విధానంపై అక్రమ కేసులో దర్యాప్తు చేస్తున్న 'సిట్'.. సాక్షాత్తూ కోర్టు పట్ల మోసపూరితంగా వ్యవహరించిందని విశ్రాంత ఐపీఎస్ అధికారి కాల్వ ధనుంజయరెడ్డి తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి హైకోర్టుకు నివేదించారు. నిష్పాక్షికంగా వ్యవహరించాల్సిన సిట్ రాజకీయ పక్షపాతంతో వ్యవహరిస్తోందన్నారు. ఇప్పటి వరకూ ఏ రాష్ట్రంలోనూ ఇలా అసాధారణంగా వ్యవహరించలేదన్నారు. చార్జిషీట్‌లో పలు లోపాలను ప్రస్తావిస్తూ, వాటిని సరిదిద్దాలని ఏసీబీ ప్రత్యేక కోర్టు ఆదేశించినా సిట్ ఆ పని చేయకుండా తప్పును కోర్టుపై నెట్టేస్తోందని నివేదించారు. ఇప్పటి వరకు సాగించిన దర్యాప్తులో నిందితుల పాత్రపై నిర్దిష్ట ఆధారాలు సేకరించలేకపోయిన సిట్, ఇప్పుడు ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టుల గురించి చెబుతూ బెయిల్‌ను అడ్డుకుంటోందన్నారు. చట్ట ప్రకారం 90 రోజుల్లోపు చార్జిషీట్ దాఖలు చేయాల్సి ఉంటుందని, లేని పక్షంలో బెయిల్ పొందేందుకు నిందితులకు అవకాశం ఉంటుందన్నారు. అయితే సిట్ ఉద్దేశపూర్వకంగా ప్రతిసారీ 89వ రోజునే చార్జిషీట్లు దాఖలు చేస్తోందని తెలిపారు. దర్యాప్తు పూర్తి కానప్పటికీ నిందితుల బెయిల్‌ను అడ్డుకునేందుకే ఇలా చేస్తూ వస్తోందని కోర్టుకు నివేదించారు. ఒకే కేసులో వేర్వేరుగా, ఎంపిక చేసుకున్న విధంగా, కావాల్సిన సమయంలో చార్జిషీట్లు దాఖలు చేస్తూ వస్తోందన్నారు. ఏ ఒక్కరూ బెయిల్‌పై బయటకు రాకుండా చేసేందుకే సిట్ ఇలా అనుచితంగా వ్యవహరిస్తోందని తెలిపారు.

ఆధారాల్లేకపోయినా జైల్లోనే ఉంచాలని చూస్తోంది...

నిందితుల వ్యక్తిగత స్వేచ్ఛే కోర్టుల పరమావధి అవుతుందని నిరంజన్‌రెడ్డి వివరించారు. దర్యాప్తు సంస్థలు దర్యాప్తును నిరాటంకంగా కొనసాగించుకోవచ్చునని, అయితే దర్యాప్తు పూర్తయ్యేంత వరకు నిందితులను జైల్లోనే ఉంచాలని కోరడానికి వీల్లేదన్నారు. సిట్ ప్రస్తుత కేసులో నిందితులను జైల్లోనే ఉంచాలన్న దురుద్దేశంతో వ్యవహరిస్తోందన్నారు. ఇప్పటి వరకు కేవలం 16 మందిపై మాత్రమే చార్జిషీట్ దాఖలు చేసిందని తెలిపారు. దర్యాప్తులో కొత్తగా తేల్చేది ఏమీ లేకపోయినా, ఆధారాలు ఏమీ లేకపోయినా మిగిలిన నిందితులకు బెయిల్ రాకుండా చేసేందుకు పలు చార్జిషీట్లు దాఖలు చేస్తోందన్నారు. సిట్ ఉద్దేశపూర్వకంగానే ఇలా చేస్తోందన్నారు. సాంకేతిక కోణంలో ఈ కేసును చూడరాదని నిరంజన్‌రెడ్డి హైకోర్టుకు నివేదించారు. ప్రాథమిక హక్కులు, వ్యక్తిగత స్వేచ్ఛను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో ధనుంజయరెడ్డికి ఏసీబీ కోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ సిట్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేయాలని కోరారు. అనంతరం సిట్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపిస్తూ, దర్యాప్తు పూర్తయినంత వరకు ఆ వివరాలతో చార్జిషీట్లు దాఖలు చేస్తూ వస్తున్నామన్నారు. తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు సందేహాల నివృత్తి నిమిత్తం తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆ రోజున తీర్పు రిజర్వ్ చేసే అవకాశం ఉంది.



అన్నీ పరిగణనలోకి తీసుకున్నాకే డీఫాల్ట్ బెయిల్...

వాస్తవానికి ఏసీబీ ప్రత్యేక కోర్టు తమ ముందున్న అన్ని ఆధారాలను పరిగణన లోకి తీసుకున్నాకే ధనుంజయరెడ్డి తదితరులకు డీఫాల్ట్ బెయిల్ మంజూరు చేసిందన్నారు. డీఫాల్ట్ బెయిల్‌ను ఎందుకు మంజూరు చేస్తుందో కూడా చాలా స్పష్టంగా చెప్పిందన్నారు. ఈ కేసులో వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛ ముడిపడి ఉందన్నారు. రాజ్యాంగం ప్రకారం అన్నింటి కంటే వ్యక్తిగత స్వేచ్ఛే సర్వోత్కృష్టమైందన్నారు. వ్యక్తిగత స్వేచ్ఛను హరించేలా సిట్ వ్యవహరిస్తోందని తెలిపారు. వ్యక్తిగత స్వేచ్ఛను పణంగా పెట్టడానికి రాజ్యాంగం అంగీకరించదన్నారు. వ్యక్తిగత స్వేచ్ఛకున్న ప్రాముఖ్యతను సుప్రీంకోర్టు పలు తీర్పుల్లో చెప్పిందన్నారు. ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినప్పుడు పోలీసులు 24 గంటలకు మించి తమ కస్టడీలో ఉంచుకోవడానికి వీల్లేదని, నిందితుల వ్యక్తిగత స్వేచ్ఛకు విఘాతం కలగరాదన్నదే చట్టం ఉద్దేశమన్నారు. వ్యక్తిగత స్వేచ్ఛకు న్యాయస్థానాలు పరిరక్షకులుగా ఉంటాయన్నారు. పోలీసు కస్టడీ ముగిసిన వెంటనే నిందితుడు బెయిల్ కోసం దాఖలు చేసుకోవచ్చునని, అయితే దర్యాప్తు పెండింగ్‌లో ఉంటే కోర్టులు సహజంగా బెయిల్‌ను తిరస్కరిస్తుంటాయన్నారు. దర్యాప్తు పేరుతో నిందితులను అలా జైల్లోనే ఉంచేస్తామంటే కుదరదని, అందుకే చట్టం 60, 90 రోజుల గడువును విధించిందని నివేదించారు. ఈ గడువులోపు చార్జిషీట్ దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. చార్జిషీట్ దాఖలు చేసిన తరువాత నిందితులను జైల్లో ఉంచాల్సిన అవసరం ఎంత మాత్రం ఉండదని స్పష్టం చేశారు.

మఫ్టీలో వెళ్లి.. పౌరుల అరెస్టులా?

22 సాయంత్రం 5 నుంచి రాత్రి 12 వరకు సీసీటీవీ ఫుటేజీని మా ముందుంచండి

పోలీసులకు హైకోర్టు ఆదేశం.. విచారణ శుక్రవారానికి వాయిదా

సాక్షి అమరావతి: పోలీసులు యూనిఫామ్‌లో కాకుండా.. సివిల్ దుస్తుల్లో వెళ్లి అరెస్టులు చేస్తుండటాన్ని హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఈ విషయంలో సాక్షాత్తూ సుప్రీంకోర్టు తీర్పునే పట్టించుకోరా? అని సూటిగా నిలదీసింది. ఇదెక్కడి సంస్కృతి అంటూ ప్రశ్నించింది. మఫ్టీలో వెళ్లి సోషల్ మీడియా యాక్టివిస్టు కుంచాల సౌందరరెడ్డిని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఆక్షేపించింది. అసలు పౌరులను అరెస్ట్ చేయడానికి మఫ్టీలో ఎందుకు వెళుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలను అందరూ పాటించాల్సిందేనంది. సుప్రీంకోర్టు ఆదేశాలు మీకు వర్తించవని అనుకుంటున్నారా..? అని నిలదీసింది. తన భర్త సౌందరరెడ్డిని పోలీసులు ఈనెల 22న సాయంత్రమే అరెస్ట్ చేశారంటూ రాత్రి 7 గంటల సమయంలో పిటిషనర్ తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేస్తే... మీరు మాత్రం రాత్రి 7.30–8.45 గంటల మధ్య అరెస్ట్ చేశామని ఎలా చెబుతారని విస్మయం వ్యక్తం చేసింది. దీనికి సంబంధించి తాము తాడేపల్లి పోలీస్‌స్టేషన్ సీసీటీవీ ఫుటేజీని పరిశీలించాలని నిర్ణయించినట్లు హైకోర్టు ప్రకటించింది. రాత్రి 8.30 గంటలకు సౌందరరెడ్డిని పోలీసులు అరెస్ట్ చేస్తే, ఆమె 7 గంటలకే ఫిర్యాదు చేసేందుకు తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌కు ఎందుకు వెళతారని ప్రశ్నించింది.

సీసీటీవీ ఫుటేజీ పరిశీలిస్తాం...

ఒకవేళ పిటిషనర్ లక్ష్మీప్రసన్న(సౌందరరెడ్డి భార్య) తన భర్త అక్రమ నిర్బంధంపై ఫిర్యాదు చేసేందుకు రాత్రి 7 గంటలకు తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఉన్నట్లు సీసీటీవీ ఫుటేజీలో కనిపిస్తే పోలీసులు చెప్పేదంతా అబద్ధమని తేలిపోతుందని హైకోర్టు తేల్చి చెప్పింది. అందువల్ల ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి అదే రోజు అర్ధరాత్రి 12 గంటల వరకు సీసీటీవీ ఫుటేజీని తమ ముందుంచాలని తాడేపల్లి పోలీసులను ఆదేశిస్తూ తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. ఈలోపు సౌందరరెడ్డిని స్వేచ్ఛగా వదిలేయాలని పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణకు కోర్టు ముందు హాజరు కావాలని ఆయన్ను ఆదేశించింది. 22, 23వ తేదీల్లో సౌందరరెడ్డి ఎక్కడున్నారో నిర్ధారించేందుకు అతనున్న సెల్‌ఫోన్ టవర్ వివరాలను తమ ముందుంచాలని జియోను ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ రావు రఘునందన్‌రావు, జస్టిస్ తూటా చంద్ర ధనశేఖర్‌ల ధర్మాసనం బుధవారం ఉత్తర్వులిచ్చింది.



అక్రమ నిర్బంధంపై పిటిషన్...

తన భర్త సౌందరరెడ్డిని పోలీసులు అక్రమంగా నిర్బంధించారంటూ కుంచాల లక్ష్మీప్రసన్న హైకోర్టులో మంగళవారం హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. అయితే సౌందరరెడ్డిని తాము అదుపులోకి తీసుకోలేదని, ఆయన ఎక్కడ ఉన్నారో తెలియదని పోలీసులు హైకోర్టుకు నివేదించారు. దీంతో సౌందరరెడ్డి ఎక్కడున్నా వెతికి తమ ముందు మాత్రమే హాజరుపరచాలని, ఆయన్ను ఏ కేసులోనూ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచడానికి వీల్లేదని పోలీసులను ధర్మాసనం ఆదేశించిన విషయం తెలిసిందే. బుధవారం ఈ వ్యాజ్యంపై విచారణ సందర్భంగా పోలీసుల తరఫున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) తిరుమాను విష్ణుతేజ వాదనలు వినిపిస్తూ సౌందరరెడ్డిని ప్రత్తిపాడు పోలీసులు గంజాయి కేసులో అరెస్ట్ చేశారన్నారు. సౌందరరెడ్డి ఎక్కడ ఉన్నారో తెలియదని పిటిషనర్ చెబుతున్నారని, వాస్తవానికి ఆయన ఎక్కడున్నారనే విషయం వారికి తెలుసునన్నారు. సౌందరరెడ్డిని కోర్టుకు తెచ్చినప్పుడు అక్కడికి ఆయన బావ మరిది వచ్చారన్నారు. ధర్మాసనం స్పందిస్తూ బావ మరిది కోర్టుకు రాకూడదా? దీనికి, సౌందరరెడ్డి అరెస్ట్‌కు ఏం సంబంధం ఉందని ప్రశ్నించింది. తన భర్తను అపహరించారని లక్ష్మీప్రసన్న ఫిర్యాదు చేస్తే దానిపై పోలీసులు ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని నిలదీసింది. కేవలం జనరల్ డైరీలో రాసి చేతులు దులుపుకొన్నారని ఘాటుగా వ్యాఖ్యానించింది.

హైకోర్టు చెప్పినా వినకుండా.. మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు...

ఈ సమయంలో లక్ష్మీప్రసన్న తరఫు న్యాయవాది సానేపల్లి రామలక్ష్మణరెడ్డి స్పందిస్తూ, సౌందరరెడ్డిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచడానికి వీల్లేదని హైకోర్టు స్పష్టంగా చెప్పినా పోలీసులు ఖాతరు చేయకుండా మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారని తెలిపారు. అది కూడా హైకోర్టులో విచారణ జరుగుతుండగానే పోలీసులు ఆయన్ను మేజిస్ట్రేట్ వద్దకు తీసుకెళ్లారన్నారు. అయితే హైకోర్టు ఉత్తర్వుల గురించి తాము మేజిస్ట్రేట్‌కు నివేదించడంతో ఆయన రిమాండ్ విధించకుండా సౌందరరెడ్డిని హైకోర్టు ముందు హాజరుపరచాలని పోలీసులను ఆదేశించారన్నారు. సౌందరరెడ్డిని పోలీసులు సివిల్ దుస్తుల్లో వచ్చి పట్టుకెళ్లారని రామలక్ష్మణరెడ్డి హైకోర్టు దృష్టికి తెచ్చారు. దీనికి సంబంధించి సీసీటీవీ ఫుటేజీ, ఫోటోలున్నాయన్నారు.

'సుప్రీం' ఆదేశాలు మీకు వర్తించవా..?

ఈ సమయంలో ధర్మాసనం జోక్యం చేసుకుంటూ అసలు పోలీసులు యూనిఫామ్‌లో కాకుండా సివిల్ దుస్తుల్లో వచ్చి ఎలా అరెస్టులు చేస్తారని ప్రశ్నించింది. కోర్టులోనే ఉన్న ప్రత్తిపాడు సీఐ శ్రీనివాస్‌తో నేరుగా ధర్మాసనం మాట్లాడింది. సివిల్ దుస్తుల్లో అరెస్టులు చేయడం సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధం కదా? మరి మీరెందుకు సివిల్ దుస్తుల్లో వెళుతున్నారు? ఇదేం సంస్కృతి? సుప్రీంకోర్టు ఆదేశాలు మీకు వర్తించవని అనుకుంటున్నారా? మఫ్టీలో ఎందుకు అపార్ట్‌మెంట్ వద్దకు వెళ్లారు? అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది. యూనిఫామ్‌లో ఉంటే నిందితులు పారిపోతారని మఫ్టీలో ఉంటున్నామని సీఐ చెప్పారు. ఈ సమాధానంపై ధర్మాసనం సంతృప్తి చెందలేదు.

నన్ను, నా భార్యను పోలీసులు బాగా ఇబ్బంది పెట్టారు...

ఇంతకీ సౌందరరెడ్డి ఎక్కడ ఉన్నారని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించడంతో.. కోర్టు ముందుకు తీసుకొచ్చామంటూ పోలీసులు ఆయన్ను ప్రవేశపెట్టారు. సహ నిందితుల వాంగ్మూలం ఆధారంగా సౌందరరెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారని రామలక్ష్మణరెడ్డి తెలిపారు. రిమాండ్ రిపోర్టులో రాత్రి 7.30 గంటలకు అతన్ని పాతూరు రోడ్డులో అరెస్ట్ చేశారని పేర్కొన్నారని, అయితే నిర్దిష్టంగా ఏ ప్రాంతంలో అరెస్ట్ చేశారో మాత్రం పేర్కొనలేదన్నారు. వాస్తవానికి సౌందరరెడ్డిని పోలీసులు 22 సాయంత్రమే అరెస్ట్ చేశారన్నారు. అంతకు ముందు పోలీసులు మఫ్టీలో అపార్ట్‌మెంట్‌కు సైతం వచ్చి వెళ్లారన్నారు. అదే రోజు రాత్రి 7 గంటలకే లక్ష్మీప్రసన్న తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సౌందరరెడ్డి అపహరణపై ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ సమయంలో ధర్మాసనం కోర్టులో ఉన్న సౌందరరెడ్డితో స్వయంగా మాట్లాడటంతో ఆయన తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. పోలీసులు తనను, తన భార్యను బాగా ఇబ్బంది పెట్టారని వెల్లడించారు. గంజాయి కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు.

బరి తెగించిన చంద్రబాబు ప్రభుత్వం

ఒక్క ఎఫ్ఐఆర్‌తో అపరిమిత కేసుల నమోదుకు కుట్ర

- సోషల్ మీడియా కార్యకర్తలపై దాష్టీకం
- అక్రమ కేసులతో విరుచుకుపడుతున్న సీఐడీ
- ఏకంగా సుప్రీం కోర్టు తీర్పు సైతం బేఖాతర్..

సాక్షి, అమరావతి: రెడ్‌బుక్ వేధింపులను చంద్రబాబు ప్రభుత్వం మరోసారి తీవ్రతరం చేసింది. అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలు, హైకోర్టు మార్గదర్శకాలను నిర్భీతిగా ఉల్లంఘిస్తూ సోషల్ మీడియా కార్యకర్తల అక్రమ అరెస్టుల పరంపరకు తెగించింది. భావప్రకటన స్వేచ్ఛను హరించే కుట్రకు ఈసారి సీఐడీని అస్త్రంగా చేసుకుంది. పక్కా పన్నాగంతో ఓ ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. ఆ ఒక్క ఎఫ్ఐఆర్ ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ అరెస్టులతో విరుచుకుపడుతోంది. సీఐడీ, డీజీపీ కార్యాలయాల పర్యవేక్షణలో బరితెగించి సాగుతున్న రెడ్‌బుక్ రాజ్యాంగ వేధింపుల కుట్ర ఇలా ఉంది...

ఒకే ఒక ఎఫ్ఐఆర్... అన్ లిమిటెడ్ అక్రమ కేసులు

రాష్ట్రంలో గతేడాది చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక ప్రజల భావ ప్రకటన హక్కును కాలరాయడమే పనిగా పెట్టుకుంది. ఏడాది కాలంలోనే సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమంగా ఏకంగా 282 పోలీసు కేసులు నమోదు చేయడంతోపాటు 84 మందిని అరెస్టు చేసింది. టీడీపీ కూటమి ప్రభుత్వ నియంతృత్వ వైఖరి, రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనపై హైకోర్టు, సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించాయి. పోలీసులను గట్టిగా మందలించాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వం సోషల్ మీడియా కార్యకర్తలను వేధించేందుకు మరో కొత్త ఎత్తుగడ వేసింది. ఆ కుట్రలకు ఈసారి సీఐడీ విభాగాన్ని అస్త్రంగా చేసుకుంది. సోషల్ మీడియా పోస్టులపై ఈ నెల 9న సీఐడీ ఓ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఎవరిపై కేసు నమోదు చేశారన్నది స్పష్టం చేయకుండా ఫేస్‌బుక్ యూఆర్ఎల్, ఇన్‌స్టాగ్రామ్ యూఆర్ఎల్‌లను నిందితుల కాలమ్‌లో పేర్కొంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ప్రభుత్వ కుతంత్రాన్ని స్పష్టం చేస్తోంది. అంటే తాము లక్ష్యంగా చేసుకున్న సోషల్ మీడియా కార్యకర్తల్లో ఎవర్నయినా అక్రమంగా అరెస్టు చేసేందుకే ఈ కుయుక్తి పన్నిందన్నది సుస్పష్టం.

అక్రమ అరెస్టులకు తెగబడుతున్న సీఐడీ

ఎఫ్ఐఆర్ నమోదు తర్వాత డీజీపీ కార్యాలయం, సీఐడీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అక్రమ అరెస్టులకు తెగబడటం మొదలెట్టాయి. డీఎస్పీలు, ఇతర అధికారులతో కూడిన ఈ బృందాలకు ఐజీ ఆకే రవికృష్ణ నేతృత్వం వహిస్తుండటం గమనార్హం. డీజీపీ, అదనపు డీజీ(శాంతి భద్రతలు) ఈ వ్యవహారాన్ని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. స్థానిక పోలీసులకు కనీస సమాచారం లేకుండానే అక్రమంగా అరెస్టులకు తెగబడాలని కార్యాచరణ రూపొందించారు. ఈ అరాచక పర్వానికి ఈ ఘటనలే మచ్చుకు ఉదాహరణ..

గుంటూరులో నిర్బంధంలో సోషల్ మీడియా కార్యకర్త..

సోషల్ మీడియా కార్యకర్త పాలక ప్రతాప్‌రెడ్డిని గుంటూరులో బుధవారం అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ను ఎవరు అదుపులోకి తీసుకున్నారు..? ఎక్కడికి తరలించారు? అనే కనీస సమాచారం కూడా లేదు. సోషల్ మీడియాలో ఏ పోస్టుపై అభ్యంతరంతో అదుపులోకి తీసుకున్నారో కూడా తెలియదు. సీఐడీ బృందాలుగా భావిస్తున్న అధికారులు గుంటూరు బస్ స్టేషన్ వద్ద ఆయన్ను అదుపులోకి తీసుకుని గుర్తు తెలియని ప్రదేశానికి తరలించారు.

సోషల్ మీడియా కార్యకర్త స్నేహితుడినీ....


సోషల్ మీడియా కార్యకర్తలనే కాదు.. వారి స్నేహితులను కూడా అక్రమంగా అరెస్టు చేస్తుండటం చంద్రబాబు సర్కారు పాశవిక విధానాలకు నిదర్శనం. నెల్లూరు జిల్లాకు చెందిన సోషల్ మీడియా కార్యకర్త భరత్ చంద్రను అక్రమంగా అరెస్టు చేసేందుకు సీఐడీ అధికారులు యత్నించారు. ఆయన ఆచూకీ చెప్పాలంటూ భరత్ సోదరి ప్రీతిని పది రోజుల క్రితం ఆత్మకూరు పోలీసుస్టేషన్‌లో సీఐడీ పోలీసులు నిర్బంధించారు. భరత్ తల్లి, అక్క, చెల్లెలు ఫోన్‌లు సీజ్ చేశారు. న్యాయవాదుల చొరవతో భరత్ సోదరి విడుదలయ్యారు. మహిళలను సైతం వేధిస్తుండటంపై నివ్వెరపోతున్నారు. భరత్ చంద్ర జాడ తెలియకపోవడంతో అనంతపురం జిల్లా రాప్తాడు మండలం హంపాపురానికి చెందిన ఆయన స్నేహితుడు బులగొండ సాయి భార్గవ్‌ను సీఐడీ అధికారులు అక్రమంగా అరెస్టు చేసేందుకు తెగబడటం విస్మయపరుస్తోంది. ఇంజనీరింగ్ కాలేజీలో స్నేహితులని, ఇద్దరి మధ్య బ్యాంకు లావాదేవీలున్నాయనే సాకుతో ఆయన్ను సీఐడీ అదుపులోకి తీసుకుని అమరావతికి తరలించింది. వైఎస్సార్ కడప జిల్లా ముద్దనూరులో ఓ సోషల్ మీడియా కార్యకర్తను అక్రమంగా అరెస్టు చేసేందుకు సీఐడీ బృందాలు ప్రయత్నిస్తున్నాయని తెలుస్తోంది. రానున్న రోజుల్లో అక్రమ అరెస్టులను మరింత తీవ్రతరం చేసేందుకు సీఐడీ సన్నద్ధమవుతుండటం ప్రజాస్వామికవాదుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

సుప్రీం తీర్పు బేఖాతర్.. హైకోర్టు మార్గదర్శకాల ఉల్లంఘన

రెడ్‌బుక్ వేధింపులే ఏకైక లక్ష్యంగా వ్యవహరిస్తున్న చంద్రబాబు సర్కారు సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం బేఖాతర్ చేస్తోంది. హైకోర్టు మార్గదర్శకాలను నిర్భీతిగా ఉల్లంఘిస్తోంది. సోషల్ మీడియా పోస్టులపై అరెస్టులు చేయవద్దని సుప్రీంకోర్టు విస్పష్టమైన తీర్పునిచ్చింది. అటువంటి కేసుల్లో అరెస్టు చేస్తే రిమాండ్ విధించవద్దని కూడా న్యాయస్థానాలకు నిర్దేశించింది. ఈమేరకు 'అర్నేష్ కుమార్, ఇమ్రాన్ ప్రతాప్' కేసుల్లో విస్పష్టంగా పేర్కొంది. చంద్రబాబు ప్రభుత్వం ఆ తీర్పును ఉల్లంఘిస్తూ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులతో విరుచుకుపడింది. ఏడాది కాలంలోనే 253 అక్రమ కేసుల్లో 822 మందికి నోటీసులిచ్చింది. 86 మందిని అక్రమంగా అరెస్టు చేసింది. ఈ అక్రమ అరెస్టులపై బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై స్పందించిన హైకోర్టు ఈ ఏడాది జూలైలో కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. సోషల్ మీడియా కేసుల్లో అక్రమ అరెస్టులు చేయవద్దని స్పష్టం చేసింది. అటువంటి కేసుల్లో రిమాండ్ విధించవద్దని మేజిస్ట్రేట్‌లను ఆదేశించింది. ఈమేరకు సుప్రీం కోర్టు తీర్పును ఉటంకిస్తూ మేజిస్ట్రేట్‌లకు స్పష్టమైన మార్గదర్శకాలిచ్చింది. ప్రాథమిక విచారణ లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయకూడదని స్పష్టం చేసింది. వీటిపై 14 రోజుల్లో విచారణ పూర్తి చేయాలంది. అయినా సరే చంద్రబాబు ప్రభుత్వం, సీఐడీ విభాగం దీన్ని లెక్క చేయకుండా బరి తెగించాయి. సోషల్ మీడియా పోస్టులపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే బీఎన్ఎస్ 35 (ఐపీసీ 41 ఏ) కింద నోటీసులిచ్చి వివరణ తీసుకోవాల్సి ఉండగా ఆ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నాయి. అక్రమ అరెస్టులతో అరాచకంగా వ్యవహరిస్తున్నాయి. తాజాగా గుంటూరు జిల్లా ప్రత్తిపాడు పోలీసులు సోషల్ మీడియా యాక్టివిస్టు సవేంద్రరెడ్డిని తాడేపల్లిలో అక్రమంగా అదుపులోకి తీసుకుని ఏకంగా హైకోర్టునే బురిడీ కొట్టించేందుకు యత్నించడం సర్వత్రా తీవ్ర విభ్రాంతి కలిగించింది. హైకోర్టు తక్షణం స్పందించడంతో ఆయన్ను పోలీసులు విడిచిపెట్టారు.

ప్రతి పండక్కీ నిరాశే

- 4 డీఏ బకాయిలు, ఐఆర్ ఇవ్వకుండా టీడీపీ కూటమి ప్రభుత్వం జాప్యం
- రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ (జేఏసీ) అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు



పీఆర్సీ ఏర్పాటు చేయాలంటూ నినాదాలు చేస్తున్న బొప్పరాజు, జేఏసీ నేతలు

చంద్రగిరి: రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు బకాయి ఉన్న 4 డీఏ బకాయిలు, ఐఆర్‌లు ఇవ్వకుండా టీడీపీ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని.. ప్రతి పండుగకు, కేబినెట్ సమావేశానికి ఐఆర్, డీఏలు ప్రకటిస్తారని ఆశగా ఎదురుచూడడం ఆ తర్వాత ఉద్యోగులు నిరాశకు గురవడం పరిపాటిగా మారిందని రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ (జేఏసీ) అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. తిరుపతి జిల్లా తిరుచానూరులో బుధవారం ఆయన జిల్లా జేఏసీ నాయకులతో సమావేశమయ్యారు. అనంతరం జిల్లా జేఏసీ చైర్మన్ గోపినాథ్‌రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలైనా ఇప్పటివరకు 4 డీఏ బకాయిలు, ఐఆర్‌లు ఇవ్వలేదన్నారు. ఉద్యోగులను చర్చలకూ పిలవడంలేదన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

ఉద్యోగులకు సర్కారు మొండిచెయ్యి..

రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, పీఎఫ్, 4 డీఏ బకాయిలు, ఐఆర్ ఇలా ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన రూ.వేల కోట్లను ప్రభుత్వం తన వద్ద ఉంచుకుని ఉద్యోగులకు మొండిచెయ్యి చూపిస్తోంది. వచ్చే దసరాకైనా మాకు రావాల్సిన మా డబ్బులను, ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను ఇవ్వాలి. ప్రతిరోజు కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు వేర్వేరుగా నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్‌లు, టెలీ కాన్ఫరెన్స్‌లతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించాం. కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు సంయుక్తంగా వాటిని నిర్వహిస్తే ఉద్యోగుల్లో ఒత్తిడి తగ్గుతుంది. రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని తహసీల్దార్లతో సమావేశాలు నిర్వహించాం. ఈ సమావేశాల్లో అనేక లోటుపాట్లు గుర్తించాం. రెవెన్యూ శాఖ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి. అధికారులకు సరిపడ నిధులిస్తే మెరుగైన సేవలు అందించేందుకు మేం సిద్ధం. ప్రభుత్వం 4 డీఏ బకాయిలు చెల్లించి పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలి.

'ఐఆర్ ఇవ్వలేదు.. పీఆర్సీ వేయలేదు'

సాక్షి, అమరావతి: ఉద్యోగ వర్గాలకు ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీనీ కూటమి ప్రభుత్వం అమలు చేయలేదని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి ఆరోపించారు. శాసనమండలిలో బుధవారం ప్రశ్నోత్తరాల సందర్భంగా జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఉద్యోగులకు మంచి ఐఆర్ ఇస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారన్నారు. 15 నెలలైనా ఐఆర్ ఊసెత్తడం లేదనీ, 12వ పీఆర్సీ విషయమైతే అసలు పట్టించుకోవడం లేదన్నారు. మరో వైపు 16 నెలల్లో ఏకంగా నాలుగు డీఏలు పెండింగ్ పెట్టారనీ, తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి మాట్లాడుతూ గిరిజన, సంక్షేమ గురుకులాలకు 1,100 మంది 15 ఏళ్లుగా అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారని, ఈ పోస్టులను మెగా డీఎస్సీలో చూపించారన్నారు. వీళ్లకు న్యాయం చేయాలన్నారు. మరో ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నాడు–నేడు పథకం కింద చివరి దశలో ఉన్న పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోయిందని, సుప్రీంకోర్టు ఆదేశించినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతంలో కిడ్నీతో పాటు క్యాన్సర్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని చెప్పారు. ఎమ్మెల్సీ పీవీవీ సూర్యనారాయణ రాజు వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

మండలిలో రెండు బిల్లులు ఆమోదం

అగ్రికల్చర్ నుంచి నాన్ అగ్రికల్చర్ ల్యాండ్‌ను కన్వర్షన్ ల్యాండ్‌గా మార్చుకునేందుకు వీలుగా తెచ్చిన పంచాయతీరాజ్ అమెండ్‌మెంట్ బిల్లుతో పాటు సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ నియామక పదవీకాలం ఏడాది నుంచి రెండేళ్లకు పొడిగిస్తూ తెచ్చిన బిల్లులను శాసనమండలి ఆమోదించింది.

సాక్షి
బిజినెస్
గురువారం
25-9-2025

స్టాక్ మార్కెట్లు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
386	113
81,715	25,056

విదేశీ సూచీలు

నాస్‌డాక్	22,476	▽	96
డోజోన్స్	46,150	▽	143
ఎఫ్‌టీఎస్ఈ 100	9,252	△	28
డాక్స్	23,682	△	70
షాంఘై	3,854	▽	32
నికాయ్	45,630	△	137

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	88.45	89.47
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	118.67	121.66
€	యూరో	ఎస్‌బీఐ	103.56	106.37
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	59.28	60.80
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	57.29	59.57
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	66.37	70.01
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	22.65	24.15
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.02	24.27
¥	చైనా యువాన్	థామస్‌కుక్	11.50	13.32

ఖతార్‌లోనూ 'క్యూఆర్'

యూపీఐ సర్వీసులు ప్రారంభించిన ఎన్‌పీసీఐ



న్యూఢిల్లీ: భారత్‌లో రూపొందిన క్యూఆర్ ఆధారిత చెల్లింపుల విధానం యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాల్లోకి కూడా విస్తరిస్తోంది. తాజాగా ఖతార్‌లో దీన్ని ప్రవేశపెట్టారు. ఇందుకోసం ఖతార్ నేషనల్ బ్యాంకుతో (క్యూఎన్‌బీ) ఎన్‌పీసీఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ (ఎన్‌ఐపీఎల్) ఒప్పందం కుదుర్చుకుంది. దీనితో యూపీఐ అందుబాటులోకి వచ్చిన ఎనిమిదో దేశంగా ఖతార్ నిల్చింది. ఇప్పటిదాకా భూటాన్, నేపాల్, శ్రీలంక, మారిషస్, సింగపూర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్‌లో యూపీఐ సేవలను ప్రవేశపెట్టారు. దీనితో ఆయా దేశాలను సందర్శించే భారతీయులు విదేశీ కరెన్సీ కోసం చూసుకోవాల్సిన అవసరం లేకుండా తక్షణం రూపాయి మారకంలోనే చెల్లింపులు జరిపేందుకు వీలవుతుంది. డిజిటల్ చెల్లింపులను సులభతరంగా చేసిన యూపీఐ లావాదేవీలు దేశీయంగా కొత్త రికార్డులను తాకుతున్నాయి. ఈ ఏడాది ఆగస్టులో సుమారు రూ. 25 లక్షల కోట్ల విలువ చేసే 2,000 కోట్ల లావాదేవీలను యూపీఐ ప్రాసెస్ చేసింది. రెండేళ్లలోనే రోజువారీ లావాదేవీల పరిమాణం రెట్టింపయ్యింది. ఏడాది వ్యవధిలోగా రోజుకు 100 కోట్ల యూపీఐ లావాదేవీల లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుంది.

స్పెషలిస్టులకే డిమాండ్..!



- సెమీకండక్టర్ల డిజైన్ జీసీసీల్లో మారుతున్న హైరింగ్ ధోరణులు
- పెద్ద ఎత్తున నియామకాల కన్నా నిపుణులకే ప్రాధాన్యం
- కెరియర్‌నెట్ నివేదికలో వెల్లడి

ముంబై: దేశీయంగా సెమీకండక్టర్ డిజైన్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లలో (జీసీసీ) నియామకాల ధోరణి నెమ్మదిగా మారుతోంది. భారీ పరిమాణంలో రిక్రూట్‌మెంట్ చేపట్టకుండా ప్రత్యేక నైపుణ్యాలు అవసరమయ్యే ఉద్యోగాల కోసమే హైరింగ్ చేయడం వైపు జీసీసీలు మొగ్గు చూపుతున్నాయి. కెరియర్‌నెట్ రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం గత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్‌లో టాప్ 50 సెమీకండక్టర్ డిజైన్ జీసీసీల్లో మొత్తం హైరింగ్ పరిమాణం 22 శాతం క్షీణించింది. ప్రత్యేక విభాగాల్లో విశిష్టమైన నైపుణ్యాలున్న స్పెషలిస్టులకు మాత్రం డిమాండ్ పెరుగుతోంది. ఇండియా సెమీకండక్టర్ మిషన్‌లాంటి ప్రభుత్వ కార్యక్రమాలు, విస్తృత సంఖ్యలో ఎంఎస్‌ఎంఈలు, ఏఐ..క్లౌడ్ సాంకేతికతల్లో ప్రపంచ స్థాయి నైపుణ్యాలున్న ప్రతిభావంతుల లభ్యత, పరిశోధనలు..అభివృద్ధి కార్యకలాపాలు మొదలైనవాటి ఊతంతో సెమీకండక్టర్ డిజైన్‌లో భారత్ కీలక పాత్ర పోషించనుందని కెరియర్‌నెట్ సీఈవో నీలభ్ శుక్లా తెలిపారు. మొత్తం హైరింగ్ పరిమాణం నెమ్మదిస్తున్నప్పటికీ, విశిష్టమైన నైపుణ్యాలున్న ప్రతిభావంతులకు డిమాండ్ పెరుగుతుండటమనేది.. పరిమాణం కన్నా నాణ్యతకు ప్రాధాన్యం పెరుగుతోందనడానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. 79 భారీ, మధ్య స్థాయి, స్టార్టప్ సెమీకండక్టర్ డిజైన్ జీసీసీల జాబ్ పోస్టింగ్ డేటా ఆధారంగా కెరియర్‌నెట్ ఈ నివేదికను రూపొందించింది.

వీఎల్ఎస్ఐ నిపుణులకు ప్రాధాన్యం..



సెమీకండక్టర్ డిజైన్ జీసీసీల్లో హైరింగ్‌కి సంబంధించి వీఎల్ఎస్ఐ నిపుణులకు (48 శాతం) అత్యంత ప్రాధాన్యం ఉంటోంది. ఇక, సిస్టం అండ్ అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ (35 శాతం), బిజినెస్ ఆపరేషన్స్/ఐటీ సపోర్ట్ (17 శాతం) ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ఈ విభాగాల్లోనూ అంతర్గతంగా డిజిటల్ డిజైనర్లు (15 శాతం), వెరిఫికేషన్ స్పెషలిస్టులు (10 శాతం), సిస్టం సాఫ్ట్‌వేర్ డెవలపర్లకు (10 శాతం) ప్రాధాన్యం లభిస్తోంది. అలాగే అనలాగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఫర్మ్‌వేర్ మొదలైన విభాగాల్లోనూ నిపుణులకు డిమాండ్ ఉంటోంది.

ఫోన్‌పే ఐపీవో బాట

సెబీకి ప్రాస్పెక్టస్ దాఖలు



న్యూఢిల్లీ: డిజిటల్ చెల్లింపుల దిగ్గజం ఫోన్‌పే పబ్లిక్ ఇష్యూ బాట పట్టింది. ఇందుకు అనుగుణంగా క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి గోప్యతా విధానంలో ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. ఐపీవో నిర్వహణ కోసం కంపెనీ కొటక్ మహీంద్రా క్యాపిటల్, జేపీమోర్గాన్ చేజ్, సిటీగ్రూప్, మోర్గాన్ స్టాన్లీని ఎంపిక చేసుకున్నట్లు జూన్‌లో వార్తలు వెలువడిన సంగతి తెలిసిందే. కాగా.. గ్లోబల్ రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ గ్రూప్ సంస్థ 2023లో ఇన్వెస్టర్ల నుంచి 85 కోట్ల డాలర్లు(రూ. 7,021 కోట్లు) సమీకరించింది. 12 బిలియన్ డాలర్ల(రూ. లక్ష కోట్లు) విలువలో జనరల్ అట్లాంటిక్, వాల్‌మార్ట్, రిబ్బిట్ క్యాపిటల్, టైగర్ గ్లోబల్, టీవీఎస్ క్యాపిటల్ ఫండ్స్ తదితరాలు ఫోన్‌పేలో ఇన్వెస్ట్ చేశాయి. ఐపీవో ద్వారా రూ. 12,000 కోట్లు సమీకరించే అవకాశమున్నట్లు మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. గతేడాది(2024–25) కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన నష్టాలు తగ్గి రూ. 1,727 కోట్లకు పరిమితమయ్యాయి. అంతక్రితం ఏడాది ఇవి రూ. 1,996 కోట్లుగా నమోదయ్యాయి. టోఫ్లర్ వివరాల ప్రకారం మొత్తం ఆదాయం 40 శాతంపైగా జంప్‌చేసి రూ. 7,115 కోట్లను తాకింది. డిజిటల్ పేమెంట్ సొల్యూషన్లతోపాటు కంపెనీ ఇన్సూరెన్స్, రుణాలు, వెల్త్ మేనేజ్‌మెంట్ తదితర సర్వీసులు సైతం అందిస్తోంది. ఇటీవల కాలంలో గ్రో, ఫిజిక్స్‌వాలా, షాడోఫాక్స్ టెక్నాలజీస్, షిప్‌రాకెట్, బోట్, టాటా క్యాపిటల్ సైతం గోప్యతా మార్గంలోనే సెబీకి ప్రాస్పెక్టస్ దాఖలు చేసిన విషయం విదితమే. గతేడాది(2024)లో స్విగ్గీ, విశాల్ మెగామార్ట్ ఇదే విధానంలో లిస్టింగ్‌కు వెళ్లడం గమనార్హం!

ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ ఎండీగా మహేశ్ బాబు



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌కి మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ), అదనపు డైరెక్టరుగా మహేశ్ బాబు సుబ్రమణియన్ నియమితులయ్యారు. మూడేళ్ల పాటు ఆయన ఈ హోదాలో ఉంటారు. ఈ నియామకం సెప్టెంబర్ 27 నుంచి అమల్లోకి వస్తుందని స్టాక్ ఎక్స్ఛేంజీలకు కంపెనీ తెలిపింది. మహేశ్ బాబుకు మొబిలిటీ విభాగంలో మూడు దశాబ్దాల పైగా అనుభవం ఉంది. ఆయన గతంలో అశోక్ లేల్యాండ్‌లో భాగమైన స్విచ్ మొబిలిటీకి సీఈవోగా, అంతకు ముందు మహీంద్రా ఎలక్ట్రిక్ సంస్థకు ఎండీ, సీఈవోగా వ్యవహరించారు. ఎలక్ట్రిక్ వాహనాలపై కేంద్ర ప్రభుత్వంతో పాటు సీఐఐ, ఫిక్కీ మొదలైన పరిశ్రమ సమాఖ్యలు ఏర్పాటు చేసిన పలు కమిటీల్లో ఆయన కీలక పాత్ర పోషించారు.

బ్యాంకులు, ఆటో షేర్లలో లాభాల స్వీకరణ

నాలుగో రోజూ నష్టాలు • 25,100 దిగువకు నిఫ్టీ
386 పాయింట్లు పతనమైన సెన్సెక్స్



ముంబై: బ్యాంకులు, ఆటో, క్యాపిటల్ గూడ్స్ షేర్లలో లాభాల స్వీకరణతో దేశీయ స్టాక్ మార్కెట్ నాలుగోరోజూ నష్టాలతో ముగిసింది. విదేశీ ఇన్వెస్టర్ల వరుస విక్రయాలతో పాటు హెచ్1–బీ వీసా ఫీజు పెంపు ఆందోళనలు కొనసాగాయి. ఫలితంగా బుధవారం సెన్సెక్స్ 386 పాయింట్లు నష్టపోయి 81,715 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 113 పాయింట్లు పతనమై 25,056 వద్ద నిలిచింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 494 పాయింట్లు క్షీణించి 81,608 వద్ద, నిఫ్టీ 142 పాయింట్లు కోల్పోయి 25,027 వద్ద కనిష్టాలు తాకాయి.

- అమెరికా ప్రభుత్వం హెచ్–1బీ వీసా రుసుమును లక్ష డాలర్లకు పెంచడంతో భారత ఐటీ కంపెనీల షేర్లు మూడో రోజూ డీలా పడ్డాయి. ఇన్ఫోబీన్స్, మాస్టెక్ 3.50%, విప్రో 2%, టెక్ మహీంద్రా, టీసీఎస్ 1% పతనమయ్యాయి.
- ఎఫ్ఎంసీజీ మినహా అన్ని రంగాల షేర్లూ అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. బీఎస్ఈలో అత్యధికంగా రియల్టీ 2.50% పతనమైంది.
- వీఎంఎస్ టీఎంటీ షేరు ఇష్యూ ధర (రూ.99)తో పోలిస్తే 6% ప్రీమియంతో రూ.105 వద్ద లిస్టయ్యింది. లిస్టింగ్ లాభాలు కోల్పోయిన షేరు చివరికి 1% స్వల్ప లాభంతో రూ.100 వద్ద ముగిసింది.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..

కార్పొరేట్లకూ దసరా జోష్!	2026లో ప్రపంచ ఎకానమీ డీలా: డబ్ల్యూఈఓఎఫ్

5జీ సేవల పటిష్టతపై ఫోకస్

- 30% వరకు పెరిగిన డేటా వాడకం
- వొడాఫోన్ ఐడియా సీటీవో జగ్బీర్ సింగ్ వెల్లడి



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: టెలికం దిగ్గజం వొడాఫోన్ ఐడియా దేశీయంగా 5జీ సేవలను పటిష్టం చేసుకోవడంపై మరింతగా దృష్టి పెడుతోంది. తమకు స్పెక్ట్రం ఉన్న 17 ప్రాధాన్య సర్కిల్స్‌పై ఫోకస్ చేస్తున్నామని, ఏపీ సర్కిల్‌కి సంబంధించి ఇప్పటికే విశాఖ, తిరుమలలో 5జీ సేవలను ప్రవేశపెట్టామని సంస్థ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) జగ్బీర్ సింగ్ తెలిపారు. త్వరలోనే జాతీయ స్థాయిలో మరో నగరంలోనూ ప్రారంభిస్తున్నామని వివరించారు. 5జీ సర్వీసులను అందిస్తున్న ప్రాంతాల్లో తమ నెట్‌వర్క్‌కి సంబంధించి డేటా వినియోగం 25–30 శాతం వరకు పెరిగిందని ఆయన చెప్పారు. సగటున డేటా వినియోగం నెలకు 22–23 జీబీ నుంచి 26–27 జీబీకి పెరిగిందని చెప్పారు. దేశవ్యాప్తంగా 83 శాతం మందికి, ప్రాధాన్యతా సర్కిళ్లలో 88 శాతం మందికి తమ 4జీ సేవలు అందుబాటులో ఉంటున్నాయని సింగ్ చెప్పారు. పుణెలోని సూపర్ నెట్‌వర్క్ ఆపరేషన్స్ సెంటర్ (ఎస్ఎన్‌వోసీ) సందర్శన సందర్భంగా ఆయన ఈ విషయాలు తెలిపారు. ఈ ఏడాది జూన్ వరకు సుమారు 15 నెలల వ్యవధిలో 5జీ, 4జీ నెట్‌వర్క్‌ను బలోపేతం చేసుకునేందుకు ప్రస్తుత సైట్లలో మరింత స్పెక్ట్రంను వినియోగంలోకి తేవడంతో పాటు కొత్తగా 1,000 సైట్లను సంస్థ ఏర్పాటు చేసింది. కార్యకలాపాల్లో కృత్రిమ మేధ (ఏఐ) ఆటోమేషన్‌ను వినియోగించుకోవడంపై ఇన్వెస్ట్ చేస్తున్నట్లు జగ్బీర్ సింగ్ తెలిపారు.

ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యోచన లేదు..

ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ (ఎఫ్‌డబ్ల్యూఏ) విభాగంలో పోటీపడే యోచనేదీ ప్రస్తుతానికి లేదని సింగ్ చెప్పారు. ఇప్పటికైతే తాము ప్రధానంగా మొబిలిటీ విభాగంపైనే దృష్టి పెడుతున్నామని వివరించారు. అటు, శాటిలైట్ కమ్యూనికేషన్స్ సర్వీసులు వచ్చే ఏడాదిలో అందుబాటులోకి రావొచ్చని పేర్కొన్నారు. ఈ సర్వీసులకు సంబంధించి ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్‌తో వొడాఫోన్ ఐడియా జట్టు కట్టింది. మరోవైపు, ఇప్పటికే యాంటీ–స్పామ్ మెసేజీ అలర్టులను అందుబాటులోకి తెచ్చామని, యాంటీ–స్పామ్ కాల్ అలర్టు సేవలను కూడా త్వరలో ప్రవేశపెడుతున్నామని చెప్పారు.

పుణెలోని వొడాఫోన్ ఐడియా ఎస్ఎన్‌వోసీ 2012లో ఏర్పాటైంది. హైదరాబాద్‌లోని మరో యూనిట్‌తో కలిసి ఇది దేశవ్యాప్తంగా కంపెనీ మొత్తం నెట్‌వర్క్‌ను పర్యవేక్షిస్తుంది. 22 సర్కిళ్లలోని విస్తృతమైన నెట్‌వర్క్‌లో స్థూల స్థాయి నుంచి సూక్ష్మ స్థాయి దాకా సమస్యలను ఇరవై నాలుగ్గంటలూ, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, పరిష్కరించేందుకు కృషి చేస్తుంటుంది. ప్రతి రోజు 85 లక్షల అలర్టులను ప్రాసెస్ చేస్తుంది. 5 లక్షల పైగా డివైజ్ హెల్త్ చెక్‌లను నిర్వహిస్తుంటుంది.

భవిత

స్పర్ధయా వర్ధతే విద్య

విద్య, ఉద్యోగ సమాచారం

పీజీఐఎంఈఆర్, చండీగఢ్‌లో కన్సల్టెంట్ పోస్టులు

చండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (పీజీఐఎంఈఆర్) ఒప్పంద ప్రాతిపదికన కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 02.
» **పోస్టుల వివరాలు:** సీనియర్ కన్సల్టెంట్–01, కన్సల్టెంట్–01.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఎండీ(సైకియాట్రీ)లో ఉత్తీర్ణతతో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
» **వేతనం:** నెలకు సీనియర్ కన్సల్టెంట్‌కు రూ.1,50,000, కన్సల్టెంట్‌కు రూ.1,00,000.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్:** telemanaspgi@gmail.com
» **దరఖాస్తులకు చివరితేది:** 27.09.2025.
» **వెబ్‌సైట్:** https://pgimer.edu.in/

ఐఆర్ఈడీఏ, న్యూఢిల్లీలో 10 పోస్టులు

న్యూఢిల్లీలోని ఇండియన్ రెన్యుబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ లిమిటెడ్(ఐఆర్ఈడీఏ).. రెగ్యులర్ ప్రాతిపదికన వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 10.
» **పోస్టుల వివరాలు:** ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్–04, జనరల్ మేనేజర్–04, డిప్యూటీ జనరల్ మేనేజర్–02.
» **విభాగాలు:** ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, ఇంటర్నల్ ఆడిట్, ఇన్వెస్టర్ రిలేషన్స్, కంపెనీ సెక్రటరీ, ప్రాజెక్ట్స్, లా.
» **అర్హత:** పోస్టును అనుసరించి ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్ఎం సంబంధిత విభాగాల్లో బీఈ/బీటెక్/బీఎస్సీ, ఎంబీఏ, సీఏ/సీఎంఏ, సీఎస్ ఉత్తీర్ణతతో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
» **వేతనం:** నెలకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు రూ.1,50,000 నుంచి రూ.3,00,000, జనరల్ మేనేజర్‌కు రూ.1,20,000 నుంచి రూ.2,80,000, డిప్యూటీ జనరల్ మేనేజర్‌కు రూ.90,000 నుంచి రూ.2,40,000.
» **వయసు:** ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు 55 ఏళ్లు, జనరల్ మేనేజర్‌కు 55 ఏళ్లు, అడిషనల్ జనరల్ మేనేజర్‌కు 45 ఏళ్లు మించకూడదు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 10.10.2025
» **వెబ్‌సైట్:** https://www.ireda.in/

ఏపీఎస్ఆర్‌టీసీలో 281 అప్రెంటిస్‌లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఏపీఎస్ఆర్‌టీసీ) అప్రెంటిస్‌ల ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 281.
» **జిల్లాల వారీగా ఖాళీలు:** చిత్తూరు–48, తిరుపతి–88, నెల్లూరు–91, ప్రకాశం–54.
» **ట్రేడులు:** డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, ఎలక్ట్రీషియన్, వెల్డర్, పెయింటర్, మెషినిస్ట్, ఫిట్టర్, డ్రాఫ్ట్స్‌మెన్(సివిల్).
» **అర్హత:** సంబంధిత ట్రేడుల్లో ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసిన తర్వాత జిరాక్స్ కాపీలను జతచేసి ప్రిన్సిపల్, జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజ్, కాకుటూర్, వెంకచలం మండలం, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా చిరునామకు పంపించాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 04.10.2025
» **వెబ్‌సైట్:** https://apsrtc.ap.gov.in/


డిజిటల్ ఇండియా కార్పొరేషన్‌లో మేనేజర్ పోస్టులు

న్యూఢిల్లీలో డిజిటల్ ఇండియా కార్పొరేషన్ ఒప్పంద ప్రాతిపదికన మేనేజర్ (సేల్స్, మార్కెటింగ్,ఈ–కామర్స్ ఆపరేషన్స్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ(మార్కెటింగ్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, ఈ–కామర్స్)లో ఉత్తీర్ణతతో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 10.10.2025
» **వెబ్‌సైట్:** https://dic.gov.in/

మోడల్ స్కూల్స్‌లో.. కొలువుల పిలుపు

» ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 7,267 పోస్టులు
» టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగాలకు ఎంపిక ప్రక్రియ
» టైర్1, టైర్2 రాత పరీక్ష, ఇంటర్వ్యూతో ఎంపిక



భారత ప్రభుత్వ గిరిజన మంత్రిత్వ శాఖ పరిధిలోని స్వయం ప్రతిపత్తిగల సంస్థ.. నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ (ఎన్ఈఎస్‌టీఎస్). ఇది వివిధ ఉద్యోగాల భర్తీకి ఈఎస్ఎస్ఈ(ఈఎంఆర్ఎస్ స్టాఫ్ సెలక్షన్ ఎగ్జామ్)-2025 నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనిద్వారా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఈఎంఆర్ఎస్)లో.. టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. గిరిజన విద్యార్థులకు ఆరు నుంచి 12వ తరగతి వరకూ నాణ్యమైన విద్యను అందించేందుకు ఈఎంఆర్ఎస్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో.. ఈఎస్ఎస్ఈ 2025 నోటిఫికేషన్ పూర్తి వివరాలు..

✦ మొత్తం పోస్టుల సంఖ్య: 7,267.

పోస్టుల వివరాలు

✦ ప్రిన్సిపల్–225, పీజీటీ–1,460, టీజీటీ–3,962, హాస్టల్ వార్డెన్ (మేల్)–346, హాస్టల్ వార్డెన్ (ఫీమేల్)–289, జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్(క్లర్క్)–228, అకౌంటెంట్–61, స్టాఫ్ నర్స్(ఫీమేల్)–550, ల్యాబ్ అటెండెంట్–146.

అర్హత

పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి పీజీ, బీఈడీ, డిగ్రీ, బీఎస్సీ నర్సింగ్, ఇంటర్, పదో తరగతి, డిప్లొమాలో ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు

ప్రిన్సిపల్ పోస్టులకు 50 ఏళ్లు, పీజీటీకి 40 ఏళ్లు, టీజీటీకి 35 ఏళ్లు, అకౌంటెంట్‌కు 30 ఏళ్లు, ల్యాబ్ అటెండెంట్‌కు 30 ఏళ్లు, హాస్టల్ వార్డెన్, ఫీమేల్ స్టాఫ్ నర్స్‌కు 35 ఏళ్లు, జూనియర్ సెక్రటేరియట్ అటెండెంట్‌కు 30 ఏళ్లలోపు ఉండాలి.

వేతనం

నెలకు ప్రిన్సిపల్‌కు రూ.78,800 నుంచి రూ.2,09,200, పీజీటీకి రూ.47,600 నుంచి రూ.1,51,100, టీజీటీకి రూ.44,900 నుంచి రూ.1,42,400, అకౌంటెంట్‌కు రూ.35,400 నుంచి రూ.1,12,400, ల్యాబ్ అటెండెంట్‌కు రూ.18,000 నుంచి రూ.56,900, హాస్టల్ వార్డెన్‌కు రూ.29,200 నుంచి రూ.92,300, ఫీమేల్ స్టాఫ్‌నర్స్‌కు రూ.29,200 నుంచి రూ.92,300, జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్‌కు రూ.19,900 నుంచి రూ.63,200 వేతన శ్రేణి లభిస్తుంది.

ఎంపిక విధానం

✦ రాతపరీక్ష (టైర్1, టైర్ 2), ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు. టైర్ 1 రాత పరీక్షను ఓఎంఆర్ ఆధారిత(పెన్–పేపర్) విధానంలో నిర్వహిస్తారు. ఇందులో ఆబ్జెక్టివ్ తరహా మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి.
✦ టైర్2 పరీక్ష ఆబ్జెక్టివ్(ఓఎంఆర్ ఆధారిత పెన్- పేపర్ పరీక్ష), డిస్క్రిప్టివ్ విధానంలో జరుగుతుంది.
✦ టైర్2 పరీక్ష తర్వాత ప్రిన్స్‌పల్ పోస్టులకు ఇంటర్వ్యూ, జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్ పోస్టులకు స్కిల్ టెస్ట్ ఉంటాయి.
✦ ఈ పరీక్షల ప్రశ్నపత్రాలు ఇంగ్లిష్/హిందీలో ఉంటాయి.

రాత పరీక్ష ఇలా ..

✦ ప్రిన్సిపల్ పోస్టులకు టైర్1 ఓఎంఆర్(పెన్–పేపర్) ఆధారిత పరీక్ష వంద ప్రశ్నలు–వంద మార్కులకు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటుంది. ఇందులో రీజనింగ్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ 10 ప్రశ్నలు–10 మార్కులకు, జనరల్ అవేర్‌నెస్ 10 ప్రశ్నలు–10 మార్కులకు, అకడమిక్స్ అండ్ రెసిడెన్షియల్ అంశాలపై 30 ప్రశ్నలు–30 మార్కులకు, అడ్మినిస్ట్రేషన్ అండ్ ఫైనాన్స్ అంశాలపై 30 ప్రశ్నలు–30 మార్కులకు, లాంగ్వేజ్ కాంపిటెన్సీ టెస్ట్(జనరల్ ఇంగ్లిష్ 10 మార్కులకు, జనరల్ హిందీ 10 మార్కులకు) 20 ప్రశ్నలు–20 మార్కులకు ఉంటాయి. పరీక్ష సమయం రెండు గంటలు. టైర్1 పరీక్షలో ప్రతిభ ఆధారంగా షార్ట్‌లిస్ట్ అయిన వారికి టైర్2 పరీక్ష నిర్వహిస్తారు. అకడమిక్స్ అండ్ రెసిడెన్షియల్ , అడ్మినిస్ట్రేషన్ అండ్ ఫైనాన్స్ అంశాలపై ఆబ్జెక్టివ్(40 ప్రశ్నలు–40 మార్కులు), డిస్క్రిప్టివ్(15 ప్రశ్నలు–60 మార్కులు) విధానంలో 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. ఈ పరీక్ష సమయం మూడు గంటలు. టైర్2 పరీక్షలో ప్రతిభ ఆధారంగా షార్ట్‌లిస్ట్ అయిన వారికి 40 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
✦ పీజీటీ(పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్) పోస్టులకు టైర్1 ఓఎంఆర్(పెన్–పేపర్) ఆధారిత పరీక్ష వంద ప్రశ్నలు–వంద మార్కులకు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటుంది. ఇందులో రీజనింగ్ ఎబిలిటీ 15 ప్రశ్నలు–15 మార్కులకు, జనరల్ అవేర్‌నెస్ 10 ప్రశ్నలు–10 మార్కులకు, నాలెడ్జ్ ఆఫ్ ఐసీటీ 15 ప్రశ్నలు–15 మార్కులకు, టీచింగ్ అప్టిట్యూడ్ 30 ప్రశ్నలు–30 మార్కులకు, డొమైన్ నాలెడ్జ్ 30 ప్రశ్నలు–30 మార్కులకు ఉంటాయి. దీంతోపాటు అదనంగా లాంగ్వేజ్ కాంపిటెన్సీ టెస్ట్(జనరల్ ఇంగ్లిష్ 10 మార్కులకు, జనరల్ హిందీ10 మార్కులకు) 20 ప్రశ్నలు–20 మార్కులకు నిర్వహిస్తారు. ఈ పరీక్ష సమయం రెండు గంటల 30 నిమిషాలు. టైర్1 పరీక్షలో ప్రతిభ ఆధారంగా షార్ట్‌లిస్ట్ అయిన వారికి టైర్2 పరీక్ష నిర్వహిస్తారు. సబ్జెక్ట్ నాలెడ్జ్ అంశాలపై ఆబ్జెక్టివ్(40 ప్రశ్నలు–40 మార్కులు), డిస్క్రిప్టివ్(15 ప్రశ్నలు–60 మార్కులు) విధానంలో 100 మార్కులకు ఉంటుంది. ఈ పరీక్ష సమయం మూడు గంటలు. టైర్2 పరీక్షలో ప్రతిభ ఆధారంగా మెరిట్ లిస్ట్ సిద్ధం చేస్తారు.
✦ టీజీటీ(ట్రెన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్) పోస్టులకు టైర్1 ఓఎంఆర్ (పెన్–పేపర్) ఆధారిత పరీక్ష వంద ప్రశ్నలు–వంద మార్కులకు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటుంది. ఇందులో రీజనింగ్ ఎబిలిటీ 15 ప్రశ్నలు–15 మార్కులకు, జనరల్ అవేర్‌నెస్ 10 ప్రశ్నలు–10మార్కులకు, నాలెడ్జ్ ఆఫ్ ఐసీటీ 15 ప్రశ్నలు–15 మార్కులకు, టీచింగ్ అప్టిట్యూడ్ 30 ప్రశ్నలు–30 మార్కులకు, డొమైన్ నాలెడ్జ్ 30 ప్రశ్నలు–30 మార్కులకు ఉంటాయి. దీంతోపాటు అదనంగా లాంగ్వేజ్ కాంపిటెన్సీ టెస్ట్(జనరల్ ఇంగ్లిష్ 10 మార్కులకు, జనరల్ హిందీ 10 మార్కులకు, రీజనల్ లాంగ్వేజ్ 10 మార్కులకు) 30 ప్రశ్నలు–30 మార్కులకు నిర్వహిస్తారు. ఈ పరీక్ష సమయం రెండు గంటల 30 నిమిషాలు. టైర్1 పరీక్షలో ప్రతిభ ఆధారంగా షార్ట్‌లిస్ట్ అయిన వారికి టైర్2 పరీక్ష నిర్వహిస్తారు. సబ్జెక్ట్ నాలెడ్జ్ అంశాలపై ఆబ్జెక్టివ్(40 ప్రశ్నలు–40 మార్కులు), డిస్క్రిప్టివ్(15 ప్రశ్నలు–60 మార్కులు) విధానంలో 100 మార్కులకు ఉంటుంది. ఈ పరీక్ష సమయం మూడు గంటలు. టైర్2 పరీక్షలో ప్రతిభ ఆధారంగా మెరిట్ లిస్ట్ సిద్ధం చేస్తారు.
✦ హాస్టల్ వార్డెన్ పోస్టులకు టైర్1 ఓఎంఆర్ (పెన్–పేపర్) ఆధారిత పరీక్ష వంద ప్రశ్నలు–వంద మార్కులకు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటుంది. ఇందులో రీజనింగ్ ఎబిలిటీ 15 ప్రశ్నలు–15 మార్కులకు, జనరల్ అవేర్‌నెస్ 10 ప్రశ్నలు–10 మార్కులకు, నాలెడ్జ్ ఆఫ్ ఐసీటీ 15 ప్రశ్నలు–15 మార్కులకు, క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్ 30 ప్రశ్నలు–30 మార్కులకు, లాంగ్వేజ్ కాంపిటెన్సీ టెస్ట్(జనరల్ ఇంగ్లిష్ 10 మార్కులకు, జనరల్ హిందీ 10 మార్కులకు, రీజనల్ లాంగ్వేజ్ 10 మార్కులకు) 30 ప్రశ్నలు–30 మార్కులకు నిర్వహిస్తారు. ఈ పరీక్ష సమయం రెండు గంటల 30 నిమిషాలు. టైర్1 పరీక్షలో ప్రతిభ ఆధారంగా షార్ట్‌లిస్ట్ అయిన వారికి టైర్2 పరీక్ష నిర్వహిస్తారు. సబ్జెక్ట్ నాలెడ్జ్ అంశాలపై ఆబ్జెక్టివ్(40 ప్రశ్నలు–40 మార్కులు), డిస్క్రిప్టివ్(15 ప్రశ్నలు–60 మార్కులు) విధానంలో 100 మార్కులకు ఉంటుంది. ఈ పరీక్ష సమయం మూడు గంటలు. టైర్2 పరీక్షలో ప్రతిభ ఆధారంగా మెరిట్ లిస్ట్ సిద్ధం చేస్తారు.

దరఖాస్తు ఫీజు

జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ప్రిన్సిపల్ పోస్టుకు రూ.2,500, టీజీటీ, పీజీటీ పోస్టులకు రూ.2000, నాన్ టీచింగ్ పోస్టులకు రూ.1500, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్, మహిళా అభ్యర్థులకు రూ.500.

ముఖ్య సమాచారం

✦ దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
✦ ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది: 19.09.2025.
✦ ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది: 23.10.2025
✦ వెబ్‌సైట్: https://nests.tribal.gov.in/

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

నేటి భవిత ఈ పేపర్‌లో..
» సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం- తెలంగాణ హిస్టరీ » టెట్/డీఎస్సీ ప్రత్యేకం–తెలుగు
» గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం–రసాయన శాస్త్రం » బ్యాంక్ ఎగ్జామ్స్ ప్రత్యేకం- రీజనింగ్

లోకాయుక్త, హెచ్‌ఆర్‌సీ చైర్మన్, సభ్యుల భర్తీ ఎప్పుడు?

- ఇప్పటివరకు ఎందుకు ఖాళీగా ఉంచారు
- పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయండి
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: రాష్ట్ర లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్‌సీ), ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ), రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ చైర్మన్, సభ్యుల పోస్టుల ఖాళీపై హైకోర్టు బుధవారం ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఎందుకు భర్తీ చేయడం లేదో చెప్పాలని కోరింది. జాప్యం చేయకుండా కాల వ్యవధి నిర్దేశించుకుని ఈ నియామకాలను పూర్తి చేయాలని ఆదేశించింది. ఎప్పటిలోగా భర్తీ చేస్తారో తెలియజేస్తూ కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు వి.వెంకట నారాయణమూర్తి దాఖలు చేసిన పిల్‌పై... ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్‌ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవిల ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అంశానికి సంబంధించి ఇప్పటికే దాఖలైన వ్యాజ్యాలతో ఈ వ్యాజ్యాన్ని కూడా జత చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

అక్టోబర్ 10 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు పూర్తిగా బంద్

పెండింగ్ బకాయిలపై నెట్‌వర్క్ ఆస్పత్రుల సమ్మె మరింత ఉధృతం

- ఇప్పటికే ఉచిత ఓపీ సేవలు నిలిపేసిన ఆస్పత్రులు
- ఐపీ, ఇతర సేవలూ నిలిపేస్తామని 'ఆశ' అల్టిమేటం
- రూ.3,000 కోట్లకుపైగా బకాయి పెట్టిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి: పెండింగ్ బిల్లులపై ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవడానికి ఆరోగ్యశ్రీ ప్రైవేట్ నెట్‌వర్క్ ఆస్పత్రుల యాజమానులు సిద్ధమయ్యాయి. వీరు ఈనెల 15 నుంచి పథకం కింద ఉచిత ఓపీడీ, ఇన్వెస్టిగేషన్స్ సేవలు నిలిపేసి సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. అయినప్పటికీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైన లేకపోవడంతో సమ్మెను మరింత తీవ్రతరం చేయాలని నిర్ణయించుకున్నారు. అక్టోబర్ 10 నుంచి పూర్తి స్థాయిలో ఆరోగ్యశ్రీ సేవలన్నింటినీ నిలిపేసి ఉద్యమం ఉధృతం చేయబోతున్నట్టు ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ (ఆశ) ప్రకటించింది. విజయవాడలో బుధవారం జరిగిన ఆశ జనరల్ బాడీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సంఘం ప్రతినిధులు మీడియాకు వెల్లడించారు.

క్లెయిమ్‌ల పరిశీలనకు 400 రోజులా?

నెట్‌వర్క్ ఆస్పత్రులకు ప్రభుత్వం రూ.3,000 కోట్లకు పైగా బకాయిపడిందని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. రూ.670 కోట్లు బిల్లులు సీఏఫ్ఎంఎస్‌లో పెండింగ్‌లో ఉన్నాయని, మిగిలిన బిల్లులు ఆరోగ్యశ్రీ ట్రస్ట్‌లో పరిశీలన దశలో ఉన్నాయని ఇటీవల వైద్య శాఖ మంత్రే స్వయంగా ప్రకటించారని అన్నారు. నిబంధనల ప్రకారం ఆస్పత్రుల్లో అందించిన చికిత్సలకు సంబంధించిన క్లెయిమ్‌లను ప్రభుత్వం 45 రోజుల్లో సెటిల్ చేయాలని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా రూ.2వేల కోట్లకు పైగా బిల్లులను 400 రోజులుగా పరిశీలన దశలోనే ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు పెద్ద మొత్తంలో పేరుకుపోవడంతో ఆస్పత్రుల యజమానులు అప్పుల ఊబిలో కూరుకుపోయి, ఆస్పత్రులను నిర్వహించలేని గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. ఇప్పటికే సరఫరా చేసిన మందులు, వైద్య పరికరాలకు బిల్లులు కట్టకపోవడంతో అప్పుపై సరఫరా చేయలేమని కంపెనీలు చెబుతున్నాయన్నారు. బయట, బ్యాంకుల్లోనూ అప్పు పుట్టడం లేదన్నారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయిందన్నారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యశ్రీ సేవలన్నీ ఆపేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని, పాక్షికంగా సేవలు ఆపేసి సమ్మెలోకి వెళ్లామని పేర్కొన్నారు. ప్రజల గురించి తాము ఆలోచించి పాక్షికంగా సమ్మెలోకి వెళితే అదే రోజున రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు ఎక్కడా ఆగలేదని మంత్రి ప్రకటన చేయడం బాధించిందన్నారు. పెద్ద ఎత్తున బకాయిలతో 50, 100 పడకల ఆస్పత్రుల మనుగడ కష్టతరం అవుతోందన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఆశ ప్రతినిధులు

రూ.670 కోట్లు విడుదల చేశాకే చర్చలు

పెండింగ్ బకాయిల కోసం తాము సమ్మెకు పిలుపునిచ్చిన ప్రతిసారీ ప్రభుత్వం చర్చలకు పిలిచి కొంత బిల్లులు ఇస్తామని హామీ ఇవ్వడం అనంతరం అమలు చేయకపోవడం పరిపాటిగా మారిందని విజయ్‌కుమార్ తెలిపారు. ఈ క్రమంలో ప్రస్తుతం సీఎఫ్ఎంఎస్‌లో పెండింగ్‌లో ఉన్న రూ.670 కోట్లు బిల్లులు విడుదల చేసి, మిగిలిన నిధుల విడుదలకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాకే ప్రభుత్వంతో చర్చలకు వెళతామని తేల్చిచెప్పారు. మొత్తంగా రూ.3,000 కోట్లకు పైగా బకాయి పెట్టి తాము సమస్య లేవనెత్తిన ప్రతీసారి సీఎఫ్ఎంఎస్‌లో ఉన్న మొత్తాన్నే బకాయి కింద సర్కారు చిత్రీకరిస్తోందని మండిపడ్డారు. ఆస్పత్రులకు పూర్తి స్థాయిలో నిధులన్నీ చెల్లించాకే బీమా విధానంలోకి వెళ్లాలని ప్రభుత్వాన్ని కోరారు. పాత బకాయిలు చెల్లించకుండానే బీమా విధానంలోకి వెళితే ఆస్పత్రులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీమా విధానం అమలుపైనా ప్రభుత్వం శాస్త్రీయ అధ్యయనం చేయాలన్నారు. ప్రస్తుత ప్యాకేజీ రేట్లతోనే బీమా విధానానికి వెళితే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందవని వివరించారు. ఆశ ప్రతినిధి డాక్టర్ మురళీ మాట్లాడుతూ పెద్ద మొత్తంలో బకాయిలతో ఆస్పత్రుల మనుగడ కష్టతరమవుతున్న పరిస్థితుల్లో వైద్య రంగం అభివృద్ధి ఏ విధంగా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ఇప్పటికే ఆస్పత్రులు సంక్షోభంలో ఉండటంతో రాష్ట్రంలో భారీ కార్పొరేట్ ఆస్పత్రుల ఏర్పాటుకు ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. ఇప్పటికే ఆస్పత్రులకు రూ.3,000 కోట్లు చెల్లించలేని పరిస్థితుల్లో బీమా అమలుకు బడ్జెట్ సరిపోతుందో లేదో ఆలోచించాలన్నారు. సరైన ప్రణాళిక లేకుండా ముందుకెళితే ప్రజలు ఇబ్బందుల్లో పడతారని వివరించారు.

తెలంగాణలో 'ఓజీ' టికెట్ల ధర పెంపుపై స్టే

సాక్షి, హైదరాబాద్: ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ నటించిన 'ఓజీ' చిత్రం టికెట్ ధరను పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన మెమోను తెలంగాణ హైకోర్టు నిలిపివేసింది. ధర పెంపుపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని హోంశాఖను ఆదేశించింది. అలాగే హైదరాబాద్ సీపీ, డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్‌కు నోటీసులు జారీ చేస్తూ.. తదుపరి విచారణ వచ్చే నెల 9కి వాయిదా వేసింది. తెలంగాణ ప్రభుత్వం ఓజీ సినిమా టికెట్ ధరలు పెంచుతూ, ప్రత్యేక షోలకు అనుమతిస్తూ మెమో జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ న్యాయవాది బర్ల మల్లేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్‌కుమార్ బుధవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. టికెట్ ధరను రూ.800కు పెంచుతూ ఈ నెల 19న హోంశాఖ మెమో జారీ చేసిందని.. అలాగే ప్రత్యేక షోలకు అనుమతి కూడా ఇచ్చిందన్నారు. ఇది గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పునకు విరుద్ధమని, టికెట్ రేట్ల పెంపునకు సంబంధించి డివిజన్ బెంచ్ ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సినిమాల (నియంత్రణ) చట్టం-1955లోని సెక్షన్ 2(1-ఏ) ప్రకారం టికెట్ల ధరపై నిర్ణయం తీసుకునే అధికారం హోంశాఖ ముఖ్య కార్యదర్శికి లేదని.. జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌కు మాత్రమే ఉంటుందన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఓజీ టికెట్ల పెంపు మెమోను నిలిపివేస్తూ విచారణ వాయిదా వేశారు.

వైఎస్ జగన్ పిటిషన్‌పై స్పందించిన హైకోర్టు

- శాసనసభ కార్యదర్శి, స్పీకర్ కార్యదర్శి, శాసన వ్యవహారాల శాఖ కార్యదర్శికి నోటీసులు
- కౌంటర్ల దాఖలుకు ఆదేశం.. విచారణ అక్టోబర్ 29కి వాయిదా

సాక్షి, అమరావతి: శాసనసభలో తనకు ప్రతిపక్ష నేత హోదానిచ్చేందుకు నిరాకరిస్తూ స్పీకర్ ఇచ్చిన రూలింగ్‌ను రద్దు చేయాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు స్పందించింది. ఈ వ్యాజ్యంలో ప్రతివాదులుగా ఉన్న శాసనసభ కార్యదర్శి, స్పీకర్ కార్యదర్శి, న్యాయ, శాసన వ్యవహారాల శాఖ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని వారిని ఆదేశిస్తూ తదుపరి విచారణను అక్టోబర్ 29కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తనకు శాసనసభలో ప్రతిపక్ష నేత హోదాను ఇచ్చేందుకు నిరాకరిస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇచ్చిన రూలింగ్‌ను సవాలు చేస్తూ జగన్ హైకోర్టును ఆశ్రయించడం తెలిసిందే. ఆ రూలింగ్‌ను చట్ట విరుద్ధంగా ప్రకటించి రద్దు చేయాలని, అలాగే తనకు ప్రతిపక్ష నేత హోదానిచ్చేలా ఆదేశాలు ఇవ్వాలంటూ ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ విచారణ జరిపారు. వైఎస్ జగన్ తరఫున సీనియర్ న్యాయవాది సుబ్రహ్మణ్య శ్రీరామ్ హాజరయ్యారు. ఈ వ్యాజ్యం విచారణకు రాగానే న్యాయమూర్తి స్పందిస్తూ అధికారిక ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇదే అంశానికి సంబంధించి వైఎస్ జగన్ గతంలో దాఖలు చేసిన వ్యాజ్యంతో తాజా వ్యాజ్యాన్ని కూడా జత చేయాలని రిజిస్ట్రీని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేశారు.

దురుద్దేశాలతోనే మోహిత్‌ను ఇరికించారు

- మద్యం డబ్బు ఓటర్లకు పంచారంటున్న సిట్
- ఆరోపణలు మినహా ఆధారాలు చూపట్లేదు
- దర్యాప్తు మొత్తం రాజకీయ పక్షపాతంతో సాగుతోంది

సాక్షి, అమరావతి: మద్యం విధానంపై నమోదైన అక్రమ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నేత చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి. వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అంతకు ముందు మోహిత్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది చిత్తరవు నాగేశ్వరరావు వాదనలు వినిపించారు.



రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే మోహిత్ రెడ్డిని ఈ కేసులో ఇరికించారన్నారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు కావడమే అందుకు కారణమన్నారు. మద్యం విధాన నిర్ణయంలో గానీ, ఆ నిర్ణయం అమలులో గానీ పిటిషనర్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ విషయాన్ని సిట్ దర్యాప్తు సైతం స్పష్టం చేస్తోందన్నారు. మద్యం విక్రయాల ద్వారా వచ్చిన డబ్బును ఎన్నికల్లో ఓటర్లకు పంచారన్నదే మోహిత్‌పై ఉన్న ఆరోపణని తెలిపారు. అయితే ఇందుకు ఆధారాలను మాత్రం సిట్ చూపడం లేదన్నారు. డబ్బు పంపిణీ చేసినట్లు ఎవరు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. కోట్ల మంది ఓటర్లు సాక్ష్యం చెప్పాల్సి ఉంటుందని, అసలు డబ్బు పంచని దానికి పంచినట్లుగా ఎవరైనా ఎందుకు చెబుతారన్నారు. పిటిషనర్‌కు ఐపీసీ సెక్షన్ 409, పీసీ యాక్ట్ చట్ట నిబంధనలు వర్తించవన్నారు. సిట్ దర్యాప్తు మొత్తం రాజకీయ పక్షపాతంతో సాగుతోందన్నారు. అందువల్ల ఈ కేసులో పిటిషనర్‌కు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. సిట్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా వాదనలు వినిపించారు. మోహిత్‌రెడ్డిని కస్టడీలోకి తీసుకుని విచారించాల్సిన అవసరం ఉందన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

పీఈఎస్ విద్యాసంస్థలపై ఐటీ దాడులు

బెంగళూరు, కుప్పంలో విస్తృతంగా సోదాలు

బనశంకరి: ఆదాయానికి మించిన ఆస్తులు, ట్యాక్స్ ఎగవేతల ఆరోపణలతో బెంగళూరులోని ప్రముఖ ప్రైవేటు విద్యాసంస్థ పీఈఎస్‌పై ఐటీ శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన దొరైస్వామినాయుడు చాలా ఏళ్ల కిందట బెంగళూరులో ఈ విద్యాసంస్థలను నెలకొల్పారు. అనేక ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీలూ ఉన్నాయి. ఆయన ఇటీవలే చనిపోయారు. ఈ నేపథ్యంలో.. బుధవారం ఉదయం బెంగళూరు పీఈఎస్ కాలేజీలతో పాటు దొరైస్వామినాయుడు నివాసం, ఆయన కుమారుడు జవహర్ దొరైస్వామి, బంధువుల ఇళ్లు, కాలేజీ పాలకమండలి సభ్యుల ఇళ్లు, ఆఫీసులు తదితరాల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. నగరంలోని హొసకెరెహళ్లి పీఈఎస్ ఇంజినీరింగ్ కాలేజీ, ఎలక్ట్రానిక్ సిటీ, హనుమంత నగరలోని పీఈఎస్ కాలేజీలు, చిత్తూరు జిల్లా కుప్పంలోని విద్యాసంస్థల్లోనూ ఏకకాలంలో సోదాలు మొదలయ్యాయి. చెన్నై, మంగళూరు, ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన 100 మందికి పైగా ఐటీ అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నారు. కాలేజీ ఆర్థిక వ్యవహారాలు, విద్యార్థుల నుంచి వసూలుచేస్తున్న ఫీజులు, సిబ్బందికి ఇచ్చే జీతాలు తదితరాల గురించి ఐటీ అధికారులు కూపీ లాగుతున్నారు. సోదాలు కొనసాగుతున్నాయి.

మూర్తింపేట ఫిషింగ్ జెట్టీకి టెండర్లు

ఈపీసీ విధానంలో నిర్మాణానికి ఏపీ మారిటైం బోర్డు ఆహ్వానం

సాక్షి, అమరావతి: ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా మూర్తింపేట వద్ద ఏపీ మారిటైం బోర్డు ఫిషింగ్ జెట్టీ నిర్మించనుంది. సుమారు రూ.20 కోట్ల వ్యయంతో ఈపీసీ విధానంలో నిర్మించేందుకు టెండర్లు ఆహ్వానించింది. ఈ జెట్టీ కోసం 111 మీటర్ల నార్త్ బ్రేక్ వాటర్, 121 మీటర్ల సౌత్ బ్రేక్ వాటర్‌ను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. అలాగే బోట్ల పార్కింగ్ ఏరియా, వేలం హాళ్లు రెండు, ఫిషింగ్ డ్రై ప్లాట్‌ఫామ్‌లు మూడు, కస్టమ్స్ హైరింగ్ సెంటర్, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంటుంది.

సాక్షి SAKSHI TV
వాయిస్ ఆఫ్ వాయిస్‌లెస్...
తెలుగువారి మనస్సాక్షి... సాక్షిటీవీ...
అన్యాయం... అక్రమాలపై పోరాడతాం...
నియంతృత్వాన్ని నిలదీస్తాం... అరాచకాలను ఎండగడతాం...
పేదవాడి పక్షాన నిలబడతాం... ప్రజాగొంతుకై నినదిస్తాం...
సాక్షిటీవీ ప్రసారాల కోసం
మీ స్థానిక కేబుల్ ఆపరేటర్‌ను వెంటనే సంప్రదించండి
ఎప్పుడైనా... ఎక్కడైనా... సాక్షి టీవీ వార్తల కోసం
www.sakshi.com
https://www.youtube.com/SakshiTV
- సాక్షి మొబైల్ యాప్ www.sakshi.com
- సాక్షి టీవీ లైవ్ www.youtube.com/SakshiTVLIVE
- సాక్షి టీవీ యూట్యూబ్ www.youtube.com/SakshiTV
వీటి ద్వారా కూడా సాక్షి టీవీని వీక్షించగలరు



Finance Partners: TVS CREDIT, SHRIRAM Finance, L&T Finance
*Andhra Pradesh Ex-showroom price of TVS StaR city+ Drum Variant. Prices are subject to change without any prior notice. ^Price Benefit from Revised GST rates on TVS StaR city+ Disc Variant.
**Finance at the sole discretion of the financer. Price Mentioned are Applicable from 22nd Sep'25. Limited period offer. Accessories shown here may not be part of standard fitment. *T&C apply.

FOR ALL BULK/INSTITUTIONAL REQUIREMENTS PLEASE MAIL: corporate.customersupport@tvsmotor.com Authorised Main Dealers: **VIJAYAWADA + Krishna District** CASA TVS VIJAYAWADA: 9100759111, CMR TVS VIJAYAWADA 8345999999, GARAPATI TVS VIJAYAWADA 9160493366, CMR TVS BHAVANIPURAM 9154164863, CASA TVS GUDIWADA 9100759444, CASA TVS KANURU 9100759333, CASA TVS MACHILIPATNAM 7995512444, CASA TVS GANAVARAM 9100759555, PRATAP TVS JAGGAIPETA 9133563222, PRATAP TVS KANCHIKACHERLA 9133565222, PRATAPTVS NANDIGAMA 9133564222, RANA VEHICLES PVT. LTD. , AVANIGADDA : 9397123457, VAMSI AUTOMOBILES KANKIPADU : 9985125999, RANA VEHICLES PVT LTD CHALLAPALLI : 9397123457, SAI RAM AUTOMOBILES VUYYURU : 9848173749, CMR AUTOMOTIVES PVT. LTD. IBRAHIMPATNAM : 9154170739, CMR AUTOMOTIVES PVT. LTD. ONE TOWN : 9154170743, SRI JAGADABHI RAMA AUTOMOTIVES HANUMANJUNCTION : 9885226828, BALAJI ENTERPRISES TIRUVURU : 9885122614, TEJA MOTORS MYLAVARAM : 8897524339 | **Guntur:** PIONEER TVS GUNTUR 7997970011, PIONEER TVS AMARAVATHI ROAD 7997970012, PIONEER TVS AUTONAGAR 7997970014, PIONEER TVS TENALI 7997970016, PIONEER TVS VIDHYANAGAR 7997970013, PIONEER TVS MANGALGIRI 7997970015, UNITY TVS NARASARAOPET 8712650849, UNITY TVS CHILAKALURIPET 8712650855, UNITY TVS VINUKONDA 8712650825,PAWAN SAI MOTORS PONNUR : 9959039097, SAYED MOTORS BAPATLA : 9701309789, PAVAN AUTOMOTIVES REPALLE : 9885709107, VIJAYA LAKSHMI ENTEPRISES CHERUKUPALLI : 9642922808, PAVAN MOTORS KOLLURU : 9885709107, SAI BALAJI AUTOMOTIVES LLP TADIKONDA : 9505607786, KARTIKEYA MOTORS PRATHIPADU : 9290331115, Nagendra MotorsKROSURU : 8099725155, UMA AUTOMOBILES PEDDANANDIPADU : 9908235999, LAKSHMI GANAPATHI AUTOMOTIVES AMARAVATHI : 7095924466, MAHESWARI AUTOMOBILES SATENAPALLI : 9394192329, CHINMAYE AUTOMOTIVES TADEPALLI : 7799958588, GAYATHRI MOTORS PHIRANGIPURAM : 9866373866, HANUMAN MOTORS DACHEPALLI : 9704861423, SAINATH AUTOMOTIVES PIDUGURALLA : 9849652039, AYODHYA MOTORS GURAZALA : 9182096480 | **Nellore:** VISHNUPRIYA TVS NELLORE 9392746689, PRIME TVS NELLORE 9032499968, PRIME TVS GUDUR 9966668103, PRIME TVS VENKATAGIRI: 9390668052, AHMAD AUTOMOTIVES, PODALAKUR : 9052255031, SRI VENKATESWARA MOTORS ,NAIDUPETA : 8978142655, SRIRAMA AUTOMOBILES ,KOTA : 9440745747, NANDI MOTORS ,ATMAKUR : 9663868616, SRI POOJITHA AUTOMOBILES ,UDAYAGIRI : 8790807905, SRI GANESH MOTORS ,KAVALI : 9849442133, VARUN MOTORS , BUCHI REDDYPALEM : 9491923143 | **West Godavari(Tadepaligudem):** GNAPIKA TVS SATRAMPADU ELURU 7095706969, GNAPIKA TVS OLD BUSSTAND7095701818,ESWARA TVS BHIMAVARAM 7997993277, ESWARA TVS PALAKOLU 7997996266, SRI KRISHNA TVS TANUKU: 7702511992, SRI DURGA AUTOMOBILES , NARASAPUR : 7997998256, GNAPIKA AUTOMOBILES PRIVATE LI , KANDRIKAGUDEM : 7095706969, PAVITHRA MOTORS , KOYYALAGUDEM : 9059906703, TEJA AUTOMOBILES , PENUGONDA : 9246810810, ESWARA AUTOMOTIVES LLP , MOGALTUR : 7997993268, VENKAT SRI AUTOMOTIVES , JANGAREDDYGUDEM : 9492733338, SUN AUTOMOTIVES , CHINTALAPUDI : 9908958794 | **Prakasham(Ongole):** ELITE TVS ONGOLE 7095559009: VISHNUPRIYA TVS ONGOLE 7799121619, VISHNU PRIYA TVS CHIRALA 6281023626, SUGUNA AUTOMOTIVES, DARSI: 9536225588, SIVA PRIYA AUTOMOTIVES, ADDANKI: 9985130799, SRI SAI SRINIVASA AUTOMOBILES, GIDDALUR : 9394893246, SUSMITHA MOTORS , MEDARAMETLA : 9632301264, PAVITHRA SAI AUTOMOBILES , MARKAPUR : 9440355913, GAYATHRI MOTORS , INKOLLU : 9573272099, A & A AUTOMOTIVES , MARTURU : 9704663217, RANI MOTORS , SINGARAYAKONDA : 8341785467,JRR AUTOMOTIVES, CUMBUM: 7330996544, TIRUMALA SAI AUTOMOTIVES, DORNALA : 9010800500.

టౌన్ ప్లానింగ్ ఏడీ పోస్టుల ఫలితాలు విడుదల

సాక్షి, అమరావతి: ఏపీ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విభాగంలో అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు నిర్వహించిన పరీక్షల ఫలితాలను ఏపీపీఎస్సీ విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులకు వచ్చేనెల 7న విజయవాడలోని సర్వీస్ కమిషన్ కార్యాలయంలో కంప్యూటర్ ప్రావీణ్య పరీక్ష ఉంటుందని పేర్కొంది.

రేపటి నుంచి డిగ్రీ రెండో దశ ప్రవేశాలు

సాక్షి, అమరావతి: డిగ్రీ రెండో దశ ప్రవేశాలకు ఉన్నత విద్యా మండలి నోటిఫికేషన్ విడుదల చేసింది. విద్యార్థులు ఈ నెల 26 నుంచి 29 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించింది. 27 నుంచి 29 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్, 29 నుంచి అక్టోబర్ 1 వరకు వెబ్ ఆప్షన్ల ఎంపికకు అవకాశం కల్పించింది. 6న తుది సీట్లు కేటాయించనుంది.

నేడు డీఎస్సీ నియామక పత్రాల ప్రదానం: లోకేశ్

సాక్షి, అమరావతి: డీఎస్సీ-2025లో ఎంపికైన అభ్యర్థులకు గురువారం నియామక పత్రాలు అందజేయనున్నట్లు మంత్రి లోకేశ్ బుధవారం శాసనసభలో ప్రకటించారు. సచివాలయం సమీపంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేశామని, అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు మొత్తం 32 వేల మందితో కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు.

47 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్లు

సాక్షి, అమరావతి: ప్రభుత్వ శాఖల్లో 47 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేసినట్టు ఏపీపీఎస్సీ ఇన్‌చార్జి కార్యదర్శి నరసింహారావు ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం 10 నోటిఫికేషన్లకు గాను అర్హులైన అభ్యర్థులు నిర్ణీత తేదీల్లో దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అసిస్టెంట్ ఇంజినీర్ (11), అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (1), జైళ్ల శాఖలో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ (1) పోస్టులకు గురువారం నుంచి వచ్చే నెల 15 వరకు దరఖాస్తులు సమర్పించాలన్నారు. అసిస్టెంట్ ఫిషరీస్ ఇన్‌స్పెక్టర్ (3), ప్రత్యేక అవసరాలు, ట్రాన్స్‌జెండర్ విభాగంలో గ్రేడ్-1 వార్డెన్ (1), ఏపీ మైన్స్ విభాగంలో రాయల్టీ ఇన్‌స్పెక్టర్ (1), ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ (1) పోస్టులకు అక్టోబర్ 8 నుంచి 28వ తేదీ వరకు దరఖాస్తు చేయాలన్నారు. మున్సిపల్ శాఖలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ (1), సీనియర్ అకౌంటెంట్ (4), జూనియర్ అకౌంటెంట్ (6), ఏపీ సైనిక సంక్షేమ శాఖలో జిల్లా సైనిక్ సంక్షేమాధికారి (7), వెల్ఫేర్ ఆర్గనైజర్స్ (10) పోస్టులకు అక్టోబర్ 9 నుంచి 29 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ విడుదలకు రూ.8.42 కోట్లు

సాక్షి, అమరావతి: స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ విడుదల కార్యక్రమానికి ఖర్చుల నిమిత్తం రూ.8.42 కోట్లను విడుదల చేస్తూ ప్రణాళిక శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది డిసెంబర్ 13న విజయవాడ మున్సిపల్ స్టేడియంలో సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశారు. ఇందుకోసం ఎన్టీఆర్ జిల్లాకు రూ.6.89 కోట్లు, స్వర్ణాంధ్ర పీ-4 ఫౌండేషన్‌కు రూ.25 లక్షలు, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి రూ.2.10 లక్షలు, నంద్యాల జిల్లాకు రూ.2.50 లక్షలు, సత్యసాయి జిల్లాకు రూ.5.31 లక్షలు, విజయనగరం జిల్లాకు రూ.1.84 లక్షలు, ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌కు రూ.1.11 కోట్లు, అనంతపురం జిల్లాకు రూ.5.05 లక్షలు విడుదల చేసినట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

మిగులు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి

సాక్షి, అమరావతి: ఇటీవల చేపట్టిన బదిలీల్లో మిగిలిపోయిన ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ఏపీటీఎఫ్ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు సీవీ ప్రసాద్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. డీఎస్సీ నియామక ప్రక్రియకు ముందే ఇది జరగాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించాలని ఏపీ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. వెబ్ కౌన్సెలింగ్ నిర్వహిస్తే అవగాహన లేక పాఠశాలల ఎంపికలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందంది.

ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా చామకూరి శ్రీధర్

సాక్షి, అమరావతి: రాష్ట్ర ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న చామకూరి శ్రీధర్‌కు ఏపీ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, డిస్టిలరీస్ అండ్ బ్రూవరీస్ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.



విద్యుత్ ప్రాజెక్టులు సకాలంలో పూర్తవ్వాలి

ఏపీ జెన్‌కో ఎండీ ఎస్.నాగలక్ష్మి



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా అవసరమైన విద్యుత్‌ను అందించేందుకు ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఏపీ జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్(ఎండీ) ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. విజయవాడలోని విద్యుత్ సౌధలో బుధవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జెన్‌కో డైరెక్టర్లు ఎం.సుజయ్ కుమార్, పి.అశోక్‌కుమార్‌రెడ్డి, వి.ఉష, ఏపీపీడీసీఎల్ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరులతో సమావేశమయ్యారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల పునరుద్ధరణతో పాటు ఆధునీకరణ పనులు చేపడతామని నాగలక్ష్మి చెప్పారు.

భాషా పండితులకు న్యాయం చేయాలి

వైఎస్సార్‌టీఏ డిమాండ్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో భాషా పండితులుగా విధులు నిర్వహిస్తున్న వారికి న్యాయం చేయాలని వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ట్రెజరర్ వి.రెడ్డి శేఖర్‌రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కొన్నేళ్లుగా శాశ్వత స్థానాలు లేక వారంతా ఏడాదికో పాఠశాల మారుతూ, మారుమూల ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంతో వారు పదోన్నతులకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు ధర్మాసనం ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1,207 మంది పండితులకు పదోన్నతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.





Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP)., EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
గురువారం । 25 । సెప్టెంబర్ । 2025



రైల్వే సేఫ్టీ కమిషనర్ తనిఖీలు

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): సౌత్ సెంట్రల్ సర్కిల్ రైల్వే సేఫ్టీ కమిషనర్ మాధవి బుధవారం చుండూరు–పెదవడ్లపూడి మధ్య నిర్మించిన మూడో లైన్‌ను తనిఖీ చేశారు.



ఉప రాష్ట్రపతికి ఘన వీడ్కోలు

గన్నవరం: విజయవాడ పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణమైన ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌కు విమానాశ్రయంలో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లు వీడ్కోలు పలికారు.



వైద్య శిబిరాల పరిశీలన

లబ్బీపేట: దసరా ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎం. సుహాసిని సందర్శించి, అందుతున్న సేవలను పరిశీలించారు.

న్యూస్‌రీల్

కృష్ణా వర్సిటీ ఆర్చరీ టీమ్ ఎంపిక



మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాల ఆర్చరీ పోటీలు నగరంలోని శాతవాహన కళాశాల ఆవరణలోని మైదానంలో బుధవారం జరిగాయి. పలు కళాశాలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం వర్సిటీ ఆర్చరీ టీమ్ సభ్యులను ఎంపిక చేశారు. బి.ప్రియవైష్ణవీ, జీవీ శాయి మునీంధర్ రెడ్డి, ఎం.జయేంద్ర నాయుడు, వి.రాఘవకృష్ణ, వి.వంశీ, కె.భరత్ కుమార్, వి.అనిల్‌కుమార్ కృష్ణా టీమ్‌కు ఎంపికయ్యారు. అక్టోబర్ 13 నుంచి 17వ తేదీ వరకు పంజాబ్‌లోని గురుకాశీ యూనివర్సిటీలో జరిగే ఆల్ ఇండియా ఆర్చరీ పోటీల్లో ఈ సభ్యులు కృష్ణా వర్సిటీ తరఫున పాల్గొంటారని పోటీల నిర్వాహకుడు బీహెచ్ సంగీతరావు చెప్పారు. ఎన్నికైన క్రీడాకారులను ఏపీ ఆర్చరీ అసోసియేషన్ చీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ, కైకలూరులోని వైవీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.శివనాగరాజుతో పాటు శాతవాహన కళాశాల అధ్యాపకులు అభినందించారు.

పీహెచ్‌సీ వైద్యుల సమ్మె నోటీసు



లబ్బీపేట(విజయవాడతూర్పు): రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యులు సమ్మెకు సిద్ధమవుతున్నారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం ఎన్టీఆర్ జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసినికి నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారి ప్రధాన డిమాండ్లను నోటీసులో పేర్కొన్నారు. ఇన్–సర్వీస్ పీజీ కోటాను పునరుద్ధరించాలని, టైమ్–బౌండ్ ప్రమోషన్లు అమలు చేయాలని, గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారికి బేసిక్ పే 50% ట్రైబల్ అలవెన్స్ మంజూరు చేయాలని, నోషనల్ ఇన్‌క్రిమెంట్స్ ఇవ్వాలని, చంద్రన్న సంచార చికిత్స ప్రోగ్రామ్ కింద వైద్యులకు రూ. 5000 అలవెన్స్ చెల్లించాలని నోటీసులో పేర్కొన్నారు. నేటివిటీ – అర్బన్ ఎలిజిబిలిటీ సమస్యలను పరిష్కరించాలన్నారు. తమ నిరసన ప్రజలపై కాదని, ప్రభుత్వంపై మాత్రమేనని, కరోనా వంటి అత్యవసర పరిస్థితుల్లో పనిచేశామని, మా న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని కోరారు.

నగరాల యువజన సంఘ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నగరాల యువజన సంఘం నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు గూడేల శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిగా గుడేల శ్రీనివాసరావు (దుబాయ్ శ్రీను), ప్రధాన కార్యదర్శిగా పిళ్లా ఆనందకుమార్ ఎన్నికైనట్లు పేర్కొన్నారు. అలాగే జిల్లా అధ్యక్షుడిగా అడ్డూరి జానకి మల్లేశ్వరరావు, కార్యదర్శిగా గూడేల అశోక్, నగర అధ్యక్షుడిగా తొత్తడి ఫణి తేజ్, కార్యదర్శిగా రాయన సునీల్ కుమార్‌లను నియమించామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులకు కన్వీనర్ శ్రీ తమ్మిన హరిబాబు, గౌరవ సలహాదారులు మజ్జి శ్రీనివాసరావు, కో కన్వీనర్లు మరుపిళ్ల దేవీప్రసాద్, పోతిన రమేష్, లీగల్ అడ్వైజర్ జగుపిళ్ల భాను ప్రతాప్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందించినట్లు వివరించారు.



ఇల ప్రకాశం.. ఇంద్ర వైభోగం..
విద్యుత్ దీప కాంతులతో మెరిసిపోతున్న ప్రకాశం బ్యారేజీ, దుర్గమ్మ కొండ

అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు పెద్దలు.. ఎవరు ఆకలితో అలమటిస్తున్నా వారికి సాయం చేయమని చెబుతుంటారు.. అయితే సాక్షాత్తూ ఆ పరమేశ్వరుడికే భిక్షను ప్రసాదించిన అమృత మూర్తి అన్నపూర్ణాదేవి. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో మూడో రోజు అమ్మవారు ఆ ఆది దేవత రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. చేతిలో అక్షయపాత్ర ధరించి, ఆదిభిక్షువుకు అన్నాన్ని ప్రసాదిస్తున్న అవతారంలో కొలువైన అమ్మ దివ్యమంగళ స్వరూపాన్ని కనులారా వీక్షించిన భక్తులు ఆనందంతో అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

అన్న ప్రసాదిని..



అభయ ప్రదాయిని

- అన్నపూర్ణాదేవి దర్శనానికి పోటెత్తిన భక్తులు
- మూడో రోజు ఇంద్రకీలాద్రిపై అదే రద్దీ



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో మూడో రోజైన బుధవారం దుర్గమ్మ శ్రీఅన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని శ్రీఅన్నపూర్ణాదేవిగా దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. తెల్లవారుజామున నాలుగు గంటలకు అమ్మవారికి విశేష అలంకరణ, పూజా కార్యక్రమాలు, బాలభోగం నివేదన అనంతరం భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతించారు. సర్వ దర్శనం మూడు క్యూలైన్లలో ఉదయం నుంచి సాయంత్రం వరకు రద్దీ కొనసాగుతూనే ఉంది. సాయంత్రం అమ్మవారి మహా నివేదన, పంచ హారతుల తర్వాత భక్తుల రద్దీ మరింత పెరిగింది.

సర్వ దర్శనం క్యూలైన్లలో రద్దీ..

తెల్లవారుజాము నుంచి సర్వ దర్శనం క్యూలైన్లలో భక్తుల రద్దీ కొనసాగింది. సాధారణ భక్తులతో పాటు భవానీ దీక్షలు స్వీకరించిన భక్తులు క్యూలైన్‌లో ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు. అయితే ఉపవాసంతో ఉండే భవానీలకు ప్రత్యేక ఏర్పాటు చేయకపోవడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్నాటకలకు చెందిన భక్తులు అమ్మవారి దీక్షలను స్వీకరించి దర్శనానికి వచ్చారు. తెల్లవారుజాము నుంచి రాత్రి 11గంటల వరకు సర్వ దర్శనం క్యూలైన్‌లో రద్దీ ఏకధాటిగా కొనసాగుతూనే ఉంది.

వీఐపీ క్యూలైన్‌లోకి..

సేవా బృంద సభ్యులు, పోలీసు సిబ్బంది ఎవరైనా వీఐపీ క్యూలైన్ ద్వారానే అమ్మవారి దర్శనం చేసుకోవాలని ఈవో శీనానాయక్, ఏడీసీపీ జి.రామకృష్ణ సూచించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని స్కానింగ్ పాయింట్, మీడియా పాయింట్ల వద్ద పలుమార్లు తనిఖీలు నిర్వహించారు. సిఫార్సులతో అమ్మవారి దర్శనం కోసం నేరుగా వస్తున్న వారిని ఆపి కార్డులు తనిఖీలు చేశారు.

అన్నదాన భవనంలో తనిఖీలు..

అమ్మవారి అన్నప్రసాదం కోసం తరలివచ్చిన భక్తులతో మహా మండపం ఎదుట నూతనంగా నిర్మించిన అన్నదాన భవనం కిటకిటలాడింది. మరో వైపున అన్న ప్రసాద నాణ్యతలలో ఎటువంటి లోటు పాట్లు లేకుండా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్‌కలెక్టర్ ఎస్. ఇలక్కియ తనిఖీలు నిర్వహించారు.



నగరోత్సవంలో పల్లకీపై ఊరేగుతున్న ఆది దంపతులు

మూడో రోజు ఆదాయం రూ.31.08లక్షలు

దసరా ఉత్సవాలలో మూడో రోజైన బుధవారం దేవస్థానానికి రూ. 31.08లక్షల మేర ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు పేర్కొన్నారు. రూ. 300 టికెట్ల విక్రయం ద్వారా రూ.10.56లక్షలు, రూ.100 టికెట్ల విక్రయం ద్వారా రూ.3.46లక్షలు, లడ్డూ ప్రసాదం విక్రయం ద్వారా రూ. 2.98లక్షలు, ఆరు లడ్డూ బాక్స్‌ల విక్రయం ద్వారా రూ.11.89లక్షలు, ఆర్జిత సేవా టికెట్ల విక్రయం, ఇతర సేవల ద్వారా రూ.2.10 లక్షల మేర ఆదాయం లభించిందని పేర్కొన్నారు.


ఇక సాయంత్రం 5 గంటల వరకు 58 వేల మంది భక్తులు అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా దర్శించుకున్నారని, అన్నప్రసాదం 22,506 మందికి పంపిణీ చేశామని చెప్పారు.



ఇంద్రకీలాద్రిపై నేడు

- గురువారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి అమ్మవారి దర్శనం
- ఉదయం ఆరు గంటలకు ప్రత్యేక ఖడ్గమాలార్చన(ఆరో అంతస్తు)
- ఉదయం 7 గంటలకు ప్రత్యేక కుంకుమార్చన(ఆరో అంతస్తు)
- ఉదయం 9 గంటలకు ప్రత్యేక చండీయాగం (యాగశాల)
- ఉదయం 9 గంటలకు ప్రత్యేక శ్రీచక్ర నవార్చన(లక్ష కుంకుమార్చన వేదిక)
- సాయంత్రం 5 గంటలకు శ్రీ గంగా పార్వతీ సమేత మల్లేశ్వర స్వామి నగరోత్సవ సేవ
- సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి మహా నివేదన, పంచహారతుల సేవ, వేద స్వస్తి
- రాత్రి 11గంటల వరకు అమ్మవారి దర్శనం

నేటి అలంకారం: శ్రీ కాత్యాయనీ దేవి



ఉత్సవాల్లో భాగంగా 4వ రోజు దుర్గమ్మ శ్రీ కాత్యాయనీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారు. దేవీ భక్తుడైన కాత్యాయనుడు అనే మహర్షి దేవినే పుత్రికగా పొందదలచి తపస్సు చేశాడు. దేవీ ప్రసన్నురాలై మహర్షికి పుత్రికగా జన్మించింది. ఆ తల్లిని కాత్యాయనీదేవిగా కొలుస్తారు. కాత్యాయనీదేవిని ఆరాధించడం వల్ల చతుర్విధ పురుషార్థాలు సిద్ధిస్తాయి. రోగం, శోకం, భయం నశిస్తాయి. ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు ఇంట వర్ధిల్లుతాయి.

చూసిన కనులదే భాగ్యం..

శ్రీగంగా పార్వతీ సమేత మల్లేశ్వర స్వామి వార్ల నగరోత్సవం కనుల పండువగా సాగింది. యాగశాల వద్ద పల్లకీపై ఉత్సవ మూర్తులు అధిరోహించారు. ఆలయ అర్చకులు ఉత్సవ మూర్తులకు పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, కోలాట నృత్యాల మధ్య నగరోత్సవం ప్రారంభమైంది. సప్తవర్ణాలు కలిగిన పుష్పాలతో అలంకరించిన పల్లకీపై ఆదిదంపతులు ముగ్ధమనోహరంగా భక్తులకు దర్శనమిచ్చారు. మహామండపం, కనకదుర్గనగర్, ఘాట్‌రోడ్డు మీదగా ఊరేగింపు ఆలయానికి చేరుకుంది. ఆలయ ప్రాంగణంలోని రాజగోపురం ఎదుట ఉత్సవ మూర్తులకు ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

దుర్గమ్మ సన్నిధిలో ఉపరాష్ట్రపతి..

అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన దుర్గమ్మవారిని బుధవారం ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సతీ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో భక్తులకు ఆయన అభివాదం చేస్తూ ముందుకు సాగారు. వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఈవో శీనా నాయక్ అమ్మవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.



అమ్మవారి దర్శనానికి వెళ్తున్న ఉపరాష్ట్రపతి దంపతులు



అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్న భక్తులు



ఆలయ ప్రాంగణంలో ప్రదర్శన ఇస్తున్న డప్పు కళాకారులు

మంచి సేవలు అందిస్తా..

కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నవీన్

చిలకలపూడి(మచిలీపట్నం): రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలపై దృష్టిసారించి, జిల్లా ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేస్తానని కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ మల్లారపు నవీన్ అన్నారు. జాయింట్ కలెక్టర్‌గా ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ తాను 2019 బ్యాచ్‌కు చెందినవాడినని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలైన ప్రజాసమస్యలు, భూ సమస్యలు, ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ నియమాల ప్రకారం పనిచేస్తానన్నారు. కలెక్టర్, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారుల సహకారంతో ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. తాను తిరుపతి జిల్లాకు చెందిన వాడినని, తన విద్యాభ్యాసం అక్కడే జరిగిందన్నారు. తొలుత శ్రీకాకుళం జిల్లాలో ట్రైనీ కలెక్టర్‌గా శిక్షణ పొంది మొదటిగా సత్యసాయి జిల్లా పెనుగొండ సబ్‌కలెక్టర్‌గా పనిచేశానన్నారు. అనంతరం శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్‌గా బదిలీపై వెళ్లి అక్కడ పనిచేసిన అనంతరం ఏపీ సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్‌గా అమరావతికి వచ్చానన్నారు. అక్కడి నుంచి కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమించారని, జేసీగా రెండోసారి బాధ్యతలు నిర్వహిస్తున్నానని తెలిపారు.



కలెక్టర్ డీకే బాలాజీకి మొక్కను అందజేస్తున్న జేసీ నవీన్

మర్యాదపూర్వకంగా..

అనంతరం జేసీ నవీన్ కలెక్టర్ డీకే బాలాజీని ఆయన చాంబర్‌లో కలిసి మర్యాదపూర్వకంగా మొక్కను అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జేసీ నవీన్‌ను డీఆర్వో చంద్రశేఖరరావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జి. శివరామ ప్రసాద్, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ మురళీకిషోర్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. పద్మావతి, ఆర్డీవో కె. స్వాతి, డీఎస్‌వో మోహనరావు, మార్కెటింగ్ ఏడీ నిత్యానందం, కలెక్టరేట్ ఏవో రాధిక, సిబ్బంది కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆధునిక సాంకేతికతతో పటిష్ట బందోబస్తు

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు తెలిపారు. ఆయన బుధవారం కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి క్యూలైన్‌లు, భక్తుల రద్దీ వంటి అంశాలను పరిశీలించారు. డీసీపీ కె.జి.వి.సరిత క్యూలైన్‌లను పరిశీలించి పోలీసు అధికారులు, దుర్గగుడి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ రాజశేఖరబాబు మాట్లాడుతూ.. ఎంతో వ్యయప్రయాసలు పడుతూ వచ్చే దివ్యాంగులు, వృద్ధులు ప్రశాంత వాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకోవాలనే సదుద్దేశంతో పోలీస్ సేవాదళ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో డ్రోన్ కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ తగు ఆదేశాలు జారీ చేశారు. పున్నమీ ఘాట్‌లో ఉత్సవాలకు సైతం ఉపరాష్ట్రపతి వెళ్లిన దృష్ట్యా అక్కడ కూడా బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు.



కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి బందోబస్తు ఏర్పాట్లు, భక్తుల రద్దీని పరిశీలిస్తున్న సీపీ

గోడు పట్టదు.. గోస తీరదు!

ఎయిర్‌పోర్ట్ నిర్వాసితులకు తప్పని నిరీక్షణ

- నిర్వాసితుల సమస్యలు గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం
- కనీసం అద్దె బకాయిలు కూడా చెల్లించకపోవడంతో ఆవేదన
- గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులైనా ఇవ్వాలని వేడుకోలు

గన్నవరం: విమానాశ్రయ విస్తరణలో ఇళ్లు కోల్పోయిన నిర్వాసితుల సమస్యలను కూటమి ప్రభుత్వం గాలికొదిలేసింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేను నెలలు గడుస్తున్నప్పటికీ నిర్వాసితులకు ఎటువంటి న్యాయం జరగలేదు. వారికి కేటాయించిన ఆర్‌అండ్‌ఆర్ స్థలంలో మౌలిక వసతుల కల్పనకు, గృహ నిర్మాణాలకు నిధులు కేటాయించలేదు. కనీసం అద్దె బకాయిలు కూడా ప్రభుత్వం చెల్లించకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సైతం తమ గోడును పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

తొమ్మిదేళ్లుగా ఎదురుచూపులు..

విమానాశ్రయ విస్తరణ కోసం 2016లో దావాజిగూడెం, అల్లాపురం, బుద్ధవరం గ్రామాల్లో 423 కుటుంబాలకు చెందిన ఇళ్లు, స్థలాలను సేకరించేందుకు ప్రభుత్వం గుర్తించింది. వీరికి ప్రత్యామ్నాయంగా ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద గృహ నిర్మాణాలు చేపట్టేందుకు 51 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించింది. సదరు భూమిని మెరక చేసి ఐదు సెంట్లు చొప్పున ప్లాట్లుగా విభజించినప్పటికీ ప్లాట్లు కేటాయించలేదు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ముందడుగు..

అనంతరం అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లాటరీ పద్ధతిలో నిర్వాసితులకు ప్లాట్లు కేటాయించింది. స్టాంప్ డ్యూటీ మినహాయించి ఉచితంగా ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసి నిర్వాసితులకు దస్తావేజులను పంపిణీ చేసింది. గృహ నిర్మాణాలు చేసుకునేందుకు రెండు విడతలుగా రూ. 9లక్షలు ఇచ్చేందుకు ముందుకువచ్చింది. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ స్థలంలో రోడ్లు, డ్రెయిన్లు, తాగునీటి, విద్యుత్ వంటి సదుపాయాల కల్పనకు రూ. 80.48కోట్లు కేటాయించింది. అయితే ఎన్నికల కోడ్ కారణంగా నిధులు మంజూరు ప్రక్రియ నిలిచిపోయింది. అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ పాలనలో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ విషయంలో అడుగు ముందుకు వేయకపోవడంతో నిర్వాసితుల్లో ఆందోళన మొదలైంది.



ముళ్ల కంచెలతో నిండిన ఆర్‌అండ్‌ఆర్ స్థలం

నిధులు కోసం..

ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కోసం గత ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులను కూటమి ప్రభుత్వం తక్షణం విడుదల చేయాలని నిర్వాసితులు కోరుతున్నారు. మౌలిక సదుపాయలు కల్పించి తొలి విడత సాయం మంజూరు చేస్తే గృహ నిర్మాణాలు చేపట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు నిర్వాసితులు పేర్కొంటున్నారు. ఈ విషయమై ప్రజా ప్రతినిధులు, అధికారులను పలుమార్లు కలిసి విన్నవించుకున్నట్లు చెబుతున్నారు. ఎయిర్‌పోర్ట్ మైక్రో కెనాల్ కోసం దావాజీగూడెం ఎస్సీ కాలనీలో 54 కుటుంబాలకు చెందిన గృహాలను ఖాళీ చేయించారు. వీరికి ఏడాదికి రూ. 50వేలు చొప్పున ప్రభుత్వం అద్దె చెల్లించే విధంగా ఒప్పందం చేసుకుంది. ఈ అద్దె బకాయిలు కూడా సక్రమంగా చెల్లించకపోవడం కారణంగా ఒక్కొ కుటుంబానికి రూ. లక్షల్లో ప్రభుత్వం బకాయిలు చెల్లించాల్సి ఉంది.

ఎవరూ కనికరించడం లేదు..

మా ప్రాంత అభివృద్ధిని కాంక్షిస్తూ విమానాశ్రయ విస్తరణ కోసం తమకు వారసత్వంగా వచ్చిన ఇళ్లు, స్థలాలను ప్రభుత్వం అడిగిన వెంటనే ఇచ్చేందుకు ముందుకు వచ్చాం. ప్రత్యామ్నాయంగా గృహ నిర్మాణాలు చేసి న్యాయం చేస్తామని ప్రభుత్వం చెప్పింది. కానీ ఇంత వరకు ఆ ప్రక్రియ ప్రారంభం కాలేదు. అద్దె ఇళ్లలో బతుకుతున్నాం. గృహ నిర్మాణాలు చేపట్టాలని అధికారులు, ప్రజాప్రతినిధులు చుట్టూ తిరుగుతున్నా ఎవరూ కనికరించడం లేదు.

– టి. ఏసురత్నం, ఎస్సీ కాలనీ, దావాజీగూడెం

అద్దె కూడా చెల్లించడం లేదు..

విమానాశ్రయ విస్తరణలో ఇళ్లు కోల్పోయిన నిర్వాసితుల గోడును ఎవరూ పట్టించుకోవడం లేదు. మైక్రో కెనాల్ నిర్మాణంలో మా ఇంటిని తొలగించడంతో ఆరేళ్లుగా కుటుంబంతో అద్దె ఇంట్లో ఉంటున్నాం. ప్రభుత్వం ఏటా ఇస్తామని చెప్పిన అద్దెను కూడా చెల్లించడం లేదు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం. పాలకులు స్పందించి, ఆదుకోవాలి.

– ఎన్. కోటేశ్వరరావు, దావాజీగూడెం

క్లుప్తంగా

వన్యప్రాణుల వేటపై అటవీ అధికారుల విచారణ



ఇబ్రహీంపట్నం: మండలంలోని మూలపాడు అటవీ ప్రాంతంలో వేటగాళ్ల ఉచ్చుకు వన్య ప్రాణులు బలిపై జిల్లా అటవీ అధికారి సతీష్, ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస్‌రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. మూలపాడు బటర్ ఫ్లై పార్క్ సమీపంలో వేటగాళ్ల అమర్చిన ఉచ్చులను పరిశీలించారు. జిల్లా అటవీ అధికారి సతీష్ మాట్లాడుతూ మీడియాలో వచ్చిన కథనాలపై సమగ్ర విచారణ చేశామన్నారు. వేట జరిగినట్లు ఎలాంటి ఆధారాలూ లభించలేదన్నారు. పాత వేటగాళ్లు, పరిసర గ్రామ ప్రజలను విచారించామని పేర్కొన్నారు. గతంలో ఎక్కడో జరిగిన ఫొటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో ప్రచారం చేసినట్లు గుర్తించామని తెలిపారు. ఫొటోలో తేదీ, సమయం మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారి పై సైబర్ క్రైంకు ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు.

కృష్ణానదిలో గల్లంతైన బాలుడు మృతి

కృష్ణలంక(విజయవాతూర్పు): కృష్ణానదిలో గల్లంతైన బాలుడు మృతిచెందాడు. పెద్దపులిపాక పరిసరాల్లోని కృష్ణానదిలో బుధవారం శవమై కనిపించాడు. బాలుడి మృతదేహాన్ని ఎస్డీఆర్ఎఫ్ బృందం నది నుంచి బయటకు తీసి బాలుడి తల్లిదండ్రులకు అప్పగించింది. కృష్ణలంక 21వ డివిజన్‌లోని వల్లూరివాధిలో నివసించే చొప్పవరపు ప్రసాద్ కుమారుడు సాయి సందీప్ (14) ఒక ప్రైవేట్ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. దసరా సెలవులు కావడంతో మంగళవారం మధ్యాహ్నం పద్మావతి ఘాట్ పరిసరాల్లోకి వెళ్లాడు. కృష్ణానదిలోకి దిగి ఈత కొడుతూ వరద ఉధృతికి గల్లంతయ్యాడు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది నదిలో గాలింపు చర్యలు చేపట్టినా సందీప్ ఆచూకీ లభించలేదు. బుధవారం ఉదయం పద్మావతిఘాట్ నుంచి పెదపులిపాక వరకు కృష్ణానదిలో ముమ్మరంగా గాలించారు. పెదపులిపాక పరిసరాల్లో నదిలో బాలుడి మృత దేహం కనిపించింది. మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. సందీప్ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది.






క్యూలు కిటకిట దర్శనం కటకట

శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కొలువైన ఇంద్రకీలాద్రిపై దేవీశరన్నవరాత్రి మహోత్సవాల్లో మూడో రోజు శ్రీఅన్నపూర్ణాదేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనమిచ్చింది. అమ్మను దర్శించుకునేందుకు బుధవారం తెల్లవారుజాము నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. తెల్లవారు జాము నుంచి రాత్రి 11 గంటల వరకు సర్వ దర్శనం క్యూలైన్‌లో రద్దీ ఏకధాటిగా కొనసాగింది. చిన్నపిల్లల తల్లిదండ్రులు, భవానీలకు ప్రత్యేక క్యూలైన్లు లేక పోవడంతో సర్వదర్శనం క్యూలైన్ కిటకిటలాడింది. దీంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. క్యూలైన్ ఎంతకూ ముందుకు కదలకపోవడంతో నిలబడ లేక పలువురు భక్తులు నేలపై కూర్చుండిపోయారు. మరోవైపు రద్దీ, ఉక్కపోత కారణంగా చిన్నపిల్లలు అల్లాడారు. - సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

కేఎల్‌యూ ప్రొఫెసర్లకు ప్రపంచ శాస్త్రవేత్తలుగా గుర్తింపు



సమావేశంలో మాట్లాడుతున్న పార్థసారథివర్మ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రపంచ అగ్ర శ్రేణి శాస్త్రవేత్తలుగా కేఎల్‌యూ ప్రొఫెసర్లకు గుర్తింపు లభించింది. ప్రపంచ ప్రఖ్యాత అమెరికా స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ, ఎల్సెవియర్ డేటా బేస్ విడుదల చేసిన జాబితాలో 20 మంది కేఎల్ యూ ప్రొఫెసర్లు ఉన్నారు. తమ అధ్యాపక బృందంలో 20 మంది ప్రపంచంలోని అత్యున్నత రెండు శాతం శాస్త్రవేత్తలుగా గుర్తింపు పొందారని ప్రకటించడానికి గర్వంగా ఉందని కేఎల్‌యూ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ తెలిపారు. విజయవాడ మ్యూజియం రోడ్డులోని సంస్థ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 44 ఏళ్లుగా ఉన్నత విద్యారంగంలో విశేష సేవలందిస్తున్న కేఎల్ యూనివర్సిటీకి అంతర్జాతీయ స్థాయి పరిశోధనల్లో భాగస్వామ్యం నానాటికీ పెరుగుతోందన్నారు. తమ అధ్యాపకుల శ్రమ, కృషి, పరిశోధనలపై ఉన్న నిబద్ధత వల్లే ఈ గౌరవం దక్కిందన్నారు. ఇది విద్యార్థులకు ప్రేరణాత్మకంగా మారుతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఆవిష్కరణలతో సమాజానికి ఉపయోగపడే విధంగా ముందుకు సాగుతామన్నారు. కెరీర్‌లో ఉత్తమ ర్యాంకింగ్‌ను సాధించినందుకు డాక్టర్ బి.టి.పి.మాధవ్, డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ ఎం.నాగేశ్వరరావు, డాక్టర్ రాగిణి సింగ్, డాక్టర్ గంధర్బా స్పైన్, డాక్టర్ ఎం.జానకి రామయ్యను ప్రత్యేకంగా ప్రశంసించారు. డాక్టర్ హసనే అహమ్మద్, డాక్టర్ ఎస్.షణ్ముగస్, డాక్టర్ జియా ఉర్ రెహమాన్, డాక్టర్ డి.వెంకటరత్నం, డాక్టర్ అర్పిత్ జైన్, డాక్టర్ చల్లా సంతోష్, డాక్టర్ మొహమూద, డాక్టర్ అతుల్ కుమార్, డాక్టర్ ఎస్.ఆర్.ఆర్.రెడ్డి, డాక్టర్ బి.ఉషారాణి, డాక్టర్ ప్రియారంజన్ సమల్, డాక్టర్ అతుల్ భట్టాడ్‌ను టాప్‌టూ జాబితాలో ప్రకటించిన సందర్భంగా అభినందించారు. యాంటెన్నాలు, బయోసెన్సార్లు, అయానోస్పిరిక్ సింటిలేషన్లు, థర్మల్ ఇమేజింగ్ రంగాల్లో వారి మార్గదర్శక ఆవిష్కరణలతో కేఎల్‌యూ స్కోపస్ రీసెర్చ్ డిస్కవరీ ద్వారా ప్రత్యేక గుర్తింపుతో దేశంలో మొదటి స్థానం, ప్రపంచ స్థాయిలో రెండో స్థానంలో తమ అధ్యాపక సభ్యులు నిలిచినందుకు గర్వంగా ఉందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌డీ డీన్ డాక్టర్ బి.టి.పి.మాధవ్, డాక్టర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం



వివరాలు తెలుసుకుంటున్న ఎస్ఐ శ్రీను

పమిడిముక్కల: ఆ దంపతుల అన్యోన్యతను చూసి విధికి కన్నుకుట్టిందో ఏమో రోడ్డు ప్రమాదం రూపంలో వారిని విడదీసింది. భార్యను బలితీసు కుని భర్తకు తీరని విషాదాన్ని మిగిల్చింది. ఈ ప్రమదం విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారిపై పమిడిముక్కల మండలంలోని తాడంకి గ్రామం వద్ద బుధవారం జరిగింది. మచిలీపట్నం మండలం మేకవానిపాలెం పంచాయతీ పరిధిలోని సీతయ్యనగర్‌కు చెందిన వీరంకి నాగమల్లేశ్వరరావు, నాగలక్ష్మి(42) దంపతులు. వారికి ముగ్గురు కుమార్తెలు. పెద్ద కుమార్తెకు వివాహమైంది. రెండో కుమార్తె బ్యాంక్ ఉద్యోగం చేస్తుండగా, మూడో కుమార్తె చదువుకుంటోంది. నాగమల్లేశ్వరరావుకు లారీ ఉంది. లారీకి అవసరమైన టైర్లు కొనుగోలు చేసేందుకు అతను భార్య నాగలక్ష్మితో కలిసి బైక్‌పై విజయవాడ బయలు దేరారు. తాడంకి సమీపంలో ఎదురుగా వెళ్తున్న మరో ద్విచక్రవాహనం ఒక్కసారిగా కుడివైపునకు తిరిగింది. దీంతో ఆ వాహనాన్ని తప్పించే క్రమంలో నాగమల్లేశ్వరరావు దంపతులు ప్రయాణిస్తున్న బైక్ అదుపు తప్పింది. బైక్ వెనుక కూర్చున్న నాగలక్ష్మి రోడ్డుపై పడిపోయింది. ఆమె తలకు బలమైన గాయమవడంతో అక్కడికక్కడే మృతి చెందింది. కళ్లముందే భార్య మృతిచెందడంతో నాగమల్లేశ్వరరావు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఎస్ఐ బి.శ్రీను ఘటనా స్థలాన్ని పరిశీలించి, వివరాలు సేకరించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ తెలిపారు.



సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ శ్రీనివాస టెక్నికల్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

■ నిమ్రా ఇనిస్టిట్యూట్ ఆఫ్ అలైడ్ & హెల్త్ సైన్సెస్ ఇబ్రహీంపట్నం నందు DMLT / DCARDIO / DRGA / DOM / DANS / DMST, 2 సం॥ కోర్సులకు ఈ సం.నకు అడ్మిషన్లు జరుగుచున్నవి Q: ఇంటర్ (Any Group) ఒకేషనల్ కోర్సులు పాస్. SC,ST,BC & మైనారిటీ వారికి స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు. సంప్ర ✆ 90103 49334, 99511 13947

DISTANCE EDUCATION

■ ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా Degree, PG, MBA, MCA, డైరెక్ట్ 10th, ఒకే సం॥లో ఇంటర్, బివ్య అకాడమి (Since : 2001) ✆ 99486 65678

Real Estate

PLOT FOR SALE

■ కంచికచర్ల-పేరకలపాడు దగ్గర అమరావతి ORR 5 ఎక్స్ ప్రెస్ హైవే, Hyd హైవేకి దగ్గరలో CRDA & పంచాయితీ ప్లాట్లు, వేదాద్రి దగ్గర 60 అ. ఫెన్సింగ్ ఇళ్ళ మధ్య 100 గ.ప్లాట్లు ✆ 88018 03689

■ విజయవాడ, కంచికచర్ల, ఔటర్‌రింగ్ రోడ్డు దగ్గరలో AP CRDA -DTCP ఇళ్ళ ప్లాట్స్ చ॥గ రూ. 3,900 - రూ. 7,800, ఫామ్‌హౌస్ ప్లాట్స్ సెంట్ రూ. 1,45,000 ✆ 72078 15189

Services

BUSINESS OFFER

■ We are Ready to Invest to Develop Your Business. We also Welcome Agent., Good Commission for Agents Call 90926 92403.

GOLD FINANCE

■ బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్‌క్యాష్) సంప్ర॥ ✆ 87907 41166

Wanted

■ కేసరపల్లి, బందరురోడ్డు & సిటీలోని అన్నిచోట్ల సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వయస్సు, చదువుతో పని లేదు, అనుభవాన్ని బట్టి జీతం, ఒంటరి వారికి వసతి. సంప్ర: 96423 13999, 92472 71222

9010210386 | 9010201611 | 9505507329 | 9010577706 | 9010210382

ఉధృతంగా ప్రవహిస్తున్న ఏటిపాయ

- నీటమునిగిన కాసరనేనివారిపాలెం శివాలయం
- ఏటిపాయ అంచులను తాకుతూ వరద ప్రవాహం
- ప్రయాణానికి పడవలను ఆశ్రయిస్తున్న ప్రజలు



వరదనీటి ఉధృతికి ముంపునకు గురైన కాసరనేనివారిపాలెం శివాలయం

కంకిపాడు: ఏటిపాయ ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు ప్రకాశం బ్యారేజీకి భారీగా వరదనీరు వచ్చి చేరింది. దీంతో ఇరిగేషన్ అధికారులు 4.30 లక్షల క్యూసెక్కుల వరద నీటిని ఏటిపాయలు, ప్రధాన కాలువలకు విడుదల చేశారు. దీంతో ఏటిపాయ నిండుకుండలా ప్రవహిస్తోంది. మండలంలోని మద్దూరు, కాసరనేనివారిపాలెం పరిసరాల్లో ఏటిపాయ పొంగి పొర్లుతోంది. కాసరనేనివారిపాలెం ఏటి ఒడ్డున ఉన్న శివాలయం పూర్తిగా నీటి ముంపునకు గురైంది. ఏటిపాయ అంచులు తాకుతూ వరదనీరు కదలి వైపు పరవళ్లు తొక్కుతోంది. ప్రధానంగా మద్దూరు వద్ద కరకట్ట నుంచి ఏటిపాయలోకి వెళ్లే రోడ్డు మార్గం లోకి వరదనీరు ప్రవేశించింది. దీంతో పాయలో ఉన్న పడవలను మత్స్యకారులు అతికష్టం మీద ఒడ్డుకు చేర్చి భద్రపర్చుకున్నారు. సురక్షిత ప్రాంతాలకు పడవలను చేర్చి పడవలు ధ్వంసం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

నిలిచిన రాకపోకలు

ఏటిపాయకు భారీగా వరదనీరు చేరటంలో మళ్లీ రాకపోకలు నిలిచిపోయాయి. ఏటిపాయ గుండా లంక భూముల్లోకి వెళ్లేందుకు వీలుగా నిర్మించుకున్న రోడ్డు మార్గం రెండు నెలలుగా ముంపులోనే ఉంది. ఇటీవలే రోడ్డు మార్గం బయటపడింది. రాకపోకలు పునరుద్ధరణ జరుగుతాయని భావిస్తున్న తరుణంలో మళ్లీ వరదనీరు చేరటంతో రహదారి మార్గం మునిగింది. దీంతో లంక భూముల్లోకి వెళ్లే మార్గం లేకపోవటంతో రాకపోకలు నిలిచినట్లయ్యింది. ప్రత్యామ్నాయంగా రైతులు, కూలీలు లంక భూముల్లోకి వెళ్లేందుకు పడవలను ఆశ్రయిస్తున్నారు.

రోడ్డున పడుతున్న ఆటో కార్మికుల కుటుంబాలు





ఆటో డ్రైవర్ సుబ్బారావు(ఫైల్)

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం ఆటో కార్మికుల కుటుంబాలకు పెను శాపంగా మారిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు అన్నారు. ఉచిత బస్సు వల్ల ఆటోలకు కిరాయిలు తగ్గిపోయి, అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఆటో ఫైనాన్స్ కంపెనీ వేధింపులు తాళలేక మంగళవారం ఆత్మహత్య చేసుకున్న సింగ్ నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ పసుపులేటి సుబ్బారావు(23) మృతదేహాన్ని సీపీఎం, సీఐటీయూ నాయకులు బుధవారం సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ.. అత్యధిక మంది ఆటో కార్మికులు ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల వద్ద రుణాలు తీసుకుని వాహనాలు కొనుగోలు చేసుకున్నారని, ఉచిత బస్సుల వల్ల కిరాయిలు లేక అప్పులు తీర్చే పరిస్థితిలేక ఆటో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. రూ.45 వేల అప్పునకు రూ.55 వేల వడ్డీ వేసి రూ.లక్ష చెల్లించాలని ఫైనాన్స్ కంపెనీలు వేధించడం వల్లే సుబ్బా రావు ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. ప్రభుత్వం కళ్లు తెరిచి ఆటో కార్మికుల ఇబ్బందులను గుర్తించాలని, వాహన మిత్ర పథకం ద్వారా రూ.25 వేల సాయం అందించాలని కోరారు. సీఐటీయూ నాయకుడు కె.దుర్గారావు, ఆటో కార్మిక సంఘం నాయకులు దుర్గావలి, కోటయ్య, జి.వి.రెడ్డి, పీర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ఎడ్లంకలో మరో నాలుగు ఇళ్లు ఏటిపాలు



ఎడ్లంకలో ఇంటిపక్కకల్లా కోతకు గురైన దృశ్యం



ఏక్షణమైనా కృష్ణానదిలో కలిసిపోయేందుకు సిద్ధంగా ఉన్న గృహం

అవనిగడ్డ: మండలంలోని పాత ఎడ్లంక గ్రామస్తులు భయం గుప్పెట్లో కాలం వెళ్లదీస్తున్నారు. వరద ఉధృతికి ఎప్పుడు ఏ ఇల్లు కృష్ణా నదిలో కలిసిపోతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. ఈ ఏడాది పలు సార్లు వచ్చిన వరదలకు తిరుపతమ్మ ఆలయంతో పాటు నాలుగిళ్లు కొట్టుకుపోయాయి. మునిపల్లి వెంకట నాగేశ్వరరావు, మునిపల్లి గణేష్ కుమార్, మునిపల్లి రాజేంద్ర ప్రసాద్, పెమ్మడి మాధవి, పెమ్మడి లక్ష్మికి చెందిన మరో నాలుగు ఇళ్లు కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ ఏడాదిలో పలుసార్లు వచ్చిన వరదలకు గ్రామం చుట్టూ గట్టు భారీగా కోతకు గురైంది. మూడు ఎకరాల వరకు భూభాగం కృష్ణా నదిలో కలిసిపోయింది. ఇప్పటి వరకూ ఇళ్లు కోల్పోయిన వారికి వారికి ప్రభుత్వం ఎలాంటి సహాయం చేయలేదని బాధితులు ఆరోపించారు.

మినీ వ్యాన్ ఢీకొని ఒకరి మృతి



ఘటనాస్థలంలో మృతదేహం

గన్నవరం: మండలంలోని కేసరపల్లి వద్ద చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. నేపాల్ నుంచి వలస వచ్చిన ఓ వ్యక్తి (35) కేసరపల్లిలో ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఫ్లై ఓవర్ దాటిన తర్వాత రోడ్డు దాటుతున్న అతడిని విజయవాడ వైపు వేగంగా వెళ్తున్న మినీ వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యూరియా అక్రమ రవాణాను అడ్డుకున్న రైతులు

తిరువూరు: గంపలగూడెం మండలం ఊటుకూరులో బుధవారం ప్రైవేటు డీలర్ వద్ద నుంచి అక్రమంగా యూరియా తరలిస్తుండగా రైతులు అడ్డుకున్నారు. మినీ వ్యానులో యూరియా బస్తాలను వేరే ప్రాంతానికి తరలిస్తున్నట్లు గమనించి వ్యాను నిలిపివేయించారు. ఒక్కొక్క రైతుకు ఒక బస్తా యూరియా ఇస్తున్న వ్యవసాయశాఖ ఇప్పుడు కొందరు రైతుల పేరుతో ఐదు బస్తాలు చొప్పున ఇచ్చినట్లు వారు ఆరోపించారు. ఊటుకూరు ప్రాంతంలో రైతులు ఖరీఫ్ వరిపైర్లకు యూరియా సరఫరా లేక ఇబ్బంది పడుతుంటే దొడ్డిదారిని ఇతర గ్రామాలకు తరలించడంపై వైఎస్సార్ సీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఆలపాటి ఉమామహేశ్వరరావు అభ్యంతరం వ్యక్తం చేశారు. పోలీసుల సమక్షంలోనే అక్రమంగా యూరియా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండు నెలలుగా యూరియా కోసం పగలూ రాత్రీ సొసైటీల వద్ద రైతులు పడిగాపులు పడుతుంటే ఒక కట్టకు మించి ఇవ్వని అధికారులు కొందరు ప్రముఖులకు ఎక్కువ మొత్తంలో యూరియా అందించడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు.

కుక్క దాడిలో బాలుడికి తీవ్రగాయాలు




గుడివాడ టౌన్: ఆడుకుంటున్న ఏడే ఏళ్ల బాలుడిపై కుక్క దాడికి తెగబడిన ఘటన గుడివాడ పట్టణంలో బుధవారం జరిగింది. స్థానిక లీలామహల్ రోడ్డులోని ఒక అపార్ట్‌మెంట్‌లో బాలుడు సైకిల్‌పై ఆడుకుంటుండగా వీధి కుక్క దాడికి పాల్పడింది. దీంతో ఆ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. అటుగా వస్తున్న కొందరు వ్యక్తులు దీనిని గమనించి కుక్కను తరిమి బాలుడిని రక్షించారు. వీధి కుక్కల బారి నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని స్థానికులు మునిసిపల్ కమిషనర్‌ను కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపీ మృతి



కృత్తివెన్ను: గ్రామంలోని ప్రధాన సెంటర్‌లో 216 జాతీయ రహదారిపై బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపీ తెలగంశెట్టి వెంకటరమణ నాగేశ్వరరావు (58) దుర్మరణం చెందారు. పాలకొల్లు నుంచి బంటుమిల్లి వైపు వెళ్తున్న కారు వెనుక నుంచి రమణను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఆయన ఘటనా స్థలంలోనే మృతిచెందాడు. రమణకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించినట్లు ఎస్ఐ పైడిబాబు తెలిపారు. మండల పరిసర గ్రామాల్లో పేద ప్రజలకు డబ్బులు డిమాండ్ చేయకుండా ఇచ్చినంత తీసుకుని వైద్యం చేయడంలో రమణకు మంచి పేరు ఉంది. ఆయన మరణవార్త తెలుసుకుని మండలం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు.

కాలువలో శవమై తేలిన బాలుడు



గూడూరు: స్నేహితులతో కలసి మంగళవారం స్నానం చేసేందుకు జొన్నలరేవు దగ్గర రామరాజు పాలెం కాలువలో దిగి గల్లంతైన వెలుపూడి జీవన్ కుమార్ (12) బుధవారం శవమై తేలాడు. మంగళవారం రాత్రి నుంచి తల్లిదండ్రులతో పాటుగా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకుండా పోయింది. బుధవారం తెల్లవారుజామున మచిలీపట్నం - విజయవాడ జాతీయ రహదారిపై రామరాజుపాలెం వంతెన కింద కట్టిన వలకు జీవన్‌కుమార్ మృతదేహం చిక్కింది. పోలీసులు శవపంచనామా నిర్వహించి, మృతదేహాన్ని బందరు సర్వజన ఆస్పత్రికి తరలించి పోస్ట్‌మార్టం చేయించారు. అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు. తమ కళ్లెదుట ఆడుతూ పాడుతూ తిరిగిన పిల్లవాడు విగతజీవిగా మారడం పట్ల తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా రోదించారు. గూడూరు ఏఎస్ఐ స్వామి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కానూరులో గంజాయి పట్టివేత

పెనమలూరు/ఉయ్యూరు: పెనమలూరు మండలం కానూరులో గంజాయి నిల్వ ఉంచిన ఇంటిపై ఉయ్యూరు సర్కిల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్.శేషగిరిరావు తన సిబ్బందితో కలిసి బుధవారం దాడి చేశారు. 14 కిలోల 950 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తాడిగడప మునిసిపాలిటీ పరిధిలోని కానూరులో రెండంతస్తుల భవనంలో గంజాయి ఉంచారన్న సమాచారంతో దాడులు నిర్వహించామని సీఐ తెలిపారు. గంజాయిని స్వాధీనం చేసుకుని పానెం రామమోహన్‌రావు, యలమంచిలి మురళీకృష్ణప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జి ఎదుట హాజరుపర్చగా రిమాండ్ విధించారని తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది నంది కేశవరావు, వేణుగోపాలరావు, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



SBI స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా

యస్‌యమ్‌ఇ సిమెంట్ రోడ్ బ్రాంచి (బ్రాంచ్ కోడ్ : 63640), డోరు నెం.27-129-42 & 27-06-106, గ్రావిటీ టవర్స్, 2వ అంతస్తు, ప్రకాశం రోడ్, విజయవాడ-520002. ఫోన్: 0866-2572192, 2571893. Email: sbi.63640@sbi.co.in

స్వాధీనత ప్రకటన

[illegible]

క్లుప్తంగా

నేడు 'లోక్ కల్యాణ్ మేళా'

పటమట(విజయవాడతూర్పు): ప్రధాన మంత్రి స్వానిధి 2.0 పథకం ద్వారా వీధి విక్రయదారుల సంక్షేమార్థం లోక్ కల్యాణ్ మేళా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అజిత్‌సింగ్‌నగర్‌లోని గుజ్జల సరళాదేవి ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వీధి విక్రయదారులకు పీఎం స్వానిధి పథకం క్రింద ఋణాలకు దరఖాస్తులను స్వీకరించడం.. అనంతరం ఋణాలు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సును వీధి విక్రయదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

వ్యక్తిగత మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలి



పటమట(విజయవాడతూర్పు): నగరంలో జరుగుతున్న స్వచ్ఛోత్సవ-స్వచ్ఛత హి సేవలో భాగంగా బుధవారం వీఎంసీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉన్న కమ్యూనిటీ-పబ్లిక్ టాయిలెట్లను వీఎంసీ ప్రజారోగ్య సిబ్బంది శుభ్రపరిచారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్లల్లో ప్రతిరోజు మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యకరమైన వాతావరణం పెరుగుతుందని వివరించారు.

కత్తితో దాడి చేసిన వ్యక్తిపై కేసు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): మహిళపై కత్తితో దాడిచేసిన వ్యక్తిపై భవానీపురం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆర్టీసీ వర్క్‌షాపునకు చెందిన కందుకూరి లక్ష్మీదేవి ఇళ్లలో పని చేస్తూ జీవనం సాగిస్తోంది. భర్త తనను విడిచి వెళ్లిపోవడంతో పిల్లలతో కలిసి తన తండ్రి వద్ద ఉంటుంది. గత ఐదు నెలల నుంచి లారీ డ్రైవర్ అప్పారావు ఆమె వెంట పడుతున్నాడు. తను అంటే ఇష్టమని, పెళ్లి చేసుకుంటానని, పిల్లల్ని చూసుకుంటానని వెంట పడుతున్నాడు. అందుకు ఆమె నిరాకరించింది. ఈ విషయం తన తండ్రికి తెలియజేసింది. ఆ సమయంలో ఇద్దరికి మధ్య గొడవ జరిగింది. అయినప్పటికీ అప్పారావు వేధింపులు ఆగలేదు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డులో నడుచుకుంటూ వస్తుండగా అప్పారావు అక్కడ మాటు వేసి ఆమెపై కత్తితో దాడి చేసి గొంతు కోశాడు. దీంతో ఆమె అరవడంతో అతను పారిపోయాడు. రక్తం మడుగులో ఉన్న ఆమెను ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా అప్పారావుపై కేసు నమోదు చేశారు.


సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): విద్యార్థులు సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని సర్వ్ నీడ్ సోషల్ సర్వీస్ వ్యవస్థాపకులు డాక్టర్ గౌతమ్‌కుమార్ అన్నారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం దినోత్సవాన్ని పురస్కరించుకొని 'యువత - సామాజిక బాధ్యతలు' అంశంపై సదస్సును బుధవారం ఆ కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థి జీవితం కేవలం విద్యను అభ్యసించటమే కాకుండా సమాజానికి ఉపయోగపడే విజ్ఞానాన్ని పెంపొందించుకోవటానికి కృషి చేయాలన్నారు. సహాయ కార్యదర్శి గ్రంధి పవన్‌కుమార్, ఎన్ఎస్ఎస్ పీవో బి.శ్రీకాంత్‌రెడ్డి, కోఆర్డినేటర్ ఎం.నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరంతర సాధనతో విజయం సాధించవచ్చు



లబ్బీపేట(విజయవాడతూర్పు): నిరంతర సాధనతో పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చునని సాయిమేధా సంస్థ కో-ఆర్డినేటర్ రాజశేఖర్ అన్నారు. రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలో త్వరలో విడుదల కానున్న ఏఈఈ, జూనియర్ లైన్ మ్యాన్ నియామకాలపై బుధవారం సాయిమేథాలో అవగాహన సదస్సు, మాక్‌టెస్ట్ నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న వారికి మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. అభ్యర్థులు విజయం సాధించగలమనే నమ్మకంతో మెటీరియల్‌ను ప్రిపేర్ అవడంతో పాటు, రెగ్యులర్ టెస్టుల ప్రిపరేషన్ కూడా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా మాక్‌టెస్ట్‌లో ప్రతిభ చాటిన వారికి సర్టిఫికెట్స్, మెటీరియల్స్ అందజేశారు. కార్యక్రమంలో సాయిమేథా విజయవాడ డైరెక్టర్ మజ్జిగ బాలకృష్ణ పాల్గొన్నారు.



చలసానిచౌక్‌లో గాయత్రీదేవిగా



ధనకొండపై అన్నపూర్ణాదేవి అలంకరణ



శివగిరిపై దుర్గాదేవి



పల్లకీలో విహరిస్తున్న అమ్మవారు



గాయత్రీదేవి అలంకారంలో కాళీమాత

ఆధ్యాత్మిక పరిమళం.. దసరా మహోత్సవం

- తూర్పులో అత్యంత వైభవంగా వేడుకలు
- అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవార్ల దర్శనం
- సిద్ధార్థ ప్రాంగణంలో వేలాది మంది భక్తులు దర్శించి తరిస్తున్న వైనం

లబ్బీపేట(విజయవాడతూర్పు): నగరంలోని సిద్ధార్థ ప్రాంగణంలో నిర్వహిస్తున్న దసరా మహోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఆ ప్రాంగణంలో ఆధ్యాత్మిక పరిమళం విరాజిల్లుతోంది. విజయవాడ శ్రీ దేవీశరన్నవరాత్రి మహోత్సవ కమిటీ, విశ్వమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకలు, వైదిక కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు మూడో రోజు బుధవారం అన్నపూర్ణాదేవిని దర్శించేందుకు వేలాది మంది భక్తులు క్యూ కట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన మహారుద్రాభిషేకం, కల్యాణోత్సవం, చండీహోమం, గోపూజ, కుంకుమపూజ, లలిత సహస్రనామ పారాయణం వంటి కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రోజు రోజుకు ఉత్సవాలకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులో మదర్



సిద్ధార్థ ప్రాంగణంలో కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు



సిద్ధార్థ ప్రాంగణంలో మహారుద్రాభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

థెరిస్సా విగ్రహం నుంచి లలితా జ్యూయలర్స్ వరకూ మైక్స్ ఏర్పాటు చేయడంతో ఆ రోడ్డులో రాకపోకలు సాగించే వారు సైతం అమ్మవారి నామస్మరణలో తరిస్తున్నారు. ప్రతి రోజూ వేలాది మందికి అన్నదాన, ప్రసాద వితరణలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి. వేడుకల్లో భాగంగా అమ్మవారిని పల్లకీలో సిద్ధార్థ నగర్, గాయత్రినగర్, మొగల్రాజపురం తదితర ప్రాంతాల్లో ఊరేగించారు. ఉత్సవాలను నిర్వాహక కమిటీ చైర్మన్ సుంకర అక్కయ్య నాయుడు, జనరల్ సెక్రటరీ వైట్ల కృష్ణప్రసన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొల్లి హారికలతో పాటు ఇతర సభ్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

గాయత్రీదేవిగా కాళీమాత అమ్మవారు

కృష్ణలంక(విజయవాడతూర్పు): బస్టాండ్ సమీపంలోని శ్రీకాళీమాత అమ్మవారి దేవస్థానం(త్రిశక్తిపీఠం)లో దసరా నవరాత్రుల సందర్భంగా మూడో రోజు బుధవారం కాళీమాత అమ్మవారు గాయత్రీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు, కుంకుమపూజలు నిర్వహించారు. పండితుడు టి.హర్షతో అమ్మవారికి చండీహోమం జరిపించారు. మరో పండితుడు రామకృష్ణతో సుందరాకాండ పారాయణం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు, పుచ్చా సూర్యప్రకాష్‌శాస్త్రితో శ్రీదేవి భాగవతం ఏర్పాటు చేశారు. విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జి.పుల్లయ్య, కె.జగదీష్‌కుమార్, ఆధ్యాత్మిక సలహాదారుడు బీహెచ్ విజయకిరణ్, సూపరింటెండెంట్ మధుసూదనరావు, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

జయహో.. జయహో దుర్గమ్మ

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): మొగల్రాజపురం పరిసర ప్రాంతాల్లో దసరా ఉత్సవాలు వైభవంగా జరు



అనంత్ డైమండ్స్ వద్ద ప్రసాదాలు పంపిణీ చేస్తున్న ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ బాబూరావు తదితరులు

గుతున్నాయి. దుర్గాభవానీ అమ్మ వారి ఆలయం(ధనకొండ)పై ఉన్న దుర్గాదేవిని బుధవారం అన్నపూర్ణాదేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు. గురువారం కాత్యాయని దేవిగా అలంకరిస్తారు.

- విశాలాంధ్ర రోడ్డులోని చలసాని చౌక్‌లో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవిని గాయత్రీదేవిగా అలంకరించి బుధవారం పూజలు చేశారు. గురువారం కాత్యాయని దేవిగా అలంకరించి పూజలు నిర్వహిస్తారు.
- స్థానిక శ్రీవాగ్దేవీ జ్యోతిర్లింగ క్షేత్రం(శివగిరి)పై దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం జరిగిన కుంకుమార్చనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గాదేవికి పూజలు నిర్వహించారు.

భక్తులకు ప్రసాదాల వితరణ

లబ్బీపేట(విజయవాడతూర్పు): బృందావన కాలనీలోని అనంత్ డైమండ్స్ వద్ద దసరా మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం లోక నాయకి కనకదుర్గమ్మ వారిని కాశీ అన్నపూర్ణేశ్వరీ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాద వితరణ చేశారు. ప్రసాదాల పంపిణీ కార్యక్రమంలో ఎస్‌బీఐ పటమటలంక బ్రాంచి చీఫ్ మేనేజర్ బాబూరావు పాల్గొని భక్తులకు ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో 'అనంత్ డైమండ్స్' అధినేతలు జాస్తి వెంకట భానుప్రకాష్, విష్ణుప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంత్ డైమండ్స్ ప్రతి సంవత్సరం శరన్నవరాత్రుల్లో భాగంగా ప్రతి రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేస్తున్నట్లు తెలిపారు. డీవీ మానర్ ఎదురుగా స్వీట్ మ్యాజిక్ పక్కన ప్రత్యేక కౌంటర్ ఏర్పాటుచేసి ప్రతి రోజూ ఉదయం 8 నుంచి 11 గంటల వరకూ భక్తులకు ప్రసాదం అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం విజయదశమి వరకూ కొనసాగుతుందని వారు పేర్కొన్నారు.

మహాశక్తి అమ్మవారి ఆలయంలో..



అన్నపూర్ణాదేవిగా మహాశక్తి అమ్మవారు

కృష్ణలంక(విజయవాడతూర్పు): స్థానిక రాణిగారితోట, 18వ డివిజన్‌లో వారధి పక్కన ఉన్న శ్రీ మహాశక్తి అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మూడో రోజు బుధవారం మహాశక్తి అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త, 20వ డివిజన్ కార్పొరేటర్ అడపా శేషు అధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమం, కుంకుమ పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



గుంటూరు జిల్లా తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఉదయం పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్ వర్క్.

భక్తులకు అందుబాటులో తాగునీరు ఉండాలి

పటమట(విజయవాడతూర్పు): ఇంద్రకీలాద్రి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు నిరంతరం వాటర్‌పాయింట్లు అందుబాటులో ఉండాలని వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. నగర పర్యటనలో భాగంగా ఆయన బుధవారం భవానీఘాట్, పున్నమిఘాట్, కృష్ణవేణి ఘాట్, రథం సెంటర్, కేటీ రోడ్, మిల్క్ ప్రాజెక్ట్, సీవీఆర్ ఫ్లైఓవర్ ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు తాగునీరు అందుబాటులో ఉండాలని అన్నారు. నగరంలో 39 వాటర్ పాయింట్లు ఉన్నాయని, భక్తుల అవసరం నిమిత్తం ఇంకో 2 పాయింట్లు పెంచామని చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి కమిషనర్‌కు వివరించారు. వాటి సంఖ్య మరింత పెంచాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం ఆయన ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్‌ని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు.

హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

అక్టోబరు 13, 14, 15 తేదీల్లో ఐద్వా రాష్ట్ర మహాసభలు



కృష్ణలంక(విజయవాడతూర్పు): ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి విమర్శించారు. రాఘవయ్య పార్కు సమీపంలోని బాలోత్సవ భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తానన్న సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాన్ని ప్రవేశపెట్టారు. రమాదేవి మాట్లాడుతూ.. అక్టోబరు 13, 14, 15 తేదీల్లో అనంతపురం నగరంలో ఐద్వా రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని, అందులో గత మూడేళ్లలో చేసిన కార్యక్రమాల అనుభవాలను చర్చించుకుని రానున్న కాలంలో చేపట్టనున్న కర్తవ్యాలను రూపొందించనున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ విధానాల వల్లమహిళలు సంతృప్తికరంగా లేరన్నారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి, ఆఫీస్ బేరర్స్ శ్రీదేవి, అలివేలు, సత్యవతి, రమణి తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా ఆటోనగర్ రహదారులు



ఆర్టీసీ డిపో ముందు రోడ్డుపై మురుగు



రోడ్డు పక్కన చెత్తాచెదారాలు

ఆటోనగర్(విజయవాడ తూర్పు): ఆటోనగర్ ఆర్టీసీ డిపో ముందు రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉంది. స్థానికంగా రహదారులపై మురుగు పారుతుండడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వస్తోందని ప్రజలు వాపోతున్నారు. వ్యర్థాలను సైతం రోడ్డు పక్కనే వేస్తుండడంతో ఆటోనగర్ రహదారులు అపరిశుభ్రత వాతావరణంతో దర్శనమిస్తున్నాయి. రహదారులకు అనుకుని ఉన్న స్థలాన్ని కొందరు ఆక్రమించుకుని పశువులను కట్టేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఒక పక్క అట్టహాసంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహిస్తున్నా.. మరో పక్క నగరంలో ఈ దయనీయమైన పరిస్థితి ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారులు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

దొంగతో జతకట్టి పోలీసు చోరీలు

- ఏపీఎస్పీ కానిస్టేబుల్ బాగోతం
- బెయిల్‌పై వచ్చి విజయవాడ దొంగతో దోస్తీ

కర్నూలు:ఆయనో కానిస్టేబుల్. బాగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఓ దొంగతో దోస్తీ కట్టాడు. తన ద్విచక్ర వాహనంపై దొంగను కూర్చోబెట్టుకొని నగరంలో తిరుగుతుంటాడు. తాళం వేసిన ఇల్లు కనిపిస్తే చాలు అక్కడ దొంగను రంగంలోకి దించుతాడు. బయట తాను గస్తీ పోలీసుననే ఫోజు ఇస్తాడు. పని పూర్తి కాగానే ఇద్దరూ కలసి లక్ష్మీ టౌన్‌షిప్‌లోని కానిస్టేబుల్ ఇంటికి చేరుకుంటారు. చోరీ సొత్తును విక్రయించగా వచ్చిన డబ్బును పంచుకుంటారు. మోస్ట్ వాంటెడ్ గజదొంగ జగదీష్‌ను కర్నూలు నాలుగో పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఏపీఎస్పీ రెండో బెటాలియన్ కానిస్టేబుల్ ఎద్దుల కృపానందం బాగోతం వెలుగులోకి వచ్చింది.

కారు డ్రైవర్ ఫిర్యాదుతో కేసు నమోదు

కల్లూరులోని తెలుగు వీధిలో నివాసముంటున్న కార్ డ్రైవ్ గురుస్వామి ఈ ఏడాది ఫిబ్రవరి 19న ఇంటికి తాళం వేసి కుటుంబంతో కలసి వృత్తి రీత్యా బయటకు వెళ్లారు. ఇదే అదునుగా భావించిన ఇద్దరు వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో దాచిన 11 తులాల బంగారు ఆభరణాలు, రూ.15 వేల నగదు మూటగట్టుకుని ఉడాయించారు. ఈ మేరకు బాధితుడు గురుస్వామి నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీఐ విక్రమసింహ, ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి క్రైం పార్టీ సిబ్బందితో కలసి దర్యాప్తులో భాగంగా నగర శివారులో విజయవాడకు చెందిన దొంగ జగదీష్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా కానిస్టేబుల్ దోస్తీ వ్యవహారం వెలుగు చూసింది. జగదీష్‌పై 25కు పైగా చోరీ కేసులు ఉన్నాయి.

ఫోన్ కాల్ డేటా ఆధారంగా వెలుగులోకి..

దర్యాప్తులో భాగంగా ఇటీవల కాలంలో జైలు నుంచి



కానిస్టేబుల్ కృపానందం, మోస్ట్ వాంటెడ్ దొంగ జగదీష్‌ను అరెస్టు చూపుతున్న పోలీసులు

రిలీజైన నిందితుల వివరాలను పోలీసులు సేకరించారు. కర్నూలు ఏపీఎస్పీ రెండో బెటాలియన్ కానిస్టేబుల్ కృపానందం సెల్‌ఫోన్‌కు గజదొంగ జగదీష్ నుంచి తరచూ ఫోన్లు వచ్చినట్లు కాల్ డేటా సేకరించారు. కల్లూరులోని గురుస్వామి ఇంట్లో దొంగతనం జరిగిన రోజు విజయవాడకు చెందిన జగదీష్ కదలికలు ఉన్నట్లు సాంకేతిక ఆధారాలతో గుర్తించి విచారించడంతో వారి మధ్య ఉన్న బంధం బయటపడింది. విధి నిర్వహణలో భాగంగా కృపానందం విజయవాడకు వెళ్లినప్పుడు అక్కడ గార్డు డ్యూటీ విధుల్లో ఉండగా జగదీష్ పరిచయమయ్యాడు. అది కాస్తా స్నేహంగా మారి తరచూ కర్నూలుకు వస్తూ కానిస్టేబుల్ ఇంట్లోనే ఉంటూ ఇద్దరూ కలసి చోరీలకు పాల్పడినట్లు విచారణలో వెలుగుచూసింది. ఇలా కర్నూలు నగరంలో ఇద్దరూ కలసి పలు ఇళ్లల్లో చోరీలు చేసినట్లు విచారణలో అంగీకరించారు. నిందితుల నుంచి 5 తులాల బంగారు ఆభరణాలను పోలీసులు రికవరీ చేశారు. 2007లో కృపానందం ఏపీఎస్పీ రెండో బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా విధుల్లో చేరారు. ఇతను తన సర్వీసులో పలుమార్లు వివాదాల్లో చిక్కుకుని సస్పెన్షన్‌కు గురైనట్లు తెలిసింది. నేరానికి ఉపయోగించిన కృపానందం పల్సర్ మోటార్‌బైక్‌ను సీజ్ చేసి ఇరువురినీ కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించినట్లు సీఐ విక్రమసింహ తెలిపారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



విజయవాడ కల్చరల్: ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ, ఆంధ్రప్రదేశ్ టూరిజం, విజయవాడ ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో దుర్గాపురంలోని సంగీత కళాశాలలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కథక్ కళాకారిణి జి.నీలవేణి కథక్ సంప్రదాయంలో పలు అంశాలను ప్రదర్శించారు. వీణా విద్యాంసురాలు శ్రీ సుబ్రహ్మణ్య మహతీ సంగీత సమితి వైస్ చైర్మన్ చిట్టా రామలక్ష్మి ఆధ్వర్యంలో చిన్నారులు వీణపై పలు సంప్రదాయ కీర్తనలు పలికించారు. అమలాపురానికి చెందిన సి.రాము బృందం ఉరుములు అంశాన్ని ప్రదర్శించారు. డప్పులపై వారు నిర్వహించిన అంశాలు ఆకట్టుకున్నాయి. సంగీత కళాశాల నృత్య విభాగం అధ్యాపకురాలు భాగవతుల సౌమ్య బృందం భరతనాట్య సంప్రదాయంలో పలు అంశాలను ప్రదర్శించింది. చివరిగా నాట అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ ఆధ్వర్యంలో సత్యహరిశ్చంద్ర నాటకం నుంచి కాటిసీను, వారణాసి సీన్‌లను ప్రదర్శించారు. హరిశ్చంద్రుడిగా పలగాని ఫణి శంకర్ గౌడ్, చంద్రమతిగా డాక్టర్ బి.రత్నశ్రీ, నక్షత్రకునిగా చీమకుర్తి ఆంజనేయులు, వీరబాహునిగా దంపూరి దుర్గాప్రసాద్ నటించారు. మాజీ మేయర్ కోనేరు శ్రీధర్ పాల్గొన్నారు.

మారుతీ విక్టోరిస్ ఆవిష్కరణ



విక్టోరిస్ కారును ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు తదితరులు

పటమట(విజయవాడతూర్పు): మారుతీ డీలర్ వరుణ్ మోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మారుతీ విక్టోరిస్ కారును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం ఆవిష్కరించారు. నగరంలోని హోటల్ నోవోటెల్ వరుణ్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి వచ్చిన జీఎస్టీ 2.0 కారణంగా కార్ల ధరలు తగ్గాయని, నూతన మారుతీ విక్టోరిస్ కార్లు, జీఎస్టీ కారణంగా తగ్గిన కార్ల ధరలపై కొత్త ఆఫర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. మారుతీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో హిసాషి టకుచి మాట్లాడుతూ.. మారుతీ సుజుకీ కూడా కొన్ని మోడళ్లపై గరిష్ఠంగా రూ. 1.29 లక్షల వరకు తగ్గించిందని ఇది వినియోగదారులకు ధరలను అందుబాటులో వచ్చాయన్నారు. ఈ సరికొత్త విక్టోరిస్ కార్‌లో లెవల్ 2 అడాస్(అడ్వాన్స్ డ్రైవర్ అసిస్టెన్సీ సిస్టమ్), డాల్బీ అట్మాస్‌తో కూడిన 6 స్పీకర్ ఇన్ఫినిటీ ఆడియో సిస్టమ్, గెస్చర్ కంట్రోల్, పవర్ టెయిల్‌గేట్, పెట్రోల్ స్మార్ట్ హైబ్రీడ్, సీఎజ్జీ వంటి బహుళ ఇందన ఆప్షన్లు, స్మార్ట్ ప్లే ఇన్‌ఫోటైన్‌మెంట్, అలెక్సా కనెక్టివిటీ, ఓటీఏ అప్‌టేడ్స్ వంటివి ఫీచర్లు ఉన్నాయన్నారు. ఆరు ఎయిర్ బ్యాగ్లు, 5 స్టార్ల బీఎన్ సీఏపీ సేఫ్టీ రేటింగ్ ఉందని చెప్పారు. సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ మాట్లాడుతూ నూతన విక్టోరిస్ కారు మొత్తం 21 వేరియంట్లలో, 10 ఆకర్షణీయమైన రంగుల్లో లభ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో వరుణ్‌గ్రూప్ చైర్మన్ ప్రభుకిషోర్, మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్‌దేవ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్సీ రాజు, సీఈవో గిరి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రీ రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపిక

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీకాం విద్యార్థి టి.గణేష్ కృష్ణా యూనివర్సిటీ తరుపున ప్రీ రిపబ్లిక్ డే పరడ్‌కు ఎంపికయ్యాడని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి తెలిపారు. కళాశాలలో బుధవారం ప్రీ రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపికయిన గణేష్ అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేష్ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ కు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణంగా పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ డి.యుగంధర్, డాక్టర్ కె.రమేష్, అధ్యాపకులు డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ బాల సుబ్రమణ్యం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **VISSAKOTI SIVASANKAR,** S/o. VISSAKOTI MARKENDEYLU (old name), resident of D.No: 56-10-13/3, Flat No.72 p&t Colony, Patamata, NTR District, Vijayawada-520010, A.P.
I have changed my father name as **VISSAKOTI MARKANDEYULU** (New name), F/o. **VISSAKOTI SIVASANKAR,** Here after my father name is known as **VISSAKOTI MARKANDEYULU** (New name), F/o **VISSAKOTI SIVA SANKAR.**

కళాకారుల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి



కళాకారులను సత్కరిస్తున్న నిర్వాహకులు

విజయవాడకల్చరల్: కళాకారుల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని జ్యోతిష్య శాస్త్రవేత్త ప్రసూనా రామన్ అన్నారు. తెలుగు కళావాహిని, శ్రీ కళాభారతి, జీఆర్‌కే పోలవరపు సాహితీ సమితి ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానందం కళావేదికమీద గాయకుడు బాల సుబ్రహ్మణ్యంకు స్వరాంజలి, సంగీత విద్వాంసుడు బ్రహ్మనందరావు, సాంస్కృతిక సంస్థల ప్రతినిధి బోడి ఆంజనేయ రాజుకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ప్రసూనా రామన్ సత్కార గ్రహీత కృషిని అభినందించారు. తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు బాలు సినీ రంగ సేవలను వివరించారు. పరుచూరి విజయలక్ష్మి పాల్గొన్నారు. బ్రహ్మనందరావు, బోడి ఆంజనేయరాజులను సత్కరించారు. మల్లాది స్వాతి, అయ్యప్పన్, నాగమణి పలు చిత్రగీతాలను ఆలపించారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్థంతి మొదలగు


అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

విజయవాడ ఈస్ట్ :
99122 20539
Office mail : sakshiads@gmail.com



'పాజిటివ్ థింకింగ్'కు పాజిటివ్-సెల్ఫ్‌టాక్ అనేది మంచి ఫలితాన్ని ఇస్తుంది. ప్రతిరోజు మీకు వచ్చిన ఆలోచనలను గుర్తు తెచ్చుకొని పాజిటివ్, నెగెటివ్ ఆలోచనల లెక్క తేల్చుకోవాలి. ఇలా ఏ రోజుకు ఆ రోజుకు గుర్తు తెచ్చుకోవడం వల్ల మరుసటి రోజు ప్రతికూల ఆలోచనలు రాకుండా జాగ్రత్త పడవచ్చు.

● నవరాత్రి



దసరా నవరాత్రులు వస్తే దేశం తలిచే పేరు ఫాల్గుణి పాఠక్. 'దాండియా క్వీన్ ఆఫ్ ఇండియా'గా పేరు గడించిన ఈ 56 సంవత్సరాల గాయని తన పాటలతో, నృత్యాలతో పండగ శోభను తీసుకువస్తుంది. 25 రూపాయల పారితోషికంతో జీవితాన్ని ప్రారంభించి నేడు కోట్ల రూపాయలను డిమాండ్ చేయగల స్థితికి చేరిన ఫాల్గుణి స్ఫూర్తి పై పండుగ కథనం.

ఆమె దాండియాకి ఇండియా నర్తిస్తుంది

దేశంలో దసరా నవరాత్రులు జరుపుకుంటారు. కాని అమెరికాలో, దుబాయ్‌లో, గుజరాతీలు ఉండే అనేక దేశాల్లో వీలును బట్టి ప్రీ దసరా, పోస్ట్ దసరా వేడుకలు కూడా జరుపుకుంటారు.

ఫాల్గుణి పాఠక్ వీలును బట్టి ఇవి ప్లాన్ అవుతాయి. ఆమె దసరా నవరాత్రుల్లో ఇండియాలో ఉంటే దసరా అయ్యాక కొన్ని దేశాల్లో దాండియా డాన్స్‌షోలు నిర్వహిస్తారు. లేదా దసరాకు ముందే కొన్ని దేశాల్లో డాన్స్ షోలు నిర్వహిస్తారు. ఆమె దసరాకు ముందు వచ్చినా, తర్వాత వచ్చినా కూడా ప్రేక్షకులకు ఇష్టమే. ఆమె పాటకు పాదం కలపడం కోసం అలా లక్షలాది మంది ఎదురు చూస్తూ ఉంటారు.

అంతటి డిమాంట్ ఉన్న గాయని ఫాల్గుణి పాఠక్ మాత్రమే.

తండ్రిని ఎదిరించి...

ఫాల్గుణి పాఠక్‌ది తన రెక్కలు తాను సాచ గల ధైర్యం. నలుగురు కూతుళ్ల తర్వాత ఐదవ కూతురుగా ముంబై లోని ఒక గుజరాతి కుటుంబంలో జన్మించింది ఫాల్గుణి. నలుగురు కూతుళ్ల తర్వాత ఐదవ సంతానమైనా అబ్బాయి పుడతాడని భావిస్తే ఫాల్గుణి పుట్టింది. అందుకే తల్లి, నలుగురు అక్కలు ఆమెకు ప్యాంటు, షర్టు తొడిగి అబ్బాయిలా భావించి ముచ్చట పడేవారు. రాను రాను ఆ బట్టలే ఆమెకు కంఫర్ట్‌గా మారాయి. వయసు వచ్చే సమయంలో తల్లి హితవు చెప్పి, అమ్మాయిలా ఉండమని చెప్పినా ఫాల్గుణి మార లేదు. ఆ ఆహార్యం ఒక తిరుగుబాటైతే పాట కోసం తండ్రిని ఎదిరించడం మరో తిరుగుబాటు. తల్లి దగ్గరా, రేడియో వింటూ పాట నేర్చుకున్న ఫాల్గుణి పాఠక్ స్కూల్లో పాడుతూ ఎనిమిదో తరగతిలో ఉండగా మ్యూజిక్ టీచర్‌తో కలిసి ముంబైలోని వాయు సేన వేడుకలో పాడింది. ఆమె పాడిన పాట 'ఖుర్బానీ' సినిమాలోని 'లైలా ఓ లైలా'. అది అందరినీ అలరించిందిగానీ ఇంటికి వచ్చాక తండ్రి చావబాదాడు.. పాటలేంటి అని. కాని అప్పటికే పాటలో ఉండే మజా ఆమె తలకు ఎక్కింది. ఆ తర్వాత తరచూ ప్రదర్శనలు ఇవ్వడం ఇంటికి వచ్చి తండ్రి చేత దెబ్బలు తినడం... చివరకు విసిగి తండ్రి వదిలేశాడుగాని ఫాల్గుణి మాత్రం పాట మానలేదు.

తండ్రితోనే

ఏ తండ్రైతే ఆమెను పాడవద్దన్నాడో ఆ తండ్రికి తనే ఆధారమైంది ఫాల్గుణి. ఆమెకు 15 ఏళ్ల వయసులోనే తల్లి హార్ట్ ఎటాక్‌తో మరణించడంతో కుటుంబ భారం తనే మోసి ఇద్దరు అక్కల పెళ్లిళ్లు తనే చేసింది. తండ్రిని చూసుకుంది. వివాహం చేసుకోవడానికి ఇష్టపడని ఫాల్గుణి 'నేను నాలాగే హాయిగా ఉన్నాను' అంటుంది. గత 25 ఏళ్లుగా 30 మంది సభ్యుల బృందం స్థిరంగా ఆమె వెంట ఉంది. ప్రతి ప్రదర్శనలో వీరు ఉంటారు. వీరే నా కుటుంబం అంటుందామె.

త-థయ్యా బ్యాండ్

తన ప్రదర్శనలతో పాపులర్ అయ్యాక సొంత బ్యాండ్ స్థాపించింది ఫాల్గుణి. దాని పేరు 'త-థయ్యా'. ఆ బ్యాండ్‌తో దేశంలోని అన్నిచోట్లా నవరాత్రి షోస్ మొదలెట్టింది. నవరాత్రి ఉత్సవాల్లో దాండియా, గర్బా డాన్స్ చేసే ఆనవాయితీ ఉత్తరాదిలో ఉంది. ఫాల్గుణికి ముందు ప్రదర్శనలిచ్చేవారు కేవలం ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్‌ను మాత్రమే వినిపిస్తూ డాన్స్ చేసేవారు. ఫాల్గుణి తనే దాండియా, గర్బా నృత్యాలకు వీలైన పాటలు పాడుతూ ప్రదర్శనకు హుషారు తేసాగింది. దాండియా సమయంలో ఎలాంటి పాటలు పాడాలో, జనంలో ఎలా జోష్ నింపాలో ఆమెకు తెలిసినట్టుగా ఎవరికీ తెలియదు. అందుకే ఆమె షోస్ అంటే జనం విరగబడేవారు. 2010లో మొదటిసారి నవరాత్రి సమయాల్లో ఆమె గుజరాత్ టూర్ చేసినప్పుడు ప్రతిరోజూ 60 వేల మంది గుజరాత్ నలుమూలల నుంచి ఆమె షోస్‌కు హాజరయ్యేవారు.

ప్రయివేట్ ఆల్బమ్స్

స్టేజ్ షోలతో పాపులర్ అయిన ఫాల్గుణి తొలిసారి 1998లో తెచ్చి 'యాద్ పియాకీ ఆనె లగీ'... పేరుతో విడుదల చేసిన ప్రయివేట్ ఆల్బమ్ సంచలనం సృష్టించింది. ఊరు, వాడ 'యాద్ పియాకీ ఆనె లగీ' పాట మార్మోగిపోయింది. యువతరం హాట్ ఫేవరెట్‌గా మారింది. 1999లో విడుదల చేసిన 'మైనె పాయల్ హై ఛన్‌కాయ్'... కూడా పెద్ద హిట్. ఈ అల్బమ్స్‌లో పాటలు కూడా ఆమె తన నవరాత్రుల షోస్‌లో పాడటం వల్ల ఆమెకు విపరీతమైన క్రేజ్ వచ్చింది.

రోజుకు 70 లక్షలు

2013 సమయానికి ఫాల్గుణి పాఠక్ నవరాత్రి డిమాండ్ ఎంత పెరిగిందంటే రోజుకు 70 లక్షలు ఆఫర్ చేసే వరకూ వెళ్లింది. నవరాత్రుల మొత్తానికి 2కోట్ల ఆఫర్ కూడా ఇవ్వసాగారు. ఆశ్చర్యం ఏమిటంటే నవరాత్రుల్లో అందరూ సంప్రదాయ దుస్తులు ధరించి దాండియా, గర్బా నృత్యాలు చేస్తారు. కాని ఫాల్గుణి ఆ దుస్తులు ఏవీ ధరించదు. ప్యాంట్ షర్ట్ మీదే ప్రదర్శనలు ఇస్తుంది. 'ఒకసారి ఘాగ్రా చోళీ వేసుకొని షో చేశాను. జనం కింద నుంచి ఇలా వద్దు నీలాగే బాగుంటావు అని కేకలు వేశారు. ఇక మానేశాను' అంటుందామె.

వెలుగులు చిమ్మాలి

ఫాల్గుణి ప్రదర్శన అంటే స్టేజ్ మాత్రమే కాదు గ్రౌండ్ అంతా వెలుగులు చిమ్మాలి. గ్రౌండ్‌లోని ఆఖరు వ్యక్తి కూడా వెలుతురులో పరవశించి ఆడాలని భావిస్తుంది ఫాల్గుణి. ప్రతి నవరాత్రి ప్రదర్శన సమయంలో నిష్ఠను పాటించి పాడుతుందామె. 'నేను ఇందుకోసమే పుట్టాను. నాకు ఇది మాత్రమే వచ్చు' అంటుంది. ఆమెకు విమాన ప్రయాణం అంటే చాలా భయం. 'విమానం ఎక్కినప్పటి నుంచి హనుమాన్ చాలీసా చదువుతూ కూచుంటాను. అస్సలు నిద్ర పోను' అంటుందామె. హనుమాన్ చాలీసా ఇచ్చే ధైర్యంతో ప్రపంచంలోని అన్ని మూలలకు ఆమె ఎగురుతూ భారతీయ గాన, నృత్యాలకు ప్రచారం కల్పిస్తోంది.

అమ్మ స్ఫూర్తి..

నవశక్తి

'మనలో శక్తి ఎంత ఉందో నడిచి వచ్చిన మన మార్గమే చూపుతుంది' అంటారు డాక్టర్ సాయిలత. కర్ణాటకలోని హోస్పేట్‌లో డాక్టర్‌గా పని చేస్తున్న సాయిలత కర్నూలు వాసి.
ఒంటరిగా తల్లి పడుతున్న కష్టాన్ని అర్థం చేసుకుంటూ, ఆర్థిక స్థోమత లేకపోయినా పెద్ద కలను నెరవేర్చుకునే ప్రయత్నంలో పట్టుదలతో కృషి చేసి డాక్టర్‌గా ఎదిగారు. సేవామార్గాన్నీ వదలకుండా అమ్మాయిల ఆరోగ్య జీవన విధానానికి, విద్యార్థులకు చెప్పాల్సిన విషయాల్లో బోధకురాలిగా తన జీవన ప్రయాణాన్ని మెరుగ్గా మలుచుకున్నారు. ఆ వివరాలు సాయిలత మాటల్లోనే...

''ఈ రోజు గైనకాలజిస్ట్‌గా సేవలందించే స్థాయికి రావడం అంత సులువుగా కాలేదు. నేను పుట్టి పెరిగింది కర్నూలులో. సింగిల్ మదర్‌గా మా అమ్మ నన్నూ చెల్లెలిని పోషించడానికి చాలా కష్టపడేది. రిసెప్షనిస్ట్‌గా, గోడౌన్ ఇన్‌చార్జిగా.... చిన్న చిన్న ప్రైవేట్ జాబులు చేస్తూ ఉండేది. అమ్మ కష్టం చూస్తుంటే చాలా బాధ అనిపించేది. కానీ, నాకేమో డాక్టర్ అవాలని కల. అమ్మ నా ఆలోచనను నిరుత్సాహపరచలేదు.

'అభయం'తో...

టెన్త్‌లో మంచి మార్కులు వచ్చాయి. మేం పెద్దవుతుంటే ఖర్చులు కూడా పెరుగుతున్నాయి. కాలేజీ ఫీజులు కట్టే స్థోమత లేదు. ఇప్పుడెలా... అనుకుంటున్నప్పుడు హైదరాబాద్‌లో ఉన్న 'అభయ' స్వచ్ఛంద సంస్థ గురించి తెలిసింది. వాళ్లను కలిస్తే, ఫీజులకు సాయం చేశారు. ఆ తర్వాత ఎమ్‌సెట్ రాస్తే వచ్చిన ర్యాంకుకు రిజర్వేషన్లు లేకపోవడం వల్ల సీటు రాలేదు. దాంతో లాంగ్ టర్మ్ కోచింగ్‌కి సాయం కోసం వెతుకుతుండగా ఈ విషయం తెలిసి, అభయ ఫౌండేషన్ వాళ్లే పిలిపించి మరీ లాంగ్ టర్మ్ కోచింగ్‌కు సాయం చేశారు. ఆ యేడాది మంచి ర్యాంకు తెచ్చుకున్నాను. అనంతపూర్ మెడికల్ కాలేజీలో ఫ్రీ సీటు వచ్చింది. ఎంబీబీఎస్ పూర్తి చేశాను. ఆ తర్వాత పీజీ కోర్సుకు ఏడాది కోచింగ్ తీసుకున్నాను. ఆలిండియా నీట్‌లో ర్యాంకు వచ్చింది.


ప్రసూతి వైద్య నిపుణురాలిగా డా సాయిలత

మహారాష్ట్ర అకోలా మెడికల్ కాలేజీలో పీజీ పూర్తి చేశాను. స్కాలర్‌షిప్స్ వచ్చాయి. సంస్థ నుంచి సాయం అందింది. నా క్లాస్‌మేట్, పీడియాట్రిషియన్ డాక్టర్ తిరుమలేశ్‌తో నా పెళ్లి జరిగింది. మా అత్తగారిది కర్ణాటకలోని హోస్పేట్. దాంతో మేమిద్దరం కలిసి, అక్కడే క్లినిక్ నడుపుతున్నాం. పండక్కి హైదరాబాద్‌లో ఉంటున్న అమ్మ లక్ష్మి, చెల్లెలు ధరణిల వద్దకు వచ్చాను. మాకోసం ఎంతో కష్టపడిన అమ్మకు విశ్రాంతి కల్పించాను.

సేవా మార్గం...

ఉంటున్న చోటనే డాక్టర్‌గా వృత్తిని కొనసాగిస్తూ, గర్ల్ సేఫ్టీ గురించి అవగాహనా తరగతులు తీసుకుంటున్నాను. నెలసరి సమయంలో ఎలా ఉండాలి, రక్తహీనత, థైరాయిడ్, అధికబరువు, గర్భధారణ.. ఇలా చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు మహిళల్లో ఉండే ఆరోగ్య సమస్యలు, వాటి పైన సెషన్స్ చెబుతూనే ఆన్‌లైన్ ద్వారా స్టూడెంట్స్‌కు ఆరోగ్యం, పరిశుభ్రత, ఆహారం మొదలైన విషయాలపైనా గైడెన్స్ ఇస్తుంటాను. ప్రైమరీ, ప్రాథమిక పాఠశాలలకు వెళ్లి, అమ్మాయిలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరిస్తుంటాను. ఆత్మవిశ్వాసాన్ని ఎలా పెంచుకోవాలి, అమ్మాయిల రక్షణకు సంబంధించిన విషయాలు నృత్య, నాటకాల ద్వారా చెబుతుంటాను 'అభయ' వల్ల నా జీవితానికి మార్గం ఏర్పడింది. అందుకు నా వంతుగా తిరిగి ఆ సంస్థకు ఉన్న 30 సెంటర్లలోని టీచర్లకు గైడెన్స్ ఇస్తుంటాను. హెల్త్ క్యాంపుల్లో ఉచిత సేవలు అందిస్తుంటాను.

నాలుగు గోడల మధ్య ఏమీ తెలియని ప్రపంచం నుంచి బయల్దేరిన నాకు ఈ రోజు కొన్ని వందలమందికి అవగాహన కలిగించే స్థాయి లభించింది. ఈ ప్రయాణంలో అమ్మ కష్టం, అభయ అందించిన సాయం నన్ను నిలబెట్టాయి. అవకాశాలు వచ్చినప్పుడు అందిపుచ్చుకోవడంతో పాటు, వాటిని సరిగ్గా సద్వినియోగం చేసుకోవాలన్నది నా జీవన ప్రయాణం నేర్పిన పాఠం. శక్తి మనలో ఉందని గుర్తిస్తే ఎదగడానికి మద్దతు కూడా లభిస్తుంది. ప్రయాణంలో మనకు శక్తిగా నిలిచినవారికి తిరిగి మన శక్తిని అందించినప్పుడు ఆ ఆనందం గొప్పగా ఉంటుంది'' అని వివరించారు ఈ డాక్టర్.

– నిర్మలారెడ్డి, సాక్షి ఫీచర్స్ ప్రతినిధి

కళకు సృజనకు కొలువు

దేవీ శరన్నవరాత్రులంటే దేవీ పూజ, అలంకారాలు, నైవేద్యాలు మాత్రమే కాదు. కన్నుల పండుగైన బొమ్మల కొలువులు కూడా. దసరాపండుగ సందర్భంగా బొమ్మల కొలువులు ఏర్పాటు చేయడం దక్షిణ భారత రాష్ట్రాల్లో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక, తమిళనాడులలో సంప్రదాయం..

దుర్గాదేవి రాక్షసులతో తలపడి వారిపై సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండగ జరుపుకుంటున్నాం. అందులో భాగంగా పెట్టుకునే ఈ బొమ్మల కొలువులు సాధారణంగా ఇళ్లలోనే ఏర్పాటు చేస్తారు. కొన్నిచోట్ల ఆలయాల్లో కూడా అలంకరిస్తారు. ఈ బొమ్మల కొలువు ఏర్పాట్లు, ఆ అలంకరణ హడావిడంతా ప్రధానంగా అమ్మాయిలు, అమ్మలదే అయితే, తండ్రులు, అన్నదమ్ములు వారికి కావలసిన బొమ్మలను సమకూర్చే బాధ్యతను తీసుకుంటారు.

ఎవరి ప్రాంతాలలో, ఇళ్లల్లో ఆచారాన్ని, అలవాటును బట్టి వారు సంక్రాంతికి అయితే సంక్రాంతికి, దసరాకు అయితే దసరాకూ బొమ్మల కొలువు పెడుతుంటారు. సాధారణంగా దసరా బొమ్మల కొలువుకు అమ్మవార్లను, సంక్రాంతి బొమ్మల కొలువులో శివకేశవులకు సంబంధించిన బొమ్మలనూ ఎక్కువగా అలంకరిస్తారు. అది కేవలం ఒక వేడుక మాత్రమే.

పిల్లల ఉల్లాసం.. ఉత్సాహం

పిల్లల ఆనందం, ఉత్సాహాల కోసం తీర్చిదిద్దే ఈ అమరికలోనే వారి కళానైపుణ్యం, సృజన బయట పడతాయి. బొమ్మల కొలువులో తొమ్మిది మెట్లుంటాయి.

మెట్లపై తెల్లని వస్త్రం పరచి ఆ పై బొమ్మలను అమర్చుతారు. ఎవరెవరి కళాత్మక దృష్టి, ఆర్థిక స్తోమత, అవసరాలు, కోరికలు, మొక్కుబడులు, సౌకర్యాలకు అనుగుణంగా వాళ్ళు ఈ మెట్లపై రకరకాల బొమ్మలను అమరుస్తారు. పై మెట్లపై దేవుళ్ళ బొమ్మలను ఉంచుతారు. కింద వున్న మెట్లు పై ప్రాపంచిక జీవితానికి సంబంధించిన బొమ్మలు వుంచుతారు. అవి తామస గుణాన్ని ప్రతిబింబిస్తాయని అంటారు. మధ్య భాగంలో క్షత్రియధర్మాన్ని తెలుపుతూ ఉండే రాజు, రాణి, యుద్ధవీరుల వంటి బొమ్మలను ఉంచుతారు. ఇక అన్నిటికన్నా పై మెట్టు మీద వుంచే కలశాన్ని సంపదకు, అమ్మవారి ఆశీరనుగ్రహాలకూ సూచనగా భావిస్తారు. ఇదీ బొమ్మలకొలువు తత్వం.



విశేషాలు

దీప ధూప నైవేద్యాలతో ప్రతిరోజూ లలితా సహస్రనామాలు, లక్ష్మీ అష్టోత్తరం చదివి పూజలు చేస్తారు. రోజూ ఒక కన్యకి (చిన్నఅమ్మాయి), ఒక సువాసినికి నవకాయ పిండివంటలతో భోజనం పెట్టి తాంబూలం, అలంకరణ వస్తువులు, బట్టలు ఇస్తారు. కొందరు ఇలా దసరా తొమ్మిదిరోజులు, కొందరు మూడు రోజులూ చేస్తారు. బంధుమిత్రులను, పిల్లలను సాయంత్రం పేరంటానికి పిలిచి, అందరికీ పసుపు - కుంకుమ, తాంబూలం, దక్షిణ ఇస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, అమ్మవారి అనుగ్రహం కలుగుతుందని విశ్వాసం. బొమ్మల కొలువుకు పాత బొమ్మలే వాడినా, ప్రతి సంవత్సరం తప్పనిసరిగా ఓ కొత్తబొమ్మ కొనడం సంప్రదాయం.

మీరు బొమ్మల కొలువు పెట్టారా?

దసరాకు మీరు బొమ్మల కొలువు పెట్టారా? అయితే ఆ బొమ్మల కొలువుతో ఒక సెల్ఫీ తీసుకుని ఊరు, పేరు రాసి ఈ కింది చిరునామాకు మెయిల్ చేయండి. బాగున్న వాటిని ఫ్యామిలీలో ప్రచురిస్తాం.
sakshibommalakoluvu@gmail.com

పెద్దలే దగ్గరుండి...

ముందే చెప్పుకున్నట్లుగా బొమ్మల కొలువు అన్నది వారి వారి ఆర్థిక స్తోమత, సృజనాత్మకత, కళాత్మకతల ఆధారంగా ఏర్పాటు చేస్తుంటారు. వీటిని సాధారణంగా పెద్దవాళ్లు దగ్గరుండి పిల్లల చేత చేయిస్తుంటారు. కొందరు బొమ్మల కొలువు కోసం బంక మట్టితో అమ్మవార్ల ప్రతిమలను తయారు చేసి, వాటికి రంగులద్ది రకరకాల పూసలతో రూపొందించిన ఆభరణాలను అలంకరిస్తుంటారు.

సెలవులలో పిల్లలను పెద్దవాళ్లు ఇటువంటి వాటి దిశగా ప్రోత్సహిస్తే వారిలో భక్తి శ్రద్ధలతో బాటు ఏకాగ్రత కూడా పెరుగుతుంది. ఫలితంగా చదువుపైన కూడా ఆసక్తి కలుగుతుందనడంలో సందేహం లేదు.

– డి.వి.ఆర్.

● సోషల్ మీడియా

లక లక లక... గ్రామ సింహాల కళ!



'చంద్రముఖి' సినిమాలో 'లక లకలక' అంటూ శునకాలతో రజినీకాంత్ వచ్చే దృశ్యంలో రాజసం ఉట్టిపడుతుంది. రాజసం ఉట్టిపడే మాట ఎలా ఉన్నా, ఈ వీడియో మాత్రం సోషల్ మీడియాలో వైరల్ అయింది. బెంగళూరులోని ఆర్‌టీ నగర్‌లో ఒక మహిళ 28 గోల్డెన్ రిట్రీవర్స్(శునకాలు)తో వీధుల వెంట తిరిగింది.

ఈ వీడియో క్లిప్‌ను...

'28 డాగ్స్, 1 బిగ్ హార్ట్, మీట్ ది డాగ్ లవర్ ఆంటీ' కాప్షన్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు.

'మనుషులను నమ్మకోవడం కంటే ఇలా శునకాలను నమ్ముకొని బయటకు రావడం మేలు'

'దయాగుణం, విశ్వాసం...రెండూ కలిసి నడుస్తున్నట్లుగా ఉంది'

'శునకాలతో కాదు సింహాలతో తిరుగుతున్నట్లుగానే ఉంది'... ఇలాంటి కామెంట్స్ ఎన్నో నెటిజనుల నుంచి వచ్చాయి.

● మన(సు)లో మాట

ఈ ఒత్తిడి తట్టుకోలేకపోతున్నాను!

నా వయసు 32 సంవత్సరాలు. నేను ఒక ప్రైవేట్ బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తున్నాను. ఉదయం 9 నుంచి సాయంత్రం 7 వరకు పని ఉంటుంది. ఇంటికి వచ్చాక వంట, పిల్లాడి హోంవర్కు, ఇల్లు చూసుకోవడం అన్నీ నామీదే పడతాయి. నా భర్త కూడా ఇంకో ప్రైవేట్ బ్యాంకులో ఉద్యోగి. ఇంటి పనుల్లో అసలు సహాయం చేయడు. దీనివల్ల నాకు ఎప్పుడూ అలసటగా, చిరాకుగా అనిపిస్తుంటుంది. దీనికితోడు నాభర్త, అత్తమామలు ఇప్పుడు ఇంకో బిడ్డ కావాలని వత్తిడి చేస్తున్నారు. బ్యాంక్ పనిలో వత్తిడి, అత్త మామల విమర్శలు, భర్త సపోర్ట్ లేకపోవడం... ఇలా వీటన్నిటి మధ్య చాలా అశాంతికి లోనవుతున్నాను. మీరే ఏదైనా మంచి సలహా ఇస్తారని ఆశిస్తున్నాను.

– దీపిక, నిజామాబాద్

మీది మన సమాజంలో చాలామంది మహిళలు ఎదుర్కొనే పరిస్థితే! పని, ఇల్లు రెండూ ఒంటరిగా మేనేజ్ చేయడం వల్ల అలసట, చిరాకు రావడం సహజం. అందుకే ముందుగా మీ భర్తతో ఓపిగ్గా మాట్లాడి అతను కూడా ఇంటి పనులు పంచుకోవడం అవసరమని చెప్పండి. చిన్న చిన్న పనులలో అయినా సరే అతను చేసే సహాయం మీ అలసటను తగ్గించడమే కాకుండా మీ మధ్య బంధాన్ని మరింత దృఢం చేస్తుందని అతనికి అర్థం అయ్యేలా వివరించండి. మీ అత్తమామలు, భర్త, ఇంకో పిల్లాడు కావాలని వత్తిడి తెస్తున్నారని చెప్పారు. పిల్లల విషయం అనేది మీరు, మీ భర్త కలిసి తీసుకోవాల్సిన నిర్ణయమే తప్ప మీ అత్త మామలు నిర్ణయించే విషయం కాదని మీ ఆయనకి నచ్చ చెప్పండి. మీరు మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా సిద్ధం కాకపోతే కేవలం వాళ్ళ వత్తిడి మీద నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం లేదు. కొంత కాలం మీ అత్త మామలని మీ ఇంట్లోనే ఉండమని మీ బాబును చూసుకోవడంలో, ఇంట్లో పనుల్లో సహాయం చేయమని అడగండి. వాళ్ళు అందుకు ఒప్పుకుంటే అప్పుడు రెండో పిల్లాడి గురించి ఆలోచించవచ్చు. ఉద్యోగం, కుటుంబం రెండూ కలిపి నడపడం కష్టం అయినా, అసాధ్యం అయితే కాదు! ఇంట్లో పనుల కోసం పని వాళ్ళని ఏర్పాటు చేసుకోండి. ఆఫీస్ లో కూడా అన్ని పనులు మీ నెత్తిమీద వేసుకోకుండా మిగిలిన మీ వారికి కూడా డెలిగేట్ చేయడం నేర్చుకోండి. అలాగే మీకోసం రోజుకు కొంచెం సమయం కేటాయించండి.. కాసేపు నడక, ధ్యానం, సంగీతం, లేదా మీకు ఇష్టమైన పనులు చేస్తూ రిలాక్స్ అవ్వండి. వర్క్, పర్సనల్, ఫ్యామిలీ లైఫ్‌ను, జాగ్రత్తగా బ్యాలెన్స్ చేసుకుంటూ వెళ్తే, మీ వత్తిడి క్రమేణా తగ్గుతుంది. కావాలంటే మీ దంపతులు ఇతర కుటుంబ సభ్యులతో కలసి ఒకసారి కౌన్సెలింగ్‌కి వెళ్తే కౌన్సిలర్స్ మీకు సరైన నిర్ణయం తీసుకునేందుకు సహాయం చేస్తారు. ఆల్ ది బెస్ట్!



డా. ఇండ్ల విశాల్ రెడ్డి,
సీనియర్ సైకియాట్రిస్ట్,
విజయవాడ.
మీ సమస్యలు, సందేహాలు పంపవలసిన మెయిల్ ఐడీ:
sakshifamily3@gmail.com

● బ్యూటిప్



కాళ్ల పగుళ్ల నివారణకు...

అర కప్పు కొబ్బరి నూనెలో కొద్దిగా వేపాకు, పావు టీ స్పూన్ పసుపు, కొద్దిగా కర్పూరం వేసి కాచాలి. చల్లారిన తరవాత వడకట్టి, ఆ నూనెను రాత్రి పడుకునే ముందు కాళ్ల పగుళ్ల మీద అప్లై చేయాలి. రెండు నిమిషాలు మర్దనా చేస్తే ఉపశమనం ఉంటుంది.

నునుపయిన చేతులకోసం...

ఉడకబెట్టిన బంగాళదుంప గుజ్జుతో చేతుల మీద అయిదు నిమిషాలు రుద్ది చన్నీటితో కడిగేయాలి. వారంలో ఒకసారి ఈవిధంగా చేస్తే చేతులు నునుపవుతాయి.

సమ్‌థింగ్ స్పెషల్

75 రోజుల దసరా!



డెబ్బై అయిదు రోజుల పాటు జరిగే దసరా పండగ ప్రాచీన సంప్రదాయం ఇప్పటికీ బస్తర్‌లో కొనసాగుతోంది. 'జోగీ బిథాయి' సంప్రదాయంలో భాగంగా హల్బా తెగకు చెందిన ఒక యువకుడు సాధువు వేషధారణతో దంతేశ్వరీ ఆలయంలో భూమికి ఆరు అడుగుల దిగువన, జ్యోతి ఎదురుగా తొమ్మిది రోజుల పాటు పీఠంపై కూర్చుంటాడు. ఈ యువకుడు ఎనిమిది రోజులు ఉపవాసం ఉంటాడు.

'జోగి బిథాయి' సంప్రదాయానికి 600 సంవత్సరాల చరిత్ర ఉంది. ఇందులో పాత్ జత్ర, దేరి గడాయి, కాంచన గడాయి సంప్రదాయాలు ఉంటాయి. మవల్లి ఆలయంలో పూజారి దీపం వెలిగించడంతో దసరా ఉత్సవాలు మొదలవుతాయి. ఒక ఖడ్గాన్ని ఆలయంలో పెట్టి పూజలు చేస్తారు. ఈ పురాతన సంప్రదాయాన్ని ఇటలీకి చెందిన ఇద్దరు యువకులు డాక్యుమెంట్ చేశారు.

'ఇక్కడి ప్రజలు నిరాడంబరంగా, స్నేహంగా ఉంటారు. ఇక్కడ దసరా పండగ రకరకాల సంప్రదాయలతో కన్నుల పండుగగా జరుగుతుంది' అంటున్నాడు 'జోగి బిథాయి' సంద్రాయాన్ని వీడియో డాక్యుమెంట్ చేసిన యువకులలో ఒకరైన డేనియల్.

ప్రపంచంలో జరిగే అతి పెద్ద దసరా వేడుకలలో 'జోగి బిథాయి'కి ప్రత్యేక గుర్తింపు ఉంది.

బులియన్
బంగారం 10 గ్రా.: వెండి కిలో
సెప్టెంబర్ 24న ముగింపు రూ.లలో

నగరం	బంగారం (24 క్యారెట్లు)	బంగారం (22 క్యారెట్లు)	వెండి
హైదరాబాద్	1,19,210	1,12,760	1,43,000
విజయవాడ	1,17,340	1,05750	1,39,000
విశాఖపట్నం	1,15,370	1,05,750	1,50,000
రాజమండ్రి	1,17,340	1,08,920	1,39,000
ప్రొద్దుటూరు	1,18,700	1,09,200	1,39,900
చెన్నై	1,15,630	1,06,000	1,50,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

హిందూపురంలో ఆధునిక దుస్తుల తయారీ శిక్షణ కేంద్రం

మంత్రి సవిత వెల్లడి

సాక్షి, అమరావతి: హిందూపురంలో చేనేత కార్మికులకు ఉపాధితోపాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎస్‌సీడీపీ) మంజూరు చేసిందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ఈ క్లస్టర్ వల్ల 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందన్నారు. బుధవారం సచివాలయంలోని తన పేషీలో ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి హిందూపురంలో ఎస్‌సీడీపీ ఏర్పాటుపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి హిందూపురంలో ఎస్‌సీడీపీ ఏర్పాటుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. మంత్రి సవిత మాట్లాడుతూ జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం (ఎన్‌హెచ్‌డీపీ) కింద కేంద్ర ప్రభుత్వం హిందూపురానికి ఎస్‌సీడీపీ మంజూరు చేసిందన్నారు.

'బాలికా సంరక్షణ' లబ్ధిదారులు 4.39 లక్షలు

మంత్రి గుమ్మడి సంధ్యారాణి వెల్లడి

సాక్షి, అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా 2025లో ప్రారంభించిన బాలికా సంరక్షణ పథకంలో 4.39 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నట్టు గిరిజన, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి చెప్పారు. మెచ్యూరిటీ పూర్తయిన బాండ్ల విషయంలో లబ్ధిదారులు పడుతున్న ఇబ్బందులపై బుధవారం శాసన సభలో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిచ్చారు.

'అమృత్ 2.0'పై విజిలెన్స్ విచారణ జరుగుతోంది

మంత్రి నారాయణ

సాక్షి, అమరావతి: అమృత్ 2.0 బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ద్వారా గత ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన పనులపై ఫిర్యాదులు వచ్చాయని మంత్రి నారాయణ చెప్పారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో చేపట్టిన పనులపై విజిలెన్స్ విచారణ జరగుతోందన్నారు. బుధవారం శాసనసభలో బ్యూటిఫికేషన్ కార్పొరేషన్‌లో అక్రమాలపై ప్రత్యేక హౌస్ కమిటీ వేయాలని ఎమ్మెల్యే కూన రవి తీర్మానాన్ని ప్రతిపాదించారు. సభ్యులతో చర్చించిన తర్వాత దీనిపై ఆలోచిద్దామని డిప్యూటీ స్పీకర్ సూచించారు. మంత్రులు ప్రవేశపెట్టిన ఏపీ గ్రామ/వార్డు సచివాలయాలు సవరణ బిల్లు, ఏపీ రాష్ట్ర చేపల పెంపకపు అభివృద్ధి ప్రాధికార సంస్థ సవరణ బిల్లును సభ్యుల అంగీకారంతో ఆమోదించినట్లు ప్రకటించారు.

చుక్కల తోటలో..

చిక్కని రీతిలో..



- నింగినంటుతున్న పూల ధరలు
- పండగలు, శుభముహూర్తాలతో రెక్కలు
- మరింత పెరగవచ్చంటున్న వ్యాపారులు

పెరవలి: ఒకవైపు పండగ రోజులు.. మరోవైపు శుభముహూర్తాలు కలసి రావడంతో గిరాకీ పెరగడం.. సరిగ్గా ఇదే సమయంలో దిగుబడి తగ్గడంతో పూల ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. మూడు వారాల కిందటితో పోలిస్తే విరుల ధరలు నింగి వీధులకు చేరి.. చుక్కల తోటలో విహరిస్తున్నాయి. పూజలు, వివాహాది శుభకార్యాలకు పువ్వులు కొనుగోలు చేయడానికి మార్కెట్‌కు వెళ్తున్న వారు వాటి రేట్లు విని షాక్‌కు గురవుతున్నారు. ధరల పెరుగుదల ఇటు రైతులకు, వ్యాపారులకు ఆనందంగానే ఉన్నా వినియోగదారులకు మాత్రం చుక్కలు కనిపిస్తున్నాయి. తూర్పు గోదావరి జిల్లాలో 4,897 ఎకరాల్లో పూల సాగు జరుగుతోంది. దీనిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా 15 వేల మంది ఉపాధి పొందుతున్నారు. జిల్లాలోని కడియపులంక, పెరవలి మండలం కాకరపర్రు పూల మార్కెట్లు ఎంతో ప్రసిద్ధి పొందాయి. ఎక్కువ మొత్తంలో పువ్వులు కావాల్సిన వారు, చిన్నచిన్న రిటైల్ వ్యాపారులు ఈ మార్కెట్లకు వెళ్లి పెద్ద మొత్తంలో పూలు కొనుగోలు చేస్తూంటారు. ఈ మార్కెట్ల నుంచి ఇతర ప్రాంతాలకు పువ్వుల ఎగుమతులు కూడా జరుగుతూంటాయి. శరన్నవరాత్ర ఉత్సవాలు ప్రారంభం కావడంతో పువ్వులకు ఒక్కసారిగా గిరాకీ వచ్చింది. ఇదే అదనుగా వాటి ధరలకు రెక్కలొచ్చాయి.

ముమ్మరంగా కోతలు

రైతులు సాధారణంగా వారానికి ఒకసారి పూల కోతలు కోసేవారు. ఇన్నాళ్లూ ధరలు తక్కువగా ఉండటం, మరోవైపు వాతావరణం అనుకూలించకపోవడంతో పూలు కోయకుండా తోటల్లోనే వదిలేసేవారు. అటువంటిది పూల ధరలు గణనీయంగా పెరగడంతో ప్రస్తుతం వారానికి రెండు మూడు కోతలు కోస్తున్నారు. ఇప్పటి వరకూ వర్షాలకు పూలు తడిసిపోయి, నాణ్యత తగ్గడంతో రైతులకు వ్యాపారులు గిట్టుబాటు ధర ఇచ్చేవారు కాదు. అటువంటిది ప్రస్తుతం నాణ్యత ఎలా ఉన్నా కొనుగోలు చేస్తున్నారని రైతులు చెబుతున్నారు. మరోవైపు పూల కోతలు, తోటలకు ఎరువులు, పురుగు మందులు కొట్టే కూలీలకు, దండలు కట్టే వారికి ఇన్నాళ్లూ అంతంత మాత్రంగానే పనులు లభించేవి. సైకిళ్లు, ద్విచక్ర వాహనాలపై చిరు వ్యాపారాలు చేసే వారిదీ ఇదే పరిస్థితి. దీంతో, ఆయా వర్గాల వారు ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం పూల ధరలు పెరగడంతో వారికి ఇబ్బడిముబ్బడిగా పనులు లభిస్తున్నాయి. నిన్నటి వరకూ పనుల కోసం రైతుల చుట్టూ కూలీలు తిరిగేవారు. అటువంటిది ఇప్పుడు వారి చుట్టూ రైతులే తిరుగుతున్న పరిస్థితి ఏర్పడింది.

బెంబేలెత్తుతున్న వినియోగదారులు

మార్కెట్లో పూల ధరలు చూసి వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. కిలో పూలు కొందామని వెళ్తే పావు కిలోతో సరిపెట్టుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. అమ్మవారికి పూలదండ వేద్దామనుకున్నా కూడా కొనలేని రీతిలో ధరలు పలుకుతున్నాయి. బంతి పూల దండ రూ.100 చెబుతున్నారు. మూడు వారాల కిందట హోల్‌సేల్ మార్కెట్లో చామంతి, జాజులు కిలో ధర రూ.100 పలికితే నేడు పూల నాణ్యతను బట్టి రూ.160 నుంచి రూ.600 వరకూ పెరిగాయి. రిటైల్ మార్కెట్లో మరో రూ.100 అదనంగా పెంచి అమ్ముతున్నారు. వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురియడంతో పూల దిగుబడి తగ్గింది. ఇదే సమయంలో శరన్నవరాత్రులు, శుభముహూర్తాలు రావడంతో డిమాండ్ పెరిగి పూల ధరలకు రెక్కలొచ్చాయి. ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా ఉందని, ఇలాగే కొనసాగితే దిగుబడి కాస్త పెరిగి, ధరలు నిలకడగా ఉంటాయని వ్యాపారులు అంటున్నారు. అయితే, వర్షాలు కురిస్తే మాత్రం దిగుబడి తగ్గి, ముమ్ముందు ధరలు మరింత పెరుగుతాయని చెబుతున్నారు. కడియం, కాకరపర్రు పూల మార్కెట్లు వినియోగదారులతో కళకళలాడుతూ కనిపించేవి. ప్రస్తుతం ధరలు విపరీతంగా పెరగడంతో మార్కెట్లలో సందడి కాస్త తగ్గింది.

పూల ధరలు పెరిగాయిలా.. (కిలోకు రూ.లు)

పూలు	3 వారాల క్రితం	ప్రస్తుతం
బంతి	30.00-40.00	70.00-80.00
చామంతి	100.00	160.00-180.00
జాజులు	350.00	800.00
కనకాంబరాలు	500.00	800.00
గులాబీలు	100.00	200.00

కొనుగోలుదార్ల రాక తగ్గింది



ఇన్నాళ్లూ పండగలు, శుభముహూర్తాలు లేక పూల అమ్మకాలు అంతంత మాత్రంగానే ఉండేవి. నేడు అన్నీ కలసి రావడంతో పూల ధరలు పెరిగాయి. ఈ ధరలు మరింత పెరగవచ్చు. ధరల పెరుగుదలతో కొనుగోలుదారులు మార్కెట్‌కు రావడం తగ్గిపోయింది.

– సంగీతం నాగేశ్వరరావు, హోల్‌సేల్ వ్యాపారి, కాకరపర్రు

తృప్తిగా పూజ చేసుకోలేక పోతున్నాం



దేవీ నవరాత్రులు ప్రారంభమయ్యాయి. పూజలు చేసుకుందామంటే పూల ధరలు చుక్కలనంటుతున్నాయి. చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఇళ్ల వద్ద కూడా పూలు అంతంత మాత్రంగానే లభ్యమవుతున్నాయి. తృప్తిగా పూజ చేసుకోలేకపోతున్నాం.

– పంతం లక్ష్మీకాంతం, అన్నవరప్పాడు

రైతులు పుంజుకుంటారు



ఎకరం విస్తీర్ణంలో చామంతి తోట వేశాను. 20 రోజుల క్రితం వరకూ కిలో పూలకు రూ.100 వచ్చేవి. నేడు రూ.160 వస్తోంది. ఈ ధరలు మరింత పెరగవచ్చని అంటున్నారు. వాతావరణం అనుకూలిస్తే ఇంత కాలం రాబడి లేక నష్టపోయిన రైతులందరూ ఇప్పుడు పుంజుకుంటారు.

– మానేపల్లి శ్రీనివాస్, పూల రైతు, కాకరపర్రు

ఉపాధి లభిస్తోంది



నిన్న మొన్నటి వరకూ పూల దిగుబడి లేక ఉపాధి పోయింది. ఇప్పుడు దేవీ నవరాత్రులు ప్రారంభమవడంతో నిన్నటి నుంచే పూలమాలలు కట్టే పని ప్రారంభమైంది. శుభముహూర్తాలు కూడా ఉండటంతో మాకు మరింత పని లభిస్తుంది.

– షేక్ హుస్సేన్ బీబీ, కాకరపర్రు



కాకరపర్రు పూల మార్కెట్లో కొనేవారు లేక వెలవెలబోతున్న ఓ షాపు



కాకరపర్రులో విరబూసిన బంతి తోట

చంద్రబాబూ.. మా భూముల జోలికొస్తే ఖబడ్దార్

బలవంతంగా భూసేకరణ చేస్తే తీవ్రపరిణామాలు



అప్సర జంక్షన్ ఎదుట రోడ్డుపై బైఠాయించిన రైతులు, వ్యవసాయ కార్మికులు



రాజ్ భవన్ వైపు వెళ్తున్న రైతులు, వ్యవసాయ కార్మికులను అడ్డుకున్న పోలీసులు

- హెచ్చరించిన రైతులు, రైతుకూలీలు
- ఉద్రిక్తతకు దారితీసిన చలో విజయవాడ
- ఛలో అసెంబ్లీ, ఛలో రాజ్‌భవన్‌లను అడ్డుకున్న పోలీసులు
- పలువురు నేతలు అదుపులోకి..

సాక్షి, అమరావతి: పారిశ్రామికీకరణ పేరిట టీడీపీ కూటమి ప్రభుత్వం చేపట్టిన బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా రైతులు, వ్యవసాయ కార్మికులు చేపట్టిన ఆందోళనతో బుధవారం విజయవాడ దద్దరిల్లింది. ఆందోళన చేపట్టినవారిని ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. పోలీసులు పలువురు నేతల్ని అదుపులోకి తీసుకుని, ఆ తర్వాత వదిలేశారు. చివరికి కొందరు ప్రతినిధులు అసెంబ్లీలో మంత్రిని కలిసేందుకు అనుమతించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ మా భూముల జోలికొస్తే ఖబడ్దార్.. అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును హెచ్చరించారు. బలవంతంగా భూసేకరణ జరిపితే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఏపీ వ్యవసాయ కార్మిక, రైతుసంఘాలు ఇచ్చిన 'చలో విజయవాడ' పిలుపుతో అన్ని జిల్లాల నుంచి వచ్చిన రైతులు, వ్యవసాయ కార్మికులు తొలుత విజయవాడ ధర్నాచౌక్ వద్ద ఆందోళనకు దిగారు. తమ గోడు వినేందుకు రెవెన్యూ మంత్రి లేదా ఉన్నతాధికారులు రావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో అక్కడి నుంచి ఛలో అసెంబ్లీ చేపట్టారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు అప్సర హోటల్ జంక్షన్‌లో ఏలూరు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకోకి దిగారు. దాదాపు గంటసేపు వాహనాల రాకపోకలు స్తంభించాయి. అనంతరం రైతులు, వ్యవసాయ కార్మికులు ఛలో రాజ్‌భవన్ అంటూ గవర్నర్ బంగ్లా వైపు ర్యాలీగా తరలివెళ్లారు. రాజ్‌భవన్ సమీపంలో వారిని పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వారికి, పోలీసులకు తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగాయి. పోలీసులు ముఖ్యనేతలను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కి తరలించారు. రైతులు, వ్యవసాయ కార్మికుల ఆందోళన మరింత తీవ్రతరం అవుతుండటంతో ఉన్నతాధికారులు స్పందించారు. కొద్దిమంది ప్రతినిధుల్ని అసెంబ్లీలో రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్ వద్దకు తీసుకెళ్లారు. అనంతరం మంత్రిని కలిసిన నేతలు మాట్లాడుతూ రైతులతో పాటు రైతు కూలీల అనుమతి లేకుండా భూములు తీసుకోబోమని మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు.

ముఖ్యమంత్రివా.. రాజకీయ బ్రోకర్‌వా?

ధర్నాచౌక్‌లో వ్యవసాయ కార్మికసంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఈ రాష్ట్రం చంద్రబాబు జాగీరా అని ప్రశ్నించారు. కరేడులో 20 వేల ఎకరాలు, కుప్పంలో రెండు వేల ఎకరాలు కావాలంటున్నారని చెప్పారు. కరేడులో ఐదు వేల ఎకరాలు, కుప్పంలో 1,500 ఎకరాలు, అమరావతిలో 50 వేల ఎకరాలు ఇచ్చేందుకు రైతులు ఒప్పుకొన్నారని చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో ఒక్క రైతు కూడా భూమి ఇచ్చేందుకు సిద్ధంగా లేడని చెప్పారు. చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో కొందరు ఎమ్మెల్యేలకు 100 నుంచి 200 ఎకరాలున్నాయని, ఆ భూములు తీసుకుని ఏ ప్రాజెక్టు కావాలంటే ఆ ప్రాజెక్టు కట్టుకోవచ్చని చెప్పారు. చంద్రబాబూ నువ్వు ముఖ్యమంత్రివా.. రాజకీయ బ్రోకర్‌వా.. అదాని, అంబానీలకు గుమాస్తావా? అంటూ నిలదీశారు. కరేడులో ఎకరం కోటి రూపాయలైతే.. అప్పనంగా కాజేయాలని చూస్తున్నారన్నారు. వంద ఎకరాలు సరిపోయే ఇండోసోల్‌కు ఎనిమిది వేల ఎకరాలు కావాలనడం.. రియల్ ఎస్టేట్ కోసం కాదా? అని నిలదీశారు. అంతర్జాతీయ విమానాశ్రయానికే 500 ఎకరాలు చాలని, అలాంటిది కుప్పం ఎయిర్‌పోర్టుకు రెండువేల ఎకరాలు కావాలా? అని ప్రశ్నించారు. మా పేదల జోలికి వస్తే ఖబడ్దార్ చంద్రబాబూ.. అంటూ హెచ్చరించారు. ఈ ఆందోళనలోఆయా సంఘాల రాష్ట్ర నేతలు వి.కృష్ణయ్య, బలరాం, హరిబాబు, దడాల సుబ్బారావు, కె.ప్రభాకర్‌రెడ్డి వై.కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

పాల రైతు సంఘ నేతల అరెస్టు హేయం

విశాఖ డైరీలో అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన శాసనసభ కమిటీ నివేదిక తక్షణమే ఇవ్వాలని కోరుతూ చేపట్టిన ధర్నాలో పాల్గొన్న రైతులను అరెస్ట్ చేయడం అత్యంత హేయమైన చర్య అని ఏపీ రైతు సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వీ.కృష్ణయ్య, కే.ప్రభాకరరెడ్డి ఓ ప్రకటనలో ఖండించారు.

ప్రపంచస్థాయి రాజధాని గ్రామాల్లో

పారిశుద్ధ్యం మృగ్యం

- జీరో అవర్‌లో తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ ఆవేదన
- సమస్యలు ఏకరువుపెట్టిన ఎమ్మెల్యేలు

సాక్షి, అమరావతి: ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతామని సీఎం ఓ వైపు ప్రణాళికలు వేస్తుంటే ఆ ప్రాంతంలోని 29 గ్రామాల్లో కనీసం పారిశుద్ధ్య పనులూ చేసుకోలేని దుస్థితి నెలకొందని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం శాసనసభ 'జీరో అవర్'లో ఆయన రాజధాని గ్రామాల దుస్థితిని వివరించారు. తుళ్లూరు మండలంలోని 29 రాజధాని గ్రామాలు త్రిశంఖు స్వర్గంలో మగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఎన్నికల లేకపోవడంతో కేంద్ర ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయయని, ప్రస్తుతం ఇవి గ్రామాలో లేక రాజధాని పట్టణమో తెలీదని పేర్కొన్నారు. చిన్న పని కూడా పంచాయతీల్లో చేసుకోలేకపోతున్నామని, 'పేరుకేమో సీఆర్డీఏ పరిధి అని, పారిశుద్ధ్యం అధ్వానంగా మారిందని ఆందోళన చెందారు. తుళ్లూరు మండలం మొత్తం పారిశుద్ధ్య కార్మికులకు కనీసం జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని వివరించారు. కానీ, మంత్రులు, ముఖ్యంమత్రి, ఇతర ప్రభుత్వ కార్యక్రమం వచ్చిందంటే చాలు.. తాత్కాలికంగా పారిశుద్ధ్య కార్మికులతో పనులు చేయిస్తున్నారని, ఆ పంచాయతీల్లో చిన్న కుళాయి మరమ్మతు, డ్రెయినేజీ క్లీనింగ్ చేసుకునే పరిస్థితీ లేదని వెల్లడించారు. సీఎం రాజధాని అభివృద్ధికి అనేక ప్రణాళికలు వేసి రూ.50వేలకుపైగా కోట్లు నిధులు మంజూరు చేసి పనులు చేయిస్తున్నారని, ఆ గ్రామాలు మాత్రం చాలా అధ్వానంగా ఉన్నాయని చెప్పారు. మంచినీటి సమస్యను పరిష్కరించే దిక్కులేదు' అని పేర్కొన్నారు. సభలో మరికొందరు లేవనెత్తిన సమస్యలు..

కర్నూలు జీజీహెచ్‌కు ఇచ్చిన హామీ ఏమైంది?

కర్నూలు జీజీహెచ్‌కు ఏడు జిల్లాల నుంచి చికిత్స కోసం రోగులు వస్తుంటారు. సీఎం చంద్రబాబు 2014 ఆగస్టు 15న కర్నూలు వచ్చినప్పుడు జీజీహెచ్‌ను ఎయిమ్స్, స్విమ్స్ తరహాలో తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అయినా ఆ హామీ నెరవేరలేదు. గతంలో నాడు–నేడు కింద ఐపీడీ బ్లాక్ రూ.500 కోట్లతో పనులు మొదపెట్టారు. నిధులు చెల్లిస్తే మిగిలిన పనులు పూర్తవుతాయి. దాని ద్వారా 668 బెడ్లు అందుబాటులోకి వస్తాయి. క్రిటికల్ కేర్ బ్లాక్ పనులు గతంలో 80శాతం పూర్తి చేశారు. మిగిలిన 20శాతం పనులు పూర్తి చేయాలి. ఆపరేషన్ థియేటర్లు తక్కువగా ఉండటంతో సర్జరీలు ఆలస్యమవుతున్నాయి.

– గౌరు చరితారెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే

చింతలపూడిలో ఉచిత బస్సుకు చింతే!

చింతలపూడి నియోజకవర్గంలోని అర్హత కలిగిన మహిళలకు ఉచిత ప్రయాణం వర్తించట్లేదు. ముఖ్యంగా ఏపీలో ప్రారంభ పాయింట్ తీసుకుని తెలంగాణలో ఎండ్ పాయింట్ ఉన్నప్పుడు మహిళల నుంచి టికెట్లకు డబ్బులు వసూలు చేస్తున్నారు. ఏపీలో ప్రారంభమై తెలంగాణను టచ్‌చేసి ఏపీలోకి వచ్చే దానికి ఫ్రీ టికెట్ లేదు. అలాంటి ప్రయాణికులకు సైతం ఉచిత బస్సు ప్రయాణం వర్తింపజేయాలి. చింతలపూడి తెలంగాణ బోర్డర్‌లో ఉండటంతో ఇలాంటి పరిస్థితి ఉంది.

– రోషన్ కుమార్ సొంగ, చింతలపూడి ఎమ్మెల్యే

మహిళా ఖైదీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు

మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

ఆరిలోవ: దేవి నవరాత్రులు సందర్భంగా మహిళలకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ తెలిపారు. విశాఖ కేంద్ర కారాగారాన్ని ఆమె బుధవారం సందర్శించి మహిళా ఖైదీల బ్యారక్‌ను పరిశీలించారు. అక్కడ మహిళలతో సమావేశమై, పలు అంశాలపై అవగాహన కలిగించారు. వారికి పోషకాహారం అందించి, వైద్య పరీక్షలు నిర్వహించారు. జైల్ బయట ఆమె మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న నారీ పరివార్ అభియాన్‌లో భాగంగా 'పోషణ్ మా'కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జైల్‌లో మహిళా ఖైదీలకు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. మహిళల్లో మంచిమార్పు తీసుకొచ్చి తిరిగి సమాజంలోకి పంపించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు.

తిరుమలలో క్యూలన్నీ ఖాళీ

తిరుమల: తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు అన్నీ ఖాళీగా ఉన్నాయి. మంగళవారం అర్ధరాత్రి వరకు 63,837 మంది స్వామివారిని దర్శించుకోగా 20,904 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.2.85 కోట్లు సమర్పించారు. క్యూలోకి వచ్చిన భక్తులను నేరుగా దర్శనానికి అనుమతిస్తున్నారు.

ప్రైవేటు బస్సు బోల్తా

22మంది ప్రయాణికులకు గాయాలు



ప్రమాదానికి గురైన బస్సు

పూతలపట్టు(యాదమరి): చిత్తూరు జిల్లా యాదమరి మండలం పాలమూరు సమీపంలో బెంగళూరు–తిరుపతి జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి ఓ ప్రైవేటు బస్సు బోల్తా పడిన ఘటనలో 22 మంది ప్రయాణికులు గాయపడ్డారు. అదృష్టవసాత్తు పెనుప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు. పోలీసుల కథనం మేరకు... బెంగళూరు నుంచి తిరుపతి వైపుగా 40 మంది ప్రయాణికులతో ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ప్రయాణిస్తోంది. ఈ క్రమంలో అతివేగంతో ప్రయాణిస్తున్న బస్సు యాదమరి మండల పరిధి పాలమూరు గ్రామ సమీపానికి రాగానే ఎదురుగా వెళ్తున్న ఓ ఐచర్ వాహనాన్ని తప్పించబోయి వేగాన్ని నియంత్రించలేక అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో మొత్తం 22 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడా ఉందని వైద్యులు చెప్పారు.

నౌకా నిర్మాణంలో తిరుగులేని శక్తిగా షిప్‌యార్డు

హెచ్ఎస్ఎల్ సీఎండీ గిరిదీప్ సింగ్



వివిధ రంగాల ప్రతినిధులతో సదస్సులో షిప్‌యార్డు సీఎండీ గిరిదీప్ సింగ్

సాక్షి, విశాఖపట్నం: ఆత్మనిర్భర్ భారత్, మారీటైమ్ ఇండియా విజన్–2030 నాటికి భారత్‌లో నౌకా నిర్మాణంలో హిందుస్థాన్ షిప్‌యార్డు(హెచ్‌సీఎల్) తిరుగులేని శక్తిగా ఆవిష్కృతమవుతుందని సంస్థ సీఎండీ గిరిదీప్ సింగ్ అన్నారు. నగరంలో బుధవారం జరిగిన స్వరక్ష మహోత్సవ్–2025 సదస్సులో ఆయన మాట్లాడారు. రక్షణ రంగంలో ఎనిమిది దశాబ్దాలకు పైగా ఇండియన్ నేవీ, కోస్ట్‌గార్డ్, వాణిజ్య సంస్థలకు సేవలందిస్తున్న షిప్‌యార్డు.. ఇప్పటి వరకూ 200 నౌకల్ని డెలివరీ చేయగా, 2000 కంటే ఎక్కువ షిప్స్‌కు మరమ్మతులు, రీఫిట్ పనులు విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. దశాబ్దాలకు పైగా ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు పోరాటం సాగించిన తర్వాత.. 2024–25లో అత్యధిక వృద్ధి రేటు, లాభాల్ని నమోదు చేసి.. మినీరత్న హోదాకు అర్హత పొందడం శుభపరిణామమన్నారు. దాదాపు రూ.20 వేల కోట్ల విలువైన ఆర్డర్లని పొందడం ద్వారా.. షిప్‌యార్డు మరింత అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందని పేర్కొన్నారు. పూర్తి స్థాయి స్వదేశీ పరిజ్ఞానంతో ల్యాండ్‌మార్క్ ఫ్లీట్ సపోర్ట్ షిప్ ప్రోగ్రామ్, అధునాతన జలాంతర్గాముల నిర్మాణాలపై దృష్టి సారించామన్నారు. షిప్‌యార్డు ప్రయాణంలో ఎంఎస్ఎంఈలు, స్టార్టప్ సంస్థల సహకారం మరువలేనిదని సీఎండీ గిరిదీప్ సింగ్ తెలిపారు.

పోర్టు ఇన్‌చార్జ్ చైర్మన్‌గా డా.అంగముత్తు



సాక్షి, విశాఖపట్నం: విశాఖపట్నం పోర్టు అథారిటీ(వీపీఏ)కు చైర్మన్‌గా డా.అంగముత్తుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వీపీఏ చైర్మన్‌గా ఉన్న డా.అంగముత్తు ఈ నెల 22న ముంబై పోర్టు చైర్మన్‌గా బదిలీ అయ్యారు. ఆయన బదిలీ అయ్యాక.. కొత్త చైర్మన్‌ని నియమించలేదు. ఈ నేపథ్యంలోనే కొత్త చైర్మన్‌ని నియమించే వరకూ లేదా ఆరు నెలల కాలం వరకూ వీపీఏ చైర్మన్‌గా డా.అంగముత్తుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సంబంధిత మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

గోదావరికి పెరుగుతున్న వరద

పోలవరం రూరల్: గోదావరి వరద ఉధృతి పెరుగుతోంది. నదీ పరీవాహక ప్రాంతంలో నదిలోకి నీరు కలవడంతో వరద ప్రవాహం కొనసాగుతోంది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద 30.400 మీటర్లకు నీటి మట్టంచేరుకుంది. స్పిల్‌వే నుంచి 5.50 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు చేరుతోంది. ఎగువన భద్రాచలం వద్ద కూడా క్రమేపీ వరద పెరుగుతూ 34.80 అడుగులకు నీటిమట్టం చేరుకుంది.

సాక్షి ప్లస్
గురువారం । 25-9-2025

అభిషేక ప్రియుడు కొండగట్టు అంజన్న

శనిదోష నివారణ, ఆపదలు తొలగుతాయని భక్తుల నమ్మకం | ప్రాకార మండపంలో సామూహిక అభిషేకాలు | అభిషేకాలతోపాటు సత్యనారాయణ వ్రతాలు, కుంకుమ పూజలుకూడా..


కొండగట్టులో ఆంజనేయస్వామి సామూహిక అభిషేకాలు నిర్వహిస్తున్న భక్తులు



మల్యాల: ఆంజనేయస్వామి అంటే ధైర్యం.. ఆపదలో ఒక అభయం..చీకట్లో నడుస్తున్నప్పుడు గుండెల్లో భయం ఆవరిస్తే అంజన్న నామస్మరణతో భయం పటాపంచలవుతుంది. ఇది జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలం ముత్యంపేటలోగల కొండగట్టులో కొలువుదీరిన ఆంజనేయస్వామి భక్తుల విశ్వాసం. ఆంజనేయస్వామిని దర్శించుకొని, స్వామివారికి అభిషేకం చేస్తే..ఆపదలు తొలగి..అభయం లభిస్తుందనే విశ్వాసంతో రోజురోజుకూ ఆంజనేయస్వామిని దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతోంది. మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం చుట్టూ గుట్టలు.. ఎత్తైన పచ్చని చెట్లు..వివిధ రకాల ఔషధ మొక్కలు.. పచ్చని ప్రకృతి ఒడిలో అలరారుతున్న అంజన్న సన్నిధిలో పూజలు చేసేందుకు వేలాది మంది భక్తులు వస్తుంటారు. ప్రతి మంగళవారం, శనివారాల్లో భక్తులు స్వామివారిని దర్శించుకుని అనంతరం అంజన్నకు అభిషేకం చేసేందుకు మొగ్గు చూపుతున్నారు.

ఏటా వేలాదిమంది అభిషేకాలు..

దూరప్రాంతాల నుంచి కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల్లో అధికశాతం ఆంజనేయ అభిషేకాలు చేసేందుకు మొగ్గుచూపుతున్నారు. మంగళవారం, శనివారాల్లో భక్తులు అధికశాతం సామూహిక ఆంజనేయ అభిషేకాలు చేస్తున్నారు. శని దోషాలు తొలగి, రోగగ్రస్తులకు ఆరోగ్యం చేకూరుతుందని విశ్వాసం భక్తుల్లో నెలకొంది. భక్తుల సామూహిక అభిషేకాల ద్వారా గతేడాది సుమారు రూ.13 లక్షల ఆదాయం సమకూరింది.

ప్రాకార మండపంలో అభిషేకాలు..

కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ పరిసరాల్లోని సామూహిక అభిషేకాలు ప్రస్తుతం ప్రాకార మండపంలో నిర్వహిస్తున్నారు. భక్తులకు ఆలయ అధికారులు స్వామివారి ఉత్సవమూర్తితోపాటు, మంగళహారతి సమకూర్చుతుండగా, పండ్లు,పూలతోపాటు పూజా సామగ్రితో స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం, శనివారం రోజుల్లో భక్తులు అధిక సంఖ్యలో సామూహిక అభిషేకాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆలయ ప్రాకార మండపంలో సామూహిక అభిషేకాలతోపాటు సత్యనారాయణ వ్రతాలు, కుంకుమ పూజలు, అన్న ప్రాశన, పుట్టు వెంట్రుకల పూజా కార్యక్రమాలుసైతం నిర్వహిస్తుండటంతో స్థలా భావంతో భక్తులు ఇతరుల పూజలు పూర్తయ్యే వరకు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

నూతన మండపం ఏర్పాటుతో భక్తులకు సౌకర్యం..

ఆలయ ప్రాకార మండపంలో సామూహిక అభిషేకాలు నిర్వహిస్తుండటంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. స్థలాభావంతో ఎంతో సమయం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఆంజనేయస్వామి ఆలయ ఉత్తర ద్వారం సమీపంలో భక్తుల వసతి కోసం ఏర్పాటు చేసిన రెండు రేకుల షెడ్లు నిరుపయోగంగా మారాయి. రేకుల షెడ్లలో అభిషేక మండపం ఏర్పాటు చేయడంతో ఏక కాలంలో సామూహిక ఆంజనేయస్వామి అభిషేకాలు, సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించుకునే అవకాశం ఉంటుంది.

నూతన అభిషేక మండపం ఏర్పాటు చేయాలి..



కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో సామూహిక అభిషేకంలో పాల్గొనేందుకు ప్రాకార మండపంలో స్థలాభావం కారణంగా పూజలు చేసేందుకు వేచి చూడాల్సి వస్తోంది. భక్తులు స్వామివారికి అభిషేకాలు చేసేందుకు నూతన అభిషేక మండపం ఏర్పాటు చేయాలి. అభిషేకాలతోపాటు, సత్యనారాయణ వ్రతాలు, కుంకుమార్చన, పూజలు ఒకేసారి చేసుకునే అవకాశం కల్పించాలి.

– దూస మహేశ్, ఆంజనేయస్వామి భక్తుడు, కొంపల్లె

అభిషేకాలతో విఘ్నాలు తొలగుతాయి



కొండగట్టు అంజన్న భక్తుల పాలిట కొంగు బంగారం. మహిమ గల శ్రీకొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో సామూహిక అభిషేకాలు చేస్తే భక్తుల విఘ్నాలు తొలగుతాయి. శనిదోష నివారణ జరుగుతుంది. ఆపదలు తొలగి, శుభాలు కలుగుతాయి. కోరిన కోర్కెలు తీరుతాయి. ఆలయ పరిసరాల్లోని ఔషధ మొక్కల గాలులతో, భక్తులకు స్వస్థత చేకూరుతుంది.

– రామచంద్ర ప్రసాద్, అర్చకులు

హైడ్రాకు అధికారాలు పెంచాలి

మాజీ ఎంపీ వి.హనుమంతరావు



సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్‌లో ఆక్రమణలను నియంత్రించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన హైడ్రాకు మరిన్ని అధికారాలివ్వాలని మాజీ ఎంపీ వి.హనుమంతరావు ప్రభుత్వాన్ని కోరారు. అలా ఇవ్వడం ద్వారా అప్పట్లో ఇందిరాగాంధీ పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూముల కబ్జా భూములు, నిజాం వదిలేసిన భూములను కూడా కాపాడవచ్చన్నారు. ఆయన బుధవారం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. హైడ్రా ఇప్పటివరకు రూ.15 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు, ఆస్తులను కాపాడిందని చెప్పారు. కానీ ప్రతిపక్షాలు తట్టుకోలేక పేదల ఆస్తులు తీసుకుంటున్నారని విష ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ఒకవేళ హైడ్రా కూల్చివేతల్లో పేదల ఇళ్లను కూలగొట్టాల్సి వస్తే.. వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారని వీహెచ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.


ప్రణాళికా శాఖతో సమావేశానికి వినతి



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో జరిగిన బీసీల కుల గణన గురించి శాసనమండలి సభ్యులకు వివరించేందుకు.. ప్రణాళికా శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం శాసనమండలి చైర్మన్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కుల గణన విషయంలో మండలి సభ్యుల సందేహాలు తీర్చేందుకు.. ఈ సమావేశం ఏర్పాటు చేయించాలని మల్లన్న ఆ వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

పన్నులతోనే పాలన సరికాదు

బీజేపీ ఎంపీ లక్ష్మణ్



సాక్షి, న్యూఢిల్లీ: పన్నులతోనే ప్రభుత్వాన్ని నడిపిస్తామనే తెలంగాణ సర్కార్ ఆలోచన సరికాదని బీజేపీ బీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ అన్నారు. జీఎస్టీ వల్ల తెలంగాణ రాష్ట్రం రూ.7 వేల కోట్లు కోల్పోతోందని ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క అంటున్నారని, దానిని భర్తీ చేసేందుకు ఇతర ఆదాయ మార్గాలపై దృష్టి సారించాలని సూచించారు. లక్ష్మణ్ బుధవారం ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. జీఎస్టీ 2.0 తీసుకురావడం వల్ల సామాన్యులు, పేద వర్గాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. దీపావళికి ముందే అందరి ఇంట్లోకి లక్ష్మీదేవి వచ్చిందన్నారు. యూపీఏ హయాంలో గొప్ప ఆర్థికవేత్తగా పేరున్న ప్రధాని మన్మోహన్ సింగ్ సైతం ఇలాంటి సాహసోపేతమైన నిర్ణయం తీసుకోలేదన్నారు.


సింగరేణి పరిధిలోని ఓపెన్ కాస్ట్ (ఫైల్)

సింగరేణి సై

- ప్రస్తుతం పదహారు బొగ్గు బ్లాక్‌లను గుర్తించిన సంస్థ
- తాజాగా వేలానికి సానుకూలంగా ప్రభుత్వ ప్రకటన
- గడిచిన పదేళ్లుగా వేలానికి దూరం

సాక్షి ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం: బొగ్గు బ్లాక్‌ల వేలంలోకి ప్రైవేట్ సంస్థలు ఎంట్రీ ఇవ్వడంతో ప్రభుత్వ రంగ సంస్థల గుత్తాధిపత్యానికి చెక్ పడింది. ఈ విధానం అమల్లోకి వచ్చినప్పటి నుంచి వేలానికి సింగరేణి దూరంగా ఉంటోంది. తాజాగా వేలంలో సింగరేణి పాల్గొంటుందని ప్రభుత్వం ప్రకటించడంతో సంస్థ భవిష్యత్‌కు మరో 50 ఏళ్ల ఢోకా ఉండదని భావిస్తున్నారు.

ప్రైవేట్ సంస్థల ఎంట్రీ

దేశంలో ఇప్పటివరకు 12 సార్లు బొగ్గు బ్లాక్‌ల వేలం నిర్వహించారు. ఇందులో 134 బ్లాక్‌లు ఉండగా.. తెలంగాణలోని తాడిచర్ల, కోయగూడెం-3, శ్రావణపల్లి, సత్తుపల్లి-3, కళ్యాణిఖని-6 బ్లాక్‌లను ప్రైవేటు కంపెనీలు దక్కించుకున్నాయి. ఇందులో తాడిచర్లలో బొగ్గు ఉత్పత్తి కూడా మొదలైంది. తెలంగాణకు సంబంధించినంత వరకు బొగ్గు నిక్షేపాలను వేలం వేయకుండా గతంలో లాగే సింగరేణికి కేటాయించాలని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం డిమాండ్ చేస్తూ వచ్చింది. ఈ అంశం రాజకీయ రంగు పులముకోవడంతో పదేళ్లుగా అడుగు ముందుకు పడలేదు. మరోపక్క వేలంలో సింగరేణి పాల్గొనని కారణంగా తెలంగాణలోని ఒక్కో గని ప్రైవేట్ ఖాతాలోకి వెళ్తోంది.

ఇకపై పాల్గొంటాం

ప్రస్తుతం సింగరేణి సంస్థ అధీనంలో 38 బ్లాక్‌లు ఉండగా వీటి జీవితకాలం మరో పదిహేనేళ్లలో ముగుస్తుంది. కొత్త బ్లాక్‌లు దక్కించుకోకపోతే సంస్థ మనుగడ, కార్మికుల భవిష్యత్ ప్రశ్నార్థకమయ్యే పరిస్థితి ఎదురైంది. దీంతో గతేడాది డిసెంబర్‌లో జరిగిన 11వ వేలం ప్రక్రియలో ఒడిశాలోని శారదాపూర్ ఈస్ట్, వెస్ట్ బ్లాక్‌లు దక్కించుకునేందుకు సింగరేణి ఆసక్తి చూపించింది. బిడ్ దాఖలు చేసేందుకు వీలుగా పేపర్ వర్క్ సిద్ధం చేసింది. అయినా ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ రాక ప్రక్రియ ఆగిపోయింది. ఎట్టకేలకు బొగ్గు బ్లాక్‌ల వేలంలో సింగరేణి పాల్గొంటుందంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈనెల 12న ప్రకటించడంతో పోటీకి సింగరేణి సంస్థ సై అంటోంది.

ఈ వేలంలో లేనట్టే...

దేశంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న 14 బొగ్గు బ్లాక్‌లకు సంబంధించిన తాజా వేలం ప్రక్రియ ఆగస్టు 21న మొదలైంది. ఈసారి వేలంలోకి వచ్చే బ్లాకులన్నీ జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్నాయి. వందేళ్ల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ ప్రధానంగా తెలంగాణ కేంద్రంగానే కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఇటీవల ఒడిశాలో నైనీ బ్లాకులో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించినా, బయట రాష్ట్రాల్లో నిర్వహణపై పూర్తి స్థాయిలో అవగాహన రాలేదు. దీంతో తాజా వేలానికి సింగరేణి దూరంగా ఉండే అవకాశముంది. కానీ భవిష్యత్‌లో జరిగే వేలంలో తెలంగాణ బ్లాక్‌లు ఉంటే మాత్రం వాటిని దక్కించుకునేలా సంస్థ రంగంలోకి దిగనుంది.



16 బ్లాక్‌లను గుర్తించాం

గతంలో వేలంలో పాల్గొనకపోవడం వల్ల కోయగూడెం, శ్రావణపల్లి, సత్తుపల్లి-3 వంటి బ్లాక్‌లను కోల్పోయాం. ఇకముందు అలాంటి పరిస్థితి రాదు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో చింతగూడెం, గోలేటి, మహవీర్‌ఖని, మంచిర్యాల జిల్లాలో చెన్నూర్ సౌత్, మందమర్రి (శ్రావణపల్లి), ములుగు జిల్లాలో వెంకటాపురం-2, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పునుకుడు చెలక, గుండాల, చర్ల, ప్రకాశంఖని (మణుగూరు), ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి ఇలా మొత్తం 16 బ్లాక్‌ల వేలం ఎప్పుడు జరిగినా పాల్గొనేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం.

– ఎస్.బలరాంనాయక్, సింగరేణి సీఎండీ

కొన.. సాగుతున్న మరమ్మతులు

43 రోజులుగా ఆర్‌ఎఫ్‌సీఎల్ పనులు
సుమారు 110 రోజులపాటు ఉత్పత్తికి అంతరాయం


రామగుండం ఎరువుల కర్మాగారం

ఫెర్టిలైజర్ సిటీ (రామగుండం): పెద్దపల్లి జిల్లా రామగుండం ఎరువుల కర్మాగారం గత ఆగస్టు 14న రెండో షిఫ్ట్‌లో అమ్మోనియా హెచ్‌ఆర్ కన్వర్టర్ లింక్ కావడంతో యూరియా ఉత్పత్తి నిలిచిపోయింది. అప్పటినుంచి సుమారు 43 రోజులుగా మరమ్మతులు కొనసాగుతున్నాయి.

మూడుసార్లు షట్‌డౌన్..: 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్లాంట్ మూడుసార్లు షట్‌డౌన్ అయ్యింది. వార్షిక మరమ్మతుల్లో భాగంగా మే 4 నుంచి జూన్ 16 వరకు దాదాపు 44 రోజులు, రెండోసారి అమ్మోనియా పైప్‌లైన్ లీక్ కావడంతో.. జూలై 16 నుంచి ఆగస్టు 4వ తేదీ వరకు 20 రోజులపాటు ప్లాంట్‌ను షట్‌డౌన్ చేశారు. మూడోసారి ఆగస్టు 14న హెచ్‌టీఆర్ కన్వర్టర్ లింక్ కావడంతో బుధవారం వరకు(దాదాపు 43 రోజులు) యూరియా ఉత్పత్తి నిలిచిపోయింది. గత నెలలో మరమ్మతుల కోసం కర్మాగారం నుంచి యంత్ర సామగ్రిని ముంబైకి తరలించారు. మరమ్మతుల అనంతరం సామగ్రి బుధవారం కర్మాగారానికి చేరుకుంది. దీంతో అధికారులు మరమ్మతుల్లో వేగం పెంచారు. ఈనెల 28వ తేదీలోగా అమ్మోనియా కన్వర్టర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి యూరియా ఉత్పత్తి పునరుద్ధరించేలా చర్యలు చేపడుతున్నారు.

యాసంగికి అందుబాటులో..: రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి నిలిచిపోవడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో యాసంగి సీజన్‌కు యూరియా కొరత ఏర్పడింది. ప్రస్తుతం పంటలు చివరి దశలో ఉండడంతో యూ రియా వినియోగం తక్కువగా ఉంటుంది. ఈనెల 28న ఉత్పత్తి ప్రారంభమైతే.. వచ్చే యాసంగి పంటలకు యూరియా అందుబాటులోకి వస్తుందని అధికారులు అంటున్నారు.

2,54,250.5 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి..: ఆర్‌ఎఫ్‌సీఎల్ ఉత్పత్తి సామర్థ్యం రోజుకు 3,850 మెట్రిక్ టన్నుల యూరియా, 2,200 మెట్రిక్ టన్నుల అమ్మోనియా. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి చేయాలని లక్ష్యం నిర్దేశించింది. వార్షిక మరమ్మతులు, సాంకేతిక సమస్యలతో సుమారు 110 రోజులపాటు యూరియా ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. దీంతో 2025 ఏప్రిల్ 1 నుంచి 2025 సెప్టెంబర్ 30తో ముగిసే తొలి ఆర్నెల్ల అర్ధ సంవత్సరంలో 6,37,500 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి లక్ష్యానికి సుమారు 2,54,250.5 మెట్రిక్ టన్నులే ఉత్పత్తి చేసింది. ఇది తెలంగాణతోపాటు మరో ఆరు రాష్ట్రాలపై ప్రభావం చూపింది.

గ్రూప్-1లో భర్తీ చేయనున్న పోస్టులివే..

పోస్టు	కేటగిరీ	ఖాళీలు
డిప్యూటీ కలెక్టర్	సివిల్ సర్వీసెస్, ఎగ్జిక్యూటీవ్ బ్రాంచ్	45
డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (కేటగిరీ-2)	పోలీస్ సర్వీసెస్	115
కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్	కమర్షియల్ టాక్స్ సర్వీసెస్	48
రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్	ట్రాన్స్‌పోర్ట్ సర్వీసెస్	04
డిస్ట్రిక్ట్ పంచాయత్ ఆఫీసర్	పంచాయత్ సర్వీసెస్	07
డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్	రిజిస్ట్రేషన్ సర్వీసెస్	06
డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్(మెన్)	జైల్స్ సర్వీసెస్	05
అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్	లేబర్ సర్వీసెస్	08
అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్	ఎక్సైజ్ సర్వీసెస్	30
మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-2	మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సర్వీసెస్	41
డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్/డిస్ట్రిక్ట్ షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్	సోషల్ వెల్ఫేర్ సర్వీసెస్	03
డిస్ట్రిక్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ డైరెక్టర్(డిస్ట్రిక్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్	బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ సర్వీసెస్	05
డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్	ట్రైబల్ వెల్ఫేర్ సర్వీసెస్	02
డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్	ఎంప్లాయిమెంట్ సర్వీసెస్	05
అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్, ట్రెజరర్ గ్రేడ్-2	మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్	20
అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్/అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్/ అసిస్టెంట్ లెక్చరర్(ట్రైనింగ్ కాలేజీ అండ్ స్కూల్)	ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ సర్వీసెస్	38
అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్	స్టేట్ ఆడిట్ సర్వీసెస్	41
మండల్‌పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్	పంచాయత్‌రాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సర్వీసెస్	140

నిర్మల వాణి



దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం ఆదిశక్తి అనేక అవతారాలు తీసుకోవడం జరిగింది. అందుకు ప్రతీకగానే అమ్మను దేవీ నవ రాత్రులలో నవ దుర్గలుగా ఆరాధిస్తాము. నవరాత్రులుగా మనం జరుపుకునే 9 రోజులు అతి ముఖ్యమైన పవిత్రమైన పర్వదినాలు. అతి రౌద్ర రూపిణి, రాక్షస సంహారిణి అయిన దుర్గాదేవి ఈ రోజులలో తన విజయోత్సవంతో అతి కరుణామయిగా, ప్రసన్న వదనంతో ఉంటుంది. తనను నమ్ముకుని, సంపూర్ణ సమర్పణతోను, భక్తి ప్రపత్తులతోను ఆరాధిస్తున్న తన భక్తుల కోరికలను నెరవేరుస్తుందనేది ప్రగాఢ విశ్వాసం.

యా దేవీ సర్వ భూతేషు...

మానవులలో సూక్ష్మ ధర్మాలు శక్తుల రూపాలలో వుంటాయి. అయితే భగవంతుడు మనలో స్థిరపరచిన ధర్మాలను మనం తప్పుతూ వుండడం వలన అంటే ధర్మానికి వ్యతిరేకంగా నడుచుకోవడం వలన మానవుడు అనేక ఇబ్బందులకు, సమస్యలకు లోనవడం జరుగుతోంది.

మానవ శరీరంలోనే వున్న శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహా సరస్వతి, శ్రీ మహా కాళీ శక్తుల ద్వారా ఆ దేవియే అంతర్గతంగా మనకు అన్ని విధాలా రక్షణ కల్పిస్తోంది. ''యాదేవి సర్వ భూతేషు'' అంటే ఆమెయే అన్ని ప్రాణులలోనూ వుంది.

ప్రత్యేకించి దేవి నవరాత్రులలో దేవీ మహాత్మ్యంలో వివరించిన సప్తశతీ శ్లోకాలలో దేవీసూక్తం తప్పక చదవాలి. దానిలో ఒక విశిష్టత వుంది. ఉదాహరణకు

''యాదేవి సర్వ భూతేషు శాంతి రూపేణ సంస్థితా''

నమస్తస్యై, నమస్తస్యై, నమస్తస్యై, నమోనమః''

అంటే దేవి మనుష్యులలో శాంతి రూపంలో వుంటుందని. ఆమె మన లోపల, బాహ్య పరంగాను శాంతిని ప్రసాదించింది. ఆమె అనుగ్రహించిన ఆ శాంతిని మనం సాధించాలి. ఆస్వాదించాలి. అలా మనం వుండగలుగుతున్నామా? లేదా? అని మనం పరిశీలన చేసుకోవాలి.

మరొకటి – **యాదేవి సర్వ భూతేషు ప్రీతి రూపేణా సంస్థితా ...''** ప్రీతి అంటే ప్రేమించే గుణం. ప్రేమించే గుణం మానవులకు అనుగ్రహించ బడింది. ప్రేమంటే మంగళకరమైన, ధర్మబద్ధమైన, ఏ కోరిక, ఏ కామం, అసూయలు లేకుండా, ఏ ప్రతిఫలం ఆశించకుండా ఇతరులను ప్రేమతో చూడటం.

కానీ మానవులలో పేరుకు పోయి ఉన్న అసూయ అనే పనికిమాలిన గుణం వలన ప్రేమించే గుణానికి విరుద్ధంగా ప్రవర్తించడం వలననే దేవికి ఆగ్రహం తెప్పిస్తున్నాం. సమస్యలు కోరి తెచ్చుకుంటున్నాం.

అలాగే –**''యాదేవి సర్వ భూతేషు క్షమా రూపేణా సంస్థిత ..''** అని చెప్పబడింది. క్షమాగుణం అంటే ఇతరుల తప్పులను మన్నించడం. ఆ క్షమించడం మీ హృదయం నుండి రావాలి. ఎవరో మీ పట్ల అమర్యాదగా, అసభ్యంగా, క్రూరంగా ప్రవర్తిస్తారు లేదా వారి స్వలాభం కోసం మిమ్మల్ని ఉపయోగించుకుంటారు. అయితే దేవి మనలో స్థిరపరచిన ఆ క్షమాశక్తిని మనం ఉపయోగిస్తున్నామా ? లేదా? అనేది ఆత్మపరిశీలన చేసుకోవాలి.


''యా దేవీ సర్వ భూతేషు: నిద్రారూపేణాసంస్థితా .. '' మీరు అలసిపోయినప్పుడు, నిద్ర పోలేనప్పుడు ఆమె మీకు నిద్రను ప్రసాదిస్తుంది. మీకు సేద తీరుస్తుంది. ఆమెకు మిమ్మల్ని విశ్రాంతి పరిచే శక్తి వుంది. ఇదంతా మనలోని నాడీ వ్యవస్థ ద్వారా ఆమె చేయిస్తుంది.

''యాదేవీ సర్వ భూతేషు భ్రాంతి రూపేణా సంస్థితా ...'' ఆమె మిమ్మల్ని మాయలో పడేస్తుంది. ఎందుకంటే వారలా భ్రాంతిలో పడితే గాని ఆమె పిల్లలమైన మనం ఆమె గురించి ఒక్కొక్కసారి అర్థం చేసుకోలేము. స్త్రీలకు, పురుషులకు ఈ మాయా, ఈ భ్రాంతి రకరకాలుగా కలగజేస్తుంది.

మరొక శక్తి. **''యాదేవీ సర్వ భూతేషు లజ్జా రూపేణా సంస్థితా ...''** అని. లజ్జ అంటే సిగ్గు కాదు. మీ శరీరం గురించిన ఒక విధమైన అవమానం. మనకు భగవంతుడు చక్కని శరీరాన్ని ప్రసాదించాడు. స్త్రీలయినా, పురుషులయినామనం మన కళను ఉపయోగించి దానిని సందర్భానికి తగినట్లుగా చక్కటి వస్త్ర ధారణతో అలంకరించుకోవాలి.



''యాదేవీ సర్వ భూతేషు క్షుధా రూపేణా సంస్థితా ...'' మనకు ఆకలిని ప్రసాదించేది కూడా ఆ దేవియే. మనం ఆహారాన్ని తీసుకోవాలి. ఈ రోజుల్లో సన్నగా ఉండటం ఒక ఫ్యాషన్ అయిపోయింది. లేక మరేదైనా కారణాల వలన మీరు తినవలసినంత ఆహారం తినడం లేదు. ప్రత్యేకించి శక్తి స్వరూపిణులైన స్త్రీలు ఆహారం చాలా తక్కువగా తీసుకుంటున్నారు. దీనివలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. మీ జీవిత ధ్యేయం కేవలం శరీరం గురించి జాగ్రత్త తీసుకోవడమే కాదు. ఆత్మ గురించి జాగ్రత్త పడడం, ఆత్మసాక్షాత్కారం పొంది ఆత్మ స్వరూపులుగా వ్యక్తీకరింపబడడమే మీ ధ్యేయం కావాలి.



మీరు దేవీ సూక్తం పూర్తిగా చదవండి. దేవి ప్రసాదించిన ఈ గుణాలన్నీ మీలో అంతర్గతంగా ఉన్నాయా? లేవా? అని మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి.

ఈ దేవీ నవరాత్రులలో దేవీసూక్తం, దేవీ అథర్వశీర్షం, అర్గళా స్తోత్రం, మహిషాసుర మర్దిని స్తోత్రం, మన శరీరంలోనూ, సూక్ష్మ శరీరంలోని అంగాం గాలలో ఉంటూ మనల్ని సంరక్షిస్తూ ఉన్న ఎందరో దేవీ దేవతలను ఆరాధించే దేవీ కవచం లాంటి ఎన్నో దేవిని ప్రసన్నం చేసుకునే సంస్కృత శ్లోకాలు, స్తుతులు ఉన్నాయి. వాటిని కేవలం ఏదో మొక్కుబడిగా కాకుండా వాటి భావార్థం తెలుసుకుని చదవడం చాలా మంచిది.

ప్రస్తుత పరిస్థితులలో చాలామంది ఆమె ప్రసాదించిన ఈ ధర్మాలను ఏవేవో కారణాలు చెప్పుకుని ఆచరించడం మానుకున్నారు. అందు చేత వ్యక్తిగతపరంగా కుటుంబ పరంగా, సామాజిక పరంగా ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని గ్రహించాలి.

వీటిని మీ కుండలినీ జాగృతి ద్వారా, ఆధ్యాత్మిక ఉన్నతి ద్వారా మీరు తిరిగి జాగృత పరచుకోవాలి. ఈ ప్రపంచాన్ని కలియుగ ధర్మం ప్రభావాల నుండి రక్షించాలనుకుంటే అది కేవలం మీ ఆధ్యాత్మిక ఉన్నతి ద్వారానే సాధ్యమవుతుంది. మనలోనే నిక్షిప్తమై వున్న కుండలినీ శక్తి జాగృతమై సహస్రారం దగ్గర ఛేదించుకుని వచ్చి బాహ్యంగా వున్న పరమాత్ముని పరమ చైతన్య శక్తితో అనుసంధానం కావడమే ఆత్మసాక్షాత్కారం.



పూజ్య శ్రీ మాతాజీ నిర్మలాదేవి ఆవిష్కరించిన సహజ యోగా ధ్యానసాధన ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఎందరో సాధకులు ఈ నవరాత్రి పర్వదినాలు ఎంతో ఘనంగా జరుపుకుంటారు.

– డాక్టర్ పి.రాకేష్
(పరమ పూజ్య శ్రీ మాతాజీ నిర్మలాదేవి ప్రవచనాల ఆధారంగా)

ఆలయంలో ద్వార పాలకులెందుకు?



ఆలయద్వారం అనంతశక్తికేంద్రం అయితే ఆ శక్తిని కాపాడేవారు ఈ ద్వారపాలకులు. వీరినే ప్రతీహారులు అని కూడా అంటారు. ద్వారపాలకులు లోపలి దైవానికి ప్రతినిధులు. ఆలయంలోకి ప్రవేశించేవారెవరైనా వీరి అనుమతి కోరి వెళ్లవలసిందే. ద్వారపాలకులు ఆలయద్వారానికి కుడి ఎడమలలో ఇరువైపులా నాలుగు చేతులతో, ఆయుధాలను ధరించి నిలబడి ఉంటారు. భక్తులకు వీరిని చూస్తే సాధారణంగానే కాస్త భయం కలుగుతుంది. ఎందుకంటే ద్వారపాలకులు కోరపళ్లతో, తీక్షణమైన చూపులతో ఉంటారు. దీనికి కారణం ఏంటంటే భగవంతుని దర్శించడానికి వెళ్లే మనం చాలా జాగ్రత్తగా, మనస్సు ఇతరమైన ఆలోచనలు చేయకుండా, ఒళ్ళు దగ్గర పెట్టుకొని భయభక్తులతో స్వామిసన్నిధికి చేరుకోవాలి. దానికి ద్వారపాలకులు మనకు మార్గదర్శనం చేస్తారు. ద్వారపాలకులు సాధారణంగా గదను లేదా దండాన్ని నిలబెట్టి రెండు కాళ్లను కత్తెర వలె ఉంచి, పరహస్తాలలో అంటే వెనుక చేతులతో శివాలయంలో త్రిశూలం, డమరుకాన్నీ, విష్ణ్వాలయంలో శంఖం, చక్రం ధరించి నిజహస్తాలతో సూచీముద్ర, తర్జనీముద్ర, విస్మయహస్తం ఇలా ఏదోకటి చూపుతూ ఉంటారు. చూపుడువేలుతో స్వామిని చూపుతూ 'ఆయనను శరణు వేడండి. కష్టాలనుంచి గట్టెక్కే మార్గం ఆయనే చూపుతాడు' అనేలా కనిపించే ముద్రను సూచీముద్ర లేక సూచీహస్తం అంటారు.

'నీవు అడుగుపెట్టిన చోటు భగవత్ సన్నిధానం. ఈ స్వామి మహిమను, క్షేత్ర మహిమను గుర్తెరిగి మసలుకోండి. తప్పులు చేసి ఆయన ఆగ్రహాన్ని పొందవద్ద'ని చూపుడువేలు నిటారుగా ఉంచి భయపెట్టినట్లుండేది తర్జనీ హస్తం. చేసే ప్రతి పనిలోనూ భగవంతుని దర్శించే పని ఒక్కటి చేస్తే చాలు ఇక అంతా ఆయనే చూసుకుంటాడు. మరేం భయమక్కర్లేదు' అనే తత్త్వం కూడా ఈ తర్జనీముద్ర అంతరం.

'ఈ స్వామి మహిమను వర్ణించడం ఎవరితరం? అనంతమైన స్వామి కరుణను పొందినవారెందరో! దానికీ అంతులేదు. గట్టిగా కొలిస్తే మీరూ పరమపదం పొందగలరు. ప్రయత్నించి చూడండి! 'లోపలి దేవుని నమ్మి చెడిపోయిన వారెవరూ లేరు. మీరూ ప్రయత్నించండి' అన్నట్లు హస్తాన్ని తన లోపలివైపుకు తిప్పుకుని ఉండేది విస్మయహస్తం. భయాన్ని గొలిపే వారి క్రూరమైన చూపులే భగవంతుని అభయాన్ని మనకందించేలా చేస్తాయి. వారు చేతితో చూపే ముద్రలే మనల్ని దైవసన్నిధికి చేర్చుతాయి. కనుక ప్రతి భక్తుడూ వారి దర్శనం చేసుకుని వారి అనుమతి పొంది భగవద్దర్శనం చేసుకుంటే ఎన్నో రెట్లు శుభఫలితాలు పొందవచ్చు.

– కందుకూరి వేంకట సత్యబ్రహ్మాచార్య
ఆగమ, శిల్పశాస్త్ర పండితులు

● బౌద్ధవాణి


మరుగున పడేసినంత మాత్రాన...

పూర్వం హిమాలయ ప్రాంతంలో మణిశిలలతో నిండిన ఒక ప్రదేశం ఉండేది. అక్కడ ఉన్న ఒక కొండగుహలో దాదాపు ముప్పై సూకరాలు జీవిస్తూ ఉండేవి. ఆ చుట్టుపక్కల దొరికే దుంపల్ని ముట్టెతో తవ్వుకొని తిని జీవించేవి.

కొంతకాలం పాటు అక్కడ ఎలాంటి భయం లేకుండా బతికాయి.

కొన్నాళ్ల తర్వాత... ఒక సింహం వచ్చి ఆ పర్వతం మీద తిరుగుతూ ఉండేది. అది ఆ గుహమీదికి గాని, దగ్గరకు కానీ వచ్చినప్పుడు ఆ మణిశిలమీద దాని రూపం ప్రతిఫలించేది. దాంతో అది మరింత పెద్దగా కనిపించేది. ఆ సింహాన్ని చూసి సూకరాలకి భయం పుట్టి, గజగజలాడేవి. గుహదాటి బైటకు వచ్చేవి కావు. అలా అవి రోజురోజుకూ భయం పెంచుకుంటూ, తిండి తినక బక్కచిక్కి పోయాయి.

అప్పుడు వాటిలో కొన్ని సూకరాలు ఇలా అన్నాయి...



''అయ్యో! మనకు ఏమిటి ఈ సింహపు దడుపు? అది కనిపించితేనే వణుకు పుట్టిస్తుంది. దానికి కారణం ఈ మణిశిలే. లేని దాన్ని మరింత పెద్దగా చూపుతుంది. కాబట్టి మనం బయటకు పోయి, బురద పులుము కొని వద్దాం. ఆ బురదను ఈ మణిశిల గుహగోడలకు పూద్దాం. అప్పుడు అది మనకు కనపడదు''అన్నాయి. 'సరే' అని సూకరాలన్నీ చెరువు గట్టుకు పోయి, ఇసుక మట్టిలో పొర్లాడి గుహ దగ్గరకు వచ్చి గుహ గోడలకి రుద్దడం మొదలు పెట్టాయి. సూకరాల శరీరాలకంటిన ఇసుక రేణువులకు, వాటి వెంట్రుకల రాపిడికి శిలలు మరింత ప్రకాశమానమయ్యాయి. గోడలకు మకిలి అంటకపోగా మరింతగా మెరిశాయి.

బుద్ధుడు ఈ కథ చెప్పి– ''మనం అనవసరంగా మంచివారిపై లేనిపోనివి కల్పించి చెబితే నిజం తెలిశాక వారి గుణగణాలు మరింత ప్రకాశిస్తాయి కానీ, వారికెలాంటి అపఖ్యాతీ కలగదు''అని ప్రబోధించాడు.

– డా. బొర్రా గోవర్ధన్

● సువార్త

ఆవగింజంత విశ్వాసం.. అద్భుత విజయాలు

కండ బలంతోనే బతికేటట్లయితే, దేవుడు సృష్టించిన ఈ విశాల విశ్వంలో ఈగలు, దోమల్లాంటి అల్ప జీవులకు అసలు తావుండేది కాదు. ఏలా లోయలో ఫిలిష్తీయులతో భీకర యుద్ధం జరుగుతుంటే, ఇశ్రాయేలీయుల సైనికులైన తన ముగ్గురు అన్నల క్షేమ సమాచారం తెలుసుకోవడానికి దావీదు యుద్ధభూమికి వెళ్ళాడు. అక్కడ ఫిలిస్తీయుడైన గొల్యాతు అనే మహాబలుడు ప్రతిరోజూ తన కండలు ప్రదర్శిస్తూ, ధైర్యముంటే ఒక్కొక్కరుగా వచ్చి తనతో తలపడమంటూ తొడలు కొట్టి సవాలు చెయ్యడం, ఇశ్రాయేలీయులంతా అతనికి జడిసి గుడారాల్లో దాక్కోవడం దావీదు చూశాడు. గొల్యాతు అనే వాడి రూపంలో 'భయం' రాజ్యమేలుతున్న యుద్ధ భూమిలో, యుద్ధం జరగకుండానే విజేతలెవరో నిర్ణయమైంది. విశ్వాసులుగా నిర్భయంగా జీవించాల్సిన, రోషంతో యుద్ధం గెలవాల్సిన ఇశ్రాయేలీయులు తమ విజయం పైన, ప్రాణాలపైన ఆశలొదిలేశారు, దేవుణ్ణి కూడా వదిలేశారు, వాళ్ళ రాజైన సౌలయితే, అంతా వదిలేసి గడగడలాడుతూ కూర్చున్నాడు. ఆ స్థితిలో దావీదు యుద్ధరంగ ప్రవేశం చేసి, గొల్యాతుతో తాను యుద్ధం చేస్తానన్నాడు. బక్కగా, పీలగా, ఇంకా లేత ప్రాయంలో ఉన్న దావీదు ఏ విధంగానూ గొల్యాతుకు సమ ఉజ్జీ కాదనుకున్నారంతా. అయితే తనతో దేవుడున్నాడన్న కొండంత విశ్వాసంతో, దావీదు అందరి అంచనాలను ముఖ్యంగా శత్రువుల అంచనాలను తలకిందులు చేస్తూ, వడిశెల రాయితో గొల్యాతు ను మట్టికరిపించి అతని కత్తితోనే అతని శిరచ్ఛేదనం చేశాడు, దేవుని ప్రజలకు అలా గొప్ప విజయాన్ని అనూహ్యంగా సాధించి పెట్టాడు.



దేవుడెంత శక్తిమంతుడో, గొప్పవాడో ఇశ్రాయేలీయులందరికీ తమ పూర్వీకులు చెప్పిన విషయాల ద్వారా సైద్ధాంతికంగా తెలిసినా, దేవుని బాహుబలం తమను కూడా నాటి యుద్ధంలో గెలిపిస్తుందన్న 'ఆచరణాత్మక విశ్వాసం' లోకి వారు ఎదగలేకపోయారు. అయితే దేవుడు తనతో ఉండగా శత్రువుల కండలు, మారణాయుధాలు, పెడబొబ్బలు వీటన్నింటికీ అతీతమైన విజయం తన సొంతమని నమ్మిన 'ఆచరణాత్మక సజీవ విశ్వాసం'తో దావీదు యుద్ధాన్ని గెలిపించాడు. కేవలం ఆవగింజంత విశ్వాసంతో అత్యద్భుత కార్యాలు చెయ్యొచ్చని యేసుప్రభువు బోధించాడు. ఆవగింజ నలుసంతే ఉండొచ్చు కాని అది ఒక విత్తనం కనుక అందులో జీవం ఉంటుంది. నేలలో పడ్డ నలుసులో వెయ్యేళ్ళయినా మార్పు రాదు కాని నేలలో పడ్డ ఒక 'ఆవగింజ' అతి చిన్నదే అయినా, కొన్నిరోజుల్లోనే మట్టిపెళ్ళల్ని, రాతికుప్పల్ని పెకిలించుకొని పైకొచ్చి మొక్కగా ఎదుగుతుంది. ఆవగింజలో, ఆ మాటకొస్తే ప్రతి విశ్వాసిలో దేవుడు నిక్షిప్తం చేసిన కార్యసాధక మహాశక్తి ఇది. ఆవగింజలోని ఈ శక్తి దేవుడిచ్చే తేమ, సూర్యరశ్మితో అంకురించినట్టే, దేవుని సహవాసం, ప్రేమ, సాయం తోడైన విశ్వాసంతో మహాద్భుతాలు జరుగుతాయన్నది బైబిల్ చెప్పే గొప్పసత్యం.

భయం నీడలాంటిది. సూర్యుడు వెనకుంటే నీడ మన ముందుండి భయపెడుతుంది. దేవుడు మన ముందుంటే భయం అనే మన నీడ మన వెనక్కి పారిపోతుంది. కండబలంతో కాక, దేవుని పట్ల విశ్వాసమనే ఆయుధంతోనే వాటిపై విజయం సాధించగలమన్నది ఈ దావీదు ఉదంతం తెలిపే వెలలేని ఆత్మీయ పాఠం.

– సంజేశ్ అలెగ్జాండర్

భక్తి మార్గాలు

భక్తి ఒక పవిత్రమైన భావన. మనుషులలో భక్తి భావన కలవారిని భక్తులు అంటారు. భగవంతుని పొందడానికి భాగవతంలో నవవిధభక్తి మార్గాలు అంటే 9 రకాలైన భక్తి మార్గాలు చెప్పబడ్డాయి. ఇందుకు ప్రామాణిక శ్లోకం భాగవతంలో ఉంది. ఆ శ్లోకం:

శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాద సేవనం అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మ నివేదనం

1. **శ్రవణం:** భగవంతుని గూర్చిన గాథలు, భజనలు, కీర్తనలు వినడాన్ని శ్రవణం అంటారు. **ఉదా:** హరికథ శ్రోతలు, ధర్మరాజు, జనమేజయుడు, శౌనకాది మునులు.
2. **కీర్తనం:** భగవంతుని గుణగణాలను కీర్తించటాన్ని కీర్తనం అంటారు. **ఉదా:** రామదాసు, దాసగణు, అన్నమయ్య, త్యాగరాజు, తులసీదాసు, మీరాబాయి – మరెందరో భక్త గాయకులు.
3. **స్మరణం** భగవంతుని స్మరించడాన్ని స్మరణం అంటారు. **ఉదా:** నిత్యం ధ్యానం చేసే కోట్లాది భక్తులు.
4. **పాదసేవ:** దేవుని పాదాలకు పూజ చేయటాన్ని పాదసేవ అంటారు.



5. **అర్చనం:** గుడిలోగాని, ఇంటిలోగాని, హృదయంలో గాని విధివిధానాలతో అర్చించడాన్ని అర్చనం అంటారు.
6. **వందనం:** ప్రణామం, నమస్కరించడాన్ని వందనం చేయడం అంటారు.
7. **దాస్యం:** భగవంతునకు దాసుడవటాన్ని దాస్యం అంటారు. **ఉదా:** హనుమంతుడు, రామదాసు
8. **సఖ్యం:** భగవంతుడిపట్ల స్నేహభావంతో మెలుగుతూ, ఒక స్నేహితుడిలా ఆయనకు దగ్గరగా మసలుకోవడం. **ఉదా:** అర్జునుడు
9. **ఆత్మనివేదనం:** తనను పూర్తిగా దేవునకు సమర్పించుకోవడాన్ని ఆత్మనివేదనం అంటారు.

● ఇస్లాం వెలుగు

పారాయణతో మలినాలు మాయం

ఒక ఊరిలో ఓ ధార్మిక గురువు ఓ పురాతన మస్జిదులో ప్రవచనం చేస్తూ ఉండేవారు. ఒకరోజు ఒక యువకుడు గురువు దగ్గరికి వెళ్ళి,'అయ్యా..! ఖురాన్ పారాయణ వల్ల హృదయానికి పట్టిన తుప్పు వదిలి పోతుంది. అని చెబుతారు గదా..! అది ఎలా సాధ్యం?' అని సందేహం వెలిబుచ్చాడు.

దానికి ఆ గురువు, 'అదిగో అక్కడొక బిందె ఉంది. అది తీసుకెళ్ళి, కోనేటిలో నీళ్ళు ముంచుకురా..' అన్నాడు.'నేనేదో ధార్మిక సందేహం తీర్చుకుందామని వస్తే.. పని చెప్పాడేమిటి.. ఈ గురువుగారు...' అనుకుంటూనే, బయటికి వెళ్ళాడు. తీరా చూస్తే అందులో బొగ్గులున్నాయి. అదే విషయం గురువుగారికి చెప్పాడు. 'అవి పారబోసి నీళ్ళు తీసుకురా...' అన్నారు గురువుగారు.

ఆ యువకుడు బిందె తీసుకు వెళ్ళి, నీళ్ళు ముంచుకొని వచ్చాడు. కాని దానికి చిల్లి ఉండడం వల్ల నీళ్ళన్నీ దారిలోనే కారిపొయ్యాయి. గురువుగారి దగ్గరికొచ్చేసరికి ఖాళీ బిందె మిగిలింది. గురువుగారు మళ్ళీ నింపుకు రమ్మన్నారు. మళ్ళీ అదే పరిస్థితి. ఈ విధంగా నాలుగైదుసార్లు తిరిగిన తరువాత, గురువుగారు ఇలా చేయడంలో ఏదో మర్మం ఉండి ఉంటుందని గ్రహించిన యువకుడు, ఇక లాభం లేదనుకుని.. 'అసలు విషయం ఏమిటో చెప్పండి.' అని వినయంగా ఆయన ముందు కూర్చున్నాడు.

గురువుగారు చిన్నగా నవ్వి, 'బాబూ.. గమనించావా..? నువ్వు బిందె తీసుకు వెళ్ళినప్పుడు, అది మసి కొట్టుకొని ఉంది. అవునా..?' అన్నారు. 'అవును' అన్నాడు యువకుడు. 'మరి ఇప్పుడెలా ఉందో చూడు.' అన్నారు. 'బొగ్గుల మసంతా పోయి శుభ్రంగా తయారైంది.' అన్నాడా యువకుడు.



'శుభ్రత నీటికి ఉన్న గుణ ప్రభావం. నీరు అందులో ఆగకపోయినా, అది మసిని శుభ్రం చేసింది. ఒకటికి నాలుగుసార్లు నువ్వు అలా చేయడం వల్ల కొద్ది కొద్దిగా శుభ్రమవుతూ, చివరికి పూర్తిగా లేకుండానే పోయింది. అలాగే ఖురాన్ కూడా పఠిస్తూ ఉంటే, దాని గుణ ప్రభావం కారణంగా మనసులోని మాలిన్యమంతా కొట్టుకుపోయి హృదయం నిర్మలంగా తయారవుతుంది. మంచిని ప్రేమించడం, చెడులకు దూరంగా ఉండడం, సాటివారికి మేలు చేయడం, సమాజ సంక్షేమం కోసం కృషి చేయడం లాంటి మానవీయ గుణాలు జనిస్తాయి' అన్నారు గురువు.

– ముహమ్మద్ ఉస్మాన్ ఖాన్

బిజినెస్ రీల్

పాలీ మెడిక్యూర్ గూటికి సిటీఫ్ గ్రూప్

- 100 శాతం వాటా కొనుగోలు
- డీల్ విలువ రూ. 324 కోట్లు



న్యూఢిల్లీ: మెడికల్ పరికరాల తయారీ కంపెనీ పాలీ మెడిక్యూర్ ఇటాలియన్ కంపెనీ సిటీఫ్ గ్రూప్‌ను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయనున్నట్లు పేర్కొంది. ఇందుకు తప్పనిసరి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. 3.1 కోట్ల యూరోల(రూ. 324 కోట్లు) ఎంటర్‌ప్రైజ్ విలువలో సిటీఫ్‌లో 100 శాతం వాటాను సొంతం చేసుకోనున్నట్లు తెలియజేసింది. తద్వారా సిటీఫ్ ఎస్ఆర్ఎల్‌సహా.. యూఎస్ఏ, మెక్సికోలలోని అనుబంధ సంస్థలను సైతం చేజిక్కించుకోనున్నట్లు పేర్కొంది. వెరసి మెడిస్ట్రీమ్ ఎస్ఏ(గ్రూప్)లో 100 శాతం వాటాను కొనుగోలు చేయనున్నట్లు వివరించింది. సిటీఫ్ ప్రధానంగా ఆర్థోపెడిక్ సంబంధిత పరికరాల తయారీలో ప్రత్యేకతను కలిగి ఉన్నట్లు వెల్లడించింది. 25 దేశాలలో ప్రొడక్టులను పంపిణీ చేస్తున్నట్లు తెలియజేసింది. దీంతో ఆర్థోపెడిక్ విభాగంలో ప్రపంచవ్యాప్తంగా కార్యకలాపాలు విస్తరించేందుకు వీలు చిక్కనున్నట్లు తెలియజేసింది.

బజాజ్ ఎలక్ట్రికల్స్ చేతికి మర్ఫీ రిచర్డ్స్

బ్రాండ్ హక్కుల విలువ రూ. 146 కోట్లు

BAJAJ
Bajaj Electricals Ltd.
Inspiring Trust
morphy richards

న్యూఢిల్లీ: హోమ్ అప్లయెన్సెస్ తయారీ దిగ్గజం బజాజ్ ఎలక్ట్రికల్స్.. భారత్ సహా పొరుగు దేశాలలో మర్ఫీ రిచర్డ్స్ బ్రాండ్‌మేథో సంపత్తి(ఐపీ) హక్కులను సొంతం చేసుకోనుంది. ఐర్లాండ్ కంపెనీ గ్లెన్ డింప్లెక్స్ గ్రూప్ సంస్థ గ్లెన్ ఎలక్ట్రిక్ నుంచి ఐపీ హక్కులను కొనుగోలు చేయనున్నట్లు బజాజ్ ఎలక్ట్రికల్స్ తాజాగా పేర్కొంది. ఇందుకు రూ. 146 కోట్లు వెచ్చించేందుకు కంపెనీ బోర్డు అనుమతించినట్లు వెల్లడించింది. దీంతో భారత్‌తోపాటు.. నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులలో మర్ఫీ రిచర్డ్స్ బ్రాండ్ హక్కులను పొందనున్నట్లు తెలియజేసింది. కాగా.. ఇంతక్రితం 2022 మార్చిలో మర్ఫీ రిచర్డ్స్‌తో ట్రేడ్‌మార్క్ ఒప్పందాన్ని మరో 15ఏళ్లకు పొడిగించింది. 2022 జూలై1 నుంచి అమల్లోకి వచ్చేలా ఒప్పందం కుదిరింది.

ఈ వార్తల నేపథ్యంలో బజాజ్ ఎలక్ట్రికల్స్ షేరు బీఎస్ఈలో 2.5% ఎగసి రూ. 591 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 13% జంప్‌చేసి గరిష్టంగా రూ. 654కు చేరింది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

25-9-2025

విశాఖ	530-00
చిత్తూరు	578-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	540-00
విజయవాడ	550-00
రిటైల్ ధర (డజను)	72.00
హైదరాబాద్	540-00
వరంగల్	542-00
రిటైల్ ధర	6.00

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
POWERGRID	293.45	1.68
HINDUNILVR	2,556.60	1.36
NTPC	347.5	1.31
MARUTI	16,254.00	0.98
JSWSTEEL	1,149.00	0.93

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
TATAMOTORS	683	-2.62
BEL	395.7	-2.16
JIOFIN	306.25	-2.02
ADANIENT	2,624.00	-1.96
WIPRO	244.88	-1.9

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	7,804
ఎన్ఎస్ఈ	94,298
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	1,90,324
ఎఫ్ఐఐ	- 2,426
డీఐఐ	+ 1,212

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	65.53	$ 63.41
బ్రెంట్	66.85	$ 67.63

కార్పొరేట్లకూ దసరా జోష్!

- కొత్త ఉత్పత్తుల ఆవిష్కరణలు
- థీమ్డ్ ప్రచార కార్యక్రమాలు
- వినియోగదారులకు చేరువ అయ్యే ప్రయత్నం
- విక్రయాలు పెంచుకునేందుకు వినూత్నబాట



కోల్‌కతా: దసరా నవరాత్రి వేడుకలను కంపెనీలు మార్కెటింగ్ మంత్రంగా ఉపయోగించుకుంటున్నాయి. ఈ సందర్భంగా కొత్త ఉత్పత్తులను ఆవిష్కరిస్తూ, వినియోగదారులకు మరింత దగ్గరయ్యే దిశగా మార్కెటింగ్ వ్యూహాలు అమలు చేస్తున్నాయి. ముఖ్యంగా దుర్గా పూజలను పెద్ద ఎత్తున నిర్వహించే పశ్చిమబెంగాల్ వంటి ప్రాంతాల్లో థీమ్డ్ ప్రచార కార్యక్రమాలను చేపడుతున్నాయి. టీపొడి, వ్యక్తిగత సంరక్షణ నుంచి ఫ్యాషన్, పాదరక్షలు, లైటింగ్, సాంకేతికత వరకు.. బ్రాండ్లు వినియోగదారుల దృష్టిని ఆకర్షించేందుకు ఆవిష్కరణలకు సంప్రదాయాన్ని జోడిస్తున్నాయి. పండుగల రోజుల్లో షాపింగ్‌కు వినియోగదారులు ప్రాధాన్యం ఇస్తుంటారు. అందులోనూ దసరా రోజుల్లో ఖరీదైన కొనుగోళ్లు ఎక్కువగా నమోదవుతుంటాయి. ఈ సమయంలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలతో విక్రయాలను పెంచుకోవడమే కాకుండా, వినియోగదారులతో దీర్ఘకాల భావోద్వేగ బంధాన్ని ఏర్పాటు చేసుకునేందుకు కంపెనీలు చూస్తుంటాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ''పండుగ కార్యక్రమాలు బ్రాండ్ల నిర్మాణానికి కీలకం. వినియోగదారుల సెంటిమెంట్ గరిష్ట స్థాయికి చేరిన తరుణంలో వారితో అనుబంధానికి వీలు కల్పిస్తాయి''అని పర్సనల్‌కేర్ బ్రాండ్ జోయ్ సీఎంవో పౌలోమీ రాయ్ తెలిపారు. మింత్రా జబాంగ్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ప్రీమియం ఎత్నిక్ వేర్ లేబుల్ 'సౌరాగ్య'ను మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీతో కలసి రూపొందించింది. సౌరవ్ విజన్ అయిన అసలైన బెంగాలీ ఫ్యాషన్ ఈ భాగస్వామ్యానికి మూలమని మింత్రా అధికార ప్రతినిధి చెప్పారు. దీంతో సౌరవ్ గంగూలీ ఫ్యాషన్ ప్రపంచంలోకి అడుగుపెట్టినట్టయిందన్నారు.

ఇమామీ గోధుమ పిండి

దసరా ముందు గోధుమ పిండి బ్రాండ్‌ను విడుదల చేయడం ద్వారా ఇమామీ అగ్రోటెక్ స్టేపుల్స్ వ్యాపారంలోకి అడుగుపెట్టింది. తన చెక్కీ ఫ్రెష్ ఆటా పిండితో రూపొందించిన దుర్గామాత విగ్రహాన్ని ప్రదర్శించడం గమనార్హం. పశ్చిమబెంగాల్ కళ, సంస్కృతిని ప్రతిబింబిస్తూ టాటా టీ కంపెనీ టాటా టీ గోల్డ్ బ్రాండ్ ప్రచారాన్ని చేపట్టింది. ఐదుగురు బెంగాలీ కళాకారులు రూపొందించిన డిజైన్లతో లిమిటెడ్ ఎడిషన్ టాటా టీ గోల్డ్‌ను విడుదల చేసింది. ఈ డిజైన్లు దుర్గా పూజల ప్రత్యేకతను చాటుతున్నాయి. ఏడబ్ల్యూఎల్ అగ్రి బిజినెస్ సైతం దసరా సందర్భంగా తన ఫార్చ్యూన్ బ్రాండ్‌ను మరింత బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారించింది. సంప్రదాయ వేడుకలు, సంబరాల్లో పాలు పంచుకునేందుకు పండుగలు అవకాశం కల్పిస్తాయని కంపెనీ సేల్స్ జాయింట్ ప్రెసిడెంట్ ముకేశ్ మిశ్రా తెలిపారు. కొత్త ఉత్పత్తులు, ప్రచారాలతో తమ విక్రయాలు పెంచుకోవడమే కాకుండా, వినియోదారులకు చేరువ అయ్యేందుకు ఈ సీజన్‌ను ఒక చక్కని అవకాశంగా భావిస్తూ ముందుకు వెళుతున్నాయి.

అక్జో నోబెల్‌లో 5 శాతం వాటా విక్రయం

బ్లాక్ డీల్స్ విలువ రూ. 765 కోట్లు



న్యూఢిల్లీ: పెయింట్ల దిగ్గజం అక్జో నోబెల్ ఇండియాలో ఇంపీరియల్ కెమికల్స్ తాజాగా 5 శాతం వాటా విక్రయించింది. ఓపెన్ మార్కెట్ లావాదేవీల ద్వారా ఈ వాటాను ప్రమోటర్ సంస్థలలో ఒకటైన ఇంపీరియల్ దాదాపు రూ. 765 కోట్లకు అమ్మివేసింది. గోల్డ్‌మన్ శాక్స్, మోర్గాన్ స్టాన్లీ, సిటీగ్రూప్ గ్లోబల్ మార్కెట్స్, మారిషస్, సొసైటీ జనరాలి, నిప్పన్ ఇండియా ఎంఎఫ్, ఎడిల్‌వీజ్ లైఫ్ ఇన్సూరెన్స్ తదితరాలు అక్సో వాటాను కొనుగోలు చేశాయి. ఎన్ఎస్ఈ గణాంకాల ప్రకారం ఈ సంస్థలు బ్లాక్ డీల్స్ ద్వారా అక్జో నోబెల్ ఇండియాలో 5 శాతం వాటాకు సమానమైన 22.77 లక్షల షేర్లను ఉమ్మడిగా సొంతం చేసుకున్నాయి. ఇందుకు ఒక్కో షేరుకీ సగటున రూ. 3,358.80 ధరను చెల్లించాయి. దీంతో అక్జో నోబెల్ ఇండియాలో తాజాగా ఇంపీరియల్ కెమికల్స్ వాటా 50.46 శాతం నుంచి 45.46 శాతానికి దిగివచ్చింది.

ప్రమోటర్ సంస్థ వాటా విక్రయం నేపథ్యంలో అక్జో నోబెల్ ఇండియా షేరు ఎన్ఎస్ఈలో 0.2% బలపడి రూ. 3,400 వద్ద ముగిసింది.

ఇన్వెస్టర్ల నాడి మాకు తెలుసు

- పోటీ ధరలకే ఉత్పత్తులు అందిస్తాం
- ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ డిప్యూటీ సీఈవో



ముంబై: అసెట్ మేనేజ్‌మెంట్ విభాగంలో జియో బ్లాక్‌రాక్ మ్యూచువల్ ఫండ్ ప్రవేశించిన నేపథ్యంలో.. ఇన్వెస్టర్ల అవసరాలను తాము మెరుగ్గా అర్థం చేసుకోగలమని, పోటీ ధరలపైనే ఉత్పత్తులను అందించగలమని ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ ప్రకటించింది. కొత్త సంస్థల రాకతో మార్కెట్ మరింత విస్తరిస్తుందన్న అభిప్రాయాన్ని ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ జాయింట్ సీఈవో డీపీ సింగ్ వ్యక్తం చేశారు. దీంతో ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ సైతం లబ్ధి పొందుతుందన్నారు. ''వారు విజయవంతం కావాలనుకుంటారు. వారికి మంచి జరగాలని కోరుకుంటున్నాం. అదే సమయంలో మాకు అనుభవం ఉంది. ఇన్వెస్టర్ల స్పందన, నాడి మాకు తెలుసు. ఇవన్నీ కొత్త సంస్థకు తెలియాలంటే కొంత సమయం పడుతుంది''అని సింగ్ పేర్కొన్నారు. జియో బ్లాక్‌రాక్ మ్యూచువల్ ఫండ్ మొదటిసారి ఫ్లెక్సీక్యాప్ ఫండ్‌ను, కేవలం 0.50 శాతం ఎక్స్‌పెన్స్ రేషియోకి తీసుకురావడంపై ఎదురైన ప్రశ్నకు స్పందిస్తూ.. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ సైతం ఇదే మాదిరి లేదా ఇంతకంటే తక్కువ ధరపైనే ఆఫర్ చేస్తున్నట్టు చెప్పారు. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ పథకాల డైరెక్ట్ ప్లాన్లలో ఎక్స్‌పెన్స్ రేషియోని పరిశీలిస్తే ఇది తెలుస్తుందన్నారు.

మాగ్నం సిఫ్

స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (సిఫ్) విభాగంలో 'మాగ్నం సిఫ్' పేరుతో ఎస్‌బీఐ తొలి పథకాన్ని ప్రారంభించింది. ఇందులో కనీసం రూ.10 లక్షలు ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. కనీసం 15,000 మంది ఇన్వెస్టర్లు ఇందులో పెట్టుబడులు పెడతారని అంచనా వేస్తున్నట్టు సింగ్ తెలిపారు. రిటైర్మెంట్ తీసుకున్నవారు, దీర్ఘకాలం పాటు పెట్టుబడులు పెట్టే వారికి దీన్ని ఆఫర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. మాగ్నం సిఫ్ అక్టోబర్ 1న ప్రారంభం అవుతుందని, అదే నెల 15న ముగుస్తుందని తెలిపారు. కనీసం రెండేళ్ల పాటు పెట్టుబడులు కొనసాగిస్తే మెరుగైన రాబడులు వస్తాయన్నారు.

రూ.450 కోట్ల ప్రీమియం లక్ష్యం

- 2027 మార్చి నాటికి సాధిస్తాం
- గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ ఎండీ శ్రీనివాసన్



కోల్‌కతా: టీవీఎస్ గ్రూప్ వేణు శ్రీనివాసన్, ఇన్సూరెన్స్ వెటరన్ వి.జగన్నాథన్ ఏర్పాటు చేసిన గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ 2027 మార్చి నాటికి రూ.450 కోట్ల ప్రీమియం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు రూ.40 కోట్ల ప్రీమియం ఆదాయం నమోదు చేశామని, పూర్తి ఆర్థిక సంవత్సరానికి రూ.200 కోట్లుగా ఉండొచ్చని కంపెనీ ఎండీ, సీఈవో జి.శ్రీనివాసన్ ప్రకటించారు. ''పూర్తి రక్షణతో కూడిన మంచి ఉత్పత్తులను ఆఫర్ చేస్తూ, సులభతర క్లెయిమ్‌లు, ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రోత్సహించడం ద్వారా మార్కెట్ విస్తరణపై దృష్టి పెట్టాం. దేశంలో ఆరోగ్య సంరక్షణకు చేసే వ్యయంలో సగం మేర ఔట్ పేషెంట్ రూపంలోనే (ఓపీడీ) ఉంటోంది. కనుక గెలాక్సీ ఓపీడీ కవర్ ఈ అంతరాన్ని భర్తీ చేసేందుకు వీలుగా రూపొందించాం. నాలుగేళ్లలో బ్రేక్‌ఈవెన్ (లాభ, నష్టాల్లోని స్థితి)కు రావాలన్న లక్ష్యంతో ఉన్నాం'' అని చెప్పారు. గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రస్తుతం ఎనిమిది పాలసీలను, రెండు రైడర్లను ఆఫర్ చేస్తుండగా, మొదటి ఏడాది 700 క్లెయిమ్‌లను పరిష్కరించినట్టు తెలిపారు. ఎలాంటి ఫిర్యాదులు రాలేదన్నారు. క్లెయిమ్ పరిష్కారాలు సులభతరంగా ఉండేందుకు టెక్నాలజీని వినియోగిస్తున్నట్టు, ఇప్పటి వరకు 1.2 లక్షల మందికి కవరేజీ ఇచ్చినట్టు చెప్పారు. జీఎస్‌టీ రేట్లు తగ్గించడం వల్ల కస్టమర్లకు భారం తగ్గుతుందని, బీమా సంస్థలు తమ వంతుగా కొంత భారం భరించనున్నట్టు శ్రీనివాసన్ తెలిపారు. ఎనిమిది రాష్ట్రాల పరిధిలో 6,000 నెట్‌వర్క్ ఆస్పత్రులతో గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ సేవలు అందిస్తోంది.

తక్షణ ఉపశమన చర్యలు అవసరం

కేంద్ర ఆర్థిక మంత్రికి రత్నాభరణాల పరిశ్రమ వినతి



ముంబై: అమెరికా విధించిన 50 శాతం టారిఫ్‌లు తమపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయంటూ, ఈ తరుణంలో తక్షణ ఉపశమన చర్యలను ప్రకటించాలంటూ రత్నాభరణాల ఎగుమతి ప్రోత్సాహక మండలి (జీజేఈపీసీ) కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరింది. బుధవారం మంత్రితో జీజేఈపీసీ ప్రతినిధులు సమావేశమై తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. అమెరికాతో వాణిజ్య సంప్రదింపులను తిరిగి ప్రారంభించడం ప్రోత్సాహకరమంటూనే.. పరిశ్రమ నిలదొక్కుకోవడానికి తక్షణ ఉపశమన చర్యలు ప్రకటించాల్సిన అవసరాన్ని జీజేఈపీసీ ప్రతినిధి బృందం ప్రస్తావించింది. చర్చలు ఫలవంతం అయ్యేందుకు సమయం పడుతుందని, ఈ లోపు ఉపాధి అవకాశాలు కోల్పోకుండా చూసేందుకు మద్దతు చర్యలు అవసరమని గుర్తు చేసింది. ''ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)లోని యూనిట్లు రివర్స్ జాబ్ వర్క్ (ఎగుమతుల కోసం కాకుండా దేశీ తయారీదారులు, రిటైలర్ల కోసం ఉత్పత్తి చేయడం) చేపట్టేందుకు, దేశీ టారిఫ్‌ల కింద విక్రయాలకు అనుమతించాలని కోరాం. రుణాలపై మారటోరియం, మూలధన రుణాలపై వడ్డీ రాయితీ అందించడం వల్ల ఆర్థిక భారం తగ్గుతుందని తెలియజేశాం''అని జీజేఈపీసీ చైర్మన్ కిరీట్ భన్సాలీ తెలిపారు. ఈ చర్యలతో ఉద్యోగాలను, ఎగుమతిదారుల పోటీతత్వాన్ని కాపాడుకోవచ్చన్నారు.

యస్ బ్యాంక్‌లో ఎస్ఎంబీసీ వాటా అప్

తాజాగా 24.22 శాతానికి చేరిక

న్యూఢిల్లీ: జపనీస్ దిగ్గజం సుమితోమొ మిత్సుయి బ్యాంకింగ్ కార్పొరేషన్(ఎస్ఎంబీసీ) తాజాగా దేశీ సంస్థ యస్ బ్యాంక్‌లో 4.22 శాతం వాటా కొనుగోలు చేసింది. దీంతో యస్ బ్యాంక్‌లో వాటా 20 శాతం నుంచి 24.22 శాతానికి బలపడింది. ఆఫ్‌మార్కెట్ ద్వారా కార్లయిల్ గ్రూప్ నుంచి 132.39 కోట్ల షేర్లను ఎస్ఎంబీసీ సొంతం చేసుకున్నట్లు యస్ బ్యాంక్ వెల్లడించింది. వెరసి ప్రస్తుతం బ్యాంక్‌లో ఎస్ఎంబీసీ 759.51 కోట్ల షేర్లను కలిగి ఉన్నట్లు తెలియజేసింది. ఫలితంగా యస్ బ్యాంక్‌లో ఎస్ఎంబీసీ అతిపెద్ద వాటాదారుగా అవతరించింది. మరోపక్క పీఎస్‌యూ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ సైతం 10.8 శాతం వాటాతో కొనసాగుతోంది. కాగా.. 2020 మార్చి తదుపరి దేశీ రేటింగ్ ఏజెన్సీలు క్రిసిల్, ఇక్రా, ఇండియా రేటింగ్స్, కేర్.. గరిష్ట రేటింగ్ ఏఏమైనస్‌ను ఇచ్చినట్లు యస్ బ్యాంక్ పేర్కొంది. తాజా రేటింగ్స్ బ్యాంక్ మూలధన పటిష్టత, సుపరిపాలన, మెరుగుపడిన బిజినెస్ పనితీరును ప్రతిబింబిస్తున్నట్లు వివరించింది. గత వారం ఎస్‌బీఐ నుంచి యస్ బ్యాంక్‌లో 13.18% వాటాను ఎస్ఎంబీసీ కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఇందుకు రూ. 8,889 కోట్లు వెచ్చించింది. అంతేకాకుండా 7 ప్రయివేట్ బ్యాంకుల నుంచి మరో 6.82% వాటా సైతం సొంతం చేసుకున్న విషయం విదితమే.



జీఎస్‌టీఏటీని ప్రారంభించిన ఆర్థిక మంత్రి



న్యూఢిల్లీ: వ్యాపారవర్గాలు, ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ మధ్య వివాదాల సత్వర పరిష్కారానికి ఉపయోగపడేలా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా జీఎస్‌టీ అప్పీలేట్ ట్రిబ్యునల్ (జీఎస్‌టీఏటీ)ని ప్రారంభించారు. వ్యాపార సంస్థలు ఈ పోర్టల్‌లో తమ కేసులను ఫైల్ చేయొచ్చు. డిసెంబర్ నుంచి వాటిపై విచారణ ప్రారంభమవుతుంది. భారత్‌లో సంస్కరణలు పురోగమించే తీరుకు ఇది నిదర్శనంగా నిలుస్తుందని నిర్మలా సీతారామన్ చెప్పారు. మరింత మెరుగుపడాలన్న దృఢ సంకల్పాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. వివాదాల పరిష్కారానికి ఈ పోర్టల్‌ను ఉపయోగించుకోవాలని వ్యాపార సంఘాలకు ఆమె సూచించారు. అప్పీళ్ల ఫైలింగ్‌కి వ్యవధిని 2026 జూన్ 30 వరకు పొడిగించినట్లు వివరించారు.

భారత్‌లో జేబీటీ మారెల్ గ్లోబల్ ప్రొడక్షన్ సెంటర్



పుణె: ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ దిగ్గజం జేబీటీ మారెల్ భారత్‌లో తమ గ్లోబల్ ప్రొడక్షన్ సెంటర్ (జీపీసీ)ని ఏర్పాటు చేసింది. పుణెలో ప్రారంభించిన ఈ సెంటర్ .. భారత్, ఆసియా పసిఫిక్ మార్కెట్లలోని తమ కార్యకలాపాలకు అవసరమైన సొల్యూషన్స్‌ను అందిస్తుందని సంస్థ తెలిపింది. ఉత్పత్తి సామర్థ్యాలను పెంచుకునేందుకు, పర్యావరణహితమైన ఫుడ్ ప్రాసెసింగ్ విధానాలకు ఉపయోగపడే అధునాతన ప్రక్రియలను రూపొందించేందుకు ఇది తోడ్పడుతుందని సంస్థ ఈవీపీ అగస్టో రిజోలా తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల్లో భారత్ కూడా ఒకటిగా నిలుస్తోంది. తయారీ జీడీపీలో సుమారు 12 శాతం వాటాతో, 80 లక్షల మందికి ఉపాధి కల్పిస్తోంది.

పేటీఎం మనీపై జియో బ్లాక్‌రాక్ ఫ్లెక్సీక్యాప్ ఫండ్

న్యూఢిల్లీ: పేటీఎం మనీ తన ప్లాట్‌ఫామ్‌పై సిస్టమ్యాటిక్ యాక్టివ్ ఈక్విటీ (ఎస్ఏఈ) ఫండ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఇది దేశంలోనే మొదటిగా పేర్కొంది. జియో బ్లాక్‌రాక్ మ్యూచువల్ ఫండ్‌తో కలసి జియో బ్లాక్‌రాక్ ఫ్లెక్సీక్యాప్ ఫండ్‌లో పెట్టుబడులకు వీలు కల్పిస్తున్నట్లు తెలిపింది. జియో బ్లాక్‌రాక్ ఫ్లెక్సీక్యాప్ ఫండ్ బ్లాక్‌రాక్ ఎస్ఏఈ విధానం ఆధారంగా పెట్టుబడులు పెడుతుంది. ఈ కొత్త ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) ఈ నెల 23న ప్రారంభం కాగా, అక్టోబర్ 7న ముగుస్తుంది. పేటీఎం మనీ యాప్‌పై ఎక్స్‌క్లూజివ్‌గా ఇది అందుబాటులో ఉంటుందని.. ఇన్వెస్టర్లు కనీసం రూ.500 నుంచి ఇన్వెస్ట్ చేసుకోవచ్చని సంస్థ ప్రకటించింది. ఎలాంటి కమీషన్ తీసుకోవడం లేదని తెలిపింది. జియో బ్లాక్‌రాక్ ఫ్లెక్సీక్యాప్ ఫండ్ లార్జ్, మిడ్, స్మాల్‌క్యాప్ విభాగంలో 1,000 కంపెనీలను.. డేటా విశ్లేషణ ఆధారంగా ఎంపిక చేసి పెట్టుబడులు పెడుతుంది. పరిశ్రమలోనే అతి తక్కువగా 0.50 శాతం ఎక్స్‌పెన్స్ రేషియోని ఈ ఫండ్‌లో వసూలు చేస్తుండడం గమనార్హం.



ప్రపంచ ఎకానమీ డీలా

2026లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ అంచనా

న్యూఢిల్లీ: వచ్చే ఏడాది(2026) ప్రపంచ ఆర్థిక వ్యవస్థ డీలా పడనున్నట్లు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్(డబ్ల్యూఈఎఫ్) తాజాగా అంచనా వేసింది. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ బలహీన వృద్ధి, వ్యవస్థాగత సవాళ్ల దశలోకి ప్రవేశించినట్లు 'చీఫ్ ఎకానమిస్టుల' ఔట్‌లుక్ నివేదికలో పేర్కొంది. అయితే భారత్ వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా అవతరించినట్లు తెలియజేసింది. 2025లో ఎకానమీ 6.5 శాతం పురోగతి సాధించనున్న అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) అంచనాలను ఈ సందర్భంగా ప్రస్తావించింది. కాగా.. దేశ ఎగుమతులపై యూఎస్ 50 శాతం అదనపు టారిఫ్‌ల విధింపు కారణంగా భారత్ తయారీ లక్ష్యాలకు విఘాతం కలగనున్నట్లు నివేదిక అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో మొత్తం దక్షిణాసియా ప్రాంత ఔట్‌లుక్‌పై ప్రభావం పడనున్నట్లు తెలియజేసింది.

72 శాతం తీరిలా

డబ్ల్యూఈఎఫ్ సర్వే ప్రకారం 72 శాతం ప్రధాన ఆర్థికవేత్త(చీఫ్ ఎకనమిస్ట్)లు 2026లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ బలహీనపడనున్నట్లు అంచనా వేయగా.. వాణిజ్య అవరోధాలు పెరగడం, విధానాలలో అనిశ్చితులు, సాంకేతికతలలో వేగవంత మార్పులు ప్రభావం చూపనున్నట్లు పేర్కొంది. అయితే వర్ధమాన మార్కెట్లు ప్రధాన వృద్ధి చోదకాలుగా నిలవనున్నట్లు తెలియజేసింది. ఈ దిశలో మధ్యప్రాచ్యం , ఉత్తర ఆఫ్రికా(ఎంఈఎన్ఏ), దక్షిణాసియా, ఆగ్నేయ ఆసియా, పసిఫిక్ వెలుగు రేఖల్లా కనిపిస్తున్నట్లు పేర్కొంది. సర్వేలో పాల్గొన్న ప్రతీ ముగ్గురు ప్రధాన ఆర్థికవేత్తలలో ఒకరు ఈ ప్రాంతాలు అత్యంత పటిష్ట వృద్ధిని సాధించనున్నట్లు అభిప్రాయపడినట్లు వెల్లడించింది. చైనా ఔట్‌లుక్‌పై మిశ్రమ స్పందన కనిపించగా.. 56 శాతంమంది చీఫ్ ఎకనమిస్ట్‌లు అంతంతమాత్ర వృద్ధిని అంచనా వేసినట్లు తెలియజేసింది. ధరల(ద్రవ్యోల్బణ) తగ్గుదల ఒత్తిళ్లు మరింత పెరగనున్నట్లు అభిప్రాయపడ్డారని వివరించింది.



అల్ట్రావయొలెట్ నుంచి ఎక్స్-47 క్రాసోవర్

ధర రూ. 2.49 లక్షల నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ: ప్రీమియం ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ అల్ట్రావయొలెట్ ఆటోమోటివ్ తాజాగా ఎక్స్-47 క్రాసోవర్ బైక్‌ని ప్రవేశపెట్టింది. దీని ధర రూ. 2.49 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. ఒకసారి చార్జ్ చేస్తే 323 కి.మీ. రేంజి ఉంటుంది. ఇది ప్రపంచంలోనే తొలి' రాడార్ ఇంటిగ్రేటెడ్ బైక్' అని కంపెనీ సహ వ్యవస్థాపకుడు, సీఈవో నారాయణ్ సుబ్రమణియం తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 10,000 వాహన విక్రయాలను లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. అలాగే ఉత్పత్తి సామర్థ్యాన్ని ఏటా 30,000 యూనిట్ల నుంచి 1 లక్ష యూనిట్లకు పెంచుకోవాలని నిర్దేశించుకున్నట్లు చెప్పారు. అలాగే ఉత్పత్తుల శ్రేణిని కూడా వచ్చే ఏడాది మరింతగా విస్తరించనున్నట్లు నారాయణ్ చెప్పారు.



రిత్విక్-అర్జున్ జోడీ శుభారంభం


రిత్విక్

సాక్షి, హైదరాబాద్: జింగ్‌షాన్ ఓపెన్ ఏటీపీ-100 చాలెంజర్ టెన్నిస్ టోర్నీలో భారత డేవిస్‌కప్ జట్టు సభ్యుడు, హైదరాబాద్ ప్లేయర్ బొల్లిపల్లి రిత్విక్ చౌదరీ డబుల్స్ విభాగంలో శుభారంభం చేశాడు. చైనాలో ఈ టోర్నీ జరుగుతోంది. బుధవారం జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో రిత్విక్-అర్జున్ ఖడే (భారత్) ద్వయం 6-3, 6-4తో ఒమర్ జసికా (ఆస్ట్రేలియా)-డెనిస్ యెవ్‌సెయెవ్ (కజకిస్తాన్) జోడీపై గెలుపొంది క్వార్టర్ ఫైనల్ చేరింది. 66 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో భారత జంట ఏడు ఏస్‌లు సంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తొలి సర్వీస్‌లో 36 పాయింట్లకుగాను 28... రెండో సర్వీస్‌లో 18 పాయింట్లకుగాను 11 పాయింట్లు సాధించింది. మరోవైపు ఇదే టోర్నీలో హైదరాబాద్‌కే చెందిన అనిరుధ్ చంద్రశేఖర్ (భారత్)-రీసీ స్టాల్డర్ (అమెరికా) ద్వయం కూడా క్వార్టర్ ఫైనల్ చేరింది. తొలి రౌండ్‌లో అనిరుధ్-స్టాల్డర్ జోడీ 1-6, 7-6 (7/3), 10-4తో 'సూపర్ టైబ్రేక్'లో లియామ్ డ్రాక్సెల్ (కెనడా)-ఇలియట్ స్పిజిరి (అమెరికా) జంటను ఓడించింది.

శ్రావ్య శివాని-ప్రాంజల జోడీ బోణీ


శ్రావ్య శివాని

గుర్‌గ్రామ్: అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) డబ్ల్యూ15 మహిళల టోర్నీ డబుల్స్ విభాగంలో హైదరాబాద్‌కు చెందిన చిలకలపూడి శ్రావ్య శివాని-యడ్లపల్లి ప్రాంజల జోడీ గెలుపు బోణీ కొట్టింది. బుధవారం జరిగిన తొలి రౌండ్‌లో శ్రావ్య శివాని-ప్రాంజల జంట 6-1, 6-3తో ఈశ్వరి-పూజా ఇంగాలె (భారత్) జోడీపై నెగ్గి క్వార్టర్ ఫైనల్ చేరింది. 66 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రావ్య-ప్రాంజల నాలుగు డబుల్ ఫాల్ట్‌లు చేయడంతోపాటు ప్రత్యర్థి సర్వీస్‌ను ఆరుసార్లు బ్రేక్ చేశారు. ఇతర మ్యాచ్‌ల్లో రాచపూడి ప్రత్యూష-కల్లూరి లాలిత్య ద్వయం 3-6, 3-6తో దివా భాటియా-చామర్తి సాయి సంహిత జంట చేతిలో... అభయ వేమూరి-అపూర్వ వేమూరి జోడీ 2-6, 6-2, 8-10తో మృదుల-జనని రమేశ్ ద్వయం చేతిలో ఓడిపోయాయి.

లలిత్‌కు వరుసగా నాలుగో విజయం


లలిత్

సాక్షి, గుంటూరు: జాతీయ సీనియర్ చెస్ చాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రాండ్‌మాస్టర్ ఎంఆర్ లలిత్ బాబు వరుసగా నాలుగో విజయం అందుకున్నాడు. విజ్ఞాన్ యూనివర్సిటీలో జరుగుతున్న ఈ టోర్నీలో బుధవారం జరిగిన నాలుగో రౌండ్‌లో లలిత్ బాబు 43 ఎత్తుల్లో అలేఖ్య ముఖోపాధ్యాయ్ (పశ్చిమ బెంగాల్)పై గెలుపొందాడు. నాలుగో రౌండ్ తర్వాత లలిత్ బాబు నాలుగు పాయింట్లతో మరో ఆరుగురితో కలిసి ఉమ్మడిగా అగ్రస్థానంలో ఉన్నాడు. ఆంధ్రప్రదేశ్‌కే చెందిన రవితేజ, జ్ఞాన సాయి సంతోష్, గంపా ఆదిత్య వరుణ్ కూడా రాణించారు. నాలుగో రౌండ్ తర్వాత ఈ ముగ్గురి ఖాతాలో 3.5 పాయింటున్నాయి. తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ ఉప్పల ప్రణీత్ ఖాతాలో వరుసగా మూడో విజయం చేరింది. తొలి గేమ్‌ను 'డ్రా' చేసుకున్న ప్రణీత్ ఆ తర్వాత ఆడిన మూడు గేముల్లోనూ గెలిచాడు.

సాయి సుదర్శన్ ఒక్కడే...

పోరాడిన టాపార్డర్ బ్యాటర్

- భారత్ 'ఎ' తొలి ఇన్నింగ్స్ 194 ఆలౌట్
- ఆస్ట్రేలియా 'ఎ 'రెండో ఇన్నింగ్స్ 16/3
- 242 పరుగుల ఆధిక్యంలో కంగారూలు


సాయి సుదర్శన్

లక్నో: సొంతగడ్డపై ఆస్ట్రేలియా 'ఎ'తో జరుగుతున్న అనధికారిక టెస్టు మ్యాచ్‌లో సాయి సుదర్శన్ (140 బంతుల్లో 75; 6 ఫోర్లు, 1 సిక్స్) పోరాడాడు. తక్కిన వాళ్లంతా విఫలమైన చోట సుదర్శన్ ఒంటరి పోరాటంతో ఆకట్టుకున్నాడు. ఫలితంగా భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 52.5 ఓవర్లలో 194 పరుగులకు ఆలౌటైంది. వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్‌కు ముందు భారత ఆటగాళ్లకు ప్రాక్టీస్‌తో పాటు... యువ ఆటగాళ్ల ప్రతిభకు పదును పెట్టేందుకు నిర్వహిస్తున్న ఈ అనధికారిక టెస్టును భారత 'ఎ' బ్యాటర్లు వాడుకోలేకపోయారు. టీమిండియా స్టార్ కేఎల్ రాహుల్ (24 బంతుల్లో 11; 1 ఫోర్) ఎక్కువసేపు నిలవలేకపోగా... నారాయణ్ జగదీశన్ (45 బంతుల్లో 38; 6 ఫోర్లు) పర్వాలేదనిపించాడు. ఉన్నంతసేపు వేగంగా ఆడేందుకు ప్రయత్నించిన జగదీశన్ కొన్ని చక్కటి షాట్‌లు ఆడిన అనంతరం పెవిలియన్‌కు చేరాడు. కెప్టెన్ ధ్రువ్ జురెల్ (1), గాయం నుంచి కోలుకొని తిరిగి మైదానంలో అడుగుపెట్టిన భారత పేస్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి (1), దేవదత్ పడిక్కల్ (1) విఫలమయ్యారు. అంతర్జాతీయ అనుభవం ఉన్న ఈ ముగ్గురూ ఒకరి వెంట ఒకరు పెవిలియన్ బాట పట్టారు. ఫలితంగా 75 పరుగులకే భారత 'ఎ' జట్టు 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. మానవ్ సుతార్ (0) డకౌట్ కాగా... ఆయుశ్ బదోనీ (21; 1 ఫోర్లు, 1 సిక్స్), ప్రసిధ్ కృష్ణ (16; 1 ఫోర్, 1 సిక్స్) విలువైన పరుగులు జోడించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో హెన్రీ థ్రోన్‌టన్ 4, టాడ్ మర్ఫీ రెండు వికెట్లు పడగొట్టారు.

చివరి వికెట్‌కు 91 పరుగులు...

అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 350/9తో రెండో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా 'ఎ' జట్టు... అద్వితీయ పోరాటం కనబర్చింది. చివరకు 97.2 ఓవర్లలో 420 పరుగులకు ఆలౌటైంది. టాడ్ మర్ఫీ (89 బంతుల్లో 76; 12 ఫోర్లు, 1 సిక్స్), హెన్రీ థ్రోన్‌టన్ (46 బంతుల్లో 32; 3 ఫోర్లు, 1 సిక్స్) ధాటిగా ఆడారు. అంతర్జాతీయ బౌలర్లు సిరాజ్, ప్రసిధ్ కృష్ణను సమర్థవంతంగా ఎదుర్కొన్న ఈ జంట ఆడుతూ పాడుతూ పరుగులు రాబట్టింది. చివరి వికెట్‌త్వరగా పడగొట్టి సుదీర్ఘంగా బ్యాటింగ్ చేస్తుందనుకున్న భారత 'ఎ' జట్టు... ప్రత్యర్థి చివరి వికెట్ తీసేందుకు ఆపసోపాలు పడింది. మర్ఫీ, హెన్రీ ఆఖరి వికెట్‌కు 91 పరుగులు జోడించారు. భారత బౌలర్లలో మానవ్ సుతార్ 5 వికెట్లు పడగొట్టగా... గుర్‌నూర్ బ్రార్ 3 వికెట్లు తీశాడు. సిరాజ్, ప్రసిధ్ చెరో వికెట్ ఖాతాలో వేసుకున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ త్వరగా ఆలౌట్ కావడంతో... బుధవారం చివర్లో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా 'ఎ' జట్టు ఆట నిలిచే సమయానికి 7.5 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 16 పరుగులు చేసింది. స్యామ్ కొన్‌స్టాస్ (3), క్యాంప్‌బెల్ (0), ఒలీవర్ పీక్ (1) అవుట్ కాగా... కెప్టెన్ మెక్‌స్వీనీ (11 బ్యాటింగ్; 2 ఫోర్లు) క్రీజులో ఉన్నాడు. భారత బౌలర్లలో సిరాజ్, బ్రార్, సుతార్ తలా ఒక వికెట్ పడగొట్టారు. చేతిలో 7 వికెట్లు ఉన్న ఆస్ట్రేలియా 'ఎ'జట్టు... తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకొని ఓవరాల్‌గా 242 పరుగుల ముందంజలో ఉంది.

ప్రసిధ్ కృష్ణ కంకషన్

తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో టీమిండియా ప్లేయర్ ప్రసిధ్ కృష్ణ కంకషన్‌కు గురయ్యాడు. ఇన్నింగ్స్ 39వ ఓవర్‌లో ఆస్ట్రేలియా పేసర్ హెన్రీ థ్రోన్‌టన్ వేసిన బంతి ప్రసిధ్ తలను బలంగా తాకింది. దీంతో అతడు కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా మైదానాన్ని వీడాడు. అతడి స్థానంలో విదర్భ పేసర్ యశ్ ఠాకూర్ జట్టులోకి వచ్చాడు. 'ప్రసిధ్ పరిస్థితి బాగానే ఉంది. వైద్యబృందం అతడిని పర్యవేక్షిస్తోంది'అని టీమ్ మేనేజ్‌మెంట్ వెల్లడించింది.

స్కోరు వివరాలు

ఆస్ట్రేలియా 'ఎ' తొలి ఇన్నింగ్స్: 420; భారత్ 'ఎ' తొలి ఇన్నింగ్స్: కేఎల్ రాహుల్ (సి) ఫిలిప్స్ (బి) సదర్లాండ్ 11; జగదీశన్ (సి) సదర్లాండ్ (బి) థ్రోన్‌టన్ 38; సాయి సుదర్శన్ (ఎల్బీ) (బి) మర్ఫీ 75; పడిక్కల్ (సి) కొన్‌స్టాస్ (బి) థ్రోన్‌టన్ 1, ధ్రువ్ జురెల్ (ఎల్బీ) (బి) థ్రోన్‌టన్ 1; నితీశ్ కుమార్ రెడ్డి (బి) మర్ఫీ 1; బదోనీ (స్టంప్డ్) ఫిలిప్ (బి) కొనొల్లీ 21; మానవ్ సుతార్ (సి) సదర్లాండ్ (బి) రోచిసియోలి 0; ప్రసిధ్ కృష్ణ (రిటైర్డ్ హర్ట్)16; సిరాజ్ (సి) ఫిలిప్ (బి) థ్రోన్‌టన్ 1; గుర్‌నూర్ బ్రార్ (రనౌట్) 1; యశ్ ఠాకూర్ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 27; మొత్తం (52.5 ఓవర్లలో ఆలౌట్) 194. వికెట్ల పతనం: 1-27, 2-59, 3-61, 4-63, 5-75, 6-126, 7-127, 8-164, 9-193, 10-194. బౌలింగ్: జాక్ ఎడ్వర్డ్స్ 7-0-34-0; విల్ సథర్లాండ్ 8-2-17-1; టాడ్ మర్ఫీ 12.5-3-48-2; థ్రోన్‌టన్ 10-2-36-4; కోరీ రొచిసియోలీ 13-2-24-1; కూపర్ కొనొల్లీ 2-0-15-1.

ఆస్ట్రేలియా 'ఎ' రెండో ఇన్నింగ్స్: స్యామ్ కొన్‌స్టాన్ (సి) రాహుల్ (బి) గుర్‌నూర్ బ్రార్ 3; క్యాంప్‌బెల్ (సి) జురేల్ (బి) సిరాజ్ 0; మెక్‌స్వీనీ (బ్యాటింగ్) 11; ఒలీవర్ పీక్ (సి) పడిక్కల్ (బి) మానవ్ సుతార్ 1; ఎక్స్‌ట్రాలు 1; మొత్తం (7.5 ఓవర్లలో 3 వికెట్లకు) 16. వికెట్ల పతనం 1-3, 2-3, 3-16. బౌలింగ్: సిరాజ్ 4-1-6-1; గుర్‌నూర్ బ్రార్ 3-2-9-1; మానవ్ సుతార్ 0.5-0-0-1.

'సిడ్నీ థండర్' జట్టులో అశ్విన్!

తొలిసారి బిగ్‌బాష్ లీగ్‌లో ఆడనున్న స్పిన్నర్



సిడ్నీ: భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తొలిసారి ఆస్ట్రేలియా బిగ్‌బాష్ లీగ్ (బీబీఎల్)లో ఆడటం దాదాపుగా ఖాయమైంది. అతడిని జట్టులోకి తీసుకునేందుకు నాలుగు జట్లు ఆసక్తి చూపించాయి. అయితే 'సిడ్నీ థండర్' టీమ్ అశ్విన్‌ను ఎంచుకున్నట్లు సమాచారం. దీనిపై ఫ్రాంచైజీ త్వరలోనే అధికారిక ప్రకటన చేయనుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన ఆటగాళ్లెవరూ ఇప్పటి వరకు బిగ్‌బాష్ లీగ్‌లో ఆడలేదు. అశ్విన్ బరిలోకి దిగితే అతనే మొదటి క్రికెటర్ అవుతాడు. గత ఏడాది చివర్లో టెస్టులకు గుడ్‌బై చెప్పిన అతను ఇటీవలే ఐపీఎల్‌నుంచి కూడా తప్పుకున్నాడు. దాంతో బీసీసీఐ నిబంధనల ప్రకారం అశ్విన్ ఇకపై ప్రపంచవ్యాప్తంగా ఏ లీగ్‌లోనైనా పాల్గొనవచ్చు. ఈ క్రమంలో అతను ముందు ఐఎల్‌టి20 టోర్నీ ఆడి ఆపై బీబీఎల్‌కు వెళ్లే అవకాశాలున్నాయి. బీబీఎల్‌లో 2015-16 సీజన్‌లో ఒకే ఒక సారి చాంపియన్‌షిప్ గెలుచుకున్న సిడ్నీ థండర్... గత ఏడాది రన్నరప్‌గా నిలిచింది. 2025-26 కోసం ప్రకటించిన థండర్ జట్టులో వార్నర్, కొన్‌స్టాస్, బాన్‌క్రాఫ్ట్, బిల్లింగ్స్ తదితరులతో పాటు తన్వీర్ సంఘా, టామ్ ఆండ్రూస్ రూపంలో ఇద్దరు స్పిన్నర్లు ఉన్నారు.


వైభవ్ సూర్యవంశీ

వైభవ్ సూర్యవంశీ వీరవిహారం

మెరిసిన విహాన్, అభిజ్ఞ

- ఆస్ట్రేలియాతో రెండో యూత్ వన్డేలోనూ యువ భారత్ విజయం
- మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ 2-0తో సిరీస్ కైవసం

బ్రిస్బేన్: యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (68 బంతుల్లో 70; 5 ఫోర్లు, 6 సిక్స్‌లు) దంచి కొట్టడంతో... ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగిన రెండో వన్డేలో భారత అండర్-19 జట్టు ఘనవిజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా బుధవారం జరిగిన రెండో వన్డేలో యువ భారత్ 51 పరుగులతో ఆస్ట్రేలియాను చిత్తు చేసింది. తద్వారా మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత అండర్-19 జట్టు 49.4 ఓవర్లలో 300 పరుగులకు ఆలౌటైంది. వైభవ్ ఆకాశమే హద్దుగా చెలరేగగా... విహాన్ మల్హోత్రా (74 బంతుల్లో 70; 7 ఫోర్లు, 1 సిక్స్), అభిజ్ఞ కుందు (64 బంతుల్లో 71; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధశతకాలు సాధించారు. యూత్ క్రికెట్‌లో ఇప్పటికే పలు రికార్డులు సొంతం చేసుకున్న 14 ఏళ్ల వైభవ్... తాజాగా ఈ విభాగంలో అత్యధిక సిక్స్‌లు బాదిన ప్లేయర్‌గా ఘనతకెక్కాడు.

1 యూత్ వన్డేల్లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన ప్లేయర్‌గా వైభవ్ సూర్యవంశీ (41) రికార్డుల్లో కెక్కాడు. ఉన్ముక్త్ చంద్ (21 మ్యాచ్‌ల్లో 38; భారత్) రెండో స్థానంలో ఉన్నాడు. 14 ఏళ్ల వైభవ్ 10 మ్యాచ్‌ల్లోనే ఈ ఘనత సాధించాడు.

యూత్ వన్డేల్లో భారత్‌కే చెందిన ఉన్ముక్త్ చంద్ 38 సిక్స్‌లు కొట్టగా... సూర్యవంశీ 41 సిక్స్‌లతో అతడిని వెనక్కినెట్టి అగ్రస్థానానికి చేరాడు. అందుకు అతడు కేవలం 10 ఇన్నింగ్స్‌లు మాత్రమే తీసుకోవడం మరో విశేషం. ఓపెనర్‌గా బరిలోకి దిగిన కెప్టెన్ ఆయుశ్ మాత్రే (0) డకౌట్ కాగా... తొలి వికెట్‌కు విహాన్‌తో కలిసి వైభవ్ 117 పరుగులు జోడించాడు. రాహుల్ కుమార్ (2), కనిష్క్ చౌహాన్ (12) ఎక్కువసేపు నిలవకపోవడంతో... యువ భారత్ మరింత భారీ స్కోరు చేయలేకపోయింది. ఆస్ట్రేలియా బౌలర్లలో విల్ బైరోమ్ 3, యశ్ దేశ్‌ముఖ్ రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన ఆస్ట్రేలియా అండర్-19 జట్టు 47.2 ఓవర్లలో 249 పరుగులకు ఆలౌటైంది. జయ్‌డెన్ డ్రాపర్ (72 బంతుల్లో 107; 8 ఫోర్లు, 5 సిక్స్‌లు) దూకుడైన సెంచరీతో చెలరేగినా... జట్టును గెలిపించలేకపోయాడు. అతడికి మరో ఎండ్ నుంచి సరైన సహకారం కరువైంది. అలెక్స్ టర్నర్ (24), సిమోన్ బడ్జ్ (14), స్టీవ్ హోగన్ (14), అలెక్ లీ యాంగ్ (11), కెప్టెన్ యశ్ దేశ్‌ముఖ్ (1), జాన్ జేమ్స్ (2) విఫలమయ్యారు. ఆర్యన్ శర్మ (38) పర్వాలేదనిపించాడు. భారత బౌలర్లలో ఆయుశ్ మాత్రే 3 వికెట్లు పడగొట్టగా... కనిష్క్ చౌహాన్ 2 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. బ్యాటింగ్‌లో విఫలమైన మాత్రే... బౌలింగ్‌లో సత్తాచాటాడు. ఇరు జట్ల మధ్య శుక్రవారం నామమాత్రమైన చివరి వన్డే జరగనుంది.

అగ్ర స్థానంలోనే అభిషేక్ శర్మ

- వరుణ్, హార్దిక్ పాండ్యా కూడా
- ఐసీసీ టి20 ర్యాంకింగ్స్


అభిషేక్ శర్మ

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) పురుషుల టి20 ర్యాంకింగ్స్‌లో ముగ్గురు భారత ఆటగాళ్లు కూడా తమ అగ్ర స్థానాలను నిలబెట్టుకోవడం విశేషం. ఆసియా కప్‌లో ఓపెనర్‌గా చెలరేగిపోతున్న అభిషేక్ శర్మ (907 రేటింగ్ పాయింట్లు) బ్యాటర్ల జాబితాలో నంబర్‌వన్‌గానే కొనసాగుతున్నాడు. ఫిల్ సాల్ట్ (ఇంగ్లండ్-844) రెండో ర్యాంక్‌లో ఉండగా... ఒక స్థానం మెరుగుపర్చుకొని హైదరాబాదీ బ్యాటర్ తిలక్ వర్మ (791) మూడో ర్యాంక్‌కు చేరుకున్నాడు. భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఏడు నుంచి 6వ స్థానానికి చేరుకున్నాడు. బౌలర్ల జాబితాలో భారత స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (747 రేటింగ్ పాయింట్లు) టాప్ ర్యాంక్‌లోనే నిలిచాడు. ఈ జాబితాలో జాకబ్ డఫీ (న్యూజిలాండ్), అకీల్ హొసీన్ (వెస్టిండీస్) వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. టాప్-10లో వరుణ్ మినహా ఇతర భారత బౌలర్లు ఎవరికీ చోటు దక్కలేదు. ఆల్‌రౌండర్ల జాబితాలో హార్దిక్ పాండ్యా (238 రేటింగ్ పాయింట్లు) నంబర్‌వన్‌గానే కొనసాగుతున్నాడు. రెండు, మూడు స్థానాల్లో కూడా ఎలాంటి మార్పూ లేకుండా మొహమ్మద్ నబీ (అఫ్గానిస్తాన్), సికందర్ రజా (జింబాబ్వే) నిలిచారు. భారత్‌నుంచి టాప్-10లో పాండ్యా మినహా ఎవరూ లేకపోగా...అక్షర్ పటేల్ 11వ స్థానంలో నిలిచాడు.

హెండర్సన్‌కు అత్యధికం


హెండర్సన్

- రూ. 42 లక్షలకు సొంతం చేసుకున్న కళింగ లాన్సర్స్
- భారత ఆటగాళ్లలో వివేక్ లాక్రాకు రూ. 23 లక్షలు
- హాకీ ఇండియా లీగ్ ఆటగాళ్ల వేలం

న్యూఢిల్లీ: హాకీ ఇండియా లీగ్ (హెచ్‌ఐఎల్) వేలంలో లియామ్ హెండర్సన్ అత్యధిక ధర పలికిన ప్లేయర్‌గా రికార్డుల్లోకెక్కాడు. బుధవారం నిర్వహించిన మినీ వేలంలో... ఆస్ట్రేలియా డిఫెండర్ కోసం హెచ్‌ఐఎల్ ఫ్రాంచైజీలు పోటీపడ్డాయి. చివరకు వేదాంత కళింగ లాన్సర్స్ జట్టు 42 లక్షల రూపాయలకు అతడిని సొంతం చేసుకుంది. భారత యువ ఆటగాళ్లు వివేక్ లాక్రా, అర్రోహిత్ ఎక్కా కూడా మంచి ధర దక్కించుకున్నారు. అంతర్జాతీయ ఆటగాళ్లలో నెదర్లాండ్స్ డిఫెండర్ సండెర్ డె విజిన్‌ను తమిళనాడు డ్రాగన్స్ జట్టు రూ. 36 లక్షలకు కొనుగోలు చేసుకుంది. జర్మనీకి చెందిన ప్రిన్స్‌ను అంతే మొత్తానికి యూపీ రుద్రాస్ జట్టు తీసుకుంది. భారత టీనేజ్ గోల్‌కీపర్ లక్రా రూ. 2 లక్షల ధరతో వేలంలో ప్రవేశించగా... అతడి కోసం ఫ్రాంచైజీలు పోటీపడి ఆఖరికి బెంగాల్ టైగర్స్ 23 లక్షలకు సొంతం చేసుకుంది. మిడ్‌ఫీల్డర్ ఎక్కాను రూ. 11 లక్షలకు సూర్మా హాకీ క్లబ్ కొనుగోలు చేసుకుంది. 14 ఏళ్ల కేతన్ కుష్వాహాను బెంగాల్ టైగర్స్ జట్టు రూ. 2.5 లక్షలకు తీసుకుంది. మొత్తం వేలంలో అతడే అతి పిన్న వయస్కుడు. ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత జట్టులో సభ్యుడైన రూపిందర్ పాల్ సింగ్‌ను ఎస్జీ పైపర్స్ జట్టు రూ. 12 లక్షలకు సొంతం చేసుకుంది. అతడితో పాటు బెల్జియంకు చెందిన రోమన్ డువెకాట్, నెదర్లాండ్స్‌కు చెందిన బ్రామ్ వ్యాన్ బాటమ్‌ను కూడా ఫ్రాంచైజీ తీసుకుంది. ఆస్ట్రేలియాకు చెందిన కూపర్ బర్న్స్ కోసం కళింగ లాన్సర్స్ జట్టు రూ. 34.5 లక్షలు వెచ్చించింది. మినీ వేలంలో కళింగ ఫ్రాంచైజీ ముగ్గురు భారత ఆటగాళ్లతో పాటు నలుగురు విదేశీ ప్లేయర్లను కొనుగోలు చేసుకుంది. ఆస్ట్రేలియా గోల్ కీపర్ స్నోడెన్‌ను రూ. 10 లక్షలకు సొంతం చేసుకున్న లాన్సర్స్... ఒడిశా జట్టు ప్లేయర్ సునీల్‌ను రూ. 2 లక్షల బేస్ ప్రైస్‌కు కొనుగోలు చేసుకుంది. క్రెయిగ్ మరాయిస్, బాబీ సింగ్ ధామీని రూ. 10 లక్షల చొప్పున కొనుగోలు చేసుకుంది. **యూపీ రుద్రాస్ ఫ్రాంచైజీ యాజమాన్యం అర్ధాంతరంగా తప్పుకోవడంతో... ఆ జట్టు బాధ్యతలను హెచ్‌ఐఎల్ గవర్నింగ్ కౌన్సిల్ తీసుకుంది. కొత్త యాజమాన్యం వచ్చేంత వరకు ఈ ఫ్రాంచైజీ హెచ్‌ఐఎల్ ఆధ్వర్యంలో నడవనుంది.**

పోరాడి ఓడిన మేఘన రెడ్డి


మేఘన రెడ్డి

కావోసియుంగ్ సిటీ (చైనీస్ తైపీ): కావోసియుంగ్ మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-100 బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విభాగంలో తెలంగాణ అమ్మాయి మారెడ్డి మేఘన రెడ్డి పోరాటం ముగిసింది. క్వాలిఫయర్ హోదాలో మెయిన్ 'డ్రా'కు అర్హత సాధించిన మేఘన... బుధవారం జరిగిన తొలి రౌండ్‌లో 21-19, 17-21, 14-21తో టాన్‌రుగ్ సెహెంగ్ (థాయ్‌లాండ్) చేతిలో పోరాడి ఓడిపోయింది. 64 నిమిషాలపాటు హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో మేఘన తొలి గేమ్‌ను దక్కించుకుంది. అయితే అదే జోరును తదనంతరం కొనసాగించలేకపోయింది. రెండో గేమ్‌లో ఒకదశలో 11-12తో ఒక్క పాయింట్ వెనుకంజలో నిలిచిన మేఘన... ఆ తర్వాత తడబడి చివరకు నాలుగు పాయింట్ల తేడాతో గేమ్‌ను కోల్పోయింది. నిర్ణాయక మూడో గేమ్‌లో టాన్‌రుగ్ ఆరంభంలోనే 4-0తో ఆధిక్యంలోకి వెళ్లగా... మేఘన ఒక్కసారి కూడా స్కోరును సమం చేయలేకపోయింది. ఇదే టోర్నీలో బరిలోకి దిగిన భారత ఇతర క్రీడాకారిణులు దేవిక సిహాగ్ 26-28, 21-17, 21-13తో లీ జిన్ యి మేగన్ (సింగపూర్)పై, ఇషా రాణి బారువా 21-13, 21-10తో నూత్నలిన్ రత్తానపాన్‌హోంగ్ (థాయ్‌లాండ్)పై గెలుపొంది ప్రిక్వార్టర్ ఫైనల్ చేరుకోగా... మాన్సి సింగ్, అస్మిత చాలిహా తొలి రౌండ్‌లోనే ఓడిపోయారు.

బ్యాంకాక్‌లో నడిరోడ్డుపై భారీ సింక్‌హోల్

శరవేగంగా సాగుతున్న పూడ్చివేత పనులు



బ్యాంకాక్: థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో నగరంలోని ఓ రహదారిపై బుధవారం ఉన్నట్టుండి భారీ గొయ్యి ఏర్పడింది. దీంతో ఆ మార్గంలో ట్రాఫిక్ నిలిచిపోయింది. చుట్టుపక్కల నిర్మాణాలు, భవనాలకు ముప్పు పొంచి ఉండటంతో అధికారులు ఆ ప్రాంతాన్ని ఆగమేఘాలపై ఖాళీ చేయించారు. ఒక పోలీస్‌స్టేషన్‌ను, ఆస్పత్రి ఔట్‌పేషెంట్ వార్డును మూసివేశారు. విద్యుత్, నీటి సరఫరాను ఆపారు. రోడ్డుపై పెద్ద సింక్‌హోల్ ఏర్పడటంతో మూడు వాహనాలు దెబ్బతిన్నాయి. ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. భూగర్భ రైలు మార్గం నిర్మాణ పనుల వల్లే రహదారి కుంగినట్లుగా భావిస్తున్నామని వెల్లడించారు. రోడ్డు నెమ్మదిగా కుంగిపోతుండటం, ఒరిగిపోతున్న విద్యుత్ స్తంభాలు, పగిలిపోతున్న నీళ్ల పైపు లైన్లు, గుంత పెద్దదైన కొద్దీ కార్లు, తదితర వాహనాలు వెనక్కి మళ్లడం, పూర్తిగా ట్రాఫిక్ నిలిచిపోవడం వంటి వీడియోలు ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమయ్యాయి. గుంత ఒక అంచు సరిగ్గా పోలీస్ స్టేషన్ ఎదుట ఆగిపోయింది. భూగర్భ నిర్మాణం అందులో కనిపిస్తోంది. భారీ వర్షాలు కురుస్తున్నందున గుంత మరింత విస్తరించకుండా సాధ్యమైనంత త్వరగా పూడ్చివేసే చర్యలకు యంత్రాంగం ఉపక్రమించింది.

రేపు 'మిగ్ 21' రిటైర్

సేవలు చాలించనున్న యుద్ధ విమానాలు • ఆరు దశాబ్దాలుగా వాయుసేనకు అసమాన సేవలు



చండీగఢ్: భారత వాయుసేనకు ఆరు దశాబ్దాలపాటు వెన్నెముఖగా నిలిచిన 'మిగ్ 21'యుద్ధ విమానాలు శుక్రవారం తమ సేవల నుంచి తప్పుకోనున్నాయి. చండీగఢ్‌లో ప్రత్యేకంగా నిర్వహించే కార్యక్రమంలో ఈ విమానాలకు వీడ్కోలు పలుకనున్నారు. చివరిసారి ఈ మిగ్ 21 విమానాన్ని 'బదల్-3'కోడ్‌నేమ్‌తో వాయుసేన అధిపతి ఏపీ సింగ్ స్వయంగా నడుపనున్నారు. భారత వాయుసేనలో 23 స్క్వాడ్రన్‌లో ఈ యుద్ధ విమానాలు ఉంటాయి. వీటిని పాంథర్స్ అని ముద్దుగా పిలుచుకుంటారు. 1963లో చండీగఢ్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌కు తొలి మిగ్-21 విమాన స్క్వాడ్రన్ దిల్‌బాగ్ సింగ్ నేతృత్వంలో వచ్చింది. ఆ తర్వాత ఆయన 1981లో వాయుసేన అధిపతి అయ్యారు. మిగ్-21 సేవలను కొనియాడుతూ వాయుసేన ఇటీవలే ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది. 'ఆరు దశాబ్దాలపాటు అలుపెరుగని సేవలు, లెక్కలేనన్ని సాహసోపేత కథలు, దేశ గౌరవాన్ని దిగంతాలకు తీసుకెళ్లిన యుద్ధాశ్వం'అని కొనియాడింది. మిగ్-21 డీకమిషనింగ్ కార్యక్రమానికి రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, సీడీఎస్ అనిల్ చౌహాన్, సైన్యాధ్యక్షుడు జనరల్ ఉపేంద్ర ద్వివేదీ, వాయుసేన అధిపతి ఏపీ సింగ్, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కే త్రిపాఠి తదితరులు హాజరు కానున్నారు. వాయుసేన మాజీ చీఫ్‌లు ఏవై తిప్నిస్, ఎస్ కృష్ణస్వామి, ఎస్‌పీ త్యాగి, పీవీ నాయక్, బీఎస్ ధనోవా, ఆర్‌కేఎస్ బదౌరియా కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతాయని అధికార వర్గాలు తెలిపాయి. డీకమిషనింగ్ కార్యక్రమంలో ఆరు మిగ్-21 యుద్ధ విమానాలు పాల్గొంటాయి. జాగ్వార్, తేజాస్ యుద్ధ విమానాలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతాయి. డీకమిషనింగ్ కార్యక్రమం కోసం బుధవారం పూర్తిస్థాయిలో రిహార్సల్స్ నిర్వహించారు. భారత వాయుసేన ఇప్పటి వరకు రష్యా నుంచి 870 మిగ్-21 యుద్ధ విమానాలను కొనుగోలు చేసింది. పాకిస్తాన్‌తో 1965, 1971 యుద్ధాల్లో ఈ సూపర్‌సోనిక్ జెట్లు కీలకపాత్ర పోషించాయి. 1999లో కార్గిల్ ఘర్షణ, 2019లో బాలాకోట్ వైమానిక దాడుల్లో కూడా ఈ యుద్ధ విమానాలు సేవలందించాయి. వాయుసేనకు అత్యుత్తమ సేవలు అందించినప్పటికీ మిగ్-21 విమానాలు తరుచూ కూలిపోవటం తీవ్ర విమర్శలకు, ఆందోళనకు దారితీసింది. ఇవి పాతబడిపోవటం, పాత తరానికి చెందినవి కావటంతో వాయుసేన సేవల నుంచి ఉపసంహరిస్తున్నారు.

ముస్లింల స్థలాలను లాక్కోవడానికే వక్ఫ్ చట్టం: ఒవైసీ



కిషన్‌గంజ్ (బిహార్): ముస్లింల మసీదులు, ఇతర పవిత్ర స్థలాలను లాక్కునేందుకే నరేంద్ర మోదీ ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకొచ్చిందని ఏఐఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు.

బిహార్‌లోని కిషన్‌గంజ్ జిల్లాలో బుధవారం జరిగిన ర్యాలీలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా అక్కడ ఆయన 'సీమాంచల్ న్యాయ యాత్ర'ను ప్రారంభించారు. రానున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా.. రాష్ట్రంలోని ముస్లిం ప్రాబల్య ప్రాంతాల్లో తన పార్టీ విజయావకాశాలను పెంచుకునే లక్ష్యంతో మూడు రోజుల సుడిగాలి పర్యటనకు ఒవైసీ శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా కోచధమన్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో నిర్వహించిన ర్యాలీలో ఒవైసీ మాట్లాడుతూ.. మసీదులు, ఈద్గాలు, ఖబరస్తాన్‌లను లాక్కోవడానికే ప్రధాని నరేంద్ర మోదీ వక్ఫ్ బిల్లును తీసుకొచ్చారని, సదుద్దేశంతో కాదని స్పష్టం చేశారు. ఈ ఆస్తులు అల్లాహ్‌కు చెందినవని మోదీ గ్రహించలేదని విమర్శించారు. మోదీ తన దురుద్దేశపూర్వక ఆలోచనలతో ఎప్పటికీ విజయం సాధించలేరని చెప్పారు. ప్రపంచం ఉన్నంత వరకు ముస్లింలు తమ మసీదులలో ప్రార్థనలు చేస్తూనే ఉంటారని, అల్లాహ్‌ను విశ్వసించేవారి పవిత్రమైన స్థలాలు బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ చేతుల్లోకి వెళ్లవని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒవైసీ.. బిహార్‌లో ప్రతిపక్షంగా వ్యవహరిస్తున్న ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్ష పార్టీలపై కూడా పరోక్షంగా విమర్శలు గుప్పించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి దేశ ముస్లింలు లౌకిక పార్టీగా చెప్పుకొంటున్న పార్టీకి మద్దతు ఇస్తున్నారని గుర్తు చేశారు. బీజేపీ అధికారంలోకి రాకుండా నిలువరించేందుకు.. చాలా కాలంగా ముస్లింల ఓట్లు కోరుకున్నారని, కానీ, కూలీల్లా ఈ భారాన్ని ఎప్పటికీ మోయలేమని గ్రహించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. 'ఒంటరిగా మిగిలిపోతున్న మన యువతపై శ్రద్ధ వహించాలి. మన శ్రేయస్సుకు అవసరమైనవి చేయాలి. కొన్ని పార్టీలు.. అధికారాన్ని అనుభవించేందుకు ఇకపై మన ఆకాంక్షలను త్యాగం చేయరాదు'.. అని ఒవైసీ పిలుపునిచ్చారు.

5 వేల జిల్లా జడ్జీల పోస్టులు ఖాళీ

న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా ఉన్న జిల్లా కోర్టుల్లో మొత్తం మంజూరయిన పోస్టులు 25,870 కాగా , ఇందులో సుమారు 5 వేల న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. న్యాయవాదులుగా ఏడేళ్లపాటు ప్రాక్టీస్ చేశాక న్యాయాధికారులుగా నియమితులయ్యే వారిని జిల్లా జడ్జీలుగా నియమించాలంటూ దాఖలైన పిటిషన్లపై బుధవారం రెండో రోజు సుప్రీంకోర్టులో విచారణ కొనసాగింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ సారథ్యంలోని ధర్మాసనం దీనిపై సోమవారం విచారణ ప్రారంభించింది. వాదనల సందర్భంగా సీనియర్ న్యాయవాది మనేకా గురుస్వామి పై వివరాలను వెల్లడించారు. బార్, జ్యుడీషియల్ సేవల అనుభవాన్ని సమానంగా చూడాలని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 233ను వర్తింపజేస్తూ వీరిని జిల్లా జడ్జీలుగా నియమించాలన్నారు. ఆర్టికల్ 233 న్యాయ వ్యవస్థ స్వతంత్రతకు గ్యారెంటీ ఇస్తోందని మరో లాయర్ పేర్కొన్నారు. ఈ అంశంపై దాఖలైన దాదాపు 30 పిటిషన్లపై గురువారం ధర్మాసనం తీర్పును రిజర్వులో ఉంచే అవకాశముంది.

ఉరిశిక్ష కేసు తప్ప, విచారణకు తొందరపడం

• సుప్రీంకోర్టు జడ్జి సూర్యకాంత్ వ్యాఖ్య

న్యూఢిల్లీ: ఎవరినయినా ఉరి శిక్ష విధిస్తుంటే తప్ప, దాఖలైన కేసును అదే రోజు విచారణకు చేపట్టబోమని సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్య కాంత్ స్పష్టం చేశారు. న్యాయమూర్తులు తీవ్ర పని ఒత్తిడితో నలిగిపోతున్నారని, రోజులో ఎన్ని గంటలు పనిచేస్తున్నారు, ఎన్ని గంటలు నిద్ర పోతున్నారనే విషయం ఎవరూ ఆలోచించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర కేసుల లిస్టింగ్ విషయమై ఆయనీ వ్యాఖ్యలు చేశారు. సాధారణంగా మాస్టర్ ఆఫ్ రోస్టర్ అంశం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ చూస్తుంటారు. ఆయన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనంలో బిజీగా ఉండటంతో అత్యంత సీనియర్ అయిన జస్టిస్ సూర్యకాంత్ బుధవారం కేసుల లిస్టింగ్ బాధ్యతను తీసుకున్నారు. రాజస్తాన్‌లోని ఓ నివాస భవనాన్ని బుధవారమే వేలం వేస్తున్నందున ఈ రోజే విచారణకు తీసుకోవాలని శోభా గుప్తా అనే లాయర్ కోరిన నేపథ్యంలో పైవిధంగా వ్యాఖ్యానించారు. ఎవరి స్వేచ్ఛకయినా భంగం వాటిల్లినప్పుడు మాత్రమే అదే రోజు విచారణ చేపడతామన్నారు. అనంతరం, లాయర్ కేసు విషయం వివరించడంతో శుక్రవారం విచారణ చేపడతామని తెలిపారు.

మత మార్పిడి చట్టవిరుద్ధమని తేలితే, ఆ పెళ్లి కూడా చెల్లుబాటు కాదు

ప్రయాగ్‌రాజ్: మత మార్పిడి చట్ట విరుద్ధమని తేలిన పక్షంలో దీని ఆధారంగా జరిగిన పెళ్లి చెల్లుబాటు కాదని, చట్టం ఆ జంటను దంపతులుగా గుర్తించదని అలహాబాద్ హైకోర్టు స్పష్టం చేసింది. ప్రశాంతంగా సాగుతున్న తమ వైవాహిక జీవితంలో జోక్యం చేసుకోరాదని ప్రతివాదులను ఆదేశించాలని కోరుతూ అక్బర్ అలియాస్ మహ్మద్ బిన్ కాసిమ్ అనే వ్యక్తి వేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ సౌరభ్ శ్రీవాస్తవ ఈ మేరకు వ్యాఖ్యానించారు. కాసిమ్ ముస్లిం కాగా జైనాబ్ పర్వీన్ అలియాస్ చంద్రకాంత హిందువు. చంద్రకాంత 2025 ఫిబ్రవరిలో ఇస్లాంలోకి మారింది. మే 26న ముస్లిం చట్టం ప్రకారం వివాహం చేసుకున్నారు. కాజీ వివాహ సర్టిఫికెట్ కూడా వీరి వద్ద ఉంది. అయితే, చంద్రకాంత ఇస్లాంలోకి మారినట్లు ఇచ్చిన సర్టిఫికెట్ చెల్లుబాటు కాదని ఆ తర్వాత తేలింది. దీనిపై ధర్మాసనం పైవ్యాఖ్యలు చేసింది. అయితే, పిటిషనర్లు ఇద్దరూ ప్రత్యేక వివాహ చట్టం కింద పెళ్లి చేసుకోవాల్సి ఉందన్నారు. దీనికి మత మార్పిడి తంతు వర్తించదని చెప్పారు. వివాహ సర్టిఫికెట్ వచ్చే వరకు జైనాబ్ పర్వీన్ ప్రయాగ్‌రాజ్‌లోని ప్రభుత్వ మహిళా ప్రొటెక్షన్ హోంలో ఉండాలని జడ్జి ఆదేశించారు.

అఫ్జల్ గురు, మక్బూల్ భట్‌ల సమాధులను తొలగించాలన్న పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ: ఢిల్లీలోని తిహార్ జైలు ప్రాంగణంలో ఉన్న మహ్మద్ అఫ్జల్ గురు, మహ్మద్ మక్బూల్ భట్‌ల సమాధులను తొలగించాలంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్)ను బుధవారం ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఉగ్రవాదులను కీర్తించేందుకు జైలు ప్రాంగణాన్ని దుర్వినియోగం చేసే అవకాశమున్నందున అవసరమైన పక్షంలో మృతదేహాన్ని రహస్య ప్రదేశానికి తరలించేలా అధికారులను ఆదేశించాలని పిల్ కోరింది. ప్రభుత్వ ఆధీనంలోని జైలులో ఇలా సమాధులను ఉండనివ్వడం చట్ట విరుద్ధం, రాజ్యాంగ వ్యతిరేకమని పేర్కొంది. విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ్, జస్టిస్ తుషార్ రావు గేదెల ధర్మాసనం.. 'ఇందులో ఎలాంటి హక్కుల ఉల్లంఘన ప్రసక్తి లేదు. జైలు ప్రాంగణంలో సమాధి లేదా ఖననం చేయరాదని ఎలాంటి నిబంధన, చట్టం లేవు'అని స్పష్టం చేసింది. శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని సమాధులను అక్కడ నిర్మించాలన్నది ప్రభుత్వ నిర్ణయమని తెలిపింది.

బెట్టింగ్ కేసులో ఈడీ ముందుకు సోనూసూద్

న్యూఢిల్లీ: బెట్టింగ్ యాప్‌ల కోసం ప్రచారం చేయటం, మనీలాండరింగ్‌కు సంబంధించిన కేసులో ప్రముఖ నటుడు సోనూసూద్ బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు హాజరయ్యారు. మధ్య ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి మధ్యాహ్నం 12 గంటల సమయంలో చేరుకున్నారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్) కింద ఆయన వాగ్మూలాన్ని ఈడీ అధికారులు నమోదుచేశారు. ఇదే కేసులో ఇప్పటికే క్రికెట్ క్రీడాకారులు సురేశ్‌రైనా, శిఖర్‌ధావన్, రాబిన్ ఊతప్పతోపాటు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, నటుడు మిమి చక్రవర్తి, బెంగాలీ నటుడు అంకుష్ హజ్రాలను కూడా ఈడీ విచారించింది. పలువురు మహిళా సోషల్‌మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను కూడా ప్రశ్నించింది.

ఛత్తీస్‌గఢ్‌లో 71 మంది నక్సల్స్ లొంగుబాటు

దంతెవాడ: ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో బుధవారం 71 మంది మావోయిస్టులు పోలీసు అధికారుల ఎదుట లొంగిపోయారు. వీరిలో 30 మందిపై మొత్తం రూ.64 లక్షల రివార్డు ఉందని అధికారులు తెలిపారు. లొంగుబాట పట్టిన మావోయిస్టుల్లో 21 మంది మహిళలు ఉన్నారన్నారు. ఒక 17 ఏళ్ల బాలుడు, 16, 17 ఏళ్లున్న ఇద్దరు బాలికలు సైతం ఉన్నారన్నారు. బమన్ మడ్కమ్, మన్కి అలియాస్ సమిలా మాండవి(20)లపై అత్యధికంగా రూ.8 లక్షలు చొప్పున రివార్డు ఉందని వివరించారు. జిల్లాలో తాజా లొంగుబాటుతో 2020 నుంచి ఇప్పటి వరకు 1,113 మంది నక్సల్స్ హింసామార్గాన్ని వీడినట్లయిందని వివరించారు.

జార్ఖండ్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి

రాంచీ: జార్ఖండ్‌లోని గుమ్లా జిల్లాలో బుధవారం జరిగిన ఎదురుకాల్పుల ఘటనలో ముగ్గురు మావోయిస్టులు చనిపోయారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు బిష్ణుపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. ఈ నేపథ్యంలో కెచ్కి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉదయం 8 గంటల సమయంలో మావోయిస్టులు తారసడ్డారు. ఈ సందర్భంగా చోటుచేసుకున్న ఎదురుకాల్పుల్లో మావోయిస్టుల చీలిక వర్గం జార్ఖండ్ జన విముక్తి పరిషత్(జేజేపీ)కు చెందిన లాలు లొహ్రా, సుజిత్ ఒరాన్, చోటు ఒరాన్‌లు చనిపోయారు.

శాశ్వత కమిషన్‌పై వివక్ష లేదు

• మహిళా ఆర్మీ అధికారుల విషయంలో సుప్రీంకు తెలిపిన కేంద్రం

న్యూఢిల్లీ: ఆర్మీలోని మహిళా షార్ట్ సర్వీస్ కమిషన్(ఎస్‌ఎస్‌సీ) అధికారులకు శాశ్వత కమిషన్ మంజూరులో పురుషులతో పోలిస్తే ఎలాంటి వివక్షా లేదని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. శాశ్వత కమిషన్ మంజూరులో విధాన నిర్ణయాలను అనుసరిస్తున్నట్లు స్పష్టం చేసింది. అధికారంలందరికీ ఒకే రకమైన నిబంధనలు వర్తిస్తాయంది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్‌ల ధర్మాసనానికి కేంద్రం, ఆర్మీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి ఈ విషయం తెలిపారు. అధికారుల పనితీరు, ప్రతిభ, సంస్థ అవసరాల ప్రాతిపదికగానే రహస్య నివేదికలను తయారు చేస్తారని, ఇందులో మహిళ, పురుష అధికారుల మధ్య వివక్ష ఉండదని పేర్కొన్నారు. మహిళా అధికారులు శాశ్వత కమిషన్‌కు తమను పరిగణనలోకి తీసుకోరని భావించరాదని ఈ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది. అత్యంత కఠిన పరిస్థితుల్లోనూ గాల్వాన్, బాలాకోట్‌తోపాటు ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌లోనూ తాము సత్తా ప్రదర్శించినప్పటికీ శాశ్వత కమిషన్‌లోకి తీసుకోవడం లేదంటూ కొందరు మహిళా అధికారులు వేసిన పిటిషన్‌పై బుధవారం ధర్మాసనం ఎదుట కేంద్రం తన వాదనను వినిపించింది.

రష్యాతో అమెరికా, ఈయూ వాణిజ్యం చేస్తున్నాయ్!

• మా ట్రేడింగ్‌లో జోక్యం చేసుకుంటే దీటుగా బదులిస్తాం
• ట్రంప్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన చైనా

బీజింగ్: ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి భారత్, చైనాలే నిధులు సమకూరుస్తున్నాయంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై డ్రాగన్ దేశం విరుచుకుపడింది. తాము రష్యాతో జరుపుతున్న వాణిజ్యంపై అమెరికా జోక్యం చేసుకుని ఎలాంటి చర్యలైనా చేపడితే దానికి దీటుగా బదులిస్తామని స్పష్టంచేసింది. బుధవారమిక్కడ చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి గుయో జియాకున్ మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ చేసిన విమర్శలను తిప్పికొట్టారు. యూరోపియన్ యూనియన్‌తో పాటు సాక్షాత్తు అమెరికానే రష్యాతో వాణిజ్యం నెరుపుతున్నాయని చెప్పారు. ఉక్రెయిన్ సంక్షోభాన్ని నివారించి శాంతిని నెలకొల్పేందుకు చైనా చర్చలను చురుకుగా ప్రోత్సహిస్తోందని ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు. చైనా, భారత్ దేశాలు రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తూ ఆ దేశానికి ఆర్థిక బలాన్నిస్తున్నాయని ట్రంప్ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. 'అమెరికా, ఈయూ దేశాలతోపాటు ప్రపంచంలోని చాలా దేశాలు రష్యాతో వాణిజ్యం చేస్తున్నాయి. చైనా, రష్యా కంపెనీలు డబ్ల్యూటీఓ నిబంధనలు, మార్కెట్ సూత్రాలకు అనుగుణంగా సహకారం అందించుకుంటూ కార్యకలాపాలు సాగిస్తున్నాయి. మేము ఏ థర్డ్ పార్టీని కూడా లక్ష్యంగా ఎంచుకోలేదు. ఎవ్వరి ప్రయోజనాలను కూడా దెబ్బతీయట్లేదు. మా న్యాయమైన హక్కులను, ప్రయోజనాలను కాపాడేందుకు ఏం చేయాలో అది మాత్రమే చేస్తాం'అని గుయో జియాకున్ చెప్పారు.

తైవాన్‌ను వణికించిన 'రాగస'

• 17 మందిని బలిగొన్న సూపర్ టైఫూన్
• 21 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించిన చైనా

బీజింగ్: సూపర్ టైఫూన్ 'రాగస'బుధవారం ద్వీప దేశం తైవాన్‌ను తీవ్రంగా వణికించింది. దీని దెబ్బకు 15 మంది మృత్యువాతపడగా, 32 మంది తీవ్రంగా గాయపడ్డారు. మరో 17 మంది జాడ గల్లంతైంది. తైవాన్ తూర్పు, ఉత్తర, దక్షిణ తీర ప్రాంతాలను టైఫూన్ తాకుతోందని, దీంతో భారీ వర్షాలు కురుస్తున్నాయని అధికారులు చెప్పారు. వివిధ ప్రాంతాల్లో 100 మందికి పైగా చిక్కుకుపోయారని తైవాన్ అత్యవసర ఆపరేషన్ కేంద్రం వెల్లడించింది. జుహాయ్ నగరంలో 212 కిలోమీటర్ల వేగంతో గాలులు ఉధృతంగా వీస్తున్నాయి. రాగస.. ఈ సీజన్‌లో చైనా తీరంలో వచ్చిన 18వ టైఫూన్. భారీ వర్షాల నేపథ్యంలో చైనా అప్రమత్తమైంది. ఉత్పత్తులకు హబ్‌గా పేరొందిన దక్షిణ చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లో టైఫూన్ తీరం దాటుతుందనే హెచ్చరికల నేపథ్యంలో 21 లక్షల మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. దాని ప్రభావం పెర్ల్ నది డెల్టా ప్రాంతంలో ఇప్పటికే కనిపించిందని జాతీయ వాతావరణ కేంద్రం తెలిపింది. షెంజెన్‌లో గంటకు 200 కిలోమీటర్ల ప్రచండ వేగంతో గాలులు వీస్తున్నాయి. ఈ సంవత్సరంలో చైనా తీర ప్రాంతాలను దెబ్బతీసే శక్తిమంతమైన టైఫూన్ ఇదేనని అధికార మీడియా పేర్కొంది. భారీ వర్షాల నేపథ్యంలో హైటెక్ హబ్‌గా పేరొందిన షెంజెన్‌లోని విమానాశ్రయం, హాంకాంగ్-జుహాయ్-మకావు బ్రిడ్జిని సోమవారం నుంచే మూసివేశారు. మంగళవారం సాయంత్రం నుంచి అన్ని బస్సులు, ట్యాక్సీలు, సబ్‌వే సర్వీసులను రద్దుచేశారు. బుధవారం సాయంత్రం వరకు గువాంగ్‌జౌ అన్ని విమాన సర్వీసులను రద్దుచేయగా, జుహాయ్ 21 విమాన సర్వీసులను రద్దుచేసింది.

జడ్జీల నియామకానికి విధివిధానాలు ఖరారు చేయండి

• సీజేఐ, కేంద్ర న్యాయశాఖ మంత్రికి ఎస్‌సీబీఏ లేఖ
• కొలీజియం వ్యవస్థలో నిర్మాణాత్మక లోపాలున్నాయని విమర్శ

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు, రాష్ట్రాల హైకోర్టుల్లో న్యాయమూర్తుల నియామకానికి స్పష్టమైన విధివిధానాలు (ఎంఓపీ) రూపొందించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌కి, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్‌కు సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సీబీఏ) లేఖ రాసింది. పారదర్శకత, సమానత్వం, ప్రతిభ ఆధారంగా న్యాయమూర్తుల నియామకానికి ప్రత్యేక సంస్థ ఉండాలని కోరింది. ఈ నెల 12వ తేదీనే ఎస్‌సీబీఏ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది వికాస్‌సింగ్ ఈ లేఖ రాశారు. ప్రస్తుతం ఉన్న కొలీజియం వ్యవస్థలో నిర్మాణాత్మక లోపాలు ఉన్నాయని విమర్శించారు. సంస్కరణలు ఆలస్యమైతే న్యాయవ్యవస్థ సమగ్రత దెబ్బతింటుందని, న్యాయవ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కూడా తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తంచేశారు. కొలీజియం విధానం న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడినప్పటికీ, అది ఎన్నో తీవ్రమైన సవాళ్లను కూడా సృష్టించిందని అన్నారు. సుప్రీంకోర్టులో అర్హులైన న్యాయవాదులకు వారి స్వరాష్ట్రాల్లోని హైకోర్టులో ఉన్నతహోదా కల్పించటంలో కొలీజియం వ్యవస్థ ప్రతిసారీ నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపించారు. న్యాయ వ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉందని పేర్కొన్నారు. 2024 ఫిబ్రవరి నాటికి మహిళలు రాష్ట్రాల హైకోర్టులో 9.5 శాతం, సుప్రీంకోర్టులో 2.94 శాతం మాత్రమే ఉన్నారని గుర్తుచేశారు. ప్రతి హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టులో ఖాళీలు, అభ్యర్థుల డేటా నిర్వహణ కోసం శాశ్వత సెక్రటేరియట్ ఏర్పాటుచేయాలని కోరారు.

కర్ణాటక సీఐడీకి ఆధారాలు ఎప్పుడిస్తారు?: రాహుల్

న్యూఢిల్లీ: కర్ణాకటలో జరిగిన ఓట్ల చోరీపై అక్కడి సీఐడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారని కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ దర్యాప్తులో భాగంగా కొన్ని ఆధారాలు ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరితే ఇప్పటికీ స్పందించలేదని, తప్పించుకొనే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఈ మేరకు బుధవారం 'ఎక్స్'లో రాహుల్ పోస్టుచేశారు. కర్ణాటకలోని ఆళంద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓట్ల దొంగతనంపై సీఐడీకి ఆధారాలు ఎప్పుడు అందజేస్తారని ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను రాహుల్ ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పు, తొలగింపు కోసం ఎన్నికల సంఘం 'ఆధార్'ఆధారిత వెరిఫికేషన్ ప్రారంభించినట్లు మీడియాలో వచ్చిన వార్తలను ప్రస్తావించారు. కొత్తగా ఈ-సైన్ ఫీచర్ తీసుకొచ్చారని చెప్పారు. ఓట్ల దొంగతనం గురించి తాను బయటపెట్టిన తర్వాతే ఓట్లకు తాళం వేయాలన్న ఆలోచన ఎన్నికల సంఘానికి వచ్చిందన్నారు.

గుజరాత్‌లో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు

బీజేపీ పాలిత గుజరాత్‌లో దళితులు, వెనుకబడిన తరగతులు, పేదల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేస్తున్నారని రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. పేదల భూములు, ఇళ్ల స్థలాలు బలవంతంగా లాక్కొని బడా బాబులకు, పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. వేలాది ఎకరాలను ఉచితంగా లేదా ఒక్క రూపాయికి అప్పగిస్తున్నారని దుయ్యబట్టారు. రాజధాని గాంధీనగర్‌లో తాజాగా 400 ఇళ్లు కూల్చివేశారని తెలిపారు. గుజరాత్ మోడల్ అంటే ఇదేనా? అని నిలదీశారు. ఇదే మోడల్‌ను దేశమంతటా అమలు చేయడానికి బీజేపీ కుట్రలు సాగిస్తోందన్నారు. ప్రజల మద్దతు, అభిమానంతో అధికారంలోకి వచ్చే సత్తాలేని బీజేపీ ఓట్ల దొంగతనాన్ని నమ్ముకుంటోందని రాహుల్ ఆరోపించారు.

ఐదు రాజ్యసభ సీట్లకు అక్టోబర్ 24న ఎన్నిక

• నాలుగు స్థానాలు జమ్మూకశ్మీర్‌లోనివే..
• ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ: జమ్మూ-కశ్మీర్‌లో 2021 నుండి ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ సీట్ల భర్తీకి అక్టోబర్ 24న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం బుధవారం ప్రకటించింది. ఇవికాకుండా, పంజాబ్ నుండి ఆప్ సభ్యుడు సంజీవ్ అరోరా రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం ఉప ఎన్నిక కూడా అక్టోబర్ 24న జరగనుంది. సంజీవ్ అరోరా పంజాబ్ శాసనసభకు ఎన్నికైన తర్వాత రాజీనామా చేశారు. ఆయన రాజ్యసభ స్థానం పదవీ కాలం 2028 ఏప్రిల్ 9న ముగియాల్సి ఉంది. జమ్మూ-కశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన దాదాపు ఏడాది తర్వాత.. అక్కడి నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆ రాష్ట్ర ఎమ్మెల్యేలు రాజ్యసభ సభ్యులను ఎన్నుకుంటారు. 2021 ఫిబ్రవరి 15న గులాం నబీ ఆజాద్, నజీర్ అహ్మద్ లావే పదవీకాలం ముగిసినప్పటి నుంచి పార్లమెంటు ఎగువ సభలో జమ్ము కశ్మీర్‌కు ప్రాతినిధ్యం లేకుండాపోయింది. 2021 ఫిబ్రవరి 10న మరో ఇద్దరు సభ్యులు.. ఫయాజ్ అహ్మద్ మీర్, షమ్షేర్ సింగ్ మన్హాస్ కూడా తమ పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్నారు. జమ్మూ-కశ్మీర్ రాష్ట్రాన్ని జమ్మూ-కశ్మీర్ (శాసనసభతో), లడఖ్ (శాసనసభ లేకుండా) కేంద్రపాలిత ప్రాంతాలుగా కేంద్ర ప్రభుత్వం విభజించిందని ఎన్నికల సంఘం గుర్తు చేసింది. ఆ రాష్ట్ర రాజ్యసభ స్థానాలు ఖాళీ అయిన సమయంలో.. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఓటర్లు లేకపోవడం వల్ల.. నాలుగు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. జమ్మూ-కశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతం శాసనసభ ఏర్పాటు కావడంతో, ప్రస్తుతం రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలను నిర్వహించడానికి అవసరమైన ఓటర్లు ఉన్నాయని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అక్టోబర్ 24వ తేదీ సాయంత్రం పోలింగ్ ముగిసిన గంట తర్వాత ఓట్ల లెక్కింపు జరుగుతుందని వెల్లడించింది.

మణిపూర్‌లో బలగాలపై దాడి..కీలక నిందితుడు అరెస్ట్

ఇంఫాల్: మణిపూర్‌లో ఈ నెల 19వ తేదీన అస్సాం రైఫిల్స్ కాన్వాయ్‌పై దాడికి ప్రధాన నిందితుడిగా భావిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో ఇద్దరు జవాన్లు ప్రాణాలు కోల్పోగా, ఐదుగురు తీవ్రంగా గాయపడటం తెల్సిందే. పట్టుబడిన వ్యక్తి అందించిన సమాచారం మేరకు ఆ దాడిలో ఉపయోగించిన ఆయుధాలు, మందుగుండు సామగ్రిని పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకున్నారు. ఇంఫాల్(వెస్ట్)జిల్లా కమెంగ్ ప్రాంతంలో సాయుధ మిలిటెంట్లు సంచారిస్తున్నారనే పోలీసులు, భద్రతా బలగాలు ఈ నెల 24న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ఆపరేషన్ చేపట్టాయి. ఈ సందర్భంగా కాల్పుల అనంతరం ఖుండోంగ్‌బామ్ ఓజిత్ సింగ్(47)అనే వ్యక్తి పట్టుబడ్డాడు. నిషేధిత పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ దన్నుతో దాడిలో పాల్గొన్నట్లు విచారణలో ఒప్పుకున్నాడు.

పాక్‌లో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై దాడి

12 మందికి పైగా గాయాలు

ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై జరిగిన బాంబు దాడిలో మహిళలు, పిల్లలతో సహా దాదాపు పన్నెండు మందికి పైగా గాయపడ్డారు. క్వెట్టాకు వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ మంగళవారం మాస్తుంగ్‌లోని స్పిజెండ్ ప్రాంతంలో లక్ష్యంగా ఈ బాంబు దాడి జరిగింది. ఈ ఏడాది మార్చి నుంచి ఈ రైలుపై వరుసగా జరుగుతున్న దాడుల్లో ఇది తాజాది కావడం గమనార్హం. రైల్వే అధికారుల కథనం ప్రకారం, పెషావర్ నుండి వస్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆరు బోగీలు పేలుడు తర్వాత పట్టాలు తప్పగా, ఒకటి బోల్తా పడింది.

కఠ్మాండులో భారత జాతీయుని అరెస్ట్

మలద్వారంలో బంగారం తరలిస్తుండగా పట్టివేత

కఠ్మాండు: నేపాల్‌లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం ఒక భారత జాతీయుడు తన శరీరంలో బంగారం దాచి అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డాడు. 48 ఏళ్ల రోనక్ మదానీ మంగళవారం విమానాశ్రయం లాంజ్‌లో అనుమానాస్పదంగా కనిపించాడు. దీంతో భద్రతా సిబ్బంది అతన్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించి ఎక్స్ రే తీశారు. నిందితుడు తన మలద్వారంలో మూడు బంగారు ప్యాకెట్లను దాచినట్లు వెల్లడైంది. ఈ మూడు ప్యాకెట్లలో మొత్తం 835 గ్రాముల బంగారం ఉంది. ముంబై నుంచి ఇండిగో విమానంలో ఇతడు వచ్చినట్టు వెల్లడైంది.

కాకతీయుల కాలంలో ప్రభుత్వ ప్రధాన ఆదాయం..?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ చరిత్ర

కాకతీయ యుగ విశేషాలు

పన్నులు

కాకతీయుల కాలంలో స్థూలంగా అయిదు రకాల పన్నులుండేవి.

అవి: 1. భూమి పన్ను, 2. పారిశ్రామిక, ఆస్తి పన్నులు, 3. వృత్తి పన్నులు, 4. వ్యాపార పన్నులు, 5. ఇతర పన్నులు.

ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ మార్గం భూమి శిస్తు. వర్తకం, పరిశ్రమలు, వృత్తులపై విధించే పన్నులు రెండో ఆదాయ మార్గం. పశుగ్రాసానికి పనికి వచ్చే పచ్చికబయళ్లపై వసూలు చేసే పన్ను, అడవుల కలపపై వేసే పన్ను మూడో ఆదాయ మార్గంగా ఉండేది. వర్తక సరకులు, ఎగుమతి దిగుమతులు, తయారైన వస్తువుల మీద వేసే పన్నును 'సుంకం'గా పేర్కొనేవారు. సాధారణంగా సుంకాలు వసూలు చేసే అధికారం వర్తక శ్రేణులకు ఇచ్చేవారు.

న్యాయ పాలన

సామాన్యమైన వివాదాలన్నింటినీ గ్రామ సభల్లో గ్రామ ప్రభువులు పరిష్కరించేవారు. గ్రామాల్లో దొంగతనాలు జరగకుండా 'తలారి' అనే గ్రామోద్యోగి చూసేవాడు. రాజే అంతిమ న్యాయ నిర్ణేత. యాజ్ఞవల్క్య స్మృతి లాంటి ప్రాచీన స్మృతి గ్రంథాల్లో పేర్కొన్న సూత్రాలను అనుసరించి ధర్మాసనాలు ఏర్పరిచేవారు. ఒకరిద్దరు రాజాధికారులతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన సభల్లో న్యాయ సమస్యలు పరిష్కారమయ్యేవి. వీరిని 'మహాజనులు'గా పేర్కొనేవారు. సమస్య పరిష్కారమైన వెంటనే సభ రద్దయ్యేది. ప్రస్తుతం గ్రామ పెద్దల మాదిరిగా ఈ మహాజనులు పనిచేసేవారు. తెగల్లో వివాదాలను 'సమయాలే' పరిష్కరించేవి.

సైనిక వ్యవస్థ

కాకతీయ సైన్యంలో చక్రవర్తి సైన్యం, నాయంకర సైన్యం అని రెండు విభాగాలు ఉండేవి. కాకతీయ చక్రవర్తులు సైన్యానికి స్వయంగా నాయకత్వం వహించేవారు. వీరి రాజ్యంలో స్థల, జల, వన, గిరి అనే నాలుగు రకాల కోటలు ఉన్నట్లు తెలుస్తోంది. కాకతీయుల కాలంలో ఓరుగల్లు, రాయచూరు, గోల్కొండ, భువనగిరి, రాచకొండ, దేవరకొండ, నల్లగొండ, పానుగల్లు కోటలు శత్రు దుర్భేద్యమైనవిగా పేరు పొందాయి.



ఆర్థిక పరిస్థితులు

కాకతీయుల కాలంలో ఆంధ్రదేశం సిరి సంపదలతో విలసిల్లినట్లు అమీర్ ఖుస్రూ, అబ్దుల్లా వాసఫ్, మార్కోపోలో లాంటి విదేశీ యాత్రికుల రచనల ద్వారా తెలుస్తోంది.

వ్యవసాయం: తెలంగాణప్రాంతంలో సాగుభూమిని, నీటి వనరులను పెంచడానికి కాకతీయులు ఎనలేని కృషి చేశారు. వీరు చెరువులు నిర్మించి నీటి పారుదలపై శ్రద్ధ వహించారు. రెండో బేతరాజు సెట్టి సముద్రం, కెరె సముద్రం, కేసరి సముద్రం చెరువులను నిర్మించాడు. గణపతిదేవుడు రాజ్యం నలుమూలలా అనేక చెరువులు నిర్మించాడు. గణపతిదేవుడి సేనాని రేచర్లరుద్రుడు 17,258 ఎకరాలకు సాగునీరు అందించేవిధంగా పాకాల చెరువును నిర్మించాడు. దీని విస్తీర్ణం 12 చ.కి.మీ. రామప్ప చెరువును నిర్మించింది కూడా ఇతడే. రేచర్ల రెడ్లు 35 నీటి వనరులను ఏర్పాటు చేశారు. కాటచమూపతి కాట సముద్రం; చౌడ చమూపతి చౌడ సముద్రం; నామిరెడ్డి సబ్బి సముద్రం, గౌర సముద్రం, కోమటి చెరువు; ఎరకసాని ఎరక సముద్రం నిర్మించారు. వీటితో పాటు చింతల సముద్రం, నామా సముద్రం కూడా ఉండేవి. చెరువుల నిర్మాణంలో పాల్గొన్న శ్రామికులకు దినసరి వేతనాలు చెల్లించేవారు. చెరువులతో పాటు ఊట కాలువలను కూడా నిర్మించారు. మూసీ నది నుంచి సాగే మూసెటి కాలువ; ఆలేరు నది నుంచి ఆలేటి కాలువ; కూచినేని కాలువ, రావిపాటు కాలువ, బొమ్మకంటి కాలువ, ఉటుంకాలువ, చింతల కాలువల గురించి పిల్లలమర్రి శాసనాల్లో పేర్కొన్నారు. ఏతం, మోటలతో కూడా వ్యవసాయం చేసేవారు. కొత్తగా పొలాలను సాగు చేయడానికి కాకతీయ రాజులు కృషి చేశారు. ప్రతాపరుద్రుడి కాలంలో అడవులను నరికేసి విశాల భూభాగాలను సాగులోకి తీసుకువచ్చారు. నేటి రాయలసీమ, పల్నాడు ప్రాంతాల్లోని అనేక గ్రామాలు ప్రతాపరుద్రుడి కాలంలో రూపొందినవేనని ఆ గ్రామ కైఫీయతుల ద్వారా తెలుస్తోంది. తెలంగాణలోని మంథెన, కాళేశ్వరం, చెన్నూరు, నర్సంపేట, అచ్చంపేట, ఖమ్మంమెట్టు, కొత్తగూడెం అటవీ ప్రాంతాల్లోని గ్రామాల్లో ఎక్కువ భాగం కాకతీయుల కాలంలోనే ఏర్పడినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. గ్రామం, చెరువును నిర్మించడం నాడు పుణ్యకార్యంగా భావించేవారు. గ్రామాలను ఏర్పరచడానికి అన్ని వృత్తుల వారికి ప్రోత్సాహకాలు ఇచ్చేవారు. చాలా మంది కాకతీయ రాజులు, రాణులు అటవీ, బీడు భూములను వ్యవసాయ యోగ్యంగా చేశారు. వీరి పేరు మీద అనేక గ్రామాలు ఏర్పడ్డాయి. గణపవరం, ఘన్‌పూర్, మహాదేవపురం, రుద్రవరం, బయ్యారం, ముప్పవరం, కుందవరం మొదలైనవన్నీ వీటికి ఉదాహరణ. భూమిపై ప్రాథమిక స్వామ్యం రాజుది, ద్వితీయ స్వామ్యం వ్యక్తిది.

రైతులు వరి, గోధుమలు, కొర్రలు, జొన్నలు, మొక్కజొన్నలు, నీలిమందు, ఆముదాలు, నువ్వులు, పెసలు, కందులు, చెరకు, నూనెగింజలు, ఆవాలు, సజ్జలు, మినుములు, ఉలవలు, పత్తి, అల్లం, పసుపు, ఉల్లి తదితర పంటలు పండించేవారు. ఓరుగల్లు ప్రాంతంలో సువాసనలు వెదజల్లే బియ్యం తయారైనట్లు సాహిత్యం ద్వారా తెలుస్తోంది. ఆ కాలంలో కొబ్బరి, చెరకు, మామిడి, జామ, అరటి తోటలు విస్తారంగా ఉండేవి. సాధారణంగా ప్రతి గ్రామంలో బెల్లం, నూనె గానుగలు ఉండేవి. పశు సంపద పుష్కలంగా ఉండేది.

పరిశ్రమలు: నాడు వ్యవసాయంతో పాటు అనేక పరిశ్రమలు కూడా ఉండేవి. పాల్కురికి సోమనాథుడు 'పండితారాధ్య చరిత్ర'లో ఇరవైకి పైగా వస్త్రాల గురించి పేర్కొన్నాడు. ఓరుగల్లులో రత్న కంబళ్లు, ముఖమల్ వస్త్రాలు నేసేవారు. ఏకామ్రనాథుడు ఓరుగల్లులో చిత్తరువులు రాసే ఇళ్లు 1500 వరకు ఉండేవని పేర్కొన్నాడు. నాడు చిత్రకళకు మంచి ఆదరణ ఉండేది. పాల్కురికి 'బసవపురాణం'లో యాభై రకాల దుస్తుల పేర్లను ప్రస్తావించాడు. కాకతీయుల రాజ్యంలో శ్రేష్ఠమైన సన్నని వస్త్రాలు నేసేవారని, అవి సాలెపురుగు జాలె మాదిరిగా ఉండేవని మార్కోపోలో ప్రశంసించాడు. వీటి ఆధారంగా ఆ కాలంలో పద్మశాలీలకు మంచి నైపుణ్యం ఉండేదని తెలుస్తోంది. పల్లకీల మీద చెక్కిన నగిషీల వర్ణనను పరిశీలిస్తే నాటి వడ్రంగుల పని నైపుణ్యం అర్థమవుతుంది. పంచలోహాలతో వివిధ రకాల వస్తువులను తయారు చేసేవారు. నిర్మల్‌లో తయారైన కత్తులకు డమాస్కస్‌లోనూ మంచి ఆదరణ ఉండేది. గోల్కొండ ప్రాంతంలో వజ్రాల గనులున్నట్లు మార్కోపోలో రాశారు. వ్యవసాయానికి అవసరమైన పరికరాలను గ్రామాల్లోనే తయారు చేసేవారు. పానగల్లు, చండూరులో దేవాలయాల్లో ఉపయోగించే కంచు గంటలు, పళ్లాలు, పాత్రలను రూపొందించేవారు.

వర్తక - వాణిజ్యం: శాతవాహనుల తర్వాత క్రమంగా క్షీణించిన దేశీయ, విదేశీ వాణిజ్యాన్ని కాకతీయులు పునరుద్ధరించారు. కాకతీయుల కాలంలో దేశీయ వాణిజ్యానికి ప్రధాన కేంద్రం ఓరుగల్లు. ఆ తర్వాత తెలంగాణలో మంథెన, అలంపురం, జడ్చర్ల, మగతల, పేరూరు ప్రధాన వాణిజ్యకేంద్రాలుగా ఉండేవి. పలనాటి సీమ నుంచి వాడపల్లి, నకిరెకల్, పిల్లలమర్రి మీదుగా వ్యాపారులు వరంగల్ వచ్చేవారు. బళ్లారి-చిత్తూరు, రాయచూరు-కొలనుపాక, బీదరు-కొలనుపాక, కల్యాణి-కొలనుపాక-అనుమకొండ, బీదరు-పటాన్‌చెరువు-వరంగల్ మొదలైనవి ముఖ్యమైన వాణిజ్య మార్గాలుగా ఉండేవి.



కాకతీయుల పాలనలో తెలంగాణలో వర్తక శ్రేణుల నిర్మాణంలో గుర్తించదగిన మార్పు వచ్చింది. ఆ కాలంలో వ్యాపారం బలిజలకు, వైశ్యులకే పరిమితం కాలేదు. రెడ్లు, నాయుళ్లు, బోయలు, దాసర్లు, తెలికలు, పద్మశాలీలు, వ్యవసాయదారుల లాంటి ఉత్పత్తిదారులు, కమ్మరి, కంసాలి, మేదరి లాంటి వృత్తి కులాల వారు వ్యాపారంలోకి వచ్చారు. వివిధ వృత్తికారులు, ఉత్పత్తిదారులు సొంత సమయాలను ఏర్పరచుకొని తమ కులవృత్తులతో పాటు వ్యాపారాలను నిర్వహించుకునేవారు. వీరిలో కొంత మంది కేవలం తమ ఉత్పత్తులనే అమ్ముకునేవారు. అందువల్ల ఇంత మంది వ్యాపారంలోకి వచ్చినప్పటికీ ప్రధానంగా వ్యాపారం వైశ్యుల చేతిలోనే ఉండేది. గోధుమ, పెసలు, వడ్లు, జొన్నలు, ఉప్పు, నూనె, నెయ్యి, మిరియాలు, ఆవాలు, తేనె, తగరం, రాగి, కర్పూరం, కస్తూరి, పట్టు, రత్నాలు, ముత్యాలు, పూసలు, పసుపు, ఉల్లిగడ్డలు, అల్లం, నూలు, దుంపలు మొదలైన ఉత్పత్తుల వ్యాపారం జరిగేది.

విదేశీ వాణిజ్యం: కాకతీయుల కాలంలో 'మోటుపల్లి' విదేశీ వాణిజ్యానికి ప్రసిద్ధమైన రేవు పట్టణంగా గుర్తింపు పొందింది. చాళుక్య, చోళ రాజుల కారణంగా దెబ్బతిన్న విదేశీ వ్యాపారాన్ని గణపతిదేవుడు ఈ రేవు పట్టణం ద్వారా పునరుద్ధరించాడు. దీని ద్వారా ఇండోనేషియా, జావా, సుమత్రా, జపాన్, మలయా, బర్మాతో వ్యాపారం చేసేవారు. మార్కోపోలో ఈ రేవు పట్టణాన్ని సందర్శించాడు. ఇక్కడి నుంచి ఎగుమతయ్యే వస్తువుల్లో వజ్రాలు, పట్టుతో తయారయ్యే సన్నని వస్త్రాలు ముఖ్యమైనవని అతడు పేర్కొన్నాడు. కాకతీయుల నాణేలు ఎక్కువగా లభించలేదు. కానీ శాసనాలు, సాహిత్యంలో నాణేల ప్రస్తావన ఉండేది.

సాంఘిక పరిస్థితులు

కాకతీయుల కాలంనాటి సంఘంలో ప్రధానంగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర కులాలు ఉండేవి. ప్రతి కులంలో అనేక ఉపకులాలు ఏర్పడ్డాయి. ఏకామ్రనాథుడు 'ప్రతాపచరిత్ర'లో, వినుకొండ వల్లభరాయుడు 'క్రీడాభిరామం'లో కాకతీయుల కాలంనాటి వివిధ వృత్తుల గురించి ప్రస్తావించారు. కోమట్లు, ఈదురవారు, గొల్లవారు, అక్కలవారు (అగసాల), సాలెవారు, మంగలులు, కుమ్మరివారు, బోయవారు, రుంజులు, పిచ్చుకుంట్లు, పంబల, బవని, మేదర, గాండ్ల మొదలైన కులాల పేర్లను శాసనాల్లోనూ పేర్కొన్నారు.

హిందూ మతాన్ని సంస్కరించే ఉద్దేశంతో శైవ, వైష్ణవ మతాలు ఆవిర్భవించాయి. కుల నిర్మూలన కోసం పుట్టిన వీటి ద్వారా సంఘంలో కొత్త కులాలు ఏర్పడ్డాయి. ఈ విధంగా శైవుల్లో లింగాయతులు, బలిజలు, జంగాలు, తంబళ్ల మొదలైన కులాలు ఏర్పడ్డాయి. వైష్ణవుల్లో నంబులు, సాతానులు, దాసర్లు మొదలైన కులాలు ఆవిర్భవించాయి. 'అష్టాదశ కులాలు' అప్పటికే ప్రాచుర్యంలో ఉన్నాయి.

కాకతీయుల కాలంలో బాల్యవివాహాలు జరిగాయి. అనులోమ, ప్రతిలోమ వివాహ పద్ధతులు ఉండేవి. రుద్రమదేవి కుమార్తె రుయ్యమను బ్రాహ్మణ మంత్రి ఇందులూరి అన్నయ్య దేవుడు పెళ్లి చేసుకోవడం దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు. అయినప్పటికీ కుల నిర్మూలన ప్రయత్నాలు విఫలమయ్యాయి. కాకతీయుల కాలంలో వెలమలు సంఘ సంస్కర్తలుగా, రెడ్లు పూర్వాచార పరాయణులుగా ఉన్నట్లు తెలుస్తోంది.

నాడు రాజకీయంగా ప్రాబల్యం వహించిన రెడ్లు, వెలమల మధ్య అధికారం కోసం పోటీ ప్రారంభమైంది. ఈ కాలంలో అష్టాదశ వర్ణాల్లో అగ్రవర్ణమైన బ్రాహ్మణ వర్ణానికి చెందినవారు రాజకీయ ప్రాబల్యాన్ని కోల్పోయారు. రాజకీయాధికారం చతుర్థ వర్ణ పరమైంది. క్షత్రియ వంశాలు నామమాత్రంగా అధికారంలో ఉండేవి.

కాకతీయుల కాలంనాటి సాంఘిక జీవితానికి సంబంధించిన ఒక ప్రధాన లక్షణం కుల సంఘాలు. వీటిని 'సమయములు' అనేవారు. నగరాలు, గ్రామాలు పేటలుగా విభజించి ఉండేవి. అక్కలవాడ, భోగంవీధి, వెలిపాళె, మేదరవాడ, మోహరినాడు మొదలైనవి ఇలాంటివే. పూటకూళ్ల ఇళ్లు ఉండేవి. బసవ పురాణం ఆధారంగా ఆనాటికే వెట్టి వ్యవస్థ ఉన్నట్లు తెలుస్తోంది. మహిళలు పాత్ర, గొండ్లి, పేరణి, కోలాటం, గొబ్బిళ్లు, గుర్రం, భంజళి మొదలైన క్రీడలతో వినోదం పొందేవారు.

వాస్తు, శిల్ప కళ

కాకతీయ రాజులు, వారి సామంతులు అనేక జైన, శైవ, వైష్ణవాలయాలను నిర్మించారు. దేవాలయ నిర్మాణంలో కాకతీయులు పశ్చిమ చాళుక్యుల వాస్తు విధానాన్ని అనుసరించారు. వీరు త్రికూటాలయాలను ఇదే పద్ధతిలో నిర్మించారు. బేతిరెడ్డి భార్య ఎరకేశ్వరాలయం నిర్మించారు. నామిరెడ్డి పిల్లలమర్రిలో కాటేశ్వర, కాచేశ్వర, నామేశ్వర ఆలయాలను నిర్మించాడు. పాలంపేట, పిల్లలమర్రి, పానగల్లు, హన్మకొండలో ఉన్న ఆలయాలను త్రికూట పద్ధతిలోనే నిర్మించారు. నంది విగ్రహాలు కాకతీయ శిల్ప ప్రాభవానికి నిదర్శనాలు. కాకతీయ శిల్పం చాళుక్యుల శిల్పం కంటే నిగ్గ తేలి ఉంది. ఇది కొంత ప్రాంతీయ లక్షణాలను సంతరించుకొని ఉంటుంది. దేశీయ నృత్య రీతులకు ప్రాతినిధ్యం వహిస్తున్న నాట్యగత్తెల కోలాట దృశ్యాలు కూడా కాకతీయుల కళా నైపుణ్యానికి తార్కాణంగా ఉన్నాయి..

మాదిరి ప్రశ్నలు

1. ఏ కాకతీయ పాలకుడి కాలంలో విశాల భూభాగాలు సాగులోకి వచ్చాయి?
   1) గణపతిదేవుడు 2) ప్రతాపరుద్రుడు
   3) రుద్రదేవుడు 4) రెండో బేతరాజు
2. రాయలసీమ, పల్నాడు ప్రాంతాల్లోని అనేక గ్రామాలు ఎవరి కాలంలో ఏర్పడ్డాయని కైఫీయత్తుల ద్వారా తెలుస్తోంది?
   1) బేతరాజు 2) ప్రోలరాజు
   3) ప్రతాపరుద్రుడు 4) రుద్రమదేవి
3. కాకతీయ రాజ్యంలో శ్రేష్ఠమైన వస్త్రాలు ఉన్నాయని ప్రశంసించిన విదేశీ యాత్రికుడు?
   1) మెగస్తనీస్ 2) ప్లీని
   3) మార్కోపోలో 4) నికోలో కాంటి
4. గోల్కొండ ప్రాంతంలో వజ్రాల గనులు ఉన్నట్లు రాసిన విదేశీ యాత్రికుడు?
   1) టాలెమి 2) మార్కోపోలో
   3) ప్లీని 4) కొలంబస్

సమాధానాలు

1) 2; 2) 3; 3) 3; 4) 2.

చతుర సాహిత్య లక్షణ చక్రవర్తి ఎవరి బిరుదు?



ఉపాధ్యాయ పోటీ పరీక్షల్లో తెలుగు సబ్జెక్టు కీలక పాత్ర పోషిస్తోంది. కాబట్టి అభ్యర్థులు అశ్రద్ధ చేయకుండా తెలుగుపై పట్టు సాధించాలి. ఇందులో ఎక్కువగా కవులు, రచయితలు, వారి కాలాలు, బిరుదులు, రచనలు, కావ్య ప్రక్రియలు, ప్రసిద్ధ కొటేషన్లు, సాహిత్య అంశాలు, సంధులు, సమాసాలు, ఛందస్సు, అలంకారాలు, అర్థాలు, నానార్థాలు, పర్యాయ పదాలు, ప్రకృతి- వికృతులు, జాతీయాలు- సామెతలు, ప్రత్యక్ష కథనం- పరోక్ష కథనం, నామ్నీకరణం, వాక్య భేదాలు తదితర వ్యాకరణఅంశాలపై ప్రశ్నలు అడుగుతారు. కాబట్టి వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలి. 8, 9, 10 తరగతుల కొత్త పాఠ్య పుస్తకాలను సేకరించి సొంత నోట్సు ప్రిపేర్ చేసుకోవాలి.

కవులు - పరిచయం

1. **గంగాపురం హనుమచ్ఛర్మ (1925-96):**
   గొప్ప కవి పండితులు, రాజకీయవేత్త, సమాజ సేవకులు
   పాఠ్యభాగం: దుందుభి
   ప్రక్రియ : గేయం
   ఇతివృత్తం: పర్యావరణం
   రచనా విశేషాలు: రుగ్వేద విజ్ఞానం, దుందుభి (నదీకావ్యం), మల్కిభరామ, గోపన
2. **డా. బిరుదురాజు రామరాజు (1925-2010):**
   జానపద సాహితీ వేత్త
   పాఠ్యభాగం: మన సంస్కృతి
   ప్రక్రియ: వ్యాసం
   ఇతివృత్తం: సంస్కృతి
   రచనా విశేషాలు: తెలుగు జానపద గేయ సాహిత్యం, చరిత్రకెక్కిన చరితార్థులు, ఆంధ్ర యోగులు, మరుగుపడిన మాణిక్యాలు, ఉర్దూ, తెలుగు నిఘంటువులు, శ్రీ సత్యసాయి విన్నపాలు, తెలుగు వీరుడు, వీరగాథలు, అల్లూరి సీతారామరాజు, తెలుగు జానపద రామాయణం, తెలుగు సాహిత్యోద్యమకారులు, తెలంగాణ పల్లెపాటలు, తెలంగాణ పిల్లల పాటలు .
3. **నన్నయ (11వ శతాబ్దం):**
   బిరుదు: ఆదికవి, వాగానుశాసనుడు.
   పాఠ్యభాగం: అమ్మ కోసం
   ప్రక్రియ: పద్యం
   ఇతివృత్తం: మాతృభక్తి
   రచనా విశేషాలు: మహాభారతం, ఆంధ్రశబ్ద చింతామణి, చాముండికా విలాసం, ఇంద్ర విజయం.
4. **కొండూరు వీరరాఘవాచార్యులు (20వ శతాబ్దం):**
   పాఠ్యభాగం: నీతి పరిమళాలు
   ప్రక్రియ: శతకం
   ఇతివృత్తం: నైతిక విలువలు
   రచనా విశేషాలు: మిత్ర సాహస్రి
5. **శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ) (1910-83):**
   బిరుదు: మహాకవి, అభ్యుదయ కవిత్వ మూలవిరాట్టు.
   పాఠ్యభాగం: ప్రతిజ్ఞ **ప్రక్రియ:** గీతం
   ఇతివృత్తం: సామాజిక చైతన్యం
   రచనా విశేషాలు: ప్రభవ (భావ కవితా సంపుటి), మహాప్రస్థానం, ఖడ్గసృష్టి, మూడు యాభైలు, చరమరాత్రి, మరో ప్రస్థానం, సిప్రాలి, కార్టూన్ కవితలు, 1999 రేడియో నాటికలు, అనంతం (ఆత్మకథ).
6. **నార్ల వెంకటేశ్వరరావు (1908):** పత్రికా సంపాదకులు, కవి, విమర్శకులు, నాటక కర్త.
   పాఠ్యభాగం: అజంతా చిత్రాలు
   ప్రక్రియ: యాత్రా రచన
   రచనా విశేషాలు: రష్యన్ కథలు(అనువాద రచన), నరకంలో హరిశ్చంద్రుడు (నాటకం), నార్లవారి మాట (శతకం), కొత్తగడ్డ (నాటికల సంపుటి), సీత జోస్యం.
7. **గౌరన (15వ శతాబ్దం):**
   బిరుదు: చతుర సాహిత్య లక్షణ చక్రవర్తి, ప్రతివాద గజ పంచాననుడు.
   పాఠ్యభాగం: హరిశ్చంద్రుడు
   ప్రక్రియ : ద్విపద కావ్యం
   రచనా విశేషాలు: నవనాథ చరిత్ర (ద్విపద కావ్యం), హరిశ్చంద్రోపాఖ్యానం (ద్విపద కావ్యం), లక్షణ దీపిక (సంస్కృత గ్రంథం).
8. **వట్టికోట ఆళ్వారుస్వామి (1915-61):**
   గొప్ప నవలాకారుడు
   పాఠ్యభాగం: చిన్నప్పుడే **ప్రక్రియ :** కథానిక
   ఇతివృత్తం: సామాజిక స్పృహ
   రచనా విశేషాలు: ప్రజల మనిషి (ప్రసిద్ధ నవల), గంగు (ప్రసిద్ధ నవల), జైలు లోపల (కథల సంపుటి).
9. **డా. సి. నారాయణ రెడ్డి (సినారె) (1931):**
   బిరుదు: పద్మభూషణ్
   పాఠ్యభాగం: జీవన భాష్యం
   ప్రక్రియ: గజల్
   ఇతివృత్తం: సామాజిక స్పృహ
   రచనా విశేషాలు: నాగార్జున సాగరం, కర్పూర వసంతరాయలు, మధ్యతరగతి మందహాసం, విశ్వంభర, ప్రపంచ పదులు, మట్టిమనిషి ఆకాశం, సినారె గజళ్లు, మంటలూ - మానవుడు, అక్షరాల గవాక్షాలు, రుతుచక్రం.
10. **డా. ఇరివెంటి కృష్ణమూర్తి (1930-89):**
    రచనా విశేషాలు: తెలుగు ఉత్తర భారత సాహిత్యాలు, చాటువులు, వాగ్భూషణమ్, వేగు చుక్కలు, వెలుగు బాటలు, అడుగు జాడలు, కవి సమయాలు (సిద్ధాంత గ్రంథం).
11. **అయ్యలరాజు రామభద్రుడు (16వ శతాబ్దం):**
    పాఠ్యభాగం: సముద్ర లంఘనం
    ప్రక్రియ: ప్రబంధం
    రచనా విశేషాలు: రామాభ్యుదయం (ప్రబంధం), సకలకథాసారా సంగ్రహం
12. **నండూరి రామమోహన్‌రావు (1927-2011):** పత్రికా సంపాదకులు.
    పాఠ్యభాగం: సంస్కరణ
    ప్రక్రియ: వార్తావ్యాఖ్య
    రచనా విశేషాలు: విశ్వరూపం, నరావతారం, విశ్వదర్శనం, పల్లవి - అనుపల్లవి, చిరంజీవులు, నండూరి రామమోహనరావు వ్యాఖ్యావళి, చిలక చెప్పిన రహస్యం, మయూర కన్య, హరివిల్లు (పిల్లల గేయాలు).
13. **ఎస్.టి. జ్ఞానానందకవి (1922-2011):**
    బిరుదు: పద్మశ్రీ **పాఠ్యభాగం:** సందేశం
    ఇతివృత్తం: జాతీయ సమైక్యత
    రచనా విశేషాలు: దీనబంధు శతకం, ఆమ్రపాలి, పాంచజన్యం, క్రీస్తు శతకం, నా జీవిత గాథ, కూలి నుంచి కళాప్రపూర్ణ వరకు.

వివిధ శతక కవులు - రచనా విశేషాలు:

* భర్తృహరి (7వ శతాబ్దం) - సుభాషిత త్రిశతి
* ధూర్జటి (16వ శతాబ్దం) - శ్రీకాళహస్తీశ్వర శతకం
* తాళ్లపాక పెద్ద తిరుమలయ్య (16వ శతాబ్దం) - వేంకటేశ్వర శతకం
* మారద వెంకయ్య (17వ శతాబ్దం) - భాస్కర శతకం
* కంచర్ల గోపన్న (17వ శతాబ్దం) - దాశరథీ శతకం
* నీలకంఠ దీక్షితులు (17వ శతాబ్దం) - సభారంజన శతకం (మూల కర్త)
* ఏనుగు లక్ష్మణ కవి (18వ శతాబ్దం) - సుభాషిత రత్నావళి
* ఏలూరిపాటి అనంతరామయ్య (20వ శతాబ్దం) - సభారంజన శతకం (అనువాద కర్త).

మాదిరి ప్రశ్నలు

1. గంగాపురం హనుమచ్ఛర్మ రాసిన దుందుభి ఒక ?
   1) ప్రేమ కావ్యం 2) నదీ కావ్యం
   3) వచన కావ్యం 4) అనువాద కావ్యం
2. మహబూబ్‌నగర్ జిల్లా గంగాపురం ప్రాంతంలో ఏ నదిని 'దేవసేన' అని పిలుస్తారు?
   1) తుంగభద్ర 2) కృష్ణా
   3) మంజీర 4) దుందుభి
3. తెలుగు జానపద గేయ సాహిత్యం ఎవరి పరిశోధన గ్రంథం?
   1) బిరుదురాజు రామరాజు
   2) ఎస్.టి. జ్ఞానానంద కవి
   3) నాయని కృష్ణకుమారి
   4) ఇరివెంటి కృష్ణమూర్తి
4. బిరుదురాజు రామరాజు స్వస్థలం?
   1) కల్వకుర్తి (మహబూబ్ నగర్)
   2) దేవనూరు (వరంగల్)
   3) కవుతవరం (కృష్ణా)
   4) నకిరేకల్ (నల్గొండ)
5. కింది వాటిలో బిరుదురాజు రామరాజు రచన కానిది?
   1) తెలుగు వీరుడు
   2) తెలుగు జానపద రామాయణం
   3) తెలుగు జానపద గేయగాథలు
   4) తెలంగాణ పల్లె పాటలు
6. అనువాద పద్ధతి, శైలిలో తర్వాత తరం కవులకు మార్గదర్శకుడు?
   1) నన్నయ 2) తిక్కన
   3) ఎర్రన 4) శ్రీనాథుడు
7. నన్నయ రాసిన 'అమ్మ కోసం' పాఠ్య భాగం ఏ ప్రక్రియ?
   1) పురాణం 2) ఇతిహాసం
   3) ప్రబంధం 4) పురాణేతిహాసం
8. కిందివాటిలో నన్నయ కవిత్వంలో ప్రధాన లక్షణం కానిది?
   1) అక్షర రమ్యత
   2) ప్రసన్న కథా కలితార్థయుక్తి
   3) సూక్తి వైచిత్రి
   4) నానారుచిరార్థసూక్తి నిధిత్వం
9. సభారంజన శతకం- మూలకర్త?
   1) భర్తృహరి
   2) కొండూరు వీరరాఘవాచార్యులు
   3) ఏలూరిపాటి అనంతరామయ్య
   4) నీలకంఠ దీక్షితులు
10. కొండూరు వీరరాఘవాచార్యులు రాసిన శతకం?
    1) మిత్రసాహస్రి
    2) సభారంజన శతకం
    3) మిత్రార్థ శతకం
    4) వేంకటేశ శతకం
11. నీతి, భక్తి, వైరాగ్యాలను ప్రధానంగా బోధించే రచనలు?
    1) పురాణాలు
    2) ఇతిహాసాలు
    3) శతకాలు 4) ఖండకావ్యాలు
12. శ్రీశ్రీ 18వ ఏట వెలువరించిన 'ప్రభవ' ఒక?
    1) అభ్యుదయ కవితా సంపుటి
    2) వచన కవితా సంపుటి
    3) విప్లవ కవితా సంపుటి
    4) భావ కవితా సంపుటి
13. చరమరాత్రి కథల ద్వారా చైతన్య స్రవంతి పద్ధతిని తెలుగు రచనలలో ప్రవేశ పెట్టిన వారు?
    1) సి. నారాయణ రెడ్డి(సినారె)
    2) శ్రీశ్రీ
    3) నార్ల వేంకటేశ్వరరావు
    4) త్రిపురనేని గోపీచంద్
14. కృష్ణాజిల్లా కవుతవరంలో జన్మించిన నార్ల వేంకటేశ్వరరావు ఒక గొప్ప?
    1) పత్రికా సంపాదకుడు
    2) కవి, విమర్శకుడు
    3) నాటక కర్త 4) పైవన్నీ
15. రష్యన్ కథలను తెలుగువారికి అందించిన రచయిత?
    1) సి. నారాయణ రెడ్డి(సినారె)
    2) సామల సదాశివ
    3) నార్ల వేంకటేశ్వర రావు
    4) నండూరి రామమోహనరావు
16. 'చతుర సాహిత్య లక్షణ చక్రవర్తి' అని ఎవరికి బిరుదు?
    1) గౌరన
    2) అయ్యలరాజు రామభద్రుడు
    3) కొరవి గోపరాజు
    4) శ్రీకృష్ణదేవరాయలు

సమాధానాలు

1) 2;	2) 4;	3) 1;	4) 2;
5) 3;	6) 1;	7) 2;	8) 3;
9) 4;	10) 1;	11) 3;	12) 4;
13) 2;	14) 4;	15) 3;	16) 1.

రక్తంలోని హిమోగ్లోబిన్‌లో ఉండే లోహ అయాన్ ఏది?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

రసాయన శాస్త్రం



మాదిరి ప్రశ్నలు

1. మానవ శరీరంలో అత్యధిక శాతం ఉండే మూలకం ఏది?
1) కార్బన్ 2) ఆక్సిజన్
3) నైట్రోజన్ 4) సోడియం

2. ఎత్తైన పర్వత ప్రాంతాల్లో నివసించే ప్రజల్లో ఎక్కువగా కనిపించే వ్యాధి ఏది?
1) కంటి శుక్లాలు 2) రక్తహీనత
3) గాయిటర్ 4) ఫ్లోరోసిస్

3. అయోడిన్‌కు సంబంధించి సరికాని వాక్యం ఏది?
1) సముద్రపు ఆహారంలో ఎక్కువగా లభిస్తుంది
2) ఎత్తైన ప్రదేశాల్లోని నీటిలో అయోడిన్ లభ్యత తక్కువగా ఉంటుంది
3) పిల్లల ఆహారంలో అయోడిన్ లోపిస్తే మందకొడిగా ఉండటంతో పాటు పెరుగుదల లోపిస్తుంది
4) అయోడిన్ ఫ్లోరోసిస్ వ్యాధికి కారణమవుతుంది

4. కింది వాటిలో నీటిని శుద్ధి చేయడానికి దేన్ని ఉపయోగించవచ్చు?
1) అయోడిన్ 2) ఫ్లోరిన్
3) ఆక్సిజన్ 4) క్లోరిన్

5. కింది వాటిలో కాల్షియం ఉపయోగం కానిది ఏది?
1) ఆరోగ్యవంతమైన ఎముకలు, దంతాల కోసం కాల్షియం అవసరం
2) కండరాల సంకోచానికి అవసరం
3) రక్తం గడ్డకట్టడానికి అవసరం
4) ఆక్సిజన్ రవాణాకు అవసరం

6. రక్తంలోని హిమోగ్లోబిన్‌లో ఉండే లోహ అయాన్ ఏది?
1) మాంగనీస్ 2) కాపర్
3) ఐరన్ 4) జింక్

7. రక్తహీనతతో సంబంధం ఉన్న లోహం ఏది?
1) ఐరన్ 2) జింక్
3) అయోడిన్ 4) కార్బన్

8. కింది వాటిలో మాంసకృత్తుల తయారీకి అవసరం లేని మూలకాలేవి?
i. కార్బన్ ii. నైట్రోజన్
iii. ఆక్సిజన్ iv. హైడ్రోజన్
v. ఐరన్ vi. కాల్షియం
1) i, ii మాత్రమే 2) iii, iv మాత్రమే
3) v, vi మాత్రమే 4) ii, iv మాత్రమే

9. కిరోసిన్‌లో ఏ లోహాన్ని నిల్వ చేస్తారు?
1) సోడియం 2) మెగ్నీషియం
3) ఐరన్ 4) ఫాస్ఫరస్

10. సిలికాన్ మూలకం ప్రధానంగా దేనిలో లభిస్తుంది?
1) బొగ్గు 2) ఇసుక
3) సున్నపురాయి 4) ఉప్పు

11. అయోడిన్ కలిగి ఉండే హార్మోన్ ఏది?
1) ఇన్సులిన్ 2) టెస్టోస్టెరాన్
3) థైరాక్సిన్ 4) ప్రొజెస్టిరాన్

12. కింది ఏ విటమిన్‌లో కోబాల్ట్ ఉంటుంది?
1) B_1 2) B_6 3) B_{12} 4) B_2

13. కింది వాటిలో ఫెర్రో అయస్కాంత లోహాలని వేటిని అంటారు?
1) ఐరన్, కోబాల్ట్, నికెల్
2) ఐరన్, నికెల్, జింక్
3) కాపర్, క్రోమియం, జింక్
4) కాపర్, నికెల్, జింక్

14. గోళ్లు, వెంట్రుకల పెరుగుదలకు అవసరమయ్యే లోహం ఏది?
1) కాల్షియం 2) మాంగనీస్
3) జింక్ 4) క్రోమియం

15. విటమిన్ B_1 (థయమిన్)లో ఉండే ప్రత్యేక మూలకం ఏది?
1) ఫాస్ఫరస్ 2) క్లోరిన్
3) అయోడిన్ 4) సల్ఫర్

16. కింది వాటిలో దేనిలో ఇనుము అధికంగా లభిస్తుంది?
1) బెల్లం 2) కాలేయం
3) తోటకూర 4) పైవన్నీ

17. కేన్సర్ చికిత్సలో ఉపయోగించే కోబాల్ట్ - 60 నుంచి విడుదలయ్యే వికిరణాలేవి?
1) ఆల్ఫా కిరణాలు 2) బీటా కిరణాలు
3) ఎక్స్ కిరణాలు 4) గామా కిరణాలు

18. సమయాన్ని కచ్చితంగా కొలవడానికి ఉపయోగించే పరమాణు గడియారాల్లో ఏ లోహాన్ని వాడతారు?
1) కాడ్మియం 2) సీజియం
3) టైటానియం 4) ఐరన్

19. గుండె కొట్టుకోవడంలో ముఖ్య పాత్ర పోషించే లోహం ఏది?
1) పొటాషియం 2) కాల్షియం
3) సీజియం 4) కాపర్

20. థర్మామీటర్‌లో ఉపయోగించే లోహం?
1) పొటాషియం 2) ఐరన్
3) కాపర్ 4) మెర్క్యూరీ

21. జతపరచండి.

జాబితా - I
a) హిమోగ్లోబిన్‌లో ఆక్సిజన్ వాహకం
b) క్లోరోఫిల్‌లోని ఆకుపచ్చ పదార్థం
c) రబ్బర్ వల్కనైజేషన్
d) కండరాల కదలిక

జాబితా - II
i) ఫాస్ఫరస్ ii) ఐరన్
iii) మెగ్నీషియం iv) సల్ఫర్

	a	b	c	d
1)	iv	iii	ii	i
2)	iii	iv	i	ii
3)	ii	iii	iv	i
4)	i	iii	ii	iv

22. కింది వాటిలో కందెనగా వాడే పదార్థాలేవి?
i. గ్రీజు ii. గ్రాఫైట్
iii. టెఫ్లాన్ iv. డైమండ్
1) i మాత్రమే 2) i, ii మాత్రమే
3) i, ii, iii మాత్రమే 4) i, ii, iii, iv

23. కింది వాటిలో ఎమల్షన్ ఏది?
1) పాలు 2) మీగడ
3) వెన్న 4) పైవన్నీ

24. ఆక్వాడాగ్ (Aquadag) అంటే ఏమిటి?
1) డాగ్ వాటర్
2) గ్రాఫైట్ కొల్లాయిడల్ ద్రావణం
3) గోల్డ్ కొల్లాయిడ్ 4) లేటెక్స్

25. ఆక్వాడాగ్‌ను ప్రధానంగా వేటి తయారీలో ఉపయోగిస్తారు?
1) కాథోడ్ రే ట్యూబ్ (CRT)
2) థర్మామీటర్ 3) పెయింట్
4) పైవన్నీ

26. కింది వాటిలో సరికాని జత ఏది?
1) పచ్చి కాయలను పక్వానికి తీసుకురావడం - ఇథిలీన్
2) నీటిశుద్ధి - బ్లీచింగ్ పౌడర్
3) మత్తు మందు - క్లోరోఫామ్
4) దంతాల్లో ఎనామిల్ ఏర్పర్చడం - సోడియం క్లోరైడ్

27. టీ, కాఫీలను ఎక్కువగా తాగేవారిలో ఏ లోహం శోషణ తక్కువగా ఉంటుంది?
1) కోబాల్ట్ 2) ఇనుము
3) సోడియం 4) మెగ్నీషియం

28. వాణిజ్యపరంగా తయారు చేసే ఇన్సులిన్‌లో ఉండే లోహం ఏది?
1) జింక్ 2) ఐరన్
3) సెలీనియం 4) మెర్క్యురీ

29. రక్తం గడ్డకట్టడానికి అవసరమయ్యే విటమిన్ ఏది?
1) ఎ 2) కె 3) డి 4) ఇ

30. ఏ విటమిన్ లోపిస్తే కండరాల బలహీనత, వంధ్యత్వం కలుగుతుంది?
1) ఎ 2) బి 3) సి 4) ఇ

31. కింది వాటిలో కృత్రిమ తీపికారిణి కానిదేది?
1) సుక్రలోజ్ 2) ఆస్పార్టేమ్
3) సుక్రోజ్ 4) శాకరీన్

32. జతపరచండి.

జాబితా - I	జాబితా - II
a) విటమిన్ - సి	i) స్కర్వీ
b) విటమిన్ - డి	ii) రికెట్స్
c) విటమిన్ - ఎ	iii) రేచీకటి
d) విటమిన్ - $బి_{12}$	iv) రక్తహీనత

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	iv	iii	ii	i
3)	iii	iv	i	ii
4)	ii	i	iv	iii

33. ఏ విటమిన్ లోపం వల్ల పెదాల మూలల్లో ఉండే చర్మం పగిలి పుండ్లు ఏర్పడతాయి?
1) రైబోఫ్లేవిన్ (B_2)
2) థయమిన్ (B_1) 3) పిరిడాక్సిన్ (B_6)
4) సయనోకోబాలమిన్ (B_{12})

34. కింది వాటిలో దేనికి యాంటీసెప్టిక్ ధర్మం ఉండదు?
1) అయొడోఫామ్ 2) టింక్చర్ అయోడిన్
3) బోరిక్ ఆమ్లం 4) క్లోరోఫామ్

35. ఎసిటైల్ శాలిసిలిక్ ఆమ్లం ఏ ఔషధంగా ప్రసిద్ధి చెందింది?
1) ఓమిప్రజోల్ 2) ఆస్పిరిన్
3) క్లోరోక్విన్ 4) డెట్టాల్

36. కింది వాటిలో ఆస్పిరిన్ ఉపయోగం కానిదేది?
1) నొప్పులను తగ్గిస్తుంది
2) రక్తం త్వరగా గడ్డకట్టకుండా పనిచేస్తుంది
3) కీళ్ల వాతానికి సంబంధించిన నొప్పులను తగ్గిస్తుంది
4) ఆమ్ల విరోధిగా పనిచేస్తుంది

37. కింది వాటిలో ఆమ్ల విరోధి కానిదేది?
1) బేకింగ్ సోడా
2) మెగ్నీషియం హైడ్రాక్సైడ్
3) అల్యూమినియం హైడ్రాక్సైడ్
4) ఆస్పిరిన్

38. కింది వాటిలో కొల్లాయిడ్ ఏది?
i. పాలు ii. రక్తం
iii. జున్ను iv. పెయింట్
1) i, ii మాత్రమే 2) ii, iv మాత్రమే
3) i, ii, iii మాత్రమే 4) i, ii, iii, iv

39. జతపరచండి.

జాబితా - I	జాబితా - II
a) బాక్సైట్	i) థోరియం
b) హెమటైట్	ii) యురేనియం
c) పిచ్‌బ్లెండ్	iii) ఐరన్
d) మోనోజైట్	iv) అల్యూమినియం ఇసుక

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	iv	iii	i	ii
3)	iv	iii	ii	i
4)	iii	iv	i	ii

40. కింది వాటిలో ఫెర్మెంటేషన్ ప్రక్రియ ద్వారా దేన్ని తయారు చేస్తారు?
i. ఆల్కహాల్ ii. వెనిగర్ iii. టీ
1) iii మాత్రమే 2) ii మాత్రమే
3) ii, iii మాత్రమే 4) i, ii మాత్రమే

41. గది ఉష్ణోగ్రత వద్ద ద్రవ రూపంలో ఉండే లోహం ఏది?
1) ఐరన్ 2) మెర్క్యురీ
3) జింక్ 4) అల్యూమినియం

42. జతపరచండి.

జాబితా - I	జాబితా - II
a) హిమోగ్లోబిన్	i) కోబాల్ట్
b) క్లోరోఫిల్	ii) సిలికాన్
c) సయనోకోబాలమిన్	iii) ఐరన్
d) ఇసుక, శిలలు	iv) మెగ్నీషియం

	a	b	c	d
1)	ii	iii	i	iv
2)	iii	i	ii	iv
3)	i	iv	iii	ii
4)	iii	iv	i	ii

43. కింది వాటిలో సరికాని జత ఏది?
1) నూనె నుంచి డాల్డా తయారీ - హైడ్రోజన్
2) వెల్డింగ్ - ఎసిటిలీన్
3) మంటలు ఆర్పడం - ఆక్సిజన్
4) భోపాల్ గ్యాస్ దుర్ఘటన - మిథైల్ ఐసోసయనేట్

44. బెరిబెరి (ఆకలి మందగించడం) వ్యాధి ఏ విటమిన్ లోపం వల్ల వస్తుంది?
1) B_{12} 2) B_1 3) B_6 4) B_2

45. కింది వాటిలో నీటిలో కరిగే విటమిన్లు ఏవి?
i. ఎ ii. బి iii. సి iv. డి v. ఇ
1) i, iv, v మాత్రమే 2) ii, iii మాత్రమే
3) iii, iv మాత్రమే 4) i, ii, iii, iv, v

46. జతపరచండి.

జాబితా - I
a) డీఎన్ఏ అణు నిర్మాణం
b) రేడియోధార్మికత
c) పెన్సిలిన్
d) సల్ఫాడ్రగ్స్

జాబితా - II
i) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
ii) జేమ్స్ డేవీ వాట్సన్
iii) డోమాక్
iv) హెన్రీ బెక్వరల్

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	iv	iii	i	ii
3)	ii	iv	i	iii
4)	iv	ii	iii	i

47. వాహనాల్లో ఉండే ఎయిర్ బ్యాగుల్లో ఏ రసాయనాన్ని ఉపయోగిస్తారు?
1) సోడియం బై కార్బొనేట్ 2) సోడియం ఎజైడ్
3) సోడియం పెరాక్సైడ్
4) సోడియం క్లోరైడ్

48. కన్వేయర్ బెల్ట్, గాస్కెట్, హోజ్‌పైపుల తయారీలో వాడే రబ్బర్ ఏది?
1) సహజ రబ్బర్ 2) బ్యూన - S
3) బ్యూన - N 4) బ్యూన - E

49. కింది వాటిలో దేని తయారీలో PVCని ఉపయోగించరు?
1) నీటి పైపులు 2) రెయిన్ కోట్‌లు
3) క్యారీ బ్యాగులు 4) స్విచ్ బోర్డులు

50. కింది వాటిలో ట్రాంక్విలైజర్ ఏది?
1) స్ట్రెప్టోమైసిన్ 2) డయజీపామ్
3) క్లోరాంఫెనికాల్ 4) క్లోరోమైసిటిన్

51. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) గాలిలో కార్బన్ మోనాక్సైడ్ గాఢత పెరిగితే తలనొప్పి, దృష్టి మందగించడం లాంటి దుష్పరిణామాలు కలుగుతాయి
2) గాలిలో సల్ఫర్ డైఆక్సైడ్ అధికమైతే చారిత్రక కట్టడాలు దెబ్బతింటాయి
3) కార్బన్ డైఆక్సైడ్ ఆమ్లవర్షానికి కారణం
4) గాలిలో లెడ్ (Pb) గాఢత పెరిగితే మానసిక వ్యాధులు కలుగుతాయి

52. కింది వాటిలో 'భౌతిక మార్పు' ఏది?
i. పాలు పెరుగుగా మారడం
ii. మంచు కరిగి ద్రవ నీరుగా మారడం
iii. ఇనుము తుప్పు పట్టడం
iv. అయోడిన్ స్ఫటికాలు ఉత్పతనం చెందడం
1) iii మాత్రమే 2) ii, iv మాత్రమే
3) i, ii మాత్రమే 4) i, iii మాత్రమే

53. జతపరచండి.

జాబితా - I	జాబితా - II
a) క్వినైన్ క్లోరోక్విన్	i) బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్‌లు
b) ఎరిత్రోమైసిన్	ii) మలేరియా
c) సిప్రోఫ్లోక్ససిన్	iii) టైఫాయిడ్
d) AZT	iv) HIV/AIDS

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	iii	iv	i	ii
3)	ii	i	iii	iv
4)	iv	i	ii	iii

54. జతపరచండి.

జాబితా - I	జాబితా - II
a) ఫ్లోరైడ్	i) ఎంజైమ్ ఉత్తేజకం
b) క్లోరిన్	ii) దంతక్షయాన్ని నివారిస్తుంది
c) అయోడిన్	iii) నీటిశుద్ధి
d) పొటాషియం	iv) గాయిటర్ వ్యాధి

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	iv	i
3)	iv	i	ii	iii
4)	ii	iii	i	iv

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 4	5) 4
6) 3	7) 1	8) 3	9) 1	10) 2
11) 3	12) 3	13) 1	14) 2	15) 4
16) 4	17) 4	18) 2	19) 1	20) 4
21) 3	22) 3	23) 4	24) 2	25) 1
26) 4	27) 2	28) 1	29) 2	30) 4
31) 3	32) 1	33) 1	34) 4	35) 2
36) 4	37) 4	38) 4	39) 3	40) 4
41) 2	42) 4	43) 3	44) 2	45) 2
46) 3	47) 2	48) 2	49) 4	50) 2
51) 3	52) 2	53) 3	54) 2	

How many rooms are there of the west..

BANK EXAMS

REASONING

Model Questions

Directions (Q.No.1-5): Read the following information carefully to answer the given questions.

In a global environment summit, eight representatives, viz P, Q, R, S, T, V, W and Z are representing different countries, viz Australia, Canada, France, Iran, China, Korea, Nepal and Britain, but not necessarily in the same order. All of them are sitting around a circular table facing the center. V sits third to the left of T. R and Z and also their immediate neighbours do not represent France. Only one person sits between W and the representative of France. The representatives of Iran and Canada are immediate neighbours of each other. R represents neither China nor Iran. Only one person sits between P and the one who represents Korea. P does not represent either France or Canada. R sits third to the right of Z. Z represents Britain. T is not an immediate neighbour of either R or Z. The one who represents Australia is an immediate neighbour of T. Three people sit between Z and the representative of Nepal. Q is not representing either France or Australia. W is not representing Korea.

1. Who among the following represents Canada?
1) Q 2) R 3) T 4) V
5) Cannot be determined

2. Who among the following represent immediate neighbours of V?
1) P, Q 2) P, S
3) T, W 4) P, R
5) P and the representative of China

3. Which of the following is true regarding W?
1) W sits second to the right of P.
2) W represents Iran.
3) W sits between Q and the representative of Britain.
4) Only one person sits between W and the representative of Canada.
5) None is true

4. How many persons sit between S and the representative of Iran, when counted anti clockwise from S?
1) None 2) One 3) Two 4) Three 5) Four

5. Which of the following is true?
1) S represents France.
2) Only one person is sitting between the representatives of Iran and China.
3) The representative of Canada is an immediate neighbour of W.
4) One person sits between Z and the representative of France.
5) None is true

Directions (Q.No.6-10): Study the information carefully and answer the questions given below.

There are three floors in a given building such that floor 2 is above floor 1 and floor 3 is above floor 2. In the building there are two flats in each floor such that A is in the west of Flat B. In the building each Flat has an area of 1200 ft and each flat has certain number of rooms and no two flats have same number of rooms. The area of each room of one of the flats on the even number floor is 120ft. Total rooms on floor number three is seven. The flat which has rooms of area of 150 ft is on odd number floor. Area of rooms in the flat which is exactly below 10 rooms flat is 600 ft. There is only one floor between the flats whose each room area is 400 ft and the flat whose room's area is 150 ft. There is no flat on the west of the flat having 6 rooms.

6. What is the area of a room in Flat A on floor 2?
1) 300 ft 2) 200 ft 3) 600 ft
4) either (1) or (3) 5) None of these

7. What is the total number of rooms on floor 2?
1) 12 2) 14 3) 13
4) 16 5) None of these

8. Which of the following statement is true?
1) Total number of rooms on floor 2 is 16
2) Area of each room is 150 ft of flat A on floor 1
3) Total rooms in Flat A of all three floors is 17.
4) All are correct 5) None is correct

9. What is the area of room of flat B on floor 3?
1) 200 ft 2) 600 ft 3) 300 ft
4) 400 ft 5) None of these

10. How many rooms are there of the west of the flat whose each room area is 600 ft?
1) 6 2) 4 3) 3
4) 8 5) None of these

Directions (Q.No.11-15): The following questions are based on the following three-digit numbers given below:

571 863 427 654 912

11. If all the three digits of each of the numbers are multiplied together, the product of which of the following numbers will be the second highest?
1) 571 2) 863 3) 427
4) 654 5) 912

12. If all the digits of each of the numbers are arranged in ascending order within the number, how many numbers thus formed will be divisible by three?
1) None 2) One 3) Two
4) Three 5) More than three

13. If one is subtracted from each even digit of each of the numbers, in how many numbers thus formed will a digit appear twice within the number?
1) One 2) Two 3) Three
4) Four 5) Five

14. If the positions of the first and the second digits of each of the numbers are interchanged, what will be the product of the first and the third digits of the second highest number thus formed
1) 14 2) 16 3) 12
4) 18 5) None of these

15. What will be the product of the second digit of the second lowest number and the third digit of the second highest number?
1) 21 2) 12 3) 24
4) 16 5) None of these

(Q.No.16-17): Read each question carefully and choose the appropriate answer:

16. If the alphabet is written in the reverse order and every alternate letter starting with Y is dropped, which letter will be fourth to the right of the ninth letter from the left end?
1) B 2) N 3) Z
4) Z or A 5) None of these

17. In a certain code, 'COMPATIBLE' is written as MXUWGYMENF. How is BENEFICIAL written in that code?
1) LNVLLNGLMC
2) LVNLLNGLCM
3) LNVLNLGLCM
4) LNVLLNGLCM
5) None of these


(Q.No.18 -20): In a row of children facing North, Tagore is fifth to the right of Amar who is twentieth from the right end of the row. Pavan is tenth to the left of Tagore and is twentysixth from the left end.

18. How many children are there in the row ?
1) 49 2) 50 3)51
4) Cannot be determined
5) None of these

19. What is Amar's rank from the left end of the row?
1) 29th 2) 30th 3) 31st
4) Cannot be determined
5) None of these

SOLUTIONS

(1-5)



1) 4; **2)** 4 **3)** 5
4) 3; Only two persons, i.e W and Z
5) 2

(6-10):

Floor	A	B
3rd	Room area = 400ft Number of Rooms = 3	Room area = 300ft Number of Rooms = 4
2nd	Room area = 200ft Number of Rooms = 6	Room area = 120ft Number of Rooms = 10
1st	Room area = 150ft Number of Rooms = 8	Room area = 600ft Number of Rooms = 2

6) 2; **7)** 4; **8)** 4;
9) 3; **10)** 4;

(11-15):

11) 4;
$8\times6\times3 = 144$; $6\times5\times4 = 120$. Therefore, second highest number is 654.

12) 3;
654 when arranged in ascending order, becomes 456 which is divisible by 3.
912 when arranged in ascending order, becomes 129 is also divisible by 3.

13) 2;
In 654, if one is subtracted from each even digit, it becomes 553. The digit '5' appears twice.
In 912, when one is subtracted from the even digit, it becomes 911 where the digit '1' appears twice

14) 4;
In the given numbers,
571 863 427 654 912
after interchanging the first two digits, the numbers appear as follows:
751 683 247 564 192
Hence, the second highest number is 683. The product of the first and the third digits is 18.

15) 1;
second lowest number is 571, and the second digit is '7'
Second highest number is 863, and the third digit is '3'
The product of 7 and 3 is 21.

16) 1;
Step No: 1
ZYXWVUTSRQPONMLKJIHGFEDCBA
Step No: 2 ZXVTRPNLJHFDB (all the odd numbered position letters which amount to thirteen are dropped)
Step No: 3 4th letter to the right + 9th letter from left end = 13th from the left end which is 'B'

17) 4;
Each letter in the word 'COMPATIBLE' is coded in the alphabetical order in the forward direction , but in the descending order.
C+ 10 = M, O + 9 = X, and so on.

18) 2;
Tagore is 15th from the right end. Pavan is 25th from the right end. We know that Pavan is 26th from the left end.
Hence, number of children in the row
= 25 + 26 − 1 = 50

19) 3;
Left position of Amar + Right position of Amar −1 = number of children in a row
Left position
= 50 + 1 −20 = 31st